తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

19-1-2019 శనివారం సంపుటి : 24 సంచిక : 350 పేజీలు :16 వెల : 6.50



ఆస్ట్రేలియా గడ్డపై వన్డే సిరీస్‌లో

భారత్ విజయభేరి

72 ఏళ్ల నిరీక్షణ తరువాత సిరీస్ గెలిచిన టీమిండియా

ఆస్ట్రేలియా గడ్డపై 72ఏళ్ల నిరీక్షణ తర్వాత టెస్టు సిరీస్ గెలిచిన టీమిండియా... తాజాగా వన్డే సిరీస్‌లోనూ ఘన విజయం సాధించింది.తొలుత 1-1తో టీ20 సిరీస్ సమం, తర్వాత 2-1తో టెస్టు సిరీస్ కైవసం, ఇప్పుడు 2-1తో వన్డే సిరీస్ భారత్ సొంతం. ఓ పటిష్ట జట్టుపై విదేశాల్లో టీమిండియా అన్ని సిరీసుల్లోనూ కోహ్లీ నాయకత్వంలోనే అందుకోవడం అద్భుతం. -'ఆట'లో

రాష్ట్రాల హక్కులు కేంద్రం హరిస్తే

రాష్ట్రం హక్కులు కాపాడటానికే ప్రాధాన్యత

నమ్మించి నట్టేట ముంచిన కేంద్రం

నాడు ఎన్టీఆర్ సైతం కేంద్రంపై తిరుగుబాటు ప్రకటించారు

నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం

చూస్తూ ఊరుకోం

సత్తెనపల్లిలో భారీ ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన సిఎం చంద్రబాబు



శుక్రవారం గుంటూరు జిల్లా సత్తెనపల్లిలో 36 అడుగుల ఎత్తైన ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన సిఎం చంద్రబాబు

సత్తెనపల్లి (గుంటూరుజిల్లా),జనవరి 18 ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్వం సహకరించకపోయినా నవ్యాంధ్రప్రదేశ్‌ను అభివృద్ధిలో నడిపించేందుకు వెనకడుగు వేసేది లేదని, ఇదే సమయంలో రాష్ట్ర హక్కులను కేంద్రం హరిస్తుంటే చూస్తూ ఊరుకోబోమని, రాష్ట్ర హక్కులను కాపాడేందుకు ప్రాధాన్యత ఇస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. శుక్రవారం గుంటూరుజిల్లా సత్తెనపల్లి నియోజకవర్గంలోని పట్టణంలో రూ.12 కోట్ల వ్యయంతో 36 అడుగుల ఎత్తులో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ కాంస్య విగ్రహాన్ని సిఎం చంద్రబాబునాయుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో చంద్రబాబు మాట్లాడుతూ మహానాయకుడు ఎన్టీఆర్ స్ఫూర్తితో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నామన్నారు. విభజన జరిగిన సమయంలో రాష్ట్రానికి ఆస్తులు లేవని, లోటు బడ్జెట్ ఉందని, ప్రజలు భయాందోళన చెందారని గుర్తు చేశారు. అయితే తనపై పూర్తి నమ్మకంతో ముఖ్యమంత్రి బాధ్యతను, ప్రభుత్వాన్ని అప్పగించారని, ప్రతి ఇంటిలో పెద్ద కొడుకులా ఉంటానని చెప్పి బ్రహ్మాండమైన మెజార్టీ సాధించి ముందుకు వెళ్తున్నానన్నారు. దగాపడ్డ రాష్ట్రానికి దేశంలో జాతీయపార్టీ అండగా ఉండాలని ఆ నాడు ఎన్టీయేలో భాగస్వాములు అయ్యామన్నారు. అయితే తమను, రాష్ట్రాన్ని నమ్మించి బిజెపి నట్టేటా ముంచిందన్నారు. నమ్మకద్రోహం చేసిన పార్టీ బిజెపి అని ఆయన ధ్వజమెత్తారు. ఆనాడు ఎన్టీఆర్ సైతం కేంద్ర నియంతృత్వ పోకడలపై పోరాటం చేశారని గుర్తు చేశారు. కేంద్రం ≫2

ఆర్థికంగా భారత్ 6వ స్థానం

కడపలో కేంద్ర హోంమంత్రి రాజ్‌నాథ్‌సింగ్



శుక్రవారం కడపలో బిజెపి కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న కేంద్ర హోంమంత్రి రాజ్‌నాథ్ సింగ్

కడప, జనవరి 18ప్రభాతవార్త: ప్రపంచ దేశంలో ఆర్థిక బలమైన 10 దేశాలలో 9వ స్థానంలో నిలిచిన భారతదేశం మోడి ప్రభుత్వం ఏర్పడిన 4 సంవత్సరాలలో 6వ స్థానంలో నిలవడం హర్షించదగ్గ విషయమన్నారు. 30 ఏళ్ల తరువాత 3వ బలమైన దేశంగా భారత దేశాన్ని అగ్రస్థానంలో నిలబెట్టాలని మోడి తీవ్రంగా కృషి చేస్తున్నారని కేంద్ర హోంమంత్రి రాజనాథ్‌సింగ్ పేర్కొన్నారు. కడప నగరంలో రాయలసీమ పార్లమెంట్ నియోజక వర్గాల భారతీయ జనతాపార్టీ శక్తి కేంద్రాల బూత్ కమిటి ఇన్‌ఛార్జ్‌లతో కందుల ఎస్టేట్‌లో సమావేశం నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా కేంద్ర హోంశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ రావడం జరిగింది. మధ్యాహ్నం 2.30 గంటలకు ప్రత్యేక విమానంలో ఆయన ఢిల్లీ నుంచి కడప విమానాశ్రయానికి చేరుకొని సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాయలసీమ పార్లమెంట్ నియోజక వర్గాల శక్తి కేంద్రాల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ వర్ధంతి రోజున కడపకు రావడం గర్వకారణమన్నారు. ఎన్టీఆర్‌కు నివాళ్లు అర్పించి ప్రసంగాన్ని ప్రారంభించారు. రాష్ట్ర, దేశ ఆత్మ గౌరవాన్ని కాపాడేందుకు ఎన్టీ. రామారావు కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పార్టీని స్థాపించి కనీవిని ఎరుగని రీతిలో ≫2



అసెంబ్లీ సమావేశాలు వాయిదా

విజయవాడ, జనవరి 18, ప్రభాతవార్త ప్రతినిధి: ఈనెల 30 నుండి జరగాల్సిన బడ్జెట్ అసెంబ్లీ సమావేశాలు వాయిదా పడ్డాయి. ఈ సమావేశాలు ఫి బ్రవరిఇ మొదటి వారంలో జరుగుతాయని సమాచారం. పెన్షన్ల పంపిణీ, కొత్త పథకాలను ప్రకటించిన నేపథ్యంలో అసెంబ్లీ సమావేశాలు వాయిదాపడ్డాయి. బడ్జెట్ సమావేశాల నిర్వహణకు మరోనోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఫిబ్రవరి 4నుండి 11 వరకు సమావేశాలను నిర్వహిస్తారని తెలుస్తోంది.

కోల్‌కతాలో మమత ర్యాలీ నేడే 3లో

మార్చి మొదటివారంలోనే

లోక్‌సభ ఎన్నికల షెడ్యూలు

రాష్ట్ర ఎన్నికలకూ అప్పుడే

మరో 4 అసెంబ్లీ ఎన్నికలకు కసరత్తు



న్యూఢిల్లీ, జనవరి 18: సార్వత్రిక ఎన్నికల షెడ్యూలును మార్చి మొదటి వారంలో ప్రకటించాలని ఎన్నికల సంఘం నిర్ణయించింది. ప్రస్తుత లోక్‌సభ కాల పరిమితి జూన్3వ తేదీతో ముగుస్తుంది. ఎన్నికల సంఘం ఎన్నివిడతలుగా పోలింగ్‌ను నిర్వహించాలన్న అంశంపై పరిశీలన చేస్తోంది. ఏనెలల్లో ఎన్నికలు నిర్వహించాలి, ఎన్ని విడతలుగా ఎన్నికలు నిర్వహించాలన్నది సత్వరమే నిర్ణయిస్తుందని అంచనా. సార్వత్రిక ఎన్నికలతోపాటే ఆంధ్రప్రదేశ్, ఒడిశా, సిక్కిం, అరుణాచల్‌ప్రదేశ్ అసెంబ్లీలకు ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికలసంఘం యోచిస్తోంది. జమ్ము కాశ్మీర్ అసెంబ్లీ రద్దు అయినందున ఎన్నికల సంఘం ఆరునెలల్లోపు తాజా ఎన్నికలు నిర్వహించాల్సి ఉండటంతో లోక్‌సభ ఎన్నికలతోపాటే జమ్ముకాశ్మీర్‌కుసైతం ఎన్నికలు జరుగుతాయని అంచనా. జమ్ముకాశ్మీర్ అసెంబ్లీని 2018 నవంబరునెలలో రద్దుచేసారు. ఎన్నికల నిర్వహణకు గడువు మేనెలతో ముగుస్తోంది. ఎన్నికలసంఘం జమ్ముకాశ్మీర్ శాసనసభకు లోక్‌సభతోపాటే ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించారు. అయితే రక్షణ బందోబస్తు ఫలితంగా నిర్ణయాన్ని సమీక్షించాల్సి ఉంటుందని అంచనా. సాధారణ పరిస్థితుల్లో అయితే జమ్ముకాశ్మీర్‌కు ఆరేళ్లపరిమితి 2021 మార్చి 16వ తేదీతో ముగుస్తుంది. ఇతర రాష్ట్ర అసెంబ్లీలకు లోక్‌సభకు ఐదేళ్ల ≫2

జగన్ కేసు నిందితుడు శ్రీనివాస్ రిమాండ్ 25 దాకా పొడిగింపు 3లో



రూ.140 కోట్లతో

శ్రీవారి ఆలయం

అమరావతిలో 31న నిర్మాణ పనులకు భూకర్షణ

20 ఎకరాల్లో మాస్టర్‌ప్లాన్ నిర్మాణాలు: టిటిడి ఇఒ సింఘాల్

అమరావతి,జనవరి18ప్రభాతవార్తప్రధాన ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో ఐదు ఎకరాల స్థలంలో శ్రీవారి ఆలయ నిర్మాణం చేపడుతున్నట్లు టిటిడి కార్య నిర్వాహణాధికారి అనిల్‌కుమార్‌సింఘాల్ వెల్లడించారు. సిఆర్‌డిఎ 25 ఎకరాలు స్థలం టిటిడికి కేటాయించిందని తెలిపారు. మిగిలిన 20 ఎకరాల్లో మాస్టర్‌ప్లాన్ రూపొందించి ఆధ్యాత్మిక కార్యకలాపాల నిర్వహణ కోసం ఆడిటోరియాలు, కల్యాణమండపాలు తదితర నిర్మాణాలు చేపట్టేందుకు ప్రణాళికలు రూపొందించామన్నారు. దాదాపు 140కోట్లతో ఆలయ నిర్మాణం చేపట్టేందుకు టిటిడి ధర్మకర్తలమండలి టెండర్లు ≫2

వచ్చే14న కెసిఆర్ రాక!

జగన్ గృహప్రవేశం పేరుతో కెసిఆర్ వస్తున్నట్లా!

వైఎస్సార్సీ, టిఆర్ఎస్ సంప్రదింపులతో వేడెక్కిన రాజకీయాలు

అమరావతి,జనవరి18,ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి : ఫెడరల్ ఫ్రంట్‌లో భాగంగా వైఎస్సార్సీ అధినేత వైఎస్ జగన్మోహనరెడ్డితో టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ కలయికతోను, టీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఇటీవల ఏపిని సందర్శించడం ఒకపక్క టిఆర్ఎస్ మరోపక్క వైసీపీ నేతలు టిడిపి అధినేతలపై ప్రకటనలు లివ్వడంతో రాష్ట్రంలో శరవేగంతో రాజకీయాలు వేడెక్కాయి. అంతేకాకుండా ఈనెల 21న కెసిఆర్ తెలంగాణలో చండీయాగం నిర్వహిస్తున్న తరుణంలో వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహనరెడ్డి హాజరవుతున్నారని వచ్చేనెల 14న అమరావతిలో జగన్మోహనరెడ్డి గృహప్రవేశం చేస్తుండడంతో కెసిఆర్ హాజరవుతారని సమాచారంతో రాజకీయాలు మరింత వేడెక్కాయి. వైఎస్సార్సీ, టీఆర్ఎస్‌లు రాష్ట్రంపై వ్యవహరిస్తున్న తీరుపై తెలుగుదేశం పార్టీకి చెందినపలువురు మంత్రులు ఎమ్మెల్యేలు ఆపార్టీ శ్రేణులు ఆ ఇరుపార్టీ నేతలప్రకటనలకు కౌంటర్లు ఇస్తున్నారు. కెసిఆర్ నిన్నా మొన్నటి వరకు ప్రత్యేకహోదా ఏపికి ఇచ్చినట్లుయితే తమకు ప్రత్యేకహోదా ఇవ్వాలని ప్రకటించడం,ఆయన కుమార్తె టిఆర్ఎస్ ఎంపి పోలవరం ప్రాజెక్టు నిలుపుదల చేయాలని న్యాయస్థానాన్ని ఆశ్రయించడంపై టిడిపి శ్రేణులు తెరపైకి తెచ్చారు. అంతేకాకుండా 9,10 సంస్థల విభజనచట్టం అమలుపై తెలంగాణా నేతలు అడ్డుకుంటున్నారని టిడిపి ప్రచారం మొదలుపెట్టడంతో తాజా రాజకీయ పరిస్థితుల దృష్ట్యా పలువురు వైఎస్సార్సీ నేతలు పార్టీ శ్రేణులు జగన్,కేటిఆర్‌ల సంప్రదింపులు ఫెడరల్ ఫ్రంట్‌లో వైసీపీ చేరుతుందని ప్రచారంతో ఆ పార్టీశ్రేణులు అంతర్మథనంలో పడ్డారు.టిఆర్ఎస్ కలయిక వలన వైఎస్సార్సీకి వచ్చే ఎన్నికల్లో నష్టమా?... లాభామా? అనే అనుమానాలు వైఎస్సార్సీ శ్రేణుల్లో వెంటాడుతున్నాయి.రాష్ట్ర విభజన అనంతరం రాష్ట్రంలో చోటు చేసుకున్న పరిస్థితులతో కేంద్రంపై టిడిపి పోరాటం చేస్తున్న వైసీపీ అధిష్టానం ప్రధాని నరేంద్రమోడీపై మచ్చుకైనా ఆరోపణలు చేయక పోవడంతో రాష్ట్రంలో బిజెపికి ఉన్న పరిస్థితులను వైసీపీ అధిష్టానం పరిస్థితులపై బేరీజు చేయడంలేదని పలువురు వైసీపీశ్రేణులు అంటున్నారు.ఈ తరుణంలో టిఆర్ఎస్‌తో జతకట్టడం వల్ల రానున్న ఎన్నికల్లో పార్టీఅభ్యర్థులకు ఏమాత్రం మేలుచేకూరుతుందోనని తర్జనభర్జనలు పడుతున్నారు. ఇదిలా ఉండగా టిఆర్ఎస్ నేతలు టిడిపిపై విమర్శలు కురిపించడం చంద్రబాబుకు రిటర్న్ గిఫ్టు ఇస్తామని పదేపదే ప్రకటించడంతో టిడిపి నేతలు కేసీఆర్, శ్రేణులపై తారాస్థాయిలో కారాలు, మిరియాలు నూరుతున్నారు. ≫2

రాష్ట్రంలో పలువురు ఐపిఎస్‌ల బదిలీ 3లో



శ్రీవారి ఆలయం కట్టే స్థలాన్ని పరిశీలిస్తున్న టిటిడి ఇఒ సింఘాల్

చూస్తూ ఊరుకోం

≫ సహకరించకపోయినా పేదవారికి సంక్షేమ కార్యక్రమాలను ఒక వైపు అమలు చేస్తూనే మరో వైపు రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నామన్నారు. ధనిక రాష్ట్రాల్లో సైతం ఇటువంటి అభివృద్ధి జరగడం లేదన్నారు. 2014కు ముందు గ్రామాలు ఎలా ఉన్నాయో, విడిపోయిన రాష్ట్రంలో సైతం ప్రస్తుతం వాటిని ఎలా అభివృద్ధి చేశామో ప్రజలు కళ్లారా చూసి వచ్చే ఎన్నికల్లో ఓట్ల ద్వారా తమ నిర్ణయాన్ని ప్రకటించాలన్నారు. కేంద్రం పోలవరం ప్రాజెక్టును పూర్తిగా నిలిపివేసేందుకు కుట్రలు పన్నుతుందని, అయితే వారి ఆటలు సాగవన్నారు. అదే విధంగా రైతు రుణమాఫీకి కేంద్రం సహకరించకున్నా రూ.24వేల కోట్లు రుణమాఫీ చేశామన్నారు. అదే విధంగా రాష్ట్రంలో ప్రకృతి సేద్యం జరుగుతుందని, బెల్జియంలో అవార్డ్ వచ్చిందని తెలిపారు. ఈజ్ ఆఫ్ డూయింగ్‌లో రాష్ట్రం మొదటి స్థానంలో ఉందన్నారు. అభివృద్ధిలో ఏపికి ఎవరూ సాటిరారని సిఎం చంద్రబాబు స్పష్టం చేశారు. నాడు ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు ఇప్పటికీ, ఎప్పటికీ భవిష్యత్తులో ఆదర్శంగా నిలిచిపోతాయన్నారు. దేశంలో రైతుల కోసం ఆలోచించిన మొదటి నాయకుడు ఎన్టీఆర్ అని అన్నారు. రైతుల కోసం విద్యుత్‌ను రూ.50లకే అందించారని గుర్తు చేశారు. గడిసెలలో ఉన్న పేదవారి కోసం పక్కా ఇళ్లకు శ్రీకారం చుట్టారని తెలిపారు. ఎన్టీఆర్ ఆ నాటి నుండి ఈ నాటి వరకు ప్రజల గుండెల్లో కొలువై ఉన్నారని తెలిపారు. అధికారం కోసం ఆయన పార్టీని స్థాపించలేదని, డబ్బుల కోసం రాజకీయాలలోకి రాలేదని, కేవలం తనను ఆదరించిన ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నారని, తెలుగుజాతి గౌరవం కాపాడటం కోసం రాజకీయాలలోకి వచ్చారన్నారు. జీవిత చాలాకృష్ణ, ఎన్టీఆర్ జీవిత చరిత్రను చాలా గొప్పగా తీశారని, రాబోయే తరాలకు ఆదర్శంగా ఆయన జీవితం ఉంటుందన్నారు.

పేదరికం లేని సమాజమే నా ధ్యేయమని ఆయన పని చేసినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తెలిపారు. అదే విధంగా సత్తెనపల్లి నియోజకవర్గంలో ఏర్పాటు చేసినటువంటి పలు అభివృద్ధి కార్యక్రమాలను, వావిలాల ఘాట్‌ను సిఎం చంద్రబాబు ప్రారంభించారు. కార్యక్రమంలో ఆయన వెంట సభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావు, యువనేత డాక్టర్ కోడెల శివరామకృష్ణ, ఎం.పి.రాయపాటి సాంబశివరావు, మహిళా కమిషన్ ఛైర్మన్ నన్నపనేని రాజకుమారి, ఎమ్మెల్యే జి.వి.ఆంజనేయులు, జిల్లా కలెక్టర్ కోన శశిధర్, సిఆర్‌డిఏ కమిషనర్ చెరుకూరి శ్రీధర్, దివ్యాంగుల కార్పోరేషన్ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, ఫుడ్ కార్పోరేషన్ ఛైర్మన్ జె.ఆర్.పుష్పరాజ్, మాజీ ఎమ్మెల్యే జియావుద్దీన్, మున్సిపల్ ఛైర్మన్ ఎల్లినేడి రామస్వామి, నాయకులు చౌటా శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ రామకృష్ణ, జెడ్పీ ఛైర్మన్ షేక్.జానీమూన్, మాజీమంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాయపాటి రంగబాబు తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారి ఆలయం

≫ ఖరారుచేసినట్లు ఇవో వెల్లడించారు. అమరావతిలో శ్రీవారి ఆలయ నిర్మాణానికి జనవరి 31వతేదీ భూకర్షణం. బీజావాపనం కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏర్పాట్లను ముందుగా శుక్రవారం తిరుపతి జెఇవో పోలా భాస్కర్, సివిఎస్‌వో గోపీనాథ్‌జెట్టీతో కలసి ఇవో అనిల్‌కుమార్‌సింఘాల్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఇవో మీడియాతో మాట్లాడుతూ జనవరి 31న ఉదయం 9.15గంటల నుంచి 9.40 గంటల మధ్య భూకర్షణ కార్యక్రమం జరుగుతుందని, సిఎం చంద్రబాబు రానున్నారని తెలిపారు. ఆలయ నిర్మాణం కోసం ఆగమశాస్త్రం ప్రకారం భూకర్షణ చేయడం ఆనవాయితీ అని, ఆగమ సలహాదారుల సూచనమేరకు ఈ కార్యక్రమం చేపడుతున్నారని వివరించారు. శ్రీవారి భక్తుల కోరికమేరకు గతఏడాది జులైలో కురుక్షేత్రంలో శ్రీవారి ఆలయం నిర్మాణం చేపట్టామని, ఇక్కడ రోజువారీగా వెయ్యినుంచి 2వేలమంది , ఉత్సవాల రోజుల్లో 10వేలనుంచి 15వేల మంది స్వామివారిని దర్శించుకుంటున్నారని ఇవో తెలిపారు. జనవవరి 27న కన్యాకుమారిలో శ్రీవారి ఆలయ విగ్రహ ప్రతిష్ట, మహా కుంభాభిషేకం నిర్వహిస్తామన్నారు. మార్చి 13న హైదరాబాద్‌లో శ్రీవారి ఆలయాన్ని ప్రారంభిస్తామని ఇవో తెలిపారు. ఏజెన్సీ ప్రాంతాలైన సీతంపేట, రంపచోడవరం, పార్వతీపురంలో శ్రీవారి ఆలయాల నిర్మాణానికి టెండర్లు ఖరారు చేశామన్నారు. విశాఖపట్నం, భువనేశ్వర్‌లో శ్రీవారి ఆలయాలతోపాటు చెన్నైలో శ్రీపద్మావతి అమ్మవారి ఆలయ నిర్మాణాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ధర్మప్రచారంలో భాగంగా వెనకబడిన ఎక్కువ ప్రాంతాల్లో శ్రీవారి ఆలయాలు నిర్మించి తిరుమల తరహాలో సంప్రదాయబద్ధంగా కైంకర్యాలు నిర్వహిస్తామన్నారు.

భూకర్షణంకోసం హోమగుండాలు:

అమరావతిలో శ్రీవారి ఆలయ నిర్మాణం భూకర్షణకోసం హోమగుండాలు, వేదిక, సిఆర్‌డిఏ స్టాళ్లు, ఆలయ నమూనా ఎగ్జిబిషన్ , ప్రత్యక్షప్రసారాలు, డిస్ప్లే స్క్రీన్లు తదితర ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించామని ఇవో ఎఇ సింఘాల్ తెలిపారు. భూకర్షణంలో భాగంగా శ్రీవారి కల్యాణోత్సవం, వసంతోత్సవం నిర్వహిస్తామన్నారు. భూకర్షణం తరువాత 10రోజుల పాటు అర్చకులు ఆగమోక్తంగా వైదిక కార్యక్రమాలు, హిందూ ధర్మప్రచారపరిషత్ ఆధ్వర్యంలో ధార్మిక కార్యక్రమాలు చేపడతారని వివరించారు. ఈ తరువాత ఆలయ నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని ఇవో చెప్పారు.

ఎన్నికల షెడ్యూలు

≫ పరిమితి ఉంది. ఇక సిక్కిం అసెంబ్లీకి కాలపరిమితి 2019 మేనెల 27వ తేదీతో ముగుస్తుంది. ఆంధ్రప్రదేశ్, ఒడిశా, అరుణాచల్ ప్రదేశ్ శాసనసభల కాలపరిమితి జూన్18, జూన్11, జూన్ ఒకటవ తేదీతో ముగుస్తున్నాయి. కేంద్ర ఎన్నికలసంఘం గతలో నాలుగు విడతలుగా ఎన్నికలు నిర్వహించింది. 2004లో లోక్‌సభకు నాలుగువిడతలుగా ఫిబ్రవరి 29వ తేదీనుంచి ఎన్నికలు నిర్వహించింది. మొట్ట మొదటిపోలింగ్ తేదీ ఏప్రిల్ 20వ తేదీ కాగా చివరి పోలింగ్ విడత తేదీ మే పదవ తేదీగా జరిగాయి. 2009లో కూడా ఎన్నికలసంఘం లోక్‌సభ షెడ్యూలు మార్చి 2న ప్రకటించింది. ఐదువిడతలుగా ఎన్నికలు జరిగాయి. ఏప్రిల్ 16నుంచి మే 13వ తేదీతో ఎన్నికలను ముగించింది. ఇక 2014లో ఎన్నికలసంఘం షెడ్యూలును మార్చి 5వ తేదీ ప్రకటించింది. తొమ్మిదివిడతలుగా లోక్‌సభ ఎన్నికలు జరిగాయి. ఏప్రిల్, మేనెలల మధ్యకాలంలోనే ఈ ఎన్నికలు జరిగాయి. మొదటి విడత 2014 ఎన్నికల్లో ఏప్రిల్ 7వ తేదీ జరిగితే చివరి విడత ఎన్నికలు మే 12వ తేదీ పూర్తి అయ్యాయి.

కెసిఆర్ ఒక గిఫ్ట్ ఇస్తే నేను మూడు గిఫ్ట్‌లు ఇస్తా

కెసిఆర్, జగన్ ఇద్దరూ కలిసినా నన్ను ఏమీ చేయలేరు: సిఎం చంద్రబాబు



శుక్రవారం సత్తెనపల్లిలో జరిగిన సభలో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

సత్తెనపల్లి (గుంటూరుజిల్లా),జనవరి 18 ప్రభాతవార్త: తెలంగాణ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు రిటన్‌గా తనకు ఒక గిఫ్ట్ ఇస్తే తాను తిరిగి ఆయనకు మూడు గిఫ్ట్‌లు ఇస్తానని సిఎం చంద్రబాబునాయుడు అన్నారు. పట్టణంలోని తారకరామా సాగర్, ఎన్టీ రామారావు విగ్రహం, ఎన్టీఆర్ పార్కు, వావిలాల గోపాలకృష్ణయ్య ఘాట్, సత్తెనపల్లి – అప్పంపేట ఆర్‌యుబి తదితర అభివృద్ధి కార్యక్రమాలకు సిఎం చంద్రబాబునాయుడు శ్రీకారం చుట్టారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ప్రధాని మోడీ, కెసిఆర్, జగన్ కలిసి రాష్ట్రంలో అభివృద్ధి జరగకుండా కుట్రలు పన్నుతున్నారని విమర్శించారు. ముగ్గురు మోడీలు కలిసినా ఏపి అభివృద్ధిని అడ్డుకోలేరని ఆయన అన్నారు. రాజకీయంగా కెసిఆర్‌కు బిక్షపెట్టింది తానేనన్నారు. అదే విధంగా కేంద్రం రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వకుండా తీవ్ర అన్యాయం చేసిందని ఆయన ఆరోపించారు. ప్రత్యేక హోదా ఇవ్వకుంటే చూస్తూ ఊరుకోబోమని ఆయన హెచ్చరించారు. తన హయాంలోనే డ్వాక్రా సంఘాలను రాష్ట్రంలో ఏర్పాటు చేశామన్నారు. త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి కుటుంబానికి స్మార్ట్ ఫోన్, మంచినీటి కుళాయి ఉచితంగా ఇస్తామన్నారు. నదులు అనుసంధానం చేసి పంటల పొలాలకు నీరు అందేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. పట్టిసీమను పూర్తి చేసుకున్న అనంతరం గోదావరి – పెన్నా నదుల అనుసంధానాన్ని రూ.6వేల కోట్లతో చేస్తున్నామన్నారు. దేశంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా రైతులకు రూ.24వేల కోట్ల రుణమాఫీ చేశామన్నారు. భవిష్యత్తులో కరెంట్ ఛార్జీలు పెంచే ప్రసక్తే లేదన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం, పేదల కోసం సుపరిపాలన అందిస్తున్నామన్నారు. ఒక్కరూపాయి కూడా అవినీతి లేకుండా ముందుకు పోతున్నామన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో కార్యకర్తలతో ఇక నుండి ప్రతి రోజు అర్ధగంట పాటు టెలికాన్ఫరెన్స్ నిర్వహిస్తామన్నారు.

టిడిపిలోకి మారో మాజీమంత్రి డిఎల్ రవీంద్రారెడ్డి

అమరావతి,జనవరి18,ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి: కాంగ్రెస్ సీనియర్ నేత,కడప జిల్లా మైదుకూరు అసెంబ్లీకి ప్రాధాన్యత వహిస్తున్న మాజీమంత్రి డాక్టర్ డి.ఎల్.రవీంద్రారెడ్డి టిడిపిలో చేరనున్నట్లు తెలుస్తోంది. ఆయన ఆరు పర్యాయాలు ఉమ్మడి రాష్ట్రాల్లో మైదుకూరు నుంచి ఎమ్మెల్యేగా గెలుపొంది రెవెన్యూ,విద్యుత్‌శాఖ, ఆరోగ్యవైద్య శాఖల రాష్ట్రమంత్రిగా పనిచేశారు.ఆయన వియ్యంకుడు గాదె వెంకటరెడ్డి గత ఎన్నికల తర్వాత కాంగ్రెస్‌నుంచి టిడిపిలోనికి చేరారు. చాలాకాలంగా డిఎల్ టిడిపివైపు చూపుపెట్టినా నిర్ధిష్టమైన హామీ లభించకపోవడంతో ఆయన టిడిపిలో చేరనట్లు తెలిసింది.

6వ స్థానం

≫ విజయం సాధించి ముఖ్యమంత్రి అయ్యాడన్నారు. కాంగ్రెస్ పార్టీ అవినీతి, అక్రమాలను దేశ వ్యాప్తంగా తెలియజేసిన వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు. నేషనల్ డెమక్రటిక్ అలియన్స్ స్థాపించి కేంద్రంలో అవినీతి కాంగ్రెస్ పార్టీని ఎండకట్టడం జరిగిందని పేర్కొన్నారు. దేశ ఔన్నత్యాన్ని కాపాడేందుకు ఎన్టీఆర్ సిద్ధాంతాలను ఎన్డీయే ప్రభుత్వం ఇప్పటికి కొనసాగిస్తుందని అభిప్రాయపడ్డారు. భాగస్వామ్య పార్టీలను గౌరవించేది బిజెపి ఒకటేనన్నారు. నాడు ఇద్దరు పార్లమెంట్ సభ్యులతో పురుడుపోసుకున్న భారతీయ జనతా పార్టీ నేడు పార్లమెంట్‌లో కూటములతో సంబంధం లేకుండా అతిపెద్ద పార్టీగా ఏర్పడి ప్రభుత్వాన్ని స్వయంగా ఏర్పాటు చేసుకున్న ఏకైక పార్టీ అన్నారు. అయిన కూటమిలో ఉన్న కొనసాగుతున్న పార్టీలను గౌరవిస్తూ అభివృద్ధిలో ముందుకు దూసుకు పోతున్నట్లు వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వంతో జతకట్టిన ఏ పార్టీ కూడా బ్రతికిబట్ట కట్టలేదని కాంగ్రెస్ పార్టీ, ఆ పార్టీ నేతలపై ఆయన తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. పి.వి. నరసింహారావు కూటమితో ఐదేళ్ల పాటు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నడిపించిన వ్యక్తి అన్నారు. కాంగ్రెస్‌పార్టీ పెద్దలు మాత్రం ఆయన్నుపై వ్యవహరించిన తీరును బాధకరమన్నారు. ఒక ప్రధాన మంత్రి చనిపోతే ఆయన భౌతికగాయాన్ని కూడా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలోకి తరలించక పోవడం కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిస్థితి ఏమిటో అర్థం చేసుకోవాలన్నారు. చంద్రబాబు నేడు కాంగ్రెస్ పార్టీతో కూటమిగా ఏర్పాటు చేయడం చూస్తుంటే నాడు పి.వి.నరసింహారావుకు పట్టిన గతే చంద్రబాబుకు పట్టుతుందని ఆయన జోష్యంచెప్పారు. వారితో జతకట్టి తెలంగాణలో తెలుగుదేశం పార్టీ ఉన్న సీటు కూడా పోగొట్టుకొని వీధిన పడిందన్నారు. కాంగ్రెస్ పార్టీతో ఏ పార్టీ పొత్తుపెట్టుకుంటే ఆ పార్టీ భూస్థాపితమనే విషయాన్ని బాబు గుర్తుపెట్టుకోవాలని వారు హితవు పలికారు. ఎపి అభివృద్ధికి కట్టుబడిఉన్న సమాచారం ఇవ్వడంలో ఎపి ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తోందన్నారు. విభజన చట్టంలో పొందుపరిచిన 80 శాతం హామీలను నెరవేర్చిందని ఆయన తెలిపారు. ఉక్కు పరిశ్రమ స్థాపనకు డిసెంబర్ 2018వ తేదీన టాస్క్‌ఫోర్స్‌కు ఇవ్వవలసిన సమాచారం ఇవ్వకుండా కేంద్రంపై నిందలు వేయడం సమంజసం కాదన్నారు. రాష్ట్ర జిల్లాల అభివృద్ధి కోసం 100 కోట్ల నిధులను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఆంధ్ర ప్రజల అబివృద్ధికి పట్టుబడి ఉన్నామని మరోసారి రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. దేశంలో గ్రామీణ ప్రజల అభివృద్ధి కోసం, వారి సంక్షేమం కోసం అనేక పథకాలను మోడి ప్రవేశపెట్టడం జరిగిందన్నారు.

50 సంవత్సరాల పాలనలో మహిళలతో ఇళ్లలో దీపాలు కాంగ్రెస్ ప్రభుత్వం వెలిగించలేక పోయిందన్నారు. మోడి ప్రభుత్వం ఉజ్వల పథకంద్వారా ఉచితంగా 6 కోట్లమందికి వంట గ్యాస్ ఇవ్వడంజరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో కేంద్ర రాష్ట్ర బిజెపి నాయకులు సత్యకుమార్, పురందేశ్వరీ, మురళీధర్, సోమరాజువీర్రాజు, విష్ణువర్ధన్‌రెడ్డి, రమేష్ నాయుడు, కందుల రాజమోహన్‌రెడ్డి, శ్రీనాథ ˇరెడ్డి, శాంతారెడ్డి, అశోక్‌కుమార్, రాయలసీమ ప్రాంతాలకు చెందిన జిల్లా నాయకులు, బూత్ కమిటి నాయకులు, భారిగా మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.



గుజరాత్‌లో జరుగుతున్న గ్లోబల్ సమ్మిట్ సందర్భంగా హాజరైన ఉజ్బెకిస్తాన్ అధ్యక్షుడు షమాత్ మీర్జియా యొవ్‌తో ప్రధాని మోడీ ఆత్మీయ ఆలింగనం దృశ్యం

కోల్‌కతాకు బయలుదేరి వెళ్లిన చంద్రబాబు

అమరావతి,జనవరి18,ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి : టిడిపి జాతీయ అధ్యక్షుడు సిఎం నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం రాత్రి అమరావతి నుంచి ప్రత్యేక విమానంలో మంత్రులను వెంటబెట్టుకొని కోల్‌కత్తాకు బయలుదేరి వెళ్ళారు.బాబు వెంట రాష్ట్రమంత్రులు యనమల రామకృష్ణుడు,కళా వెంకట్రావు,నక్కా ఆనంద్‌బాబు, పార్టీ ఢిల్లీ అధికార ప్రతినిధి కంభంపాటి రామ్మోహనరావు బయలుదేరి వెళ్లారు. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి,తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ నేతృత్వంలో కోల్‌కత్తాలో కేంద్రప్రభుత్వానికి వ్యతిరేకంగా నిర్వ హిస్తున్న ర్యాలీలో పాల్గొనడానికి మమతా బెనర్జీ పిలుపుమేరకు బాబు తన మంత్రివర్గ సహచరులతో బయలుదేరి వెళ్లారు.

మహిళా సమ్మిట్‌కు గవర్నర్‌కు ఆహ్వానం

హైదరాబాద్, జనవరి 18, ప్రభాతవార్త: సైబరాబాద్‌లోని హైటెక్స్‌లో వచ్చే నెల 11వ తేదీన జరగనున్న మహిళా సమ్మిట్‌కు రావాలని కోరుతూ సైబరాబాద్ పోలీసు కమిషనర్ విశ్వనాథ్ చెన్నప్ప సజ్జనార్, గవర్నర్ నరసింహన్‌ను ఆహ్వాన పత్రికను అందించారు. రాజ్‌భవన్‌లో శుక్రవారం నాడు గవర్నర్ నరసింహన్‌ను సైబరాబాద్ కమిషనర్ ఈ మేరకు కలిసి పుష్పగుచ్ఛం అందించారు. గవర్నర్‌ను కలిసిన కలిసిన వారిలో కమిషనర్ సజ్జనార్‌తో పాటు సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ నిర్వాహకుడు కూడా వున్నారు.

ఐదుగురు ఐఎఎస్ అధికారుల బదలీ

విజయవాడ, జనవరి 18, ప్రభాతవార్త ప్రతినిధి: ఏపిలో ఐదుగురు ఐఏఎస్ అధికారులను ప్రభుత్వం బదలీ చేసింది.. గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శిగా ఆర్‌పి సిసోడియాను నియమించింది. పగో, విశాఖ జిల్లాల కలెక్టర్లను బదలీ చేసింది. విశాఖ జిల్లా కలెక్టర్‌గా కె భాస్కర్, పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్‌గా ప్రవీణ్‌కుమార్‌లను నియమించింది.

కెసిఆర్ రాక!

≫ కేసీఆర్ రిటర్న్ గిఫ్ట్ ఇస్తే అదే తరహాలో మూడు గిఫ్టులు ఇస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వయంగా శుక్రవారం ప్రకటించారు.అలాగే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉన్నతాధికారులు పలువురు మంత్రులు బిజేపి ప్రత్యేకహోదా,విభజన చట్టం హామీలు అమలు చేయకుండా ఓ పక్క ప్రభుత్వంపై దాడులు చేసుంటే హోదాను,విభజనచట్టాలను పోలవరంను అడ్డుకుంటున్న టిఆర్ఎస్‌తో వైఎస్సార్సీ అధినేత చేతులు కలిపారని ఆ వ్యవహారాన్ని టిడిపి శ్రేణులు ప్రజల్లోకి తీసుకెళుతున్నారు.అంతే కాకుండా వైసీపీ నేతల్లో కీలకంగా ఉన్న నేతలను పలువురు బీజేపి నేతలు పలువురు కాం గ్రెస్ సీనియర్ నేతలను టిడిపిలోనికి రప్పించడానికి టిడిపి అధిష్టానం సర్వశక్తులు ఒడ్డుతున్నట్లు తెలుస్తోంది.కెసిఆర్‌తో చేతులు కలపడం వలన ఎంఐఎం అధినేత ఆసదుద్దీన్ ఓవైసీని రాష్ట్రానికి ఆహ్వానించి మైనార్టీ ఓటర్లను ఆకర్షించే విధంగా వైఎస్సార్సీ అధిష్టానం భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే టిడిపి మైనార్టీలకు పెద్దపీత వేసి రాష్ట్రస్థాయిలో 11పదవులు ఇవ్వడం మైనార్టీ సంక్షేమం కోసం ఆనేక పథకాలు ప్రారంభించారు.

వీటన్నింటి దృష్ట్యా మైనార్టీ ఓటు బ్యాంకును చీల్చడానికి కేసీఆర్,ఓవైసీతో జత కడుతున్న నేపథ్యంలో టిడిపి అధిష్టానం ముందస్తు జాగ్రత్తపడి అనేక చర్యలు తీసుకొంది. వైఎస్సార్సీ అధినేత వాటన్నింటిని అధిగమించడానికి కెసిఆర్‌తో చేతులు కలుపుతున్నారని రాజకీయ కోణంలో ఆలోచిస్తుండగా ఆయన వ్యూహాలను దెబ్బతీయడానికి టిడిపి కెసిఆర్ రాష్ట్రప్రయోజనాలను దెబ్బకొడుతున్నారని ప్రజల్లోకి తీసుకెళుతున్నారు. అంతేకాకుండా వైఎస్సార్సీ, టీఆర్ఎస్‌లు కతకట్టి ప్రజల్లో అశాంతిని నెలకొల్పడానికి తమను రెచ్చగొడుతున్నారని ఇరుపార్టీలను నరేంద్రమోడీ ప్రొత్సహిస్తున్నారని ముగ్గురుమోడీలు ఏకమైయ్యారని ప్రజల్లో ఆముగ్గరి కార్యకలాపాలపై చైతన్య తీసుకురావడానికి టిడిపి అధిష్టానం వేగంగా పావులు కదుపుతున్నట్లు తెలుస్తోంది.దీంతో పలువురు వైఎస్సార్సీ నేతలు కెసిఆర్‌తో జతకట్టడం వలన రాజకీయంగా నష్టం కలిగే అవకాశం కూడా లేకపోలేదని భావిస్తున్నారు.

వారం - వర్జ్యం

19-1-2019 శనివారం
శ్రీ విళంబినామ సంవత్సరం, ఉత్తరాయణం, పుష్యమాసం, శుక్లపక్షం, కార్తె పూర్వాషాఢ
త్రయోదశి సా. 5.34
మృగశిర ఉ. 10.32
వ. సా. 6.05-7.32
రా. ఉ. 9.00-10.30
యమ మ. 1.30-3.00

వార్తాఫలం

మేషం: ఉన్నతమైన గౌరవం, కీర్తి ప్రతిష్టలు పొందుతారు. సంతోషంగా ఉంటారు.

వృషభం: అభిలాష నెరవేరుతుంది. ప్రయత్నం ఫలిస్తుంది. కొన్ని సాహసోపేత పనులు చేస్తారు.

మిథునం: ధన లాభం. కులాచారములయందు శ్రద్ధయు, గృహలాభాలు కలుగుతాయి.

కర్కాటకం: ఉన్నతమైన గౌరవం, కీర్తి ప్రతిష్టలు పొందుతారు. సంతోషంగా ఉంటారు.

సింహం: మంచి యోగకాలం. మీ మాటలు చెలామణి అవుతాయి. క్రీడాకారులకు సంతోషం.

కన్య: ఉన్నతమైన గౌరవం, కీర్తి ప్రతిష్టలు సంపాదింతురు. సంతోషంగా ఉంటారు.

తుల: సాంఘిక సంబంధాలు పెరిగి గౌరవాలు పొందుతారు. ఆధ్యాత్మిక సభలు చూస్తారు.

వృశ్చికం: ఉన్నతమైన గౌరవం. కీర్తి ప్రతిష్టలు పొందుతారు. సంతోషంగా ఉంటారు.

ధనస్సు: సాంఘిక సంబంధాలు పెరిగి గౌరవాలు పొందుతారు. ఆధ్యాత్మిక సభలు చూస్తారు.

మకరం: ఉన్నతమైన గౌరవం. కీర్తి ప్రతిష్టలు సంపాదింతురు. సంతోషంగా ఉంటారు.

కుంభం: మీ మాట విలువకు గౌరవం తగ్గును. మీ జీవితంలో ఒక అడుగు ముందుకు వేస్తారు.

మీనం: కొంతవరకు శుభమును రాహువు ఇచ్చుటచే శని బాధలు తట్టుకొనుటకు వీలగును.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

SINGAM KUIL ORANGE FRIDAY : Draw No:188 DrawDate on:18/01/19

SINGAM SERIES
1st Prize Rs.50,000/- 385021
2nd Prize Rs.7,000/- 51980
3rd Prize Rs.3,500/-
21659 41870 42940 53622 70400
76051 78722 81294 85308 89674
4th Prize Rs.200/-
1466 1991 2326 2961 4689 5451 8558
8863 9166 9355
5th Prize Rs.100/-
2047 2441 4468 5022 6691 6694 7115
7827 8166 8930
6th Prize Rs.50/-
0174 2002 3407 5320 6342 7616 9146
0233 2027 3712 5333 6456 7725 9364
0436 2040 3841 5371 6571 7935 9372
0471 2117 4079 5518 6590 8048 9381
0640 2309 4244 5831 6632 8236 9413
1054 2369 4287 5869 6768 8254 9492
1084 2465 4325 5928 6959 8318 9660
1239 2492 4360 5999 7066 8369 9723
1409 2661 4430 6067 7085 8534 9796
1486 2818 4475 6183 7225 8565 9853
1517 2840 4666 6191 7272 8575
1554 2855 5027 6215 7339 8758
1650 2890 5232 6250 7483 8834
1738 3031 5288 6296 7509 9122
1916 3336 5304 6318 7515 9123

KUIL SERIES
1st Prize Rs.50,000/- 516139
2nd Prize Rs.7,000/- 65373
3rd Prize Rs.3,500/-
01917 19658 25296 26914 30681
36977 50226 53750 81618 90922
4th Prize Rs.200/-
2679 2970 3453 3934 4713 4739 5113
5260 7259 7933
5th Prize Rs.100/-
0221 1645 2562 3495 3977 4250 5927
7436 9165 9441
6th Prize Rs.50/-
0458 1913 3536 4782 6008 7284 9228
0504 1935 3915 4795 6009 7302 9238
0542 1953 4042 4812 6083 7334 9291
0685 1973 4070 4880 6167 7350 9304
0702 2411 4082 4986 6171 7721 9338
0770 2586 4106 5018 6244 8178 9434
0989 2622 4196 5056 6557 8365 9481
1012 2713 4272 5064 6597 8420 9547
1093 2737 4282 5343 6638 8619 9808
1267 2777 4331 5419 6759 8657 9860
1280 2784 4483 5662 6961 8785
1559 3067 4512 5755 7002 8835
1582 3216 4567 5819 7011 8980
1770 3269 4601 5905 7055 9108
1858 3329 4766 5910 7178 9221

ROSA DEER GOLD FRIDAY : Draw No:188 DrawDate on:18/01/19

ROSA SERIES
1st Prize Rs.50,000/- 693336
2nd Prize Rs.7,000/- 86408
3rd Prize Rs.3,500/-
00176 06269 07055 12170 54805
60092 73617 88583 95445 96866
4th Prize Rs.200/-
0119 1843 2990 3578 3706 3975 6078
6163 6308 9957
5th Prize Rs.100/-
0072 0261 0585 0819 3919 5120 5991
6441 7765 8706
6th Prize Rs.50/-
0007 1511 2789 3900 5411 7702 8892
0267 1617 2841 3940 5433 7705 8948
0302 1879 2870 4021 5834 7768 8983
0450 1925 2871 4220 6286 7837 9007
0566 2081 2973 4257 6388 7846 9366
0801 2119 2988 4345 6549 7871 9598
0809 2188 3077 4400 6616 8020 9736
1016 2206 3201 4423 6665 8073 9861
1092 2323 3602 4589 7003 8291 9893
1122 2527 3615 4699 7322 8311 9946
1158 2534 3625 5092 7363 8580
1175 2699 3636 5159 7527 8608
1230 2704 3677 5183 7556 8697
1391 2749 3790 5237 7579 8751
1509 2758 3822 5355 7677 8814

DEER SERIES
1st Prize Rs.50,000/- 236616
2nd Prize Rs.7,000/- 45338
3rd Prize Rs.3,500/-
02231 11675 23186 26093 33780
57893 58837 66061 67504 67980
4th Prize Rs.200/-
0069 0993 1132 1202 1485 2435 3048
8636 9074 9164
5th Prize Rs.100/-
0668 1453 2106 2893 4922 6070 7421
7840 9628 9783
6th Prize Rs.50/-
0010 1669 3296 4911 5944 7362 8822
0100 1740 3377 4927 6066 7430 9054
0132 1780 3479 4975 6126 7473 9212
0198 1886 3483 5124 6236 7479 9223
0243 2291 3593 5151 6298 7692 9340
0250 2306 3648 5442 6481 7719 9560
0427 2488 3739 5496 6485 7783 9612
0441 2526 3786 5594 6635 7982 9652
0546 2581 3925 5599 6683 7987 9671
0609 2596 4174 5631 6749 8027 9754
0646 2671 4226 5746 6820 8111
1009 2914 4655 5810 6868 8274
1467 2931 4728 5813 6911 8356
1639 3072 4747 5853 7171 8469
1646 3172 4820 5938 7237 8510

THANGAM NALLANERAM CHARM FRIDAY
Draw No:188 DrawDate on:18/01/19

THANGAM SERIES
1st Prize Rs.50,000/- 199121
2nd Prize Rs.7,000/- 71127
3rd Prize Rs.3,500/-
03030 07907 19998 22912 45398
50350 51533 71769 75025 98769
4th Prize Rs.200/-
1365 4478 4650 5205 5277 7691 8140
8496 8530 9704
5th Prize Rs.100/-
0652 1721 2694 6029 7038 7315 8082
8378 9727 9802
6th Prize Rs.50/-
0004 1085 2698 4408 5830 7881 9055
0219 1124 2735 4575 6018 8015 9276
0348 1153 2885 4652 6048 8066 9477
0452 1241 2886 4768 6277 8094 9479
0462 1354 2994 4804 6445 8175 9536
0535 1378 3252 4895 6514 8211 9565
0554 1421 3274 5029 6675 8397 9599
0703 1539 3285 5044 6846 8412 9714
0794 1743 3665 5048 6925 8587 9840
0889 2001 3771 5059 7032 8618 9981
0938 2048 3983 5197 7161 8662
0948 2192 4026 5214 7221 8744
0956 2421 4063 5357 7257 8940
1038 2572 4124 5509 7374 8964
1043 2632 4364 5553 7502 9049

NALLANERAM SERIES
1st Prize Rs.50,000/- 671479
2nd Prize Rs.7,000/- 61678
3rd Prize Rs.3,500/-
01236 03923 11841 18293 36961
41218 60984 68101 78025 87217
4th Prize Rs.200/-
0130 0171 0276 0931 1192 4498 4625
5019 7756 9443
5th Prize Rs.100/-
0136 0666 1897 3306 3630 3773 4148
7466 7882 8559
6th Prize Rs.50/-
0034 1588 2908 5096 6186 7663 8954
0070 1603 3032 5106 6323 7749 8975
0201 1791 3179 5321 6406 7909 9196
0410 1994 3262 5340 6508 7912 9323
0480 2054 3487 5417 6529 8122 9503
0682 2073 3564 5438 6601 8155 9516
0896 2262 3950 5461 7076 8200 9636
0908 2357 3978 5483 7105 8278 9825
0985 2376 4004 5484 7122 8287 9966
1013 2432 4048 5563 7233 8560 9990
1130 2433 4087 5670 7266 8605
1208 2457 4117 5793 7496 8700
1350 2521 4299 5861 7498 8721
1494 2523 4516 5874 7536 8728
1544 2618 4994 6015 7612 8895

KUMARAN VISHNU STORM FRIDAY
Draw No:188 DrawDate on:18/01/19

KUMARAN SERIES
1st Prize Rs.50,000/- 286693
2nd Prize Rs.7,000/- 00874
3rd Prize Rs.3,500/-
00893 01828 10644 34485 39378
56063 59065 72685 73144 78092
4th Prize Rs.200/-
2902 3652 4535 5141 5289 5829 7070
7552 8598 9765
5th Prize Rs.100/-
0109 2657 3051 3855 4745 6164 6602
8171 8192 8630
6th Prize Rs.50/-
0042 1400 2884 4829 6095 7657 9243
0172 1601 3099 4966 6115 7686 9283
0217 1681 3133 4970 6220 7700 9318
0264 1717 3236 5004 6371 7774 9342
0388 1757 3318 5030 6418 7853 9668
0600 1952 3323 5038 6543 8079 9697
0650 2008 3538 5045 6591 8196 9721
0853 2152 3702 5368 6864 8227 9798
0884 2154 3963 5613 7035 8268 9814
0897 2172 4005 5654 7215 8501 9859
1052 2219 4007 5742 7274 8639
1057 2358 4119 5794 7277 8768
1238 2379 4212 5946 7291 8797
1261 2560 4438 5959 7438 8875
1371 2755 4620 5974 7441 9162

VISHNU SERIES
1st Prize Rs.50,000/- 563584
2nd Prize Rs.7,000/- 44174
3rd Prize Rs.3,500/-
23729 29372 32540 36142 40109
42656 66296 85153 86944 97156
4th Prize Rs.200/-
2974 3662 3918 4041 4855 5833 5963
6976 8071 9250
5th Prize Rs.100/-
2125 2330 3766 3834 4073 6150 6550
6815 9773 9903
6th Prize Rs.50/-
0067 1073 3291 4568 5909 7423 8953
0158 1195 3348 4671 5936 7628 9011
0205 1231 3371 4765 5968 7712 9014
0222 1362 3429 4817 6148 7785 9069
0329 1817 3471 4860 6160 7786 9086
0359 1977 3498 4870 6256 7830 9102
0382 2112 3962 4918 6310 7887 9371
0393 2370 3972 5090 6505 7991 9845
0429 2452 4017 5184 6599 8081 9881
0610 2516 4146 5246 6629 8115 9978
0723 2937 4172 5441 6854 8206
0737 2954 4359 5532 6885 8455
0816 3154 4434 5562 7064 8701
0828 3165 4464 5578 7283 8743
0870 3208 4564 5857 7367 8770

SWARNALAXMI DIAMOND FRIDAY
Draw No:188 DrawDate on:18/01/19

SWARNALAXMI SERIES
1st Prize Rs.50,000/- 419685
2nd Prize Rs.7,000/- 92128
3rd Prize Rs.3,500/-
00394 07480 08555 16297 47798
62672 63962 65286 71292 88223
4th Prize Rs.200/-
0415 0500 0872 2077 2483
3789 6123 6519 6596 7168
5th Prize Rs.100/-
1272 2141 2241 3198 4184
6365 7988 8780 9878 9968
6th Prize Rs.50/-
0056 0690 1224 1874 2467 3408 4983 5448 6210 6865 7412 8000 8368 9194 9710
0140 0743 1366 1997 2878 3460 5034 5860 6227 6920 7537 8089 8476 9219 9848
0188 0804 1426 2228 3085 3493 5118 5921 6283 7017 7575 8172 8483 9354
0300 0903 1503 2316 3101 4110 5231 6000 6496 7073 7622 8232 8536 9520
0422 0944 1620 2359 3185 4200 5244 6002 6637 7149 7773 8338 8923 9555
0425 0955 1776 2365 3354 4599 5305 6088 6692 7197 7810 8344 8971 9577
0677 1028 1827 2459 3401 4865 5379 6090 6721 7262 7888 8363 9112 9597

సత్తా నిరూపణకే మమత మెగార్యాలీ నేడే

- చంద్రబాబు సహా ముగ్గురు ముఖ్యమంత్రులు రాక
- 18 పార్టీల నేతల కలయిక
- ర్యాలీ చరిత్రాత్మకమంటున్న మమత

కోల్‌కత్తా, జనవరి 18: సార్వత్రిక ఎన్నికలకు ముందుగానే తన సత్తాఏమిటో నిరూపించేందుకు పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సిద్ధం అవుతున్నారు. మరో పక్క బిజెపి జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా నేతృత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం లోక్‌సభ నియోజక వర్గాల్నీ కలిసివచ్చే విధంగా రథయాత్రలు ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో మమతా శనివారం నిర్వహిస్తున్న మెగా ర్యాలీకి దేశవ్యాప్తంగా అత్యంత ప్రాధాన్యత సంత రించుకుంది. ఈ ర్యాలీకి ముగ్గురు ముఖ్యమం త్రులు పాల్గొం టున్నట్లు టిఎంసి నేతలు ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ కూడా మెగార్యాలీలో పాల్గొంటామని ప్రకటించిన సంగతి తెలిసిందే. రాహుల్, సోనియాలస్థానంలో కాంగ్రెస్ పార్టీ తమ ప్రతినిధులను ర్యాలీకి పంపించాలని నిర్ణయించింది. కోల్‌కత్తాలోని బ్రిగేడ్‌పేరేడ్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న ఈ ర్యాలీకి దేశవ్యాప్తంగా మొత్తం 18 మంది టాప్ నాయకులు హాజరవుతున్నారు. వారిలో ముగ్గురు ముఖ్యమంత్రులు సైతం హాజరవుతుండటంతో మమతా ర్యాలీకి దేశవ్యాప్త ప్రాధాన్యతను సంతరించు కుంది. నరేంద్రమోడీ ప్రభుత్వంతో ఉప్పునిప్పుగా నడుస్తున్న మమత ప్రభుత్వం ఎట్టిపరిస్థితుల్లోను బెంగా ల్‌పై పట్టువదులుకునే స్థితిలోలేదు. ఆపరిస్థితి తలెత్త బోదని, వామపక్షాలకు కంచుకోటగా నిలిచిన రాష్ట్రంలో టిఎంసి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసి సమర్థవంతంగా నెట్టుకొస్తున్న బెంగాల్‌పై మోడీ ప్రభుత్వం దృష్టిపెట్టింది. సార్వత్రిక ఎన్నికల్లో బెంగాల్‌లోని 22 స్థానాలు గెలుచుకోవాలని అమిత్‌షా ముందే లక్ష్యం నిర్దేశించారు. ఇందుకు అనుగుణంగానే టిఎంసినుంచి ఎంపిని పట్టుకువచ్చి రాష్ట్ర బిజెపి నేతగా చేసారు. పార్టీపరమైన బలం బలహీనతలతో ముందస్తువ్యూహాలను వేస్తూ మమతను కట్టడి చేయాలన్న బిజెపి వ్యూహానికి ప్రతివ్యూహం బెంగాల్ ముఖ్యమంత్రి అమలుచేస్తున్నారు. మమతా బెనర్జీ నిర్వహిస్తున్న ర్యాలీకి సమ్యై భారత్ ర్యాలీ అన్న పేరును పెట్టారు. ఇదొక చరిత్రాత్మక కార్యక్రమమని ఆమె వర్ణించారు. సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మల్లిఖార్జున్‌ఖర్గే ఈ ర్యాలీకి వస్తారని, అభిషేక్ మనుసింఘ్వి కూడా ఉంటారని వెల్లడించారు. అయితే ఫెడరల్ ఫ్రంట్‌పై మాత్రం ఆమె పెదవి విప్పడంలేదు. అయితే ఇతర పార్టీ నాయకులు చేస్తున్న వాదనను కూడా వినాల్సిన అవసరం ఉందని ఆమె చెపుతూ వస్తున్నారు. అయితే ర్యాలీకి వచ్చే నేతల వివరాలను బట్టి ఆమె భవిష్యత్ కార్యాచరణ ఉంటుం దని అంచనా. 2019 సార్వత్రిక ఎన్నికల్లో బిజెపికి వ్యతిరేకంగా ఒకేవేదికను ఏర్పాటుచేసేందుకు ఈ వేదిక తోడ్పడుతుందని నేతలు చెపుతున్నారు. ముగ్గురు ముఖ్యమంత్రుల్లో కర్ణాటక ముఖ్యమంత్రి కుమారస్వామి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ తదితరులతోపాటు ఇతర పార్టీలకు చెందిన కీలక నాయకులు సైతం హాజరవుతున్నట్లు బెనర్జీ వెల్లడించారు. ఇక సమాజ్‌వాది పార్టీనుంచి అఖిలేష్‌యాదవ్, మాజీ ప్రధాని దేవేగౌడ, డిఎంకె అధ్యక్షుడు ఎంకె స్టాలిన్‌లు వస్తున్నట్లు వెల్లడించారు. అరవింద్ కేజ్రీవాల్, తేజస్వియాదవ్‌లు కూడా ర్యాలీకి వస్తారన్నారు. ర్యాలీకివచ్చే నేతల జాబితా పెద్దదే ఉందని, మాజీ ముఖ్యమంత్రులు సైతం ఉన్నారన్నారు. జమ్ముకాశ్మీర్‌కు సంబంధించి ఫరూఖ్, ఒమర్ అబ్దుల్లా, బాబులాల్ మరాండి, హేమంత్ సోరెన్‌లు జార్ఖండ్ నుంచి, మిజోరమ్‌నుంచి లాల్‌తన్హవాలా, జెగాంగ్ అపాంగ్‌లు సైతం ర్యాలీనుద్దేశించి ప్రసంగిస్తారని మమతా బెనర్జీ వెల్లడించారు. సీనియర్ నాయకులు ఎల్‌జెపి నాయకుడు శరద్‌యాదవ్, సతీష్‌మిశ్రావంటి నాయకులు సైతం వేదికపై ఉంటారని ఆమె ధృవపరిచారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితులను బట్టిచూస్తుంటే మమతాబెనర్జీ కాంగ్రెస్ వ్యతిరేక వైఖరి నుంచి ఇపుడు బిజెపి వ్యతిరేక ప్లాట్‌ఫామ్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించింది.


మమతా బెనర్జీ

ఫెడరల్ ఫ్రంట్‌పరంగా కాంగ్రెస్ నాయకులు రాష్ట్రంలో మాట్లాడుతూ ఈ కూటమివల్ల రాష్ట్రంలో బిజెపివ్యతిరేక ఓట్లను చీలుస్తుందన్న వాదనలను తెచ్చారు. ఫెడరల ఫ్రంట్‌పై మమతా ముందురోజు మాట్లాడుతూ ప్రాంతీయ పార్టీలే నిర్ణయాత్మకశక్తిగా మారతాయని అన్నారు. దీన్నిబట్టి చూస్తుంటే ఆమె కాంగ్రెస్‌కు వ్యతిరేకంగాను, బిజెపికి వ్యతిరేకంగాను ఉన్న కూటమివైపే వెళతారని చెపు తున్నారు. ఇది ప్రజల మహాకూటమి అని, అన్ని రాజకీయ పార్టీలకు చెందిన ప్రజలుంటారని, అయితే చివరకు ఏపార్టీ అయినా ప్రజలతో కొనసాగాల్సిందేనని అన్నారు. అయితే ఈ పార్టీలు కూటమిలపై తాను ఎలాంటి అభిప్రాయాలు చెప్పలేనని, అయితే వాటి అభిప్రాయలను మాత్రం వింటామని చెప్పారు. అలాగే ఆమె కాంగ్రెస్ పార్టీ, మరే ఇతర పార్టీఅయినా ఎన్నిసీట్లు గెలుచుకుంటుందన్న అంశాలను కూడా ప్రస్తుతానికి పక్కన పెడుతున్నారు. బిజెపి దేశవ్యాప్తంగా వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో 125 స్థానాలకు మించి గెలవలేదని, 125 గెలవడమే ఎక్కువ అని మమతా ఎద్దేవా చేస్తున్నారు. ర్యాలీకి కేరళ ముఖ్య మంత్రి పినరయి విజయన్‌ను కూడా ఆహ్వానించామని, అయితే ఆమె ఆహ్వానానికి స్పందన రాలేదని తేలింది. ప్రస్తుత మెగార్యాలీ 1977, 1989నాటి ర్యాలీలతో పోలుస్తున్నారు. ఆనాడు జయప్రకాష్ నారాయణ్, జ్యోతిబస్సులు మెగారాలీలను నిర్వహిం చారు. బసు, అటల్ బిహారీ వాజ్‌పేయి 1989లో మెగార్యాలీ నిర్వహించారు. ఇపుడు మమతా బెనర్జీ కూడా అంతకుమించిన స్థాయిలో ర్యాలీని నిర్వహించి తన సత్తాను బిజెపికి చాటి చెప్పాలని చూస్తున్నారు.

కర్ణాటకలో ముదురుతున్న ముసలం

- రిసార్టుల్లో కొనసాగుతున్న ఎమ్మెల్యేల శిబిరాలు

బెంగళూరు, జనవరి 18: కర్ణాటక రాజకీయాలు రోజురోజుకూ మారిపోతున్నాయి. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఎమ్మెల్యేలునలుగురు పార్టీ సమావేశానికి రాకపో వడంపై పార్టీ పరంగా వారికి నోటీసులు జారీచేసారు. కాంగ్రెస్ శాసనసభా పక్ష సమావేశానికి నలుగురు ఎమ్మెల్యేలు హాజరుకాకపోవడంతో మొత్తం ఎమ్మెల్యేలను రిసార్టులకు తరలించారు. శుక్రవారం సాయంత్రం తమతో ఉన్న ఎమ్మెల్యేలు అందరినీ రిసార్టులకు తరలించారు. సిఎల్‌పి సమావేశం అనంతరమే పార్టీ తక్షణమే నిర్ణయాన్ని ప్రకటించింది. నలుగురు రెబెల్ ఎమ్మెల్యేలు హాజరుకాకపోవడంపై కూడా పార్టీ తీవ్రంగా పరిగణించింది. సిఎల్‌పి సమావేశం పార్టీ బలప్రదర్శనను సూచిస్తోంది. మాజీ ముఖ్యమంత్రి, సీనియర్‌కాంగ్రెస్ నాయకుడు సిద్ధరామయ్య హెచ్చరికలను సైతం ఎమ్మెల్యేలు బేఖాతరుచేయడంతో ఇపుడు కాంగ్రెస్ పార్టీలోనే అంతర్యుద్ధం ముదిరిందని చెప్పాలి. నలుగురు ఎమ్మెల్యేలు గైర్హాజరు అయినా ఇప్పటికిప్పుడు ఎలాంటి ప్రమాదంలేదని సంకీర్ణ కూటమి నేతలు చెపుతున్నారు. కాంగ్రెస్ జెడిఎస్ ప్రభుత్వం ఏర్పడి ఏడునెలలు మాత్రమే అయింది. వెనువెంటనే అవిశ్వాసానికి మళ్లీ దారితీయడంపై ఇరువైపులా ఆందోళన వ్యక్తం అవుతున్నది. సిఎల్‌పి అనంతరం సిద్దరామయ్య మీడియాతో మాట్లాడుతూ ఎమ్మెల్యేలకు సంజాయిషీ నోటీసులు జారీచేసామని, పార్టీ హైకమాండ్‌కు సైతం సమాచారం ఇచ్చినట్లు తెలిపారు. తదుపరి చర్యలు తీసుకునేముందు వారి పేర్లను హైకమాండ్‌కు పంపించా మన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేల అదృశ్యంపై బిజెపి ప్రధాన కార్యదర్శి పి.మురళీదర్‌రావు


రిసార్టుల్లో కర్నాటక ఎంఎల్‌ఏలు

మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో అంతర్గతంగా ముసలం ప్రారం భమయిందని ఈ ఘటనలు రుజువు చేస్తున్నాయని అన్నారు. గైర్హాజరయిన వారిలో మాజీ కర్ణాటక మంత్రి రమేష్ జర్కి హోలితోపాటు మరో ముగ్గురు ఉన్నారు. కాంగ్రెస్ పార్టీకి అంతర్గత సమస్యలు పెరిగి పోయాయని, అందువల్లనే వారు సిఎల్‌పి సమావేశం నిర్వహించి వారి బలాన్ని ప్రదర్శించుకోవాలని చూస్తున్నారని మురళీధర్‌రావు చెప్పారు. కర్ణాటక బిజెపి వ్యవహారాలకు మురళీధర్‌రావు ఇన్‌ఛార్జిగా వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే. ఇక సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మల్లిఖార్జున్‌ఖర్గే ప్రధాన మంత్రి నరేంద్రమోడీపై ధ్వజమెత్తుతూ పార్టీ ఎమ్మెల్యేలను నియంత్రించి తన అదుపులోనికి తీసుకోవాలని చూస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలపై సిబిఐ, ఇడి, ఆదాయపుపన్ను శాఖలతో బెదిరింపులకు పాల్పడి తమవైపునకు తిప్పుకునే కుట్రలుచేస్తున్నారని తద్వారా కర్ణాటకలో సంకీర్ణకాంగ్రెస్ ప్రభుత్వాన్ని అస్థిరపరచాలన్న కుట్రలు చేస్తున్నట్లు ఆరోపించారు. అయితే వారి ప్రలోభాలకు కాంగ్రెస్ నాయకులు లొంగరని, తమ వైపు పటిష్టంగా ఉన్నారని అన్నారు. ఇదిలా ఉండగా కర్ణాటక బిజెపి రాజకీయాలుసైతం శరవేగంగా మారుతున్నాయి. 104 మంది ఎమ్మెల్యేలతో బిజెపి అధినేత యడ్యూరప్ప మొత్తం ఎమ్మెల్యేలు అందరినీ గురగ్రామ్‌కు తరలించారు.

ఎన్ఐఏ కస్టడీకి జంటహత్య కేసు నిందితులు

◆ విశాఖ సెంట్రల్ జైలుకు తరలింపు

ప్రభాతవార్త, విశాఖపట్నం: అరకు ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే సివేరి సోమల హత్య కేసు నిందితులను ఎన్ఐఏ కస్టడీకి అప్పగిస్తూ శుక్రవారం కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసునకు సంబంధించి ప్రాథమిక దశలో సిట్ దర్యాప్తు నిర్వహించింది. అప్పట్లోనే నిందితులుగా పేర్కొంటూ సుబ్బారావు, ఈశ్వరి, శోభన్‌లను సిట్ అధికారులు అరెస్టు చేశారు. ఈ కేసు దర్యాప్తు ఎన్ఐఏ చేతుల్లోకి వెళ్ళిన అనంతరం మరికొంత మందిని అదుపులోకి తీసుకొని దర్యాప్తు నిర్వహించారు. ఇదే కేసులో మరో ముగ్గురు నిందితులకు ఈనెల 31 తేదీ వరకూ ఎన్ఐఏ కోర్టు రిమాండ్ విధించింది. నిందితులను విశాఖపట్నం జైలుకు తరలించనున్నారు. ప్రస్తుతం ఈ కేసును ఎన్ఐఏ అధికారులు దర్యాప్తు నిర్వహిస్తున్నారు.

ఎపిలో పలువురు ఐపిఎస్‌లు బదలీ

◆ విశాఖ రేంజ్ డీఐజీగా పాల్‌రాజ్

ప్రభాతవార్త, విశాఖపట్నం : రాష్ట్రంలో పలువురు ఐపీఎస్‌లను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. శాంతి భద్రతల ఎడిషనల్ డీజీగా ఎ.రవిశంకర్‌ను నియమించింది. రవాణా శాఖ కమిషనర్ బాల సుబ్రమణ్యంను ఎడిషనల్ డీజీగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. కృపానంద్ త్రిపాఠీ ఉజాలకు హోంగార్డ్స్ ఎడిషనల్ డీజీగా పదోన్నతి కల్పించారు. లాజిస్టిక్స్ ఎడిషనల్ డీజీగా హరీష్‌కుమార్ గుప్తాను నియమించింది. అలాగే గ్రేహౌండ్స్ ఐజీగా వినీత్ బ్రిజ్‌లాల్, ఏలూరు రేంజ్ డీఐజీగా త్రివిక్రమ్ వర్మ, విశాఖ రేంజ్ డిఐజీగా పాల్ రాజ్‌ను నియమించింది. ఇక్కడ పనిచేస్తున్న డీఐజీ శ్రీకాంత్‌కు టెక్నికల్ సర్వీసెస్ డీఐజీగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

వచ్చేది అస్థిర ప్రభుత్వమే!

◆ కేంద్ర మంత్రి జయంత్‌సిన్హా



ముంబయి, జనవరి 18: సార్వత్రిక ఎన్నికల అనంతరం వచ్చేది అస్థిర ప్రభుత్వ మేనని కేంద్ర మంత్రి జయంత్‌సిన్హా పేర్కొన్నారు. ప్రస్తుతం జరుగుతున్న సమీకరణాలను పరిగణనలోనికి తీసుకుంటే వచ్చే ప్రభుత్వం ఎంతమాత్రం పటిష్టమైన ప్రభుత్వం ఏర్పాటు కాలేదని పేర్కొన్నారు. ఈ పరిస్థితిని ఇపుడు దేశప్రజలకు స్పష్టంగా తెలియజెప్పాల్సిన అవసరం ఉందని, దేశంలో జరుగుతున్న మార్పులను గమనించి ప్రజలకు వివరిం చాలనికోరారు. ఇదేపరిస్థితి ఇలాగే కొనసాగితే వచ్చే ఎన్నికల అనంతరం పటిష్టమైన ప్రభుత్వం ఏర్పాటుచేయలేమని, ఈపరిస్థితి భారత్‌కు ఎంతమాత్రం సరికాదని ఆయన పేర్కొన్నారు. సిఎన్‌బిసి ఇండియా బిజినెస్ అవార్డుల సదస్సులో ఆయన పాల్గొని ప్రసంగించారు. హిందీ రాష్ట్రాల్లో బిజెపి దెబ్బతిన్న అంశాలను పరిగణనలోనికి తీసుకుని జయింత్ చేసిన వ్యాఖ్యలు ఇపుడు ఎంతో ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. ఇదే కార్యక్రమంలో పాల్గొన్న పారిశ్రామికవేత్త సజ్జన్‌జిందాల్ మాట్లాడుతూ దేశంలో ఎన్నికల్లో అత్యంత సమస్యాత్మక కార్యాచరణ అని అన్నారు. వచ్చే ప్రభుత్వంపై ఆయన మాట్లాడుతూ ఎన్నికలనంతరం దేశంలో ప్రభు త్వ రంగంలోని కంపెనీల్లో క్షీణత ఎదురవుతుందని అన్నారు. బ్యాంకింగ్ అధిపతి ఉదయ్‌కోటక్ జిందాల్ భావనతో ఏకీభవించారు. ప్రైవేటురంగం ప్రభుత్వరంగంపై పట్టుతో ఉంటుందని తాను చెప్పలేనని, అయితే కంపెనీల్లో ప్రజల భాగస్వామ్యం మాత్రం పెరుగుతుందని అన్నారు. రిజర్వు బ్యాంకు వచ్చే సమీక్షా సమావేశాల్లో 0.50 శాతం రెపోరేట్లను కోత విధించాల్సిన అవసరం ఉందని ఉదయ్ కోటక్ పేర్కొన్నారు. అంతే కాకుండా నగదు నిల్వల నిష్పత్తిని కూడా తగ్గించాల్సిన అవసరం ఉందన్నారు.

జులై నాటికి ఇస్రో ఎస్ఎస్ఎల్‌వి రెడీ!

ఇస్రో ఛైర్మన్ కె.శివన్



బెంగళూరు, జనవరి 18: భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) ఆధ్వర్యం లో కొత్త శాటిలైట్ ప్రయోగ వాహికను రూపొంది స్తున్నట్లు వెల్లడించింది. 72 గంటల్లోపు సిద్ధం అవుతుందని, ఈ ఎస్ఎస్ఎల్‌వి 300 నుంచి 500 కిలోల బరువున్న ఉపగ్రహాలను అంతరిక్షంలోనికి పంపించగలుగుతుందని ఇస్రో ఛైర్మన్ శివన్ వెల్లడించారు. ఇస్రో శాస్త్రవేత్తలు ఈ ఉపగ్రహ వాహిక నౌకపై ఉపగ్రహాలను శాస్త్రీయ పరిశోధనలకు వినియోగించేందుకు వినియోగిస్తామని చెపుతున్నారు. ఈ ఎస్ఎస్ఎల్‌వి సామర్థ్యాన్ని నిఘా ప్రయోగాలకుసైతం వినియోగి స్తామన్నారు. ఎస్ఎస్ఎల్‌వి మొట్టమొదటి వాహికను ఈ ఏడాది జులైలోనే ప్రారంభిస్తామని, ఈ ఎస్ఎస్ఎల్‌వి 500 కిలోల పేలోడ్‌తో పని చేస్తుందని అన్నారు. అలాగే ఆరుగురు వ్యక్తులు సైతం ప్రయాణించే వీలుంటుందని, ఇదొక సృజనాత్మక పరిశోధనలకు నిదర్శనమని అన్నారు. ఘనింధనంతో నడుస్తుందని, ఎస్ఎస్ఎల్‌వి అత్యంత చిన్నదైన, ఎంతో అందు బాటు వ్యయంతో రూపొందించిన ప్రయోగవాహికగా పని చేస్తుందని అన్నారు.

పిఎస్ఎల్‌వి తయారీలో పదోవంతు ఖర్చు తో ఎస్ఎస్ఎల్‌విని రూపొందించవచ్చన్నారు. చిన్న బాక్సులు పంపిణీ కోసం ట్రక్కును వినియోగించగలమా అలాగే నాలుగు టన్నుల బరువు సామర్థ్యం ఉన్న వాహనాన్ని చిన్న ఉపగ్రహాల కోసం ఎలా వినియోగిస్తామని, ఎంతో వృథా ఖర్చవుతుందని అన్నారు. మనవద్ద ఎన్నో చిన్న ఉపగ్రహాలున్నాయని, ఎస్ఎస్ఎల్‌వి సాయంతోనే వాటిని ముందు ఈ ఏడాది ప్రయోగించే ప్రదర్శనకు సిద్ధం అవుతున్నట్లు వెల్లడించారు. కొత్త రాకెట్ రాకపై వ్యూహాత్మక విశ్లేషకులు స్వాగతిస్తున్నారు. సాయుధ దళాలకు ఈ తరహా ఎస్ఎస్ఎల్‌విలు ఎంతో అవసరం అవుతాయని అన్నారు. అన్ని వాతావరణ పరిస్థితుల్లోను పనిచేసేవిధంగా అన్ని ప్రాంతాల్లోసైతం సెన్సార్లు పని చేసేవిధంగా ఉంటుందని రక్షణరంగ అధ్యయన సంస్థ సీనియర్ పరిశోధకులు అజయ్‌లెలే పేర్కొన్నారు. భారత్‌కు పొంచి ఉన్న ప్రమాదాల నేపథ్యం లో మనకు ఈ తరహా శాటిలైట్ ప్రయోగ నౌకలు అత్యవసరమని, మరిన్ని ఉపగ్రహాలను ప్రయోగించేందుకు కృషి జరుగుతున్న నేపథ్యంలో చిన్న చిన్న ఉపగ్రహాలను ప్రయోగించేందుకు ఈ ఎస్ఎస్ఎల్‌విలు ఎంతో మేలు చేస్తాయని పేర్కొన్నారు.

సిఐ హామీద్‌పై దాడి కేసులో అరెస్టులు కొనసాగుతాయి

- పోలీసు అధికారికి మట్కాతో సంబంధం ఉంటే ఇంటికే
- తప్పతాగి వాహనం నడిపితే జైలు గ్యారంటీ
- వాహన చోదకులతో అమర్యాదగా మాట్లాడితే చర్యలు
- ప్రశాంతంగా సార్వత్రిక ఎన్నికలు నిర్వహించేలా ఏర్పాట్లు
- రిజర్వు పోలీసులకు త్వరలో ప్రమోషన్లు

అనంతపురం, జనవరి 18 ప్రభాతవార్త ప్రతినిధి: తాడిపత్రిలో మట్కా నిర్వాహకుడు రషీద్‌ను అరెస్ట్ చేసే క్రమంలో సిఐ హామీద్ ఖాన్‌పై జరిగిన దాడిని పోలీసు శాఖ తీవ్రంగా పరిగణిస్తోందని జిల్లా ఎస్పి జీవీజీ అశోక్ కుమార్ తెలిపారు. ఇప్పటికే 19 మందిని అరెస్ట్ చేయడం జరిగిందని, మిగిలిన నిందితులను గుర్తించే ప్రక్రియ వేగవంతంగా కొనసాగిస్తున్నట్లు ఆయన వివరించారు. వారిని త్వరలో అరెస్ట్ చేయనున్నట్లు ఎస్పి ప్రకటించారు. ఈ కేసులో రాజకీయ ఒత్తిళ్లకు పోలీసుశాఖ తలొగ్గిందనే ఆరోపణలను ఎస్పి కొట్టిపారేశారు. నగరంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పి మాట్లాడుతూ మట్కాను నిర్మూలించడానికి ప్రత్యేక ప్రణాళికను రూపొందించినట్లు ఆయన వివరించారు. ఇందులో భాగంగా ఏ పోలీసు అధికారికి మట్కా నిర్వాహకునితో సంబంధాలు ఉన్నా, ఆ అధికారిపై కఠిన చర్యలు తీసుకొంటామని ఎస్పి హెచ్చరించారు. ఇకరోడ్డు ప్రమాదాల నివారణ విషయానికివస్తే మద్యం సేవించి వాహనం నడిపే వారిపై చర్యలకు మొదటి ప్రాధాన్యత ఇస్తామన్నారు. మొదటిసారి మద్యం సేవించి నడిపితే ఆపరాధ రుసుం, మరోసారి పట్టుబడితే జైలుకు తప్పనిసరిగా వెళ్లాల్సి వస్తోందని ఆయన హెచ్చరించారు. బ్రీత్ అనలైజర్ పరికరాలు ప్రతి పోలీసు స్టేషన్‌కు ఒక్కొక్కటి ఏర్పాటు చేసినట్లు ఎస్పి వివరించారు. అలాగే వాహనాల వేగ నిరోధానికి రెండవ ప్రాధాన్యత ఇస్తున్నామని, ఇందులో భాగంగా ఇప్పటికే ఆరు వాహన నిరోధక గుర్తింపు యంత్రాలు జిల్లాలో పనిచేస్తున్నాయన్నారు. కాగా వాహనచోదకులతో పోలీసులు అమర్యాదగా ప్రవర్తిస్తున్న తీరు గురించి ప్రశ్నించగా, ఇప్పటికే కొందరిని గుర్తించి, వారికి జిల్లా పోలీసు కార్యాలయం నందు ఏ విధంగా ప్రవర్తించాలో శిక్షణ ఇచ్చామన్నారు. ఏ పోలీసు అధికారి అయినా అమర్యాదగా ప్రవర్తించినట్లు తన దృష్టికి వస్తే చర్యలు తీసుకొంటామన్నారు. కేవలం మూడు నెలల్లో వచ్చే సార్వత్రిక ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించడానికి తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన వివరించారు. రౌడీషీటర్ల కదలిక గురించి ఎప్పటికప్పుడు నిఘా ఉంచుతున్నామన్నారు. రాజకీయ, వ్యక్తిగత, ఏ ఇతర కారణాలవల్ల ముఠాకక్షలు ఏర్పాడ్డాయి, గత ఎన్నికల్లో ఏ గ్రామాల్లో అవాంఛనీయ సంఘటనలు జరిగాయనే విషయాలపై దృష్టి కేంద్రీకరించి అందుకు అనుగుణంగా కార్యచరణ రూపొందిస్తున్నామన్నారు. అలాగే ఎన్నికల కమీషన్ ఇచ్చిన సూచనల ప్రకారం ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించడానికి తగిన ఏర్పాట్లు చేశామని ఎస్పి తెలిపారు. రిజర్వు పోలీసులు ప్రమోషన్ల విషయంలో తీవ్ర అసంతృప్తితో ఉన్నారనే విషయాన్ని ఎస్పి దృష్టికి తీసుకుపోగా, వారికి త్వరలో ప్రమోషన్లు వస్తాయనే తీపి కబురును ఎస్పి తెలిపారు. ఇందుకు సంబంధించి డిజిపి కార్యాలయం అడిగిన రికార్డులను కూడా పంపడం జరిగింది. అంతేగాకుండా తాను కూడా స్వయంగా ఉన్నతాధికారులతో ఈ విషయమై ఇప్పటికే పలుసార్లు చర్చించినట్లు ఎస్పి తెలిపారు. ఈ సమావేశంలో ఓఎస్‌డి మల్లికార్జున పాల్గొన్నారు.

బిసిల అభివృద్ధి టిడిపితోనే సాధ్యం

◆ బడుగుబలహీన వర్గాల పార్టీ తెలుగు దేశం

◆ ప్రభుత్వ విప్ యామినిబాల

శింగనమల, జనవరి 18 ప్రభాతవార్త: రాష్ట్రంలో బీసీల అభివృద్ధి తెలుగు దేశం పార్టీతోనే సాధ్యమని ప్రభుత్వ విప్‌యామినిబాల పేర్కొన్నారు. శుక్రవారం నియోజకవర్గ కేంద్రంలో జయహో బీసీ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ శమంతకమణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సదస్సు ప్రారంభానికి ముందుగా రామస్వామి దేవాలయం దగ్గర నుంచి భారీ ర్యాలీతో బయల్దేరారు. ఆర్టిసి బస్టాండ్ వద్ద డా.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

అనంతరం హై స్కూల్‌లో ఏర్పాటు చేసిన నియోజకవర్గ వ్యాప్తంగా రూ. 18 కోట్లు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేశారు. అనంతరం టీడీపీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 23వ వర్థంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం బహిరంగ సభలో విప్ యామినిబాల మాట్లాడుతూ.. బడుగు, బలహీన వర్గాల పార్టీ తెలుగు దేశం పార్టీ అని అన్ని కులాల వారిని ఆదుకోవడానికి తమ నాయ కుడు నారా చంద్రబాబునాయుడు ఆదరణ పథకం-2 కింద చేతిపనిముట్లు పంపిణీ చేశారన్నారు. రాష్ట్రం లోటు బడ్జెట్‌లో వున్నప్పటికీ రైతులకు రూ.24 వేల కోట్లు రుణమాఫీ చేశారన్నారు. సంక్రాంతి కానుకలుగా వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు రూ.1000వున్న పింఛన్‌ను రూ.2 వేలకు పెంచారన్నారు.

శ్రీనగర్‌లో మంచుచరియలు విరిగిపడి నలుగురు మృతి

❖ మరో ఆరుగురి జాడ గల్లంతు

శ్రీనగర్, జనవరి 18: కాశ్మీర్ ప్రాంతంలోని లేహ్‌లో 18,380 అడుగుల ఎత్తులో శుక్రవారం వేకువజాముల ఖార్డుంగ్ లాపాస్‌రోడ్‌లో మంచు చరియలు ఆకస్మాత్తుగా పడిన ఘటనలో నలుగురు వ్యక్తులు మృతి చెందగా మరో ఆరుగురి జాడ తెలియరాలేదు. ఘటనాస్థలంలో సహాయక బృందం ముగ్గురి మృత దేహాలను గుర్తించిందని సంబంధిత అధికారి ఒకరు చెప్పారు. వేకువ జామున ఆ ప్రాంతంలోని రహదారిపై మంచుచరియలు విరిగి పడి పోవడంతో కనీసం పది మంది అక్కడ చిక్కుకుపోయారని ఆయన అన్నారు. 'ఖార్డుంగ్ లాపాస్'లో ఉదయం దాదాపు 7 గంటల ప్రాంతంలో మంచు చరియలు విరిగిపడగానే రక్షక, సహాయక బృందం తమ యంత్రాంగంతో ఆ ప్రాంతంలో సహాయక చర్యలు చేపట్టారు అని సరిహద్దు రహదారుల సంస్థ (బీఆర్ఓ) అధికారి ఒకరు పేర్కొన్నారు. అలాగే జవహర్ రిజర్వు ఇంజనీర్ ఫోర్స్ (జీఆర్‌ఇఎఫ్), రాష్ట్ర విపత్తు నిర్వహణ దళం (ఎస్‌డీఆర్ఎఫ్), రాష్ట్ర పోలీసు సిబ్బంది ఘటనా స్థలానికి హుటాహుటిన చేరుకున్నారు. రహదారిపై ఆకస్మాత్తుగా మంచుచరియలు విరిగిపడటంతో రెండు వాహనాలు రోడ్డుకు అవతలివైపున లోయలోకి జారిపోయాయని ప్రాథమిక సమాచారం మేరకు తెలిసింది. కాగా, జాడతెలియకుండాపోయిన వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారని ఒక అధికారి తెలిపారు.

క్రీడలతో ఉద్యోగులకు మంచి స్నేహ సంబంధాలు: రైల్వే జి.ఎం కులశ్రేష్ఠ



రైల్వే ఆఫీసర్స్‌తో స్పోర్ట్స్ మీట్‌లో పాల్గొన్న జిఎం. కులశ్రేష్ఠ

సికింద్రాబాద్ (మెట్టుగూడ) జనవరి 18 ప్రభాతవార్త: క్రీడలతో ఉద్యోగు లకు మంచి స్నేహ సంబంధాలు, పనిలో దక్షత పెరుగుతుందని సౌత్ సెంట్రల్ రైల్వే జి.ఎం. కులశ్రేష్ఠ పేర్కొన్నారు. సౌత్ సెంట్రల్ రైల్వే ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెట్టుగూడలోని రైల్వే ఆఫీసర్స్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన 14వ రైల్వే ఆఫీసర్స్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ మీట్ కార్యక్రమాన్ని జి.ఎం. ఆర్.కె. కులశ్రేష్ఠ ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పోర్ట్స్ విభాగాన్ని బలోపేతం చేసేందుకు రైల్వే కృషి చేస్తుందన్నారు. రైల్వే సిబ్బంది, అధికారుల సంక్షేమం కోసం పలు కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. ఉద్యోగంతో పాటు రైల్వే ఉద్యోగులు క్రీడలు, ఇతర అంశాలపై ప్రావీణ్యం సాధించాలని సూచించారు. క్రీడలు, సాం స్కృతిక కార్యక్రమాలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయన్నారు. క్రీడల్లో ఓటమి గెలుపులు సహజమని అయితే వాటిని స్నేహపూర్వకంగా తీసుకోవాలన్నారు. అసోసియేషన్ అధ్యక్షులు ఎన్. మధుసూదన్ రావు మాట్లాడుతూ ఏ ఉద్యోగి అయిన ఉద్యోగ రిత్యా ఎంత బిజీగున్నా కొంచెం సమయాన్ని క్రీడలకు కేటాయించాలని అప్పుడే మనం మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వం, ఆరోగ్యంగా ఉంటామన్నారు. అదేవిధంగా ఇక్కడ నిర్వహించిన కల్చరల్ ఈవెంట్ కార్యక్రమాన్ని ఐ.ఆర్.డబ్ల్యు.డబ్ల్యు అధ్యక్షురాలు అర్చనానాయర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ.ఆర్.ఓ.ఎ ప్రధాన కార్యదర్శి ఆనంద్ చక్కిల్లా, అసోషియేషన్ ప్రతినిధులు కె.పద్మజా, కె.కె.సింగ్‌తో పాటు 6 డివిజన్ల నుంచి పోటీల్లో పాల్గొనె అధికారుల వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

జగన్‌కేసు నిందితుడు శ్రీనివాసరావుకు 25 వరకు రిమాండ్ పొడిగింపు

❖ ముగిసిన ఎన్ఐఏ కస్టడీ

❖ ముద్దాయి శ్రీనివాసరావు రాసిన లెటర్‌లను తమకు ఇప్పించాలని అభ్యర్థించిన న్యాయవాది సలీం

విజయవాడ క్రైం, జనవరి 18, ప్రభాతవార్త: కోడికత్తి నిందితుడు శ్రీనివాసరావుకు ఈనెల 25 వరకు కోర్టు రిమాండ్ విధించింది. నేటితో నిందితునికి విధించిన కస్టడీ ముగియడంతో కోర్టు ఈ నిర్ణయం తీసుకుంది. ఈ సందర్భంగా ఎన్ఐఏ కు నిందితునికి సంబంధించిన కేసు రికార్డులు అప్పగించాలని నార్త్‌జోన్ ఏసిపిని శుక్రవారం న్యాయమూర్తి ఆదేశించారు. శ్రీను విజయవాడ సెంట్రల్‌జైల్లో 22 పేజీల లెటర్‌లు రాశాడు. ఆ లెటర్లను జైల్ సూపరింటెండెంట్ స్వాధీనం చేసుకున్నారు. ఆ లెటర్లను తమకిప్పించాలని నిందితుల తరపు న్యాయవాది సలీం కోర్టును అభ్యర్థించాడు. వాటి ఒరిజినల్స్‌ను తమకు సమర్పిస్తే వాటి నకలివ్వాలా? లేక ఒరిజినల్స్ ఇవ్వాలా అనేది తాము నిర్ణయించచుకుంటామని ఎన్ఐఏ అధికారులు కోర్టుకు విన్నవించారు. ఇక తాను తప్ప ఇతరులు నిందితుడుని కలవరాదంటూ నిందితుని తరపు న్యాయవాది సలీం కోర్టులో మెమో దాఖలు చేశారు. అలాగే విజయవాడ జైల్ సురక్షితం కాదని రాజమండ్రికి నిందితుడిని తరలించాలని న్యాయవాది సలీం న్యాయమూర్తిని అభ్యర్థించారు. ఈ సందర్భంగా జైల్లో ఏమైనా ఇబ్బందివుందా అని న్యాయమూర్తి నిందితుడుని ప్రశ్నించారు. అలాగే ఎన్ఐఏ విచారణ సమయంలో నిన్నేమన్నా ఇబ్బందిపెట్టారా? థర్డ్‌డిగ్రీ ఉపయోగించారా? అని న్యాయమూర్తి ప్రశ్నించారు. తనను ఎటువంటి ఇబ్బందులకు గురిచేయలేదని నిందితుడు శ్రీనివాసరావు వెల్లడించాడు. తనకు విజయవాడ, రాజమండ్రిలలో ఎక్కడుంచిన పరవాలేదని నిందితుడు న్యాయమూర్తికి తెలిపాడు.

కస్టడీ సమయంలో తాను లేకుండా ఎన్ఐఏ అధికారులు విచారించిన రికార్డులను పరిగణలోకి తీసుకోరాదని నిందితుడి తరపు న్యాయవాది సలీం న్యాయమూర్తిని అభ్యర్థించారు. దీనికి స్పందనగా తాము 11వ తేదీన కస్టడీకోసం పిటీషన్ వేశామని, నిందితుడిని విచారిస్తామనే విషయం సదరు న్యాయవాదికి తెలుసునని, తనకెటువంటి అభ్యంతరం లేదని నిందితుడు లిఃతపూర్వకంగా కూడా తెలిపాడని ఎన్ఐఏ అధికారులు తెలిపారు. కోర్టు అనుమతించిన తరువాతనే తాము కస్టడీలోకి తీసుకుంటే ఆ విషయంపై తమకు సమాచారం లేదని సదరు నిందితుని తరపు న్యాయవాది పిటీషన్ దాఖలు చేయడం ఎంతవరకు సబబని వారి ప్రశ్నించారు. నిందితుని తరపు న్యాయవాది దాఖలు చేసిన రెండు మెమోలపై ఈనెల 23న వాదనలు జరగనున్నాయి. ఇక నిందితుడిని రాజ మండ్రి సెంట్రల్ జైల్‌కు తరలించాలని న్యాయమూర్తులు నిర్ణయించారు. నిందితుని రాజమండ్రి సెంట్రల్‌జైల్‌కు తరలించాలని న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు.

డిఫెన్స్ ఇండస్ట్రీలో ప్రైవేటీకరణపై కార్మికుల సమ్మె

❖ సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం పిలుపు

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి18: డిఫెన్స్ ఇండస్ట్రీలో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కార్మికుల సమ్మె తలపెట్టినట్లు సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డి వెల్లడించారు. ఈనెల 23 నుంచి 25 వరకు నాలుగు సంఘాలకు చెందిన 4 లక్షల మంది కార్మికులు ఈ సమ్మెలో పాల్గొంటారని పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లా డు తూ ప్రభుత్వ రంగంలో డిఫెన్స్ చాలా పెద్ద ఇండస్ట్రీ అని, ప్రైవేటీకరణకు కేంద్రం తీసుకున్న నిర్ణయం దేశ రక్షణకు చాలా ముప్పు అని చెప్పారు.

అలోక్ వర్మ ట్రాన్స ఫర్ చాలా దారుణమని, ఇది తొందరపాటు చర్య అని పేర్కొన్నారు. కేరళ కమ్యూనిస్టులపై ప్రధాని నరేంద్రమోడీ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామని, మోడీవి పూర్తిగా బాధ్యత రహితమైన వ్యాఖ్యలన్నారు. సుప్రీం కోర్టుకు తీర్పుకు వ్యతిరేకంగా మోడీ కేరళ పరిణామాలపై మాట్లాడటం సిగ్గు చేటన్నారు. జెఎన్‌యు విద్యార్థులపై అక్రమంగా నమోదు చేసిన చార్జ్‌షీట్ వెనక్కి తీసుకోవాలన్నారు. కాశ్మీర్ విషయంలోనే కాదు మనువాదం నుంచి బ్రాహ్మణవాదం నుంచి ఆజాదీ కావాలన్నారు. ఫెడరల్ ఫ్రంట్ పేరుతో బిజెపి వ్యతిరేక ఓట్లను చీల్చే ప్రయత్నం కెసిఆర్ చేస్తున్నారని, దేశంలో ప్రత్యామ్నాయ రాజకీయాల కోసం కూటములు కడితే తప్పేముందన్నారు.

వార్త

ఇతరుల చెడు స్వభావాన్ని సహించడమే మంచి స్వభావంగల వారి గొప్ప గుణం.

- ఎంప్సన్

మాదకద్రవ్యాల నిరోధం మాటల్లోనేనా?

మాదకద్రవ్యాల వ్యసనం, మానవ వినాశనానికి దారితీస్తుందని, దాన్నిసమష్టిగా నిర్మూలించాల్సిన అవసరం ఉందని ఎంతో కాలంగా ప్రపంచ దేశాధినేతలు పదేపదే చెపుతున్నా అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నామని ప్రకటిస్తున్నా అంతకు రెట్టింపు స్థాయిలో ఏడాదికేడాదికి ఈ వ్యాపారం విస్తరిస్తుండటం ఆందోళన కలిగించే అంశం. ప్రధానంగా ఈ వ్యసనానికి పదిహేను, పదహారేళ్ల పిల్లలు కూడా అలవాటుపడుతున్నారనేది కలవరపరుస్తున్నది. ఈ వ్యసనంతో నేరాల సంఖ్య అదుపులేకుండా పెరిగిపోతున్నది. ప్రమాదాలకు అంతేలేకుండాపోతున్నది. మద్యపానం, మత్తుపదార్థాల వినియోగంతోపాటు ధూమపానం కూడా మానవజాతిని పట్టిపీడిస్తున్న పిశాచిలు. ధూమపానం విషయంలో ప్రభుత్వం కొంతమేరకు చర్యలు తీసుకుంటున్నా అవి ఆశించిన ప్రయోజనాలు కలగడం లేదు. ఇక మద్యపానం గురించి చెప్పక్కర్లేదు. మద్యాదాయమే మహాప్రసాదంగా భావించి ప్రభుత్వమే ప్రోత్సహించి ప్రజలను తాగుడువైపు నడిపిస్తున్నది. మద్యం ద్వారా ఆదాయం రాకపోతే ప్రభుత్వమే నడవదనే పరిస్థితికి చేరుకున్నామని చెప్పొచ్చు. ఇక ఈ మాదకద్రవ్యాల విషయంలో ప్రభుత్వం కఠినమైన చట్టాలే చేసి చర్యలు తీసుకుంటున్నా ఏమాత్రం ప్రయోజనం చేకూరడం లేదు. దీంతో ఈ మాదకదవ్యాల మత్తులో వారు ఏంచేస్తున్నారో వారికే తెలియని పరిస్థితుల్లో చేయరాని, చేయకూడని పనులకు పాల్పడుతూ అవి కప్పిపుచ్చుకునేందుకు హత్యలు కూడా చేయడానికి వెనుకాడటం లేదు. ఇక్కడ, అక్కడ అని కాదు. అనేక దేశాలతోపాటు ఇటు తెలంగాణ, అటు ఆంధ్రప్రదేశ్‌లో మారుమూల అటవీ ప్రాంతాల్లోసైతం మాదకద్రవ్యాల ముఠాలు ప్రమాదకరంగా విస్తరిస్తున్నాయి. గంజాయి సాగు అంతకంతకూ విస్తరిస్తున్నదనే వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. అన్నింటికంటే మించి మెక్సికోలో మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వ్యాపారం విలువ ఏటా పదిహేను వేల కోట్ల డాలర్ల వరకూ ఉంటుందని అనధికార అంచనా. ఆఫ్ఘనిస్థాన్ ఇతర గల్ఫ్‌దేశాల్లో పరిస్థితి చేయి దాటిపోతుందని అనేక అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. ఐక్యరాజ్య సమితికి చెందిన మాదకద్రవ్యాల నేరాల విభాగం లెక్కల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా మత్తుమందు వినియోగదారుల సంఖ్య అంతకంతకూ పెరిగిపోతున్నది. భారతదేశానికి సంబంధించి మత్తుబానిసలు దాదాపు పన్నెండు కోట్లకుపైగా ఉండవచ్చునని అంచనా. గల్ఫ్‌లోని ఒమెన్‌లో సాగు ఆదిలో ఎనిమిది ఎకరాలలో ఖట్ అనే మాదకద్రవ్యం మొక్క నేడు దాదాపు అరవై లక్షల ఎకరాలకు పెరిగిపోయింది. అంతర్జాతీయంగా పరిశీలిస్తే ఒక్క హెరాయిన్ వాడకం దాదాపు ఐదు వందల టన్నులకు మించిందని మాదకద్రవ్య అధ్యయన నివేదిక వరల్డ్ డ్రగ్ రిపోర్టు వెల్లడించింది. భారత్‌తోసహా బల్గేరియా, అమెరికా, మయన్మార్, ఆఫ్ఘన్, టర్కీ తదితర దేశాల్లో ఈ వ్యాపారం విస్తరిస్తున్నది. భారత్‌లో పదేళ్లక్రితం హెరాయిన్ వినియోగం ఇరవై టన్నులు కాగా ఇప్పుడు అది ఏడెనిమిది రెట్లకు పెరిగినట్లు అంచనా వేస్తున్నారు. దేశంలో ప్రతి ఇరవై మందిలో ఒకరు ఆల్కాహాలుకు, ప్రతి నలభై మందిలో ఒకరు ఈ మత్తు పదార్థాలకు అలవాటు పడుతున్నారని, ఇది అనేక అనర్థాలకు దారితీస్తున్నట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి. కాలేయం, మెదడు, గుండె, జీర్ణాశయంవంటి శరీర భాగాలపై ప్రభావం చూపడంతో వ్యాధిగ్రస్తులు అవుతున్నారు. అన్నింటికంటే మించి నల్లమందు ఆరోగ్యాన్ని సర్వనాశనం చేస్తున్నదని ముఖ్యంగా బంగ్లాదేశ్, పాకిస్థాన్, ఖజికిస్థాన్‌వంటి దేశాల్లో దాదాపు ముప్పైకోట్ల మంది అనారోగ్యంతో బాధపడుతున్నట్లు అంచనా. అనేక రహస్యమార్గాల్లో బంగ్లాదేశ్ చేరుకుని, అక్కడి నుండి సరిహద్దులు దాటి మణిపూర్‌కు రవాణా అవుతున్నాయి. చివరకు మత్తుపదార్థాలకు భారత్ అతిపెద్ద మార్కెట్ కేంద్రంగా రూపుదిద్దుకుంటున్నది. ప్రధానంగా ఉత్తర భారతదేశం, పంజాబ్, హర్యానా తదితర రాష్ట్రాల్లో పెద్దఎత్తున వ్యాపారం జరుగుతున్నట్లు నిఘావర్గాలు హెచ్చరిస్తున్నాయి. మారుతున్న జీవన విధానం, అధికమొత్తాల్లో లభించే ఆదాయం యువతను ఆ దిశగా నడిపిస్తున్నది. హైదరాబాద్ నగర శివారుల్లో పారిశ్రామిక వాడల్లోకి వ్యాపించిన ఈ దుస్సంస్కృతి జాతి భవితనే ప్రశ్నార్థకం చేస్తున్నది. నగరాలు, పట్టణాలు పిల్లలను మాదకద్రవ్యాల మాఫియా ముఠా లక్ష్యంగా చేసుకుని ఒక వ్యూహం ప్రకారం ఆ ఉచ్చులోకి దించడ ద్వారా వ్యాపారాన్ని పెంచుకుంటున్నారని ప్రణాళిక సంఘం అధ్యయన బృందం స్పష్టం చేసింది. బాలల హక్కుల పరిరక్షణ కోసం ఏర్పాటైన జాతీయ సంఘం గతంలో విడుదలచేసిన నివేదిక దిగ్భ్రాంతే కాదు ఆవేదన, ఆందోళన కలిగిస్తుందని పదిహేను నుంచి పందొమ్మిది ఏళ్ల మగపిల్లలు 29 శాతం పొగాకు, 11 శాతం ఆల్కాహాల్‌కు అలవాటుపడుతున్నారని పదిహేనేళ్ల లోపు ఒపిఎం, హెరాయిన్‌లాంటి మాదకద్రవ్యాలు విరివిగా వాడుతున్నారని ప్రభుత్వ నివేదికలే వెల్లడిస్తున్నాయి. ఇంత ప్రమాదకరంగా మారుతున్న ఈ మాదకద్రవ్యాల విస్తరణను అడ్డుకుని యువతను కాపాడేందుకు ప్రభుత్వపరంగా ఆశించిన మేరకు చర్యలు తీసుకోవడం లేదు. ఏ దాడులు చేసి కేసులు పెట్టి జైళ్లకు పంపుతున్నారో.. జైళ్ల నుంచి తిరిగివచ్చి వారు అదే వ్యాపారంలో కొనసాగుతున్నారు. హైదరాబాద్‌కు సంబంధించి నైజీరియన్లు పెద్దఎత్తున పట్టుబడుతున్నా కోట్లాది రూపాయల విలువైన మాదకద్రవ్యాలను సీజ్ చేస్తున్నా ఈ వ్యాపారంమాత్రం ఆగడం లేదు. మాదకద్రవ్యాల సవాల్‌ను సమర్థవంతంగా ఎదుర్కోవలసిన తరుణమిది. మాటలతో కాకుండా ఆచరణలో చూపి నిర్మూలించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇది ప్రభుత్వంపైనే పూర్తి బాధ్యత వదిలిపెట్టకుండా స్వచ్ఛంద సంస్థలు, పౌరులు, అందరూ కలిసికట్టుగా త్రికరణశుద్ధిగా మాదకద్రవ్యాల నిర్మూలన యజ్ఞంలో పాల్గొంటేతప్ప.. ఈ ముప్పు తప్పే అవకాశం లేదు.

> గతంలోని రిజర్వేషన్ల విధానాలు సామాజిక అశాంతిని నింపితే ప్రస్తుత విధానం వల్ల సామాజిక సామరస్యం నెలకొంటుంది.



నరేంద్రమోడీ
ప్రధాన మంత్రి

> ప్రాథమిక పాఠశాలల్లో ఉన్నప్పుడే విద్యార్థులకు పరిశోధనలపై ఆసక్తి కలిగేలా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది.



ప్రకాశ్ జవ్డేకర్
కేంద్ర మంత్రి

ప్రజావాక్కు

వృత్తిపరమైన కోర్సులు

విద్యార్థుల జీవితాలలో ఇంటర్మీడియేట్ విద్య అత్యంత కీలకమైనది. పాఠశాల విద్యలోని ఉమ్మడి పాఠ్యాంశాలకు స్వస్తి పలికి వృత్తిపరమైన కోర్సులకు ఇక్కడే పునాది పడుతుంది. అటువంటి విద్యకు రూపకల్పన చేయాల్సిన ఇంటర్ బోర్డు నేడు అనేక సవాళ్లను ఎదుర్కొంటోంది. విద్యార్థులకు ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనేలా చేయడంలో వైఫల్యం ప్రస్ఫుటంగా కనిపిస్తోంది. క్రీడామైదానాలు లేని కళాశాలలు దాదాపుగా 90 శాతం ఉన్నాయి. విద్యార్థులను సాంఘికసేవా కార్యక్రమాలకు సైతం దూరం చేసి తరగతి గదులకే పరిమితం చేయడం,ఆచరణాత్మక విద్యలోపించడం,సృజనాత్మకత మచ్చుకైనా కానరాకపోవడం ఆందోళన కలిగించే అంశాలు. రెండు దశాబ్దాల క్రితం విద్యార్థులలో నైతికత, సేవాదృక్పథం, నాయకత్వ లక్షణాలు పెంపొందించే ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్ వంటివి కార్పొరేట్ కాలేజీలలో అసలుకనబడటం లేదు.

-సి.హెచ్.సాయిరుత్విక్, నల్గొండ

కామన్ స్కూల్ విద్యావిధానంపై దృష్టి

ప్రతి సంవత్సరం పాఠశాలల స్థితిగతులపై సర్వే చేస్తూ ఎనిమిదవ తరగతి విద్యార్థులకు రెండవ తరగతి పాఠాలు చదవడం రాదు, కూడికలు తీసివేతలు చేయడం రాదు అనే గణాంక వివరాలు ప్రథం అనే స్వచ్ఛంద సంస్థ ఇవ్వడంలోని మర్మమేమిటి? విద్యార్థులను కించపర్చడమా లేక ప్రభుత్వాన్ని నిలదీయడమా?ఇకనైనా ఇలాంటిరిపోర్టులు ద్వారా పరోక్షంగా ప్రైవేట్‌రంగ పాఠశాలలకు మేలు చేయడం మానుకొని, కామన్ స్కూల్ విద్యావిధానం సాధించుకోవడానికై తల్లిదండ్రుల నుంచి ఉపాధ్యాయులు, విద్యార్థి సంఘాలు కృషి చేయాలి.

-గడీల సుధాకర్‌రెడ్డి, సిద్ధిపేట

హామీలను నెరవేర్చాలి

కాబోయే సర్పంచులు పంచాయతీఎన్నికల్లో గెలిచిన వెంటనే ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి. గ్రామాల్లో రోడ్లు, మురికికాలువలు, చెత్తచెదారం లేకుండా ప్రజలకు అన్ని వసతులు కల్పించేలా ప్రభుత్వం నుండి నిధులు రాబట్టుకొని అన్నిహామీలను తప్పకుండా నెరవేర్చాల్సి ఉంటుంది. గ్రామీణ ప్రజలు సర్పంచులపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ముచేయకుండా ఉంటేనే సర్పంచులకు గౌరవం దక్కుతుంది. ప్రతి పథకాన్ని ప్రజలకు చేరువయ్యేలా ప్రజలకు తెలియచేయాలి.

-గొడ్డుబర్ల శ్రీనివాస్, సిద్ధిపేట

గెలుపోటములు సహజం

మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్‌లలో కాంగ్రెస్ విజయం ఆ పార్టీకి కొత్త ఊపిరి ఇస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. రాహుల్‌గాంధీ నాయకత్వంపై వస్తున్న పెనువిమర్శలను తాజా విజయం మంచి సమాధానం. 2014 నాటి నుండి వరుస విజయాలతో అంతరిక్షయానం చేస్తున్న బిజెపికి ఈ పరాజయం నిస్సందేహంగా గుణపాఠమే. గెలుపోటములు రాజకీయాలలో సహజంగా భావించి, ఓటమినుండి పాఠాలు నేర్చుకొని, గెలుపు తమపై ప్రజలు ఉంచిన విశ్వాసంగా భావించి చిత్తశుద్ధితో ప్రజాసంక్షేమం కోసం కృషి చేయడమే రాజకీయ పార్టీల ఏకైక కర్తవ్యం. వచ్చే సార్వత్రిక ఎన్నికల కోసం బిజెపికి వ్యతిరేకంగా జతకడుతున్న పార్టీలు ఒక విశాల దృక్పథంతో ముందుకు సాగాలి తప్ప బిజెపి వ్యతిరేకతే ఏకైక ప్రాతిపదిక కారాదు.

-సి.ప్రతాప్, శ్రీకాకుళం

ఆన్‌లైన్ పరీక్షలపై అవగాహన తక్కువ

రెండు తెలుగు రాష్ట్రాలలో ఎంఎస్, ఈసెట్, పిజిసెట్, లాసెట్ వంటితదితర ప్రవేశ పరీక్షలకు ప్రతి ఏడాది ఎనిమిది లక్షల మందికి దాకా విద్యార్థులు హాజరవుతూ ఉంటారు. అయితే ఈ ఏడాది నుండి అన్ని పరీక్షలు పూర్తిగా ఆన్‌లైన్‌లోనే నిర్వహించాలని రెండు రాష్ట్రాల విద్యాశాఖలు నిర్ణయించడం అహేతుకం. పట్టణ ప్రాంతాల విద్యార్థులను మినహాయిస్తే అత్యధికంగా గ్రామీణ ప్రాంతాల నుండి హాజరయ్యే విద్యార్థులకు ఇంటర్నెట్ పరిజ్ఞానం, ఆన్‌లైన్‌లో పరీక్షలు రాసే ప్రక్రియపై అంతగా అవగాహన ఉండదు. కనుక ఈ పరీక్షలలో పట్టణ ప్రాంత విద్యార్థులతో పోలిస్తే వీరికి ప్రతికూల పరిస్థితులు ఉంటాయి. కనుక ఆన్‌లైన్ పరీక్షల విధానాన్ని తప్పనిసరి చేయకుండా ఆప్షన్‌ను విద్యార్థులకే ఇవ్వడం సముచితంగా ఉంటుంది.

-ఎం.కనకదుర్గ,తెనాలి,గుంటూరుజిల్లా

కుక్కల స్వైరవిహారం

పగలు,రాత్రి తేడాలేకుండా కుక్కలు రాజ్యమేలుతున్నాయి. ఉద్యోగ,వ్యాపార, ఉపాధి, ఇతరత్ర పనుల నిమిత్తం బయటకు వెళ్లినవారు రాత్రిళ్లు తిరిగి రావాలన్నా, ఉదాయన్నే బయటకు వెళ్లాలన్నా భయపడుతున్నారు. మున్సిపల్ అధికారులు కనీస చర్యలు చేపట్టకపోవడంతో నగరంలో వీధికుక్కల సంతతి దినదినాభివృద్ధి చెందుతోంది. ప్రభుత్వ ఆస్పత్రులలో రేబీస్ వ్యాక్సిన్ లభించకపోవడం వలన బాధితులు ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయించాల్సి వస్తోంది.

- ఎన్.రామకృష్ణ, నల్గొండ

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

తెలుగు రాష్ట్రాల్లో కాంగ్రెస్‌కు కష్టకాలం

దశాబ్దాలపాటు జెండామోస్తున్న కార్యకర్తలు తీవ్ర నిరాశానిస్పృహలకు గురవుతున్నారు. ఎంతకాలం ఈ కంచిగరుడ సేవ అనే భావనతో పక్కపార్టీల వైపు చూస్తున్నారు. మొత్తం మీద కిందిస్థాయిలో కాంగ్రెస్‌పార్టీలో తీవ్ర నిరాశానిస్పృహలు పెరుగుతున్నాయి. ఇంతకాలం కాంగ్రెస్‌ను అంటిపెట్టుకున్న వర్గాలు క్రమేపీ దూరమైపోతున్నాయి. ఇప్పటికైనా అధిష్టానవర్గం ఆలోచించాలి. పనిచేసే కార్యకర్తలకు, ప్రజాభిమానం ఉన్నవారికి కీలక బాధ్యతలు అప్పగించాలి. ప్రజాదరణ, ప్రజావిశ్వాసం అనేది చాలా సున్నితమైనవి. అదే సమయంలో అవి చంచలమైనవి కూడా. ఒకసారి విశ్వాసం,నమ్మకం సన్నగిల్లితే గట్టెక్కించడం ఎవరితరంకాదు. ఈ వాస్తవాన్ని అధిష్టానవర్గం ఎంత తొందరగా గ్రహిస్తే పార్టీకి అంతమేలు.

దామెర్ల సాయిబాబ

కష్టకాలంలో కలిసి ఉండటం, కలిసి ఉంచడం అందరివల్ల అయ్యే పనికాదు. చెరువులోకి నీరు చేరినప్పుడు కప్పలు చేరుకున్నట్లే కలిమి, అధికారం కలిగిన నాడు వందిమాగదులు చకచకా చేరుకుంటారు. నీరుపోగానే కప్పలు ఎలా వెళ్లిపోతాయో వీరు కూడా అలానే అదృశ్యం కావడం సహజం. పేదరికం అనేది స్నేహితులను, హితులను, చివరకు కుటుంబాన్ని కూడా విడదీస్తుంది. అలాగే అధికారం పరిస్థితి అందుకు భిన్నంగా ఉండదు. ఒకసారి అధికార హోదాను అనుభవించి, ఆ తర్వాత పదవి లేకుండా సాధారణ వ్యక్తులుగా జీవనం సాగించడం అందరూ అంతసులభంగా జీర్ణించుకోలేరు. అందుకే 'అధికారాంతంనందు చూడవలె ఆ అయ్య సౌభాగ్యముల్...' అన్నారు పెద్దలు. రాజకీయాల్లో పదవులు లేనివారి పరిస్థితి ఎంత దయనీయంగా ఉంటుందో వారు అంతకుముందు పదవుల్లో ఉన్నప్పుడు ఎలా ఒక వెలుగు వెలిగారో బేరీజు వేసుకుంటే.. ఆశ్చర్యం కలగక తప్పదు. అధికారం లేనప్పుడు అందరినీ ఐక్యంగా గీటుదాటకుండా ఉంచడం అనేది ఎంతో కష్టతరమైన పని. పార్టీ రాజకీయ పరిస్థితి ఆశాజనకంగా లేనప్పుడు, కనుచూపుమేరలో మెరుగుపడే అవకాశం లేనప్పుడు కప్పదాట్లు ఆపడం సామాన్య విషయం కాదు. సిద్ధాంతాలు, క్రమశిక్షణ, నైతిక విలువలు, జవాబుదారీతనం మృగ్యమైపోతున్న ఈ దురదృష్టకరమైన రోజుల్లో పార్టీలోని సభ్యులను, శ్రేణులను కట్టడిచేయడం సాధ్యమయ్యే పనికాదు అని చెప్పొచ్చు. తెలుగు రాష్ట్రాల్లో కాంగ్రెస్‌పార్టీ ఈ పరిస్థితిని ఎదుర్కొంటున్నదేమోననిపిస్తున్నది. ఆంధ్రప్రదేశ్‌లో గత ఎన్నికల్లో అవమానకరమైన ఘోరపరాజయం తర్వాత ఇప్పటికీ ఆ పార్టీ పరిస్థితి ఏమాత్రం మెరుగుపడలేదని చెప్పొచ్చు. తెలంగాణలో మొన్నటి ఎన్నికల్లో వ్యూహాత్మకమైన పొరపాట్లు, తప్పులతో పరాజయం పాలైన తర్వాతకూడా పార్టీ నేతల్లో కనువిప్పుకలగకపోవడం దురదృష్టకరం. వాస్తవంగా ఓటమి అనేది భవిష్యత్‌లో సాధించబోయే విజయానికి నిచ్చెనలాగా ఉపయోగపడాలి. చేసిన పొరపాట్లను, తప్పొప్పులను సమీక్షించుకుని ఆత్మపరిశీలన చేసుకుని సరిదిద్దుకుని ముందుకు అడుగు వేస్తే ఆ ఓటమి మళ్లీ ఎదిగేందుకు మెట్టులాగా ఉపయోగపడుతుంది. కానీ కాంగ్రెస్ పార్టీలో ఆ పరిస్థితి కన్పించడం లేదు. ఒకమాట నిజం కావచ్చు. కాలం ఎవరికీ ఒకే విధంగా ఉండదు. కాలం కలిసివచ్చినప్పుడు పరిస్థితులు వాటంతటవే ఎంత అనుకూలంగా తోసుకువస్తాయో.. కలిసిరానప్పుడు ఒక్కొక్కటే వికటిస్తుంటాయి. కలిసివచ్చినప్పుడు అంతా తాము గొప్ప అన్నట్టుగా ఆనందోత్సాహాలతో విర్రవీగడం, కలిసిరానప్పుడు పరనిందలతో నిర్వేదంలో మునిగితేలడం మానవనైజం. ఈ జయాపజయాలకు మూలకారణం మానవ ప్రయత్నమనేది కాదనలేని వాస్తవం. కాలం కలిసి రానప్పుడు అన్నీ తప్పటడుగులే పడతాయని వేదాంతుల వాదన. ఏదేమైనా కలిసివచ్చిన కాలంలో అవకాశాలు ఉపయోగించుకుని గర్వంతో విర్రవీగకుండా మంచి కార్యక్రమాలతో ప్రజలకు, పార్టీకి సేవలు అందించిన నేతలకు చిరకాలం ప్రజల హృదయాల్లో చోటుదక్కుతుంది. అదే అధికార గర్వంతో కన్నుమిన్నుకానక ప్రజాభీష్టానికి వ్యతిరేకంగా వ్యవహరించి ప్రజల సొమ్మును ఇష్టానుసారంగా భోంచేసి లక్ష్మీపుత్రులైతే అప్పటికప్పుడు తాత్కాలికంగా ప్రభావం చూపకపోయినా ఆ తర్వాత వాటి పరిణామాలు, ప్రభావాలు ఆ నేతలు, పార్టీలపైనా పడకతప్పవు. ప్రస్తుతం తెలుగురాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి అందుకు అద్దంపడుతుందేమోననిపిస్తున్నది. ఒకనాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎదురులేకుండా వెలిగిన కాంగ్రెస్‌పార్టీ పరిస్థితి రానురానూ దిగజారిపోతున్నది.పరాజయం తర్వాత పరాజయం మూటకట్టుకుంటున్నది. అయితే అందుకు కారణాలు, కారకుల గురించి లోతుగా అధ్యయనంచేసి ఆత్మపరిశీలన చేసుకుని ఓటమిలో చేసిన పొరపాట్లను సరిదిద్దుకుని భవిష్యత్ విజయానికి ఒక మెట్టుగా ఉపయోగించుకోవాల్సిన పెద్దలు ఆవైపు అడుగులు వేయడంలేదు. సమీక్షలు, సమావేశాలు జరుగుతున్నాయి. క్షేత్రస్థాయిలో జరుగుతున్న పరిస్థితుల గురించి తెలుసుకోవడంలో హస్తిన పెద్దలు విఫలమవుతున్నారని చెప్పకతప్పదు. అందుకు చుట్టూ ఉన్న భజనపరులనే విమర్శలను కొట్టివేయలేం. మొన్నటి తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో పరాజయానికి గల ప్రధాన కారణాలు ఇప్పటికీ అధిష్టానానికి చెవికెక్కినట్టు కన్పించడం లేదు. ఈ ఓటమికి ముందుగా నిందించాల్సింది, తప్పుపట్టాల్సింది అధిష్టానవర్గాన్నే.

ఒక్క మాట

ఇదంతా కార్యకర్తలకు తెలుసు. దాదాపు రెండు నెలల ముందుగా ప్రత్యర్థిపార్టీ నేతలు గ్రామగ్రామాల్లో తిరుగుతూ ఇంటింటికీ వెళ్లి ప్రచారంచేసుకుంటూ ఓట్లు అభ్యర్థిస్తుంటే.. పొత్తుల పంచాయతీ, మరొకపక్క టిక్కెట్ల కేటాయింపులో చివరి నిమిషం వరకు కాలం గడిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన మేనిఫెస్టోలోని అంశాలను ప్రజల్లోకి తీసుకుపోవడంలో ఘోరంగా విఫలమయ్యారు. పార్టీ ప్రకటించిన అనేక పథకాలు ఆరు సిలిండర్లు ఉచితంగా సరఫరా చేసే కార్యక్రమాలు కూడా క్షేత్రస్థాయికి చేరలేదనే చెప్పొచ్చు. ఇలాంటి ఎన్నో వ్యూహాత్మకమైన పొరపాట్లు జరిగాయి. ప్రతి చిన్న విషయానికి ఢిల్లీ ప్రదక్షిణలు తప్పడంలేదు. ఎంతటి తీవ్ర విషయాన్నయినా, ఎన్ని రోజులైనా నాంచి,నాంచి ఎదురుచూసి ఎదురుచూసి కళ్లుకాయలు కాచేలా చేయడంలో కాంగ్రెస్ అధిష్టానవర్గ పెద్దలకు మించినవారు లేరని చెప్పొచ్చు. కాలమే కొన్ని సమస్యలకు పరిష్కారం ఇస్తుందన్న మాట వాస్తవమే కావొచ్చు. తొందరపాటు పనికిరాదనేది నిజమే కావొచ్చు. ఆలస్యంతో అమృతంకూడా విషమవుతుందనే పెద్దల సూక్తిని విస్మరించరాదు. గతంలో ఎన్నో అనుభవాలు చవిచూసిన తర్వాత కూడా కాంగ్రెస్ పెద్దలు ఈ జాడ్యాన్ని వదిలిపెట్టలేకపోతున్నారు. ఇంత జరిగిన తర్వాత కూడా కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ శాసనసభలో ఉన్న పందొమ్మిది మంది శాసనసభ్యుల్లో ఒకరిని శాసనసభాపక్ష నేతగా ఎంపిక చేసేందుకు చర్చోపచర్చలు చేస్తున్నారు. ఢిల్లీ నుంచి అధిష్టానం పరిశీలకులు వేణుగోపాల్ వచ్చారు. అందరి అభిప్రాయాలు తీసుకున్నారు. మరొకపక్క తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్‌ఛార్జి కుంతియా ఉండనే ఉన్నారు. సుదీర్ఘ సమావేశం అనంతరం అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీకి సిఎల్‌పి నేతను ఎంపికచేసే అధికారం ఇస్తూ ఏకగ్రీవ ఏకవాక్య తీర్మానం చేశారు. అక్కడి నుంచి సీల్డ్‌కవర్‌లో ఎవరిపేరువస్తే వారు సిఎల్‌పి నేతవుతారు. హైకమాండ్ నిర్ణయాన్ని బాహాటంగా వ్యతిరేకించే సాహసం చేయకపోయినా పక్కచూపులు చూసేవారి సంఖ్య తక్కువేమీ లేదు. ఇప్పటికే అరడజను మందికిపైగా టిఆర్ఎస్ వైపు చూస్తున్నారు. ఇక తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మంచి వ్యక్తిగా, సౌమ్యుడిగా పేరున్నా.. విద్యాధికుడైనా టక్కుటమార, గజకర్ణ, విద్యల్లో ఆరితేరినవారు కాదు. ఇప్పటికే ఈ విషయం ఎన్నోసార్లు రుజువైంది. వీటన్నింటినీ మించి రాష్ట్ర పరిస్థితిపట్ల అవగాహన లేనివారు పార్టీ భవిష్యత్ గురించి పట్టించుకోని కొందరు నాయకులు హస్తినచుట్టూ ప్రదక్షిణలు చేస్తూ అధిష్టానం పెద్దల చెవుల్లో ఇళ్లు కట్టుకుని లేనిపోని మాటలు చెపుతుండటం ఇందుకు ఆ పెద్దలు కూడా సహకరిస్తుండటంతో పార్టీకి ఈ పరిస్థితి దాపురిస్తోందనేది కాంగ్రెస్‌వాదుల ఆవేదన.దీనికితోడు 'పురుషుల్లో పుణ్యపురుషులు వేరయా' అన్నట్టు నాయకుల్లో అనేక రకాలు బయలుదేరారు. మేధాసంపత్తితో, తమ ప్రజ్ఞాపాటవాలతో నాయకులయ్యేవారు కొందరైతే, కుల, ధనబలంతో నాయకత్వం సంపాదించుకునేవారు మరికొందరు. ఈ తరగతులుకాక ఇటీవల కొత్తరకం బయలుదేరింది. ప్రజాసేవంటే ఏమిటో తెలియనివారు ప్రజల ముక్కూముఖం కూడా తెలియనివారు వెలుగులోకి రావడమే కాదు అత్యంత ప్రచారం పొందుతున్నారు. నాయకులుగా చెలామణీ అవుతున్నారు. ఇందుకు వారిని తప్పుపట్టి ప్రయోజనం లేదు. వారి గత చరిత్ర ఏమిటో? వారి స్థాయి ఏమిటో? ఏమీ తెలియకుండా తెలుసుకునే ప్రయత్నం చేయకుండా ఏదో ఒక నాయకుడికి చెంచాగానో ఉండటంతప్ప మరో అర్హత లేనివారికి ఏదో పదవి కట్టబెట్టి పంపే అధిష్టానం అనాలోచిత చర్యను తప్పుపట్టాలి. అర్హత, యోగ్యతలతో నిమిత్తం లేకుండా కేవలం తన తోకలుగా, భజనపరులుగా ఉన్నవారిని పదవుల్లోకి ఎక్కించిన నాయకులను నిందించాలి. అందుకే తలుకుబెలుకు, నకిలీ కార్యకర్తలు ఎక్కువైపోతున్నారు. కాంగ్రెస్‌పట్ల విశ్వాసం, విధేయత, చిత్తశుద్ధి ఉన్న కార్యకర్తలు తగ్గిపోతున్నారు. క్రమశిక్షణనేది మరిచిపోయి ఎంతో కాలమైంది. కష్టం కలిగినప్పుడు వెళ్లవచ్చు. ఇష్టం ఉన్నప్పుడు రావొచ్చు అన్నట్టుగా తయారైంది. ఇందుకు అధిష్టానం వ్యవహరిస్తున్న తీరు కూడా ఈ నమ్మకాన్ని గట్టిపరుస్తున్నది. యువతకు, మహిళలకు ప్రాధాన్యం ఇస్తామంటే తమ కుటుంబ సభ్యులనే తీసుకువచ్చి ముందుపెడుతున్నారు. దీంతో దశాబ్దాలపాటు జెండామోస్తున్న కార్యకర్తలు తీవ్ర నిరాశా నిస్పృహలకు గురవుతున్నారు. ఎంత కాలం ఈ కంచిగరుడ సేవ అనే భావనతో పక్కపార్టీల వైపు చూస్తున్నారు. మొత్తం మీద కిందిస్థాయిలో కాంగ్రెస్ పార్టీలో తీవ్ర నిరాశానిస్పృహలు పెరుగుతున్నాయి. ఇంతకాలం కాంగ్రెస్‌ను అంటిపెట్టుకున్న వర్గాలు క్రమేపీ దూరమైపోతున్నాయి. ఇప్పటికైనా అధిష్టానవర్గం ఆలోచించాలి. పనిచేసే కార్యకర్తలకు, ప్రజాభిమానం ఉన్నవారికి కీలక బాధ్యతలు అప్పగించాలి. ప్రజాదరణ, ప్రజావిశ్వాసం అనేది చాలా సున్నితమైనవి. అదే సమయంలో అవి చంచలమైనవి కూడా. ఒకసారి విశ్వాసం, నమ్మకం సన్నగిల్లితే గట్టెక్కించడం ఎవరి తరంకాదు. ఈ వాస్తవాన్ని అధిష్టానవర్గం ఎంత తొందరగా గ్రహిస్తే పార్టీకి అంతమేలు జరుగుతుంది. ●

సర్పంచ్‌ల ముందున్న లక్ష్యాలు

పోలం సైదులు

తెలంగాణ రాష్ట్రంలో గతంలో ఎనిమిదివేలకు పైచిలుకు గ్రామపంచాయతీలుంటే నేడు నాలుగువేలకుపైగా పెంచి, 12వేల పైచిలుకు గ్రామపంచాయతీలకు జనవరి నెల చివరి వరకు అన్ని గ్రామపంచాయతీలలో గ్రామప్రథమపౌరుడి ఎన్నికకు, రాష్ట్ర ఎన్నికల కమిషన్ సర్వం సిద్ధం చేసుకొని ముందుకు వెళ్తుతుంది. మొదటి విడత ఎన్నికలలో భాగంగా నామినేషన్ పర్వం కూడా ముగిసింది. గ్రామాలలో స్థానిక స్వపరిపాలనకై జరిగే ఎన్నికలలో ఎన్నో ఆసక్తికర సంఘటనలు నెలకొంటాయనడం అక్షరసత్యం. గ్రామాలలో విభిన్న రాజకీయ పార్టీలకు చెందిన నాయకత్వం సమయానుగుణంగా నడుచుకుంటూ ఒకే కుటుంబానికి చెందిన ఇరువురి వ్యక్తులను బరిలోకి దింపుతుంటారు. అన్నా తమ్ముడు, అన్నచెల్లి, తల్లికొడుకు, అత్తకోడలు ఇలాంటి సంఘటనలను మనం చూడవచ్చు. ఈ ఎన్నికలలో డబ్బు ఏరులైపారుతుంది. ఓటర్లను ఆకర్షించడానికి చేయని ప్రయత్నం అంటూ ఉండదు. ఎన్నో హామీలిస్తూ, బతిమిలాడుతూ, భయపెడుతూ, బహుమతులనిస్తూ ప్రచారం చేస్తుంటారు. వాస్తవానికి గ్రామం అభివృద్ధిచెందినప్పుడే యావత్తు రాష్ట్రం,దేశంఅభివృద్ధి చెందుతుంది. కావున గ్రామాలలో ఎన్నికయ్యే సర్పంచ్‌పైననే గ్రామాభివృద్ధి ఆధారపడి ఉంటుంది. గ్రామ ప్రథమ పౌరుడంటే ఇంటికి పెద్ద దిక్కువలే. కుటుంబ సభ్యులకు నిరంతర క్షేమం, సంక్షేమం, అభివృద్ధికిపాటు పడుతుండాలి. కుటుంబంలో చెప్పితే విననివాడిని ఎలా గాడిలోపెట్టాలో, ఎలాంటి విద్యనందించాలో, అనారోగ్యానికి పాల్పడితే ఎలాంటి చికిత్స చేయించాలో, ఎలాంటి భవిష్యత్ ప్రణాళికలు రూపొందించుకొని ముందుకెళ్లాలో అలా గ్రామాన్నే తన కుటుంబంగా భావించి గ్రామ ప్రజలను తమ కుటుంబ సభ్యులుగా భావించి నిరంతర అభివృద్ధికి పాటుపడుతూ ఉండాలి. గ్రామ ప్రజలు సైతం పార్టీలు, కులాలు, మతాలకు అతీతంగా డబ్బుకు ప్రాధాన్యత నివ్వకుండా సేవాదృక్పథం కలిగిన వ్యక్తిని గ్రామాభివృద్ధికి పాటుపడే నాయకున్ని ఎన్నుకోవాల్సిన అవశ్యకత ఎంతైనా ఉంది. ఏదిఏమైనప్పటికీ ఫిబ్రవరి మాసం నుండి యావత్తు తెలంగాణ రాష్ట్రమంతటా నూతన సర్పంచులు ఉపసర్పంచులు వార్డు మెంబర్లతో నియామకమై ఉంటారు. వారి ముందున్న లక్ష్యాలను పరిశీలిస్తే... పదవి గాంచిన తర్వాత ఒక మాసం లోనే వేసవికాలం ప్రారంభం కాబోతున్నది. గ్రామ ప్రజలకు పరిశుద్ధమైన మంచినీటిని అందించే బాధ్యత గ్రామపాలకులపై ఉన్నది. గ్రామంలో ప్రతి వీధిలో సిమెంట్ రోడ్లు, ప్రతి ఇంటికి మరుగుదొడ్డి ఉండే విధంగా కృషి చేయాలి. వీధుల వెంట వీధిలైట్లు వెలిగేలా చూడాలి. సకాలంలో గ్రామసభలను నిర్వహిస్తూ ప్రతి ఒక్కరూ పాల్గొనేలా ప్రోత్సహిస్తూ ప్రతి ఒక్కరి సమస్యలను తెలుసుకుంటూ వాటికి తగిన పరిష్కార మార్గాలను సూచించేవిధంగా ముందుకెళ్లాలి. గ్రామంలో 100 శాతం అక్షరాస్యతకు కృషి చేయాలి. గ్రామంలో సీజనల్ వ్యాధులు, అంటువ్యాధులు వ్యాపించకుండా ఉండటానికి సంబంధిత అధికారులతో మాట్లాడి హెల్త్ క్యాంపులు నిర్వహిస్తూ గ్రామంలోప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉండేటట్లు కృషి చేయాలి. ప్రజాపంపిణీ కార్యక్రమాలను పరిశీలిస్తూ మహిళా సంఘాలు, పొదుపు సంఘాలను ప్రోత్సహించే బాధ్యత పంచాయతీ పాలకులపైనే ఉంటుంది. ●

పాక్‌తో స్నేహపూర్వక వాతావరణం నెలకొల్పాలి

సి.హెచ్.ప్రతాప్

భారత్ నుండి పాకిస్థాన్‌లోని కర్తార్‌పూర్ గురుద్వారా సాహిబ్ వరకూ కారిడార్‌ను నిర్మించేందుకు ఇరుదేశాలు శ్రీకారం చుట్టడం అరుదైన మంచి పరిణామం. ఈ కారిడార్‌కు డేరాబాబా నానక్ వద్ద ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు భూమి పూజ నిర్వహించగా, పాక్‌వైపు నుంచి ఆ దేశ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ శంకుస్థాపన చేశారు. అప్పటి భారత ప్రధాని అటల్‌బిహారీ వాజ్‌పేయి ప్రారంభించిన ఇరు దేశాల మధ్య సత్సంబంధాలను పునరుద్ధరించేందుకు నడుంకట్టారు. అయితే కాలక్రమేణా ఆ బస్సు తీవ్రవాదులకు ఒక వరంగా మారడం వలన, బస్సు సర్వీసు అర్థాంతరంగా ఆపివేయబడింది. పైగా రెండు దేశాలు ఒకరిపై మరొకరు విమర్శలు ప్రతి విమర్శలతో హోరెత్తించాయి. ఆ సంఘటన తర్వాత అటువంటి చర్యకు రెండు దేశాలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు వహిస్తామని రెండు దేశాల ప్రధానులు ప్రకటించడం రెండు దేశాల మధ్య సత్సంబంధాలు పునరుద్ధరించేందుకు దోహదపడతాయని విదేశాంగ నిపుణులు విశ్లేషిస్తున్నారు. నాలుగు వరుసల్లో నిర్మితం కానున్న ఈ నడువా పునాదుల మీదగా శాంతి కపోతాలు స్వేచ్ఛగా విహరిస్తే సరిహద్దు ప్రజానీకానికి అంతకు మించిన భాగ్యమేముంటుంది? భారత్, పాకిస్థాన్ ద్వైపాక్షిక సంబంధాలు స్నేహపూర్వకంగా మెరుగుపడితే వచ్చే ఏడాది గురునానక్ 550 జయంతి నాటికి కారిడార్ నిర్మాణం పూర్తయి రెండు దేశాల మధ్య రాకపోకలు సదరు మార్గం ద్వారా ప్రారంభం అవుతాయి. దీంతో సిక్కు యాత్రికులు వారికి అత్యంత పవిత్ర ప్రదేశమైన కర్తార్‌పూర్ గురుద్వారాకు ఎటువంటి ఆటంకాలు లేకుండా పర్యటించేందుకు మార్గం సుగమం అవుతుంది. తద్వారా ద్వైపాక్షిక చర్చలకు సానుకూల వాతావరణం ఏర్పడుతుంది. సదరు కారిడార్‌ను అభివృద్ధి చేయాలనే గత పాక్ ప్రధాని నవాజ్ షరీఫ్ గత అయిదేళ్లుగా భారత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూనే ఉన్నా రెండు దేశాల మధ్య నెలకొన్న ఘర్షణాత్మక వైఖరి, వాతావరణం కారణంగా పరిగణనలోనికి రాలేదు. అయితే ప్రధానిగా బాధ్యతలను చేపట్టిన నాటి నుండి ఇమ్రాన్ ఖాన్ భారత్‌తో స్నేహపూర్వక వాతావరణం నెలకొల్పేందుకు కృషి చేస్తుండడంతో భారత ప్రధాని నరేంద్రమోడీ సానుకూలంగా స్పందించడం శుభపరిణామం.అయితే రాబోయే సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని భారత ప్రభుత్వం ఈ ప్రతిపాదనకు అంగీకరించిందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుత కారిడార్ నిర్మాణం విషయంలో జరిగిన సంఘటనలు ఈ అనుమానాలకు బలం చేకూరుస్తున్నాయి. ఈ కారిడార్ నిర్మాణాన్ని మోడీ 'బెర్లిన్ గోడ కూల్చివేత'తో పోల్చారు. ఇస్లామాబాద్‌లో జరగనున్న సార్క్ శిఖరాగ్ర సదస్సుకు పాకిస్థాన్ ప్రభుత్వం ప్రధాన మంత్రి మోడీకి ఆహ్వానం పంపగా, ఆ ఆహ్వానాన్ని తిరస్కరిస్తూ పాక్‌లో కారిడార్‌కు భూమిపూజ జరిగిన రోజునే విదేశాంగ మంత్రి సుష్మాస్వరాజ్ ప్రకటన చేశారు. సదరు భూమి పూజ కార్యక్రమానికి పంజాబ్ మంత్రి మాజీ క్రికెటర్ నవజ్యోత్‌సింగ్ సిద్ధు హాజరయ్యి, పాక్ ప్రధాని స్నేహస్తానికి సానుకూలంగా స్పందించగా, కేంద్ర ప్రభుత్వం, బిజెపి శ్రేణులు ఆ చర్యను తీవ్రంగా విమర్శించడం, సిద్ధూను ఒక దేశద్రోహిగా అభివర్ణించడం పలుసందేహాలకు తావునిస్తోంది. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ఈ పరస్పర విరుద్ధ వైఖరి పాకిస్థాన్‌తో సంబంధాల విషయంలో స్వయంకృతాపరాధమే అవుతుంది తప్ప మరొకటి కాదు అన్నది విదేశీ వ్యవహారాల నిపుణుల అభిప్రాయం. కేంద్రంలో బిజెపి అధికార పగ్గాలు చేపట్టిన కొన్ని నెలలకే 2014 ఆగస్టులో పాకిస్థాన్‌తో చర్చల ప్రక్రియకు స్వస్తి పలికింది. 2016 సెప్టెంబర్‌లోపాక్‌పై సర్జికల్ దాడులు జరిపిన నేపథ్యంలో దేశీయ, అంతర్జాతీయ పత్రికలు, మీడియా అత్యుత్సాహంతో చేసిన ప్రచారం వలన పాకిస్థాన్ భారత్‌పై విమర్శల వర్షం ఎక్కువ చేసింది. అనంతరం పఠాన్‌కోట్‌లో వైమానిక దళంపై జరిపిన కాల్పులలో పాకిస్థాన్ హస్తం ఉందని భారత ప్రభుత్వం ఐక్యరాజ్యసమితిలో పేర్కొన్నదాన్ని పాకిస్థాన్‌తీవ్రంగా వ్యతిరేకించింది. తర్వాత జరిగిన పలు సంఘటనలలో భారత్, పాకిస్థాన్ దేశాల మధ్యసంబంధాలు క్షీణించాయి. అట్టడుగు స్థాయికి చేరాయి. రెండు దేశాల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితులు రావడం నిజంగా దురదృష్టకరం. జమ్మూకాశ్మీర్ ప్రజానీకంపై సైన్యం అనుసరిస్తున్న కర్కశ అణచివేత వైఖరితో పరిస్థితి మరింత దిగజారటమే కాక ఉగ్రవాదానికి మోడీ సర్కార్ ఊతమిచ్చినట్లయింది. ఐక్యరాజ్యసమితి సార్వత్రిక సమావేశాల నేపథ్యంలో ఇరుదేశాల విదేశాంగ మంత్రుల భేటీకి పాక్ కొత్త ప్రభుత్వం ప్రతిపాదనలు పంపినా పలు కారణాలతో మోడీ ప్రభుత్వం తిరస్కరించడం అందివచ్చిన అవకాశాన్ని వదులుకోవడమే అని నిపుణులు విశ్లేషిస్తున్నారు. కర్తార్‌పూర్ కారిడార్ ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వం ఆమోదించడానికి ప్రధాన కారణం పంజాబ్ ప్రజల మత సెంటిమెంట్లే తప్ప మోడీ సర్కార్ శాంతికాముకతతో తీసుకున్న నిర్ణయమేమీకాదని దేశీయంగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పాక్‌తో ఘర్షణాత్మక వైఖరి అనుసరిస్తున్నంతకాలం ఆఫ్ఘనిస్థాన్ లేదా దక్షిణాసియా ప్రాంతీయ సహకారం (సార్క్) వంటి అంశాలలో భారత్ సానుకూల పాత్ర పోషించలేదు. ఇటువంటి వైఖరి మన విదేశాంగ విధానానికి చేటు చేయడం మాత్రమే కాదు. దేశీయంగా తీవ్ర పరిణామాలకు దారితీసే ప్రమాదముంది. రెండు దేశాల మధ్య ఘర్షణాత్మక వైఖరిని ఎక్కువ కాలం కొనసాగించడం, ఒకరిని దెబ్బతీసే ఎత్తులు మరొకరు వేయడం, అంతర్జాతీయ వేదికలపై ఒకరిపై మరొకరు దుమ్మెత్తిపోసుకోవడం రెండు దేశాలను అప్రదిష్టపాలు చేస్తుంది. పైగా ఇరుగుపొరుగు దేశాల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితి ఇద్దరికీ మంచిదికాదు. అంతకంటే స్నేహపూర్వక వాతావరణం నెలకొనేందుకు కృషి చేస్తేప్రభుత్వాల దృష్టివైరం నుండి అభివృద్ధివైపునకు మరలుతుంది. ●

సంతృప్తే జీవితానికి పరమానందం



జీవితం ఎప్పుడూ ఆదర్శనీయంగా ఉండాలి. ఎలా బతకాలో అందరికీ తెలుసు. కానీ ఎలా జీవించకూడదో అందరికీ తెలిసినా, ఆ దిశగా ప్రయత్నాలను సాగించేవారు కొందరే.

- ఉన్నంతలో సంతృప్తి, తిన్నంతలో సంతృప్తి, సాధించిన దానితో సంతృప్తి, అనుభవించిన దానితో సంతృప్తి, గతించిన కీర్తితో సంతృప్తి, జీవితంలోని ప్రతి విషయంలోనూ ప్రతి అంశంలోనూ సంతృప్తిగా ఉండేలా మీ మనసును గైడ్ చేసుకోండి.

- ఏరకమైన చర్చల్లోనైనా వ్యక్తిగత విషయంలోను, దూషణలకు పాల్పడరాదు. ఇది చర్చించే అసలు విషయాన్ని పక్కదోవ పట్టిస్తుంది. వ్యక్తిగత దూషణలో కించపరచేలా, అనవసరమైన ఉదాహరణలు చెప్పడం లాంటివి చేయరాదు. ఏ విషయం గురించైనా సరే తగిన సమయం, సందర్భం ప్రాప్తించాయే మీ అభిప్రాయాలు వెల్లడించాలి.

- మన ఆత్మగౌరవం మనకెంత ముఖ్యమో ఇతరుల ఆత్మగౌరవ పరిరక్షణ కూడా మనకు అంతే ముఖ్యం. జీవితంలో ప్రతి ఒక్కరికి అత్యంత అవసరమైనది ఎప్పుడు,ఎక్కడ,ఎందుకు,ఎవరితో ఎలా! అనే విచక్షణ ఇదే జీవితాన్ని విజయవంతంగా నడిపే తారక మంత్రం.

- సహనం, సంయమనం, భావోద్రేకాలు నియంత్రణ, విషయాన్ని ఎటువంటి భేషజాలు లేకుండా అంగీకరించి ఆచరణలోకి తేవాలి. మారుతున్న కాలానికి తగినట్లుగా మారుతున్న పరిస్తితులను అర్థం చేసుకుంటూ, తెలియకపోతే తెలుసుకుంటూ వ్యవహరించటం చాలా అవసరం.

- ఎదుటివారిలో తప్పులు పట్టుకోవడం ప్రారంభిస్తే ఆత్మీయులు బంధువులు అందరూ దూరం అవుతారు. ఎవరి పరిస్థితులు వారివి అని సర్ధుకుపోవడమే తెలివైన వారి సొంతం. అందరిచేత మంచివాళ్ళు అనిపించుకోవాలన్న బలమైన కోరికే నిజమైన బలహీనత. మెప్పుకోసం పాకులాడేవారితో ముప్పు ఎక్కువ.

- తమ ప్రతిభను ఆధారం చేసుకుని ధైర్యంతో సంతోషంగా జీవించాలి. మరోకరితో సరిపోల్చుకుని విచారించకూడదు. కష్టాలు, నష్టాలు ఏ ఒక్కరి సొంతం కాదు. వాటితో సహజీవనం చేయడం అలవరచుకోవాలి అని మనిషికి పాఠాలు నేర్పే తెలియని గురువులని గుర్తుంచుకోవాలి. ఉత్సాహంగా వాటిని ఎదిరించి జీవించాలి.

- ఎవ్వరితో నైనా సంభాషించేటప్పుడు చక్కని పదజాలాన్ని ప్రయోగించాలి. మీ మాటలేకాక మీ హావభావాలు కూడా ఎదుటివ్యక్తి మనోభావాలు దెబ్బతీయకుండా చూసుకోవాలి. ఎవరికి కావాల్సిన గౌరవం వారికివ్వాలి. మీ బద్ధశత్రువు పట్ల కూడా అందరూ మెచ్చేరీతిలో వ్యవహరించాలి. ఎవరిలో నైనా తప్పులు ఎత్తిచూపాల్సి వస్తే వీలైనంత సున్నితంగా వ్యవహరించాలి.

- రోజు మొత్తంలో ఎన్నిసార్లు ఎంతగా నవ్వేందుకు అవకాశం వస్తే అంతగా నవ్వండి, పగలబడినవ్వండి. జోక్‌ల మీద జోక్‌లేసుకుని మరీ నవ్వండి. ఇలా నవ్వుతూ నవ్వించేవారితో, వారి మధ్య ప్రతిరోజూ ఎంతో కొంత సమయం గడిపేలా మీ దినచర్యను ప్లాన్ చేసుకోండి.

- శాంతి, విచారణ, సంతోషం, మంచివారితో మైత్రి అనే ఆ నాలుగు మోక్ష సామ్రాజ్యానికి ద్వారపాలకుల వంటివి. రోజూ కాసేపు మౌనంగా ఉండండి. మౌనం అంటే మాటల్నికాదు మనసును ఆపటం. ఆ మౌనం మనసును ప్రశాంతపరుస్తుంది. ఇతరులతో పోల్చుకోకుండా ఉంటే మీ జీవితంలో సుఖం, సంతోషం ఉంటాయి.

- జీవితంలో మన లక్ష్యాలు, గమ్యాలను నిర్ధేశించి మనలోని అనవసరమైన నమ్మకాలను,భయాలను పోగొట్టి ఒక మార్గదర్శి ఉంటే మరింత మంచిది. కలలను సాకారం చేసుకునే విశాలమైన దృక్పథాన్ని ధైర్యాన్ని ఇచ్చే ఇలాంటి లైఫ్ కోచ్‌లు ఉండే మన అడుగులు ఎప్పుడూ లక్ష్యసాధన వైపే ఉంటాయి.

- జీవితపరమార్థం ఇప్పటిదాకా సాధించిన విజయాల కోసం పోరాటం వచ్చిన అపజయాలు మళ్ళీ రాకుండా జాగ్రత్తపడడం అనేవి ముఖ్యం. మీకు అత్యంత ప్రియమైన వారు ఎవరో తెలుసుకోవాలంటే ఎవరిని మీరు కలిసినపుడు ఆనందం కల్గుతుందో వారు కాదు. ❒

> - వాయిదాలు వేయడాన్ని అంతమొందించడం మరో ముఖ్యమైన మెట్టు. మీకు తెలియకుంటే చాపకింద నీరులాగా చేరి మిమ్మల్ని ముంచి వేసే జబ్బు. రేపటి పని ఈ రోజు చేయాలి. ఈ రోజుపని ఇప్పుడే చేయాలని నియమం పెట్టుకుని నిష్టగా మీపని మీరు చేసుకుపోతే వాయిదాలకు ఫుల్‌స్టాప్ పెట్టినట్లే.
> - జీవితంలో పరిష్కారమే లభించని ఓ సమస్య మీకు ఎదురైనట్లయితే అదసలు సమస్యే కాదన్నాడో మహానుభావుడు. ఎందుకంటే తాళం ఉంటే అది తెరిచేందుకు కీ కూడా తప్పకుండా ఉంటుంది. అలానే ఈ ప్రపంచంలో ప్రతి సమస్యకు పరిష్కారం ఉంటుంది.



అభిరుచిని బట్టి వృత్తిని ఎంచుకోండి

మనస్విని



మేడమ్, నేను డిగ్రీ చేస్తున్నాను. ఫైనలియర్‌లో ఉన్నాను. తర్వాత ఏమి చేయాలో తెలియడం లేదు. కానీ చాలా పెద్ద ఉద్యోగం చేయాలని ఉంది. నాకు సరైన దారి చూపించరూ?

- శ్రీలత, హైదరాబాద్,



డా॥ ఎం. శారద
సైకాలజీ ప్రొఫెసర్

మీరు చాలా మంచిగా ప్రశ్న వేసారు. చాలామందికి ఏం చేయాలో తెలియదు. సరైన మార్గదర్శకులు లేక, ఏమీ సరిగ్గా చేయలేకపోతారు. అందువల్ల మీరు తప్పక కెరీర్‌కి సంబంధించిన కౌన్సిలింగ్ తీసుకోండి. వృత్తి నిపుణులు చక్కని సలహాలు ఇస్తారు. చక్కని కెరీర్‌లో సెటిల్ అవ్వవచ్చు. మీకు ముందుగా మీ అభిరుచులు, నైపుణ్యాలు తెలియాలి. మీ అభిరుచిని బట్టి వృత్తిని ఎంచుకోవాలి. ఇష్టమైన వృత్తిని చేపడితే, చక్కగా రాణిస్తారు. ఇష్టం లేకుండా ఏ పని సరిగ్గా చేయలేరు. మంచి వృత్తిని ఎంచుకోండి. చక్కగా వ్యాపారం కూడా చేయవచ్చు. మంచి ఉద్యోగం చేయవచ్చు. మీ అభిరుచులు, ఉత్సాహం గురించి తెలుసుకోండి. దానికి సంబంధించిన జ్ఞానాన్ని, నైపుణ్యాలను నేర్చుకోండి. ఇప్పుడు ఎన్నో అవకాశాలు అందుబాటులో ఉన్నాయి. అవకాశాలకు కొదువ లేదు. మీరు అనుకున్నట్లుగానే, మీరు మంచి ఉద్యోగం, మంచి వృత్తిని చేపట్టవచ్చు. అన్ని రకాలుగా ఎదగవచ్చు. అన్నీ మీ చేతుల్లోనే ఉన్నాయి. ఎల్లపుడు సంతృప్తిగా, ఉత్సాహంగా, ఆనందంగా ఉండవచ్చు. ఇందులో సందేహం లేదు.

పనిఒత్తిడితో ఆరోగ్య సమస్యలు

మేడమ్, నేను ఒక చిన్న కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాను. నాకు ఇద్దరు పిల్లలు. పనితో సతమతమవుతున్నాను. ఎప్పుడూ.. అలసట, చాలా ఒత్తిడికి లోనవుతున్నాను. నేను ఈ వృత్తి నుండి బయట పడాలంటే ఎలా? నా ఆరోగ్యం కూడా చాలా సమస్యగా మారింది. శారీరకంగా, మానసికంగా కృంగిపోతున్నాను. నేను ఏం చేస్తే బాగా ఉత్సాహంగా ఉండగలను? - సౌమ్య, హనుమకొండ.

మీరు తప్పక మీ ఈ సమస్యల నుండి బయటపడగలరు. ముందుగా మీరు మీ వృత్తిని మార్చుకోవాలి. సానుకూలంగా ఆలోచించాలి. ఇలాంటి వ్యతిరేక ఆలోచనలకు స్వస్తి చెప్పాలి. అన్నీ మన చేతుల్లోనే ఉన్నాయి. అంతా మన ఆలోచనల్లోనే ఉన్నాయి. అందువల్ల మీరు జీవన నైపుణ్యాలను గురించి నేర్చుకోవాలి. అన్నీ మన 'నమ్మకాల' పై ఆధారపడి ఉంటాయి. మన నమ్మకాలు, అవగాహనపై ఆధారపడి ఉండాలి. మన నమ్మకాలు, అనుభవంపై ఆధారపడి ఉండాలి. అంతేకానీ.. మూఢనమ్మ కాలుగా ఉండకూడదు. మూఢనమ్మకాలు చాలా చేటు చేస్తాయి. అందువల్ల ఆత్మవిశ్వాసం పెంపొందించుకోండి. ఉద్యోగాలను సానుకూలంగా పెంపొందించుకోండి. ఎల్లపప్పుడు ఆనందంగా ఉంచుకోండి. వత్తిడిని దరిచేరనీయవద్దు. మంచి ఆలోచనలతో జీవితాన్ని మధురంగా మలచుకోండి. ఆత్మ విచక్షణతో, సానుకూల ఆలోచనలతో జీవితాన్ని సంతృప్తిగా మలచుకోండి. ❒



సర్ధుకుపోతేనే మంచిది

భార్యాభర్తల మధ్య తగవులు సహజమే. అయితే వారు ఎందు కు గొడవపడుతుంటారో తెలిస్తే ఆశ్చర్యం వేస్తుంది. సంసారం అంటే ఆషామాషీ కాదుకనుక సీరియస్ విషయాలపైనే వారిమధ్య గొడవలు వస్తుంటాయనుకుంటే పొరపాటే. చిన్నచిన్న విషయాలలోనూ గొడవలుపడి నేడు ఆలుమగలు తమ కాపురాలను నిత్యనరకంగా మార్చుకుంటున్నారు. సంసారం సాగరం అనేవారు కొంద౯రయితే సంసారం స్వర్గసీమ అనేవారు మరికొందరు. వైవాహిక జీవితంలో తమకు ఎదురైన అనుభవాలనుబట్టి ఎవరికివారు ఈ రెండు రకాల భావాలను కలిగిఉంటారు. తొలి నాళ్లలో దాంపత్యజీవితం మధురంగా ఉందని, కాలంగడిచేకొద్ది దాంపత్యంపై వెగటు పుడుతోందని సంసారులు సెలవిస్తుంటారు. ఈ మాటెలా ఉన్నా భార్యాభర్తలమధ్య గొడవలకు వాదనతో ప్రారంభమ వుతాయని అధ్యయనవేత్తలు అంటుంటారు. అర్ధంలేని విషయాలకే ఆలుమగలు అరుచుకుంటారని పలు అధ్యయనాల్లో తేలింది. టీవీ లో ఏ కార్యక్రమం చూడాలి, ఈరోజు ఏ కూర చేయాలి, పిల్లలను ఎలా రెడీ చేయాలి, టీవీని ఎక్కడ పెట్టాలి, ఫ్రిజ్‌లో వస్తువులను ఎక్కడ పెట్టాలి, బాత్‌రూంను ఎవరు శుభ్రం చేయాలి, పెంపుడు కుక్కకు ఏం పేరు పెట్టాలి, తిన్న తరువాత ఎవరు గిన్నెలు తోమాలివంటి చిన్నచిన్న విషయాలకే ఆలుగ మగలు గొడవపడుతుంటారని సామాజికవేత్తలు అంటున్నారు. అంతేగారు అత్తగారు తమ ఇంట్లో ఎన్ని రోజులు ఉండాలన్న అంశంపైకూడా మహిళలు భర్తలతో వాదులాటకు దిగుతారని తేలింది. పండుగలు వస్తే మరో గొడవ.

పండుగను ఎలా జరుపుకోవాలి, ఎవరి ఇంట్లో జరుపుకోవాలన్న అంశాలుకూడా గొడవలకు కారణమవుతుంటాయి. ఆఖరికి పడకగదిలో ఉష్ణోగ్రత ఎంత ఉండాలన్న విషయంలోనూ వాదనలే.

తిండి, వంటలు విషయంలో ఒకరికొకరు వంకలు పెట్టుకోవడం ఆలుమగల మధ్య వివాదాలకు ప్రధాన కారణంగా చెపుతుం టారు. ఇలా చెప్పుకుంటూపోతే కారణాలు అనేకం. మంచిచెడు అనేవి ప్రతి విషయలోనూ...ప్రతి మనిషిలోనూ ఉంటాయి. అర్థంలేని వాదనలతో వివాహబంధాన్ని విచ్ఛిన్నం చేసుకోవడం అవివేకం. ప్రతి చిన్న విషయానికి వాదనకు దిగకుండా సర్దుకుపోతే సంసారం స్వర్గాన్ని తలపిస్తుంది. ❒



వయసును దాచే ఆహార పదార్ధాలు

వయసుతో వచ్చే లక్షణాలను ఆపలేకపోయినా వాయిదా వేయవచ్చు. వయసు లక్షణాలను దాచగలిగిన శక్తి కొన్ని ఆహార పదార్థాలలో వుంది. వాటిని ఆహారంలో భాగం చేసుకో గలిగితే చాలు. వీటిలో ముఖ్యమైనది అల్లం. ఇది రక్తప్రసరణ, జీర్ణవ్యవస్థలను మెరుగుపరుస్తుంది. కీళ్లనొప్పులు, ఇతర చిన్న చిన్న బాధల నుండి రక్షిస్తుంది. వయసు మళ్లుతున్న సమ యంలో దీనివాడకం కొంచెం పెంచాలి. క్యాబేజీ, క్యాలీఫ్లవర్ వంటి కూరలలో క్యాన్సర్ వ్యతిరేక గుణాలున్నాయి. వీటితో పాటుగా బ్రొకోలి, రాడిష్ వంటి వాటిని కూడా రోజులో ఒకసారి ఏదో ఒక దానిని తీసుకోవాలి. అయితే వీటిని పూర్తిగా ఉడికించకూడదు. వెల్లుల్లి చేసే మేలు గురించి తెలిసినదే. ఇది గుండె జబ్బులను, క్యాన్సర్‌ను రానివ్వదు. రక్తంలోని కొలెస్ట్రాల్‌ని తగ్గించి,రక్తం చిక్కబడకుండా కాపాడుతుంది. బాదం, పిస్తా వంటి ఎం డిన పండ్లలో ఉండే పొటాషి యమ్, మెగ్నీషియమ్, ఐరన్, జింక్, కాపర్ వంటివి జీర్ణ వ్యవస్థను రోగనిరోధక వ్యవస్థను తెలియపరుస్తాయి. వీటివల్ల కొలెస్ట్రాల్ స్థాయి కూడా అదుపులో ఉంటుంది. పుచ్చకాయ ఎంతో మేలు చేస్తుంది. రసంగా, ముక్కలుగా తీసుకోవచ్చు. విత్తనాలను నమలటం మంచిదే. పుచ్చకాయలోని విటమిన్ ఎ,బి,సిలు విత్తనాలలోని సెలీనియమ్ విటమిన్‌ఇ, జింక్‌లు శరీరంలో ఏర్పడే ఫ్రీరాడి కల్స్ మీద చర్య చూపి వయసు లక్షణాలను రానీయవు. సోయా ఆడవారికి మరీ మంచిది. ఇబ్బందులన్నింటికి విరుగుడు సోయాలో ఉంది. గుండెజబ్బు వంటి వాటిని సోయా ఆపగ లుగుతుంది. సోయాని బాగా తక్కువ ఉప్పుతో తీసుకోవాల్సిన విషయం మరచిపోవద్దు. ❒



బాధల పురాణం

కష్టపెట్టటం బాధాకరమనే విషయాన్ని అందరూ గుర్తించలేరు. కాని, కష్టపడటం బాధాకరం అనే సత్యం వంటబట్టని వారుండరు. నిజానికి ఇవి రెండు విషయాలు కావు. విషయప్రధానంగా చూచినా, విషయి ప్రధానంగా చూచినా కష్టము ఒక్కటే. కష్టపడేవారెవరైనా ఆ వ్యక్తి మనిషే. ఒక్కడే లేదా ఒక్కతే.

బాధ అనేది సుఖంగా భరించదగినది కాదు. గాయం మచ్చను ముద్రిస్తుందని కచ్చితంగా చెప్పలేము. బాధమాత్రం గుండెపై చెదరని ముద్రను వేస్తుందని గంటకొట్టి మరీ చెప్పొచ్చు. గుండెకు తెలియకుండా గండికొట్టేవి బాధలు.

బ్రతుకంతా వీడని నేస్తంలా వెంటాడే బాధల పురాణాన్ని స్పష్టంగా అర్థం చేసుకోకపోతే, జీవితంలో ప్రతివిషయం అస్పష్టంగా, అయోమయంగా గోచరిస్తుంది. ఈవిధమైన బ్రతుకు చీకటికి చుట్టమే గాని వెలుగుకు బంధువు కాలేదు.

ఎందుకు పుట్టామో తెలుసుకొనే సత్తా అందరి సొత్తు కాకపోయినా, ఆలోచిస్తే,ఎలా పుట్టామో సులభంగా తెలుసుకోవచ్చు. తల్లి బాధపడితేనే నేను బయటపడ్డాను. మరొకరిని బాధపెట్టటంలోనే నా బ్రతుకు శ్రీకారం చుట్టింది.

ఆ తరువాత...? నేను పెరగటానికి ఎందరో కష్టపడ్డారు. ఇదంతా నాకు తెలిసి జరగలేదు. కాని, పెరుగుతూ, తిరుగుతూ, తెలిసో, తెలియకో, ఇతరుల్ని ప్రయత్న పూర్వకంగా బాధించే నిర్వాకానికి ప్రతి మనిషి సిద్ధపడతాడు. ఇంతకీ వడ్లగింజలో బియ్యపు గింజలా తేలేదేమిటి? ఒక వ్యక్తి బాధపడటం. ఒక వ్యక్తి...ఒక వ్యక్తి...ఒక వ్యక్తి...ఒకే వ్యక్తి.

ఆ వ్యక్తి ఎవరు? నీవు కష్టపెట్టే మరొకరు కావచ్చు. మరొకరు కష్టపెట్టే నీవు కావచ్చు. మొదటి విషంలో మచ్చపడేది వేరొక గుండెపై అనుకుంటే, రెండవ విషయంలో ఆ మచ్చను ధరించేది నీ గుండె. నా గుండే. ఎవరి గుండె అయినా గుండె ఒక్కటే. ఇలా ఓటికుండల లాగా పగిలిన గుండెలు ప్రోగయిన కుటుంబం గాని, సమాజంగాని, దేశం గాని, సంస్థగాని, బ్రతికితే బ్రతకవచ్చునేమోగాని బట్టకట్ట భవ్యంగా జీవించలేదు.

అమాయకమో, అజ్ఞానమో, ఏదయితేనేమి! మరొకరిని తెలిసో తెలియకో బాధించటం బ్రతుకులో భాగమైపోయింది. బాల్యము నుండి ఇదే ఆట. ఈగను కొట్టి చంపటం, తూనీగను పట్టి తోక విరచటం, ఒకరిని గిల్లటం, మరొకరిపై బురద చల్లటం-ఇవన్నీ మరొకరిని బాధించే కార్యాలు. ఎవరూ చెప్పకుండా వంటపట్టిన వినోదాలు. ఒకనాడు పసితనంలో కదిలిన ఈ వినోదాలే మరోనాడు విరబూసిన బ్రతుకులో వెదజల్లబడే వికారాలు... నిజానికి విషాదాలు. విషాదం అనందంగా అందుకొనే ప్రసాదం కాదు. తృప్తిగా అనుభవించే భోగం కాదు. నిజానికి, అది గుండెను పట్టుకొనే రోగం.

తప్పులు చేస్తూ బ్రతుకు పెరగటం తప్పు కాదు. పెరిగే బ్రతుకు తప్పులను సరిదిద్దుకోలేకపోతే బ్రతుకు బండబారిపోతుంది. భారమైపోతుంది. సుఖమనేది మనిషికి దూరమైపోతుంది.

నేను ఒక వ్యక్తిని బాధపెడితే అతని హృదయం మెలికలు తిరిగిపోతుంది. అది బాధ. అతను పడే బాధ. అది బాధ అని పడేవాడికే కాదు; బాధపెట్టిన నాకు కూడా తెలుసు. ఇది కూడా జ్ఞానమే. బాధల జ్ఞానము. బాధపడేవారు ప్రత్యక్షంగా అనుభవిస్తారు. బాధపెట్టేవారు పరోక్షంగా అనుభవిస్తారు. బాధలో వ్యత్యాసాలుండవచ్చునేమోగాని బాధ మాత్రం ఒక్కటే. ఈ పరమసత్యాన్ని గ్రహించటానికి మనిషి పడమటి చూపును తూర్పునకు త్రిప్పుకుంటే సరిపోతుంది. బ్రతుకులో తూర్పార పట్టటము మొదలవుతుంది. ఈ పవిత్ర కార్యములో వ్యధలతో నలిగిన గుండెలలో పిండారబోసినట్లు వెన్నెలలు నిండుకుంటాయి.

ఇంతకీ, చెప్పొచ్చిందేమిటంటే-పిండుకుంటే పాలొస్తాయి. గుండెల్ని పిండుకుంటే నీళ్లొస్తాయి. కన్నీళ్లొస్తాయి. మరొకరిని బాధించటములో మన బాధ కూడా మనకుంటుంది అనే సత్యాన్ని వంటబట్టే వరకు ఆలోచించాలి. అంతేకాదు. నీ గుండెను పిండే కార్యం కూడా ఎంత మంచిదయినా దానిని త్యజించటమే త్యాగం. ఇతరులకు కాంతినిచ్చి తాను కాలి కనుమరుగయ్యే క్రొవ్వొత్తి కవులకు కథావస్తువైతే, తాను వెలుగుతూ వెలుగునిస్తూ, తనలో వెలుగులారని భానుడే మనకు మిత్రుడు. అతడు మనకు కథావస్తువు కాదు, కథానాయకుడు. ఇది బోధపడితే మన జీవిత కథ ఒక మలుపు తిరుగుతుంది. సుఖానికి పిలుపునిస్తుంది. శాంతికి తలుపు తడుతుంది. ఇప్పటి వరకు తెలియక ఎందరినో బాధించాము. ఇక తెలిసినవారమై, తెలివిగలవారమై ఎవరినీ బాధించకుండా (సాధ్యమైనంత వరకు) జీవిద్దాం. అంతేకాదు. ఇంతవరకు తెలియక మనం కొని తెచ్చుకొని బాధలనను భవించాం. ఇక మీదట బాధలు అంటకుండా గుండెల్ని కాపాడుకుంటాం. జీవితం చాలా విలువైంది అనే వాక్యం పెద్ద విలువైనది కాదు. విలువలను జీర్ణించుకొని బ్రతికితే జీవితం ఎలా విలువైనదో తెలుస్తుంది. ఇలా బ్రతికే జీవితము భవ్యము. ఇలా బ్రతికేవాడే ధన్యుడు. అతడే భక్తుడు.

యస్మాత్ న ఉద్విజతే లోకః లోకాత్ న ఉద్విజతే చ యః

ఎవరి వలన లోకానికి ఉద్వేగము లేదో, లోకము వలన ఎవనికి ఉద్వేగముండదో, భయముండదో, బాధలుండవో, అతడే భక్తుడని భగవద్గీత భవ్య సందేశము. ఇది ఆదేశం కాదు. నిర్దేశం కాదు. సందేశం. దేశాలు కారిపోయినా, కాలాలు మారిపోయినా, కారిపోని, మారిపోని సందేశం. సందేశాలను విని సంబరపడితే లాభముండదు. సంబరంతో సందేశాలను బ్రతుకులో సందర్శిస్తేనే సమదర్శనం. సమ్యక్ దర్శనం. సందర్శనం. ❒

'కెఎస్ 100' ట్రైలర్ విడుదల



చంద్రశేఖర్ మూవీస్ పతాకంపై సమీర్ ఖాన్, శైలజ, సునీత పాండే, ఆశిరాయ్, శ్రద్ధ అక్షత ప్రధా పాత్రధారులుగా కె.వెంకట్ రామ్‌రెడ్డి నిర్మించినచిత్రం కెఎస్ 100 షేర్ దర్శకత్వం వహించిన ఈచిత్రం ట్రైలర్‌ను నిర్మాత సాయి వెంకట్, మల్టీ డైమన్షన్ వాసు, అట్లూరి రామకృష్ణ విడుదల చేశారు. ఈసందర్భంగా నిర్మాత వెంకట్‌రామ్‌రెడ్డి మాట్లాడారు.. మంచి హారర్ థ్రిల్లర్ రొమాంటిక్ మూవీ అన్నారు. సినిమా చాలా బాగా వచ్చిందని, అందరికీ నచ్చితీరుతుందని అన్నారు. హీరోయిన్ సునీత పాండే మాట్లాడుతూ అవకాశం ఇచ్చిన దర్శక,నిర్మాతలకు ధన్యవాదాలు అని తెలిపారు. గతంలో భోజ్‌పూరి, పంజాబీ సినిమాల్లో నటించానని, తెలుగులో ఇదే తొలి చిత్రమన్నారు.. మాసినిమాను ఆదరించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు.. హీరోయిన్ శైలజ మాట్లాడుతూ, మంచి స్టోరీతో తెలుగు ఇండస్ట్రీకి పరిచయం అవుతున్నా నని తెలిపారు. హీరో సమీర్‌ఖాన్ మాట్లాడుతూ నటుడు అవ్వాలనేకోరిక ఈసినిమాతో నెరవేరుతోందన్నారు.. దర్శకుడు షేర్ మాట్లాడుతూ, మూడేళ్ల నుంచి ఈసినిమా గురించి అనుకుంటున్నానని, ఈ కథను మొదట ఒకలైన్ చెప్పగానే నిర్మాత వెంకట్‌రెడ్డిగారికి బాగా నచ్చి సినిమా చేద్దామన్నారన్నారు.. ఈ తరం అమ్మాయిలు ఏవిధంగా ఫాస్ట్‌కల్చర్‌ను అలవర్చుకున్నారు అనే విధంగా తెరకెక్కించటం జరిగిందన్నారు. మంచి మెసేజ్ ఓరియెంటెడ్ మూవీ అని చెప్పవచ్చన్నారు..



నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఎన్టీఆర్‌ఘాట్ వద్ద నివాళులర్పిస్తున్న జూ.ఎన్టీఆర్, కళ్యా ణ్‌రామ్



షూటింగ్ పూర్తి

తమన్నా ప్రధాన పాత్రలోనటిస్తున్న దటీజ్ మహాలక్ష్మి షూటింగ్ పూర్తిచేసుకుంది.. సాధారణ యువతి నుంచి అసాధారణ మహిళగా ఎలా మారుతుందనే కథతో దటీజ్ మహాలక్ష్మి సినిమా తెరకెక్కుతోంది.. ఈ మధ్యే విడుదలైన టీజర్ కు మంచి స్పందన వచిచంది.. అమిత్ త్రివేది ఈచిత్రానికి సంగీతం అందిస్తున్నారు.. షూటింగ్ పూర్తిచేసుకున్న ఈచిత్రం ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ కార్యక్రమాలతో బిజీగా ఉంది.. త్వరలోనే చిత్రం యూనిట్ విడుదల తేదీని ఖరారు చేయనుంది.. మైఖేల్ ట్యాబ్యురియస్ ఈచిత్రానికి సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. టైజాన్ ఖొరాకివాలా ఈచిత్రాన్ని సమర్పిస్తున్నారు.. మెడైంటీ ఇంటర్నేషనల్ బ్యానర్‌పై మను కుమరన్ ప్రొడక్షన్‌లో ఈచిత్రం వస్తుందన్నారు. తమన్నాను ప్రముఖ బాలీవుడ్ క్రిటిక్స్ రాజీవ్ మసంద్, అనుపమ్ చోప్రా ఇంటర్వ్యూ చేసి సినిమా ప్రమోషన్‌ను ఘనంగా మొదలుపెట్టారు.. నటి పరుల్ యాదవ్ ఈచిత్రానికి సహనిర్మాతగా ఉన్నారు.

రౌడీ బేబీ సాంగ్.. కొత్త రికార్డు..



తమిళ హీరో ధనుష్, 'ఫిదా' బ్యూటీ సాయి పల్లవి జంటగా నటించిన చిత్రం మారి 2.. ఇటీవలే విడుదలైంది.. ఈచిత్రంలో రౌడీ బేబీ అనే సాంగ్ యూ ట్యూబ్‌లో సెన్సేషన్ సృష్టిస్తోంది.. ఇటీవల ఈవీడియో సాంగ్‌ను విడుదల చేయగా, కేవలం 15 రోజుల్లో 90 మిలియన్ల వ్యూస్‌ను , అలాగే 10 లక్షల లైక్‌లను రాబట్టుకుని సౌత్ నుంచి అతి తక్కువ సమయంలో అత్యధిక వ్యూస్‌ను సొంతం చేసుకున్న సాంగ్‌గా కొత్తరికార్డు నెలకొ ల్పింది.. సాయిపల్లవి వేసిన స్టెప్పులు ఈసాంగ్‌కు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి.. ఇండియన్ మైకేల్ జాక్సన్ ప్రభుదేవీ ఈసాంగ్‌కు కొరియోగ్రఫీ అందించారు.. యువన్ శంకర్‌సంగీతం సమకూర్చారు.

మంచి సోషల్ మెసేజ్



'మనం' ఫేం విక్రమ్‌కుమార్ దర్శకత్వంలోనాని తన 24వ చిత్రంలోనటించబోతున్న విషయం తెలిసిందే. ఈప్రాజెక్టు ప్రకటించినప్పటి నుంచి ఈసినిమాలో నాని సరసన నటించబోయే హీరోయిన్ ఎవరా అని నెటిజన్లుఎంతో ఆసక్తిగాఎదురు చూస్తున్నారు. కాగా తాజా సమాచారం ప్రకారం.. ఈసినిమాలో నానికి జోడీగా కీర్తిసురేష్ నటించబోతున్నట్టు తెలుస్తోంది.. ఒకవేళ కీర్తి డేట్లు అడ్జస్టు కాకపోతే..కొత్త అమ్మాయిని హీరోయిన్‌గా తీసుకోవాలనే ఉద్దేశ్యంతో దర్శక,నిర్మాతలు ఉన్నారని తెలిసింది.. ఈచిత్రం రెగ్యులర్‌షూటింగ్ ఫిబ్రవరి మూడో వారం నుంచి మొదలు కానుంది.. అయితే ఈచిత్రం పూర్తి థ్రిల్లర్‌గా ఉండనుందని, అలాగే ఆడవారికి సంబంధించిన మంచి సోషల్‌మెసేజ్ కూడ ఉంటుందని తెలిసింది.. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తోంది.. పిసి శ్రీరామ్ సినిమాటో గ్రాఫర్‌గా పనిచేస్తు న్నారు.త్వరలో అన్నివివరాలు వెల్లడి కానున్నాయి.

అభిమాని కుటుంబానికి అండగా..



యువ కథానాయకుడు సందీప్‌కిషన్ తొలి చిత్రం 'ప్రస్థానం' నుంచి అభిమాని అయిన కడప శ్రీను శుక్రవారం ప్రొద్దుటూరులో గుండెపోటుతో మరణించాడు.. ఈ విషయం తెలుసుకునన సందీప్ కిషన్ కడప శ్రీను అంత్య క్రియలకు అయ్యే డబ్బులు ఇచ్చారు.. ఆయన తలకు తల్లికి నెలకురూ.7వేలు ఆర్థికసాయం అందించనున్నట్టు తెలిపారు.. 'నాకు అన్నిసందర్భాల్లో అండగా నిలబడ్డ నా అభిమాని ,. నా తొలి అభిమా నిని కోల్పోవటం బాధాకరం.. చిన్నవయసులోనే నా సోదరుడు దూరం కావటం బాధాకరం.. నీ కుటుంబానికి ఎప్పటికీ రుణపడి ఉంటాను.. శ్రీను.. నీ కుటుంబ బాధ్యత నాది. లవ్ యు శ్రీను.. నీ ఆత్మకు శాంతి కలగాలి'.. అంటూ ట్విట్టర్ ద్వారా సంతాపం తెలిపారు.






బాలీవుడ్‌కు తీసిపోదు

ముంబై భామలకంటే తెలుగు బ్యూటీలు ఏవిషయంలోనూ తక్కువ కాదు.. అందుకే ఈషారెబ్బా సోషల్ మీడియాలోచాలా యాక్టివ్‌గా ఉంటూ ఇంట్రెస్టింగ్ అప్‌డేట్స్ ఇస్తూ ఉంటుంది.. ఇన్‌స్టాగ్రామ్‌లో సంక్రాంతి సందర్భంగా ఒక చక్కటి పసుపురంగు చీరలో తళుకున్న మెరిసింది.. అమ్మడు కొత్తగా షేర్‌చేసిన ఫొటోలో ఓ చిట్టిపొట్టి జీన్స్ నిక్కరు వేసుకుంది.. పైన లైట్‌బ్లౌజ్ కలర్ స్లీవ్‌లెస్ టాప్.. కళ్లకు కూలింగ్ గ్లాసెస్ పెట్టుకుంది.. జుట్టును కొప్పులా ముడేసింది.. ఈషా పైన సూర్యకిరణాలు, బ్యాగ్రౌండ్‌లో సముద్రపు అలలు ఫొటో మాత్రం అదిరిపోయింది.. సినిమాల విషయానికొస్తే.. ఈసుందరాంగి చివరి చిత్రం సుబ్రహ్మణ్యపురం.. ఈ సినిమా తర్వాత ఈషా తన తదుపరి చిత్రం ఇంకా ఫైనలైజ్ కాలేదు..

కొత్త క్యారెక్టరైజేషన్...

డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్, ఎనర్జిటిక్ హీరో రామ్‌తో కలిసి ఇస్మాట్ శంకర్ అనేచిత్రాన్ని తెరకెక్కించనున్న విషయం తెలిసిందే.. ఇటీవలే విడుదలైన ఈచిత్రం ఫస్ట్‌లుక్, టైటిల్ పోస్టర్ నెటిజన్లను బాగా ఆకట్టుకుంటోంది.. కాగా ఈసినిమాకు సంబంధించి తాజా సమాచారం ప్రకారం.. పూరి ఇస్మాట్ శంకర్ స్క్రిప్టు పూర్తిచేశారు.. జనవరి 23న ఈచిత్రం అధికారికంగా ప్రారంభం కానుంది.. 24న నుంచి రెగ్యులర్ షూటింగ్‌కు వెళ్లనుంది.. ఈచిత్రంలో రామ్ న్యూలుక్‌లో కన్పించబోతున్నారు.. పూర్తి రామ్ కోసం తన దైన శైలిలో ఓ కొత్త క్యారెక్టరైజేషన్‌నురాశారని తెలిసింది.. మణిశర్మ సంగీతం అందించనుండగా, అర్జున్‌రెడ్డిఫేం రాజ్ తోట సినిమాటోగ్రఫీఅందించనున్నారు.. పక్కా యాక్షన



ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కనున్న ఈచిత్రాన్ని పూరి ,ఛార్మి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ ఏడాది మేలో ఈచిత్రానిన విడుదల చేయాలనియూనిట్ నిర్ణయించింది.



పర్సనల్ స్టాఫ్‌లో ఒకరి వివాహానికి హాజరు.. అక్కినేని ఫ్యామిలీ తను దగ్గర పనిచేసే స్టాఫ్‌ను బాగా చూసుకుంటుంది.. అఖిల్ అక్కినేని పర్సనల్ స్టాఫ్‌లో ఒకరైన మోసెస్ వివాహం ఘనంగా జరిగింది.. తూర్పుగోదావరి జిల్లా కడియంలో జరిగింది. ఈవివాహానికి కెటిఆర్ స్వయంగా హాజరైనూతన వధూవరులకు శుభాకాంక్షలు అని అన్నారు..

సెన్సార్‌కుసిద్ధమైన దోషం

రా మూవీ రిక్రియేషన్స్ పతాకంపై కిషోర్, సన హీరో హీరోయిన్లుగా రఘు గోపసాని స్వీయ దర్శకత్వంలోతెరకెక్కినచిత్రం దోషం.. ఈచిత్రం ఇటీవల పోస్ట్‌ప్రొడక్షన్ కార్యక్రమాలు పూర్తిచేసుకునిసెన్సా ర్‌కు రెడీ అవుతోంది. ఈసందర్భంగా చిత్ర దర్శక, నిర్మాత రఘు గోపసాని మాట్లాడారు.. వజ్రాన్ని వజ్రంతో కోసినట్టు మనిషిని పట్టి పీడిస్తున్న దోషాల తలలను కోయటానికి త్రిశూలంగా దూసు కొస్తున్న దోషం రాబోతోందన్నారు. ఈచిత్రంలో నటీనటులు నెల్లూరులోని రామాపురం వాస్తవ్యులు అని అన్నారు. వీరందరూ చాలా చక్కగా నటించారన్నారు విలన్‌గా ప్రవీణ్ పున్నూరు అద్భుతంగా నటించారన్నారు. ప్రస్తుతం చిత్రం అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుం దన్నారు. ఫిబ్రవరి నెలాఖరులో ఈచిత్రాన్నిప్రేక్షకుల ముందుకు తీసుకు రానున్నా మన్నారు..









యువ

వార్త, విజయవాడ, శనివారం జనవరి 19 2019

సైకిల్‌పై సాహస యాత్ర!





పుణెకు చెందిన వేదాంగి యూకేలోని బోర్నెమౌత్ యూనివర్సిటీలో స్పోర్ట్స్ మేనేజ్‌మెంట్ చదువుతున్నది. ఆమెకు సైకిల్ సవారీ అంటే చెప్పలేనంత ఇష్టం. సైకిల్ తొక్కుతూ ప్రపంచం మొత్తం తిరిగి రావాలని ఆమె ఆశయం. ఆశయం ఉండడమే కాదు, అడ్డంకులను అధిగమించి ఆశయాన్ని సాధించింది వేదాంగి. తన కలను సాకారం చేసుకునేందుకు ఆమె నెలల తరబడి మానసికంగా, శారీరకంగా సిద్ధపడింది. ఆమెకు తల్లిదండ్రుల ప్రోత్సాహం కూడా లభించింది. దాంతో ఆస్ట్రేలియాలోని పెర్త్ నుండి తన యాత్ర ప్రారంభించింది. ఒంటరిగా రోజుకు 300 కిలోమీటర్ల చొప్పున సైకిల్ తొక్కుతూ 159 రోజుల్లో 14 దేశాలు తిరిగింది. మొత్తం 29,000 కిలోమీటర్ల దూరాన్ని పూర్తి చేసింది. సైకిల్‌పై వేగంగా ప్రపంచాన్ని చుట్టిన ఆసియా యువతిగా రికార్డు నెలకొల్పింది.

వేదాంగి సైకిల్ యాత్ర అనుకున్నంత సులభంగా సాగలేదు. ఆమె వెళుతున్న దేశాలలో వీసాల జారీ ఆలస్యయింది. మరోవైపు యూరప్‌దేశాల్లో తీవ్ర చలి. అయినా ఆత్మవిశ్వాసం కోల్పోకుండా సాహస యాత్ర పూర్తి చేసింది. సైకిల్‌పై వెళుతున్న వేదాంగి తనతో పాటు భుజాన బరువైన బ్యాగు మోసుకెళ్లేది. అందులో సైకిల్ మరమ్మతులకు అవసరమైన పరికరాలు, ఆమె బట్టలు, టెంట్, ప్రచార సామగ్రి ఉంటుంది. అలాగే డబ్బులు. చాలావరకు ఆమె ఒంటరిగానే తన ప్రయాణాన్ని సాగించింది. పెర్త్ నుండి ఆరంభమైన యాత్ర న్యూజిలాండ్, కెనడా, పోర్చుగల్, స్పెయిన్, ఫ్రాన్స్, బెల్జియం, జర్మనీ, స్వీడన్, ఫిన్‌లాండ్ వంటి దేశాల మీదుగా రష్యా వరకూ సాగింది. అక్కడ నుండి భారత్‌కు విమానంలో వచ్చి 4వేల కిలోమీటర్ల చివరి ప్రయాణాన్ని పూర్తిచేసింది.

29 నుండి 37 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతల్లోనే ఆమె తన సాహసయాత్ర కొనసాగించింది. లక్ష్యం పట్ల వేదాంగికున్న అంకితభావం, సంకల్పబలమే ఆమె విజయానికి కారణమని ఆమె తండ్రి అంటారు.

రచనలకు ఆహ్వానం


యువచైతన్యం, ఆశలు, ఆశయాలు, పరిశోధనలు, నూతన ఆవిష్కరణలు, ఆసక్తి కలిగించే సంబంధిత అంశాలు, కొత్తపోకడలు తదితర విషయాలపై రచనలు'యువ' శీర్షికకు పంపండి. చిరునామా: ఎడిటర్, వార్త దినపత్రిక, 396, లోయర్ ట్యాంక్‌బండ్ హైదరాబాద్-500080.

ఇ మెయిల్: features@vaartha.com

వెబ్‌సైట్‌లో వైద్యసేవలు

డాక్టర్ దగ్గరకు వెళ్లాలంటే ఆఫీసుకు సెలవు పెట్టాలి, అపాయింట్‌మెంట్ తీసుకోవాలి. టైమ్‌కు హాస్పిటల్‌కు వెళ్లాలి. ఇదంతా ఒకరోజు పని. అది ఒకప్పుడు. ఇప్పుడు ఫోన్లో 'డాక్స్ ఆప్' ఉంటే ఎప్పుడైనా ఇంట్లో నుంచే డాక్టర్‌ని సంప్రదించవచ్చు. డాక్స్ ఆప్ ద్వారా డాక్టర్‌తో చాట్, ఆడియో కాల్, వీడియో కాల్ చేయవచ్చు. ఆప్ లేకపోయినా డాక్స్ ఆప్ వెబ్‌సైట్ ద్వారా కూడ ఈ సేవలు పొందవచ్చు. ఈ సంస్థను సంతోష్ కన్నన్, ఎంబశేఖర్ అనే ఇద్దరు యువకులు ప్రారంభించారు. వీరిద్దరూ ఐఐటీ విద్యార్థులు. ఇంజినీరింగ్ అవగానే వైద్యరంగంతో ముడిపడిన సాంకేతిక విభాగాల్లో పనిచేశారు. చాలామంది పేషెంట్లు వైద్యం కోసం దూరం నుండి ప్రయాణించి ఆసుపత్రుల్లో గంటలకొద్దీ వేచి ఉండాల్సి వస్తుందని అందుకో పరిష్కారాన్ని చూపాలని ఈ యువకులు ఈ సంస్థను ఏర్పాటు చేశారు. జనరల్ మెడిసిన్, గైనికాలజీ, కార్డియాలజీ వంటి 19 విభాగాల్లో స్పెషాలిటీ, సూపర్ స్పెషాలిటీ వైద్యుల నుంచి ఈ ఆప్‌ద్వారా సేవలు పొందే ఏర్పాటు ఉంటుంది. ఆప్ వెబ్‌సైట్‌లోకి వెళ్లి సమస్య చెప్పి డాక్టర్ అపాయింట్‌మెంట్ తీసుకుంటే అరగంటలోపు అందుకు సంబంధించిన డాక్టర్ ఆన్‌లైన్లోకి వస్తారు. సాధారణంగా మెట్రో నగరాల్లో స్పెషాలిటీ డాక్టర్లు ఉంటారు. ఈ వైద్యుల సేవలు పట్టణ, గ్రామీణ ప్రాంతాల వారు తమ ఊరి నుంచే పొందే అవకాశాన్ని ఇస్తోంది డాక్స్ ఆప్. అర్హతలూ, అనుభవం, ప్రావీణ్యాలని పరిశీలించి డాక్టర్లను సంప్రదించే ఏర్పాటు చేస్తారు. రోజు మూడువేల మంది ఈ వెబ్‌సైట్ ద్వారా వైద్యసేవలు





పొందుతున్నారు. డాక్టర్ వద్దకు వెళ్లి కలిసే దానికంటే ఇక్కడ ఫీజులు తక్కువే. ఈ ఆప్‌లో మందులు ఆర్డర్ ఇవ్వవచ్చు. ఇంకా డయాగ్నస్టిక్ సేవలు ఇంటి వద్దే పొందే అవకాశం కూడా ఉంటుంది. ఎంత సౌకర్యంగా ఉంది కదా!

ఫేస్‌బుక్‌లో అమ్మకం

ఆర్గానిక్ ఫార్మింగ్ విధానంలో టెర్రస్ మీద పాలకూర సాగు చేస్తు, ఫేస్‌బుక్ పేజీ ద్వారా పాలకూర అమ్ముతున్నారు అన్నా విన్యా థామస్. డబ్బు సంపాదించాలని కాకుండా అందరికీ హెల్తీ లైఫ్‌స్టయిల్ అలవరచడమే తన ధ్యేయం అని బెంగుళూరుకు చెందిన అన్నా విన్యా థామస్ అనే యువతి కృషి చేస్తోంది. అమెరికాలో ప్రాజెక్టు మేనేజ్‌మెంట్ కోర్సు చదివి ఎయిర్‌లైన్స్ టికెటింగ్‌లో డిప్లొమా చేసింది. విమానరంగంలోను పనిచేసింది. రిలాక్స్‌డ్‌గా ఉండే జాజ్ చేయాలనిపించి చిన్నప్పటి నుంచి గార్డెనింగ్‌పై ఉన్న ఆసక్తితో దాన్నే ఎంచుకుంది. మార్కెట్లో రసాయనాలతో పండించిన కూరగాయలు, పండ్లు లభిస్తున్నాయి. వాటితో ఆరోగ్యం పాడవుతుంది. సొంతంగా ఇంటి డాబా మీద సేంద్రియ ఎరువులు ఉపయోగించి పాలకూర పండించాలనుకుంది. ఒక సంవత్సరం అర్బన్ ఫార్మింగ్ గురించి అధ్యయనం చేసిన అన్నా మట్టి లేకుండా నీటిలోనే మొక్కలు పెంచే విధానాన్ని ఎంచుకుంది. డాబా మీద పాలీహౌజ్ ఏర్పాటు చేయించింది. అందులో పాలకూర రకాలతో పాటు తులసి, సేజ్ వంటి ఔషధ మొక్కలు కూడా పెంచుతున్నది. మొక్కల పెంపకం, తీసుకోవాల్సిన జాగ్రత్తల కోసం యూట్యూబ్ వీడియోలు చూస్తు తెలుసుకుంది. రెండు నెలల్లో గార్డ్‌నింగ్ మెళకువలని నేర్చుకుంది. విన్యా థామస్ బెంగుళూరులో నిర్వహించే వ్యవసాయ స్టాళ్లలో తాను పండించిన పాలకూర రకాలను అమ్మింది. ఖర్చు ఎక్కువని ఫేస్‌బుక్‌ను మాధ్యమంగా ఎంచుకుంది. 'హోమ్ హెవెన్ ఆన్ మై ఎర్త్' అనే పేరుతో ఫేస్‌బుక్ పేజీ ఓపెన్ చేసి గార్డెనింగ్‌లో పండించిన పాలకూర రకాలను అప్‌లోడ్ చేసింది. ఆసక్తి ఉన్నవారు గార్డెన్ గార్డెన్ వద్దకే వచ్చి తాజా పాలకూర కొంటారు. డబ్బు





సంపాదించాలని కాకుండా అందరికి ఆరోగ్య విధానాన్ని అలవాటు చేయాలన్నదే తన ఉద్దేశమంటుంది ఆమె. రైతులు తమ పంటను అమ్ముకోవడానికి ఎంతగా కష్టపడతారో గార్డ్‌నింగ్ ప్రారంభించిన తరువాత తెలిసిందని చెపుతుంది. తమ టెర్రస్‌లో పండించే పాలకూర రకాలు పదిరోజులు తాజాగా ఉంటాయని, చాలామంది కొనేందుకు చాలా మంది వస్తున్నారని ఈ యువతి ఆనందం వ్యక్తం చేస్తోంది. రోజులో ఎక్కువ సమయం గార్డ్‌నింగ్‌లో గడిపే అన్నా విన్యా థామస్ టెర్రస్ గార్డెనింగ్‌ను చూసుకోవడంలో ఉన్న ఆనందం తనకు ఎందులోను లేదంటుంది.

హెయిర్ స్టైల్

నేటి తరం యువకులు కొత్త హెయిర్ స్టైల్స్‌ను మెయిన్‌టైన్ చేస్తున్నారు. సెలూన్లలో కూడా రకరకాల పద్ధతుల్లో చేసే వారు ఉంటున్నారు. రకరకాల కటింగ్‌లే కాకుండా జుట్టుకు రంగులు కూడా వేస్తారు. హెయిర్ కటింగ్‌లో శిక్షణ తీసుకున్న వారు ఇలాంటి కటింగ్‌లను చేస్తుంటారు. ఈ మధ్య ఇది పెద్ద ఫ్యాషన్‌గా మారింది.











ఆత్మవిశ్వాసంతో ముందుకు ..

హనుమ విహారి పుట్టింది కాకినాడలో. గోదావరిఖనిలో చదువుకునేప్పుడు క్రికెట్ బాగా ఆడేవాడు. హైదరాబాద్‌కు వచ్చాక చదువుకుంటూ క్రికెట్ కోచింగ్‌కు వెళ్లేవాడు. అకాడమీలో ప్రాక్టీస్ చేయడం. ఆ తరువాత స్కూల్‌కు వెళ్లడం, స్కూల్ టీం తరఫున ఆడుతుండేవాడు. అప్పుడే అండర్ 13కి ఎంపికయ్యాడు. ఉదయం నాలుగింటికే లేవడం, ఎనిమిదింటి వరకూ ప్రాక్టీస్ చేయడం. ఇంటికి వచ్చి స్కూల్‌కు వెళ్లడం. సాయంత్రం స్కూల్ నుండి రాగానే మళ్లీ ప్రాక్టీస్. ఇదే విహారి దినచర్య. అలా రోజుకు ఆరుగంటలు ప్రాక్టీస్ చేసేవాడు. స్కూల్ టోర్నమెంట్‌లో బాగా ఆడే విహారికి స్టేట్ లెవెల్లో అవకాశం వచ్చింది. వాళ్ల ఇంట్లోనే గ్రౌండ్‌ఫ్లోర్‌లో క్రీజ్‌ను ఏర్పాటు చేసుకుని సొంతంగా ప్రాక్టీస్ చేసుకునేవాడు. క్రికెట్ ఆడడంతోనే సరిపెట్టుకోకుండా చదువుమీద శ్రద్ధ కూడా పెట్టేవాడు. అలా చదువులోను, ఆటల్లోను స్కాలర్‌షిప్ వచ్చేది. సంవత్సరమంతా టోర్నమెంట్‌ల్లో పాల్గొంటుండేవాడు. దాంతో స్కూల్‌కు వెళ్లలేకపోయేవాడు. మొత్తానికి పదో తరగతి పూర్తి చేశాడు. హైదరాబాద్ తరఫున ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లోకి ప్రవేశించాడు. అండర్ - 16కి వచ్చినప్పుడు కైకే కాంట్రాక్ట్ లభించింది. ఆ తరువాత



ఇండియా అండర్ -19లో వరల్డ్ కప్ టీమ్‌కు సెలెక్ట్ అయ్యాడు. మొదటిసారి సన్‌రైజర్స్ హైదరాబాద్ తరఫున ఐపిఎల్‌లో అవకాశం దొరికింది. హైదరాబాద్ నుంచి ఆంధ్రా జట్టుకు మారిపోయాడు. రంజీ ట్రోఫీలో ఒడిశా జట్టుపై 302 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. అదే అతని మొదటి ట్రిపుల్ సెంచరీ. ఇండియా తరఫున టెస్ట్ మ్యాచ్ ఆడే అవకాశాన్ని కూడా సాధించాడు. తొలి ఇన్నింగ్స్‌లోనే హాఫ్ సెంచరీ కొట్టాడు. ఎక్కువ ప్రయాణాల వల్ల పుస్తకాలు అతని స్నేహితులయ్యాయి. వ్యక్తిత్వ వికాస గ్రంథాలు, ఆటోబయోగ్రఫీలు చదువుతాడు విహారి. గొప్ప క్రికెటర్‌గా పేరు తెచ్చుకోవాలన్నది తన ఆశయమంటాడు.

ఔషధాల కొనుగోళ్లలో అరబిందో ర్యాలీ..!



న్యూఢిల్లీ, జనవరి 18: 2018 సెప్టెంబరులో అరబిందో ఫార్మా, శాండోజ్ చర్మవ్యాధుల మందుల వ్యాపారాన్ని ఒక బిలియన్ డాలర్లు ఖర్చుచేసి కొనుగోలు చేసిన విషయం విదితమే. అంతకుముందు కెనాడా సంస్థ అయిన అపోటెక్స్ ఇంటర్నేషనల్‌కు చెందని 5 ఐరోపా దేశాల వ్యాపారాన్ని 86 మిలియన్ డాలర్లకు సొంతం చేసుకుంది. ఆస్ట్రేలియాకు చెందిన అడ్వెంట్ ఫార్మాసూటికల్స్ వద్ద అభివృద్ధి దశలో ఉన్న కొన్ని ఔషధాలను 12.5మిలియన్ డాలర్లకు గత సంవత్సరం నవంబరులో కొనుగోలు చేసింది. ఇందుకుగాను కంపెనీ నిధులు, రుణ సమీకరణాల ద్వారా చెల్లింపులు జరిపింది. ఇప్పుడు స్పెక్ట్రమ్ ఫార్మా నుంచి కేన్సర్ మందులు కైవసం చేసుకోవడం వల్ల తన జోరును పెంచింది. హైదరాబాద్‌కు చెందిన అరబిందో ఫార్మా విదేశాల్లో ఔషధాలు, ఔషధాల కంపెనీలు, పరిశోధన అభివృద్ధి ప్రాజెక్టులను కొనుగోలు చేయడంలో ర్యాలీ తీసింది. ఈ మధ్యకాలంలో అమెరికా, కెనడా, ఐరోపా, ఫార్మాసూటికల్స్ నుంచి ఏడు బ్రాండెడ్ కేన్సర్ ఔషధాలను కైవసం చేసుకుంది. ఇందుకు 300మిలియన్ డాలర్లు అంటే దాదాపు రూ.2,100కోట్లు ఖర్చుచేసింది. ఇందులో 160 మిలియన్ డాలర్లను నగదుగా తక్షణ చెల్లింపులుగానూ, మిగిలిన 140 మిలియన్ డాలర్లను విడతల వారీగా నిర్దేశిత వ్యాపార లక్ష్యాలు సాధించనప్పుడు ఇవ్వాల్సి ఉంటుందని అరబిందో ఒక ప్రకటన ద్వారా తెలిపింది. వచ్చే 3 నెలల కాలంలో ఈ లావాదేవీలు పూర్తయ్యే అవకాశం ఉంది. అరబిందోఫార్మా, అమెరికాలోని తన అనుబంధ సంస్థ అయిన అక్రోటెక్ బయోఫార్మా ద్వారా ఈ ఔషధాలను కొనుగోలు చేయడానికి ఒప్పందం చేసుకుంది. ఈ ఔషధాలను కొనుగోలు చేయడం వల్ల బ్రాండెడ్ కేన్సర్ మందుల విభాగంలో విస్తరించినట్లు అవుతుందని అరబిందో ఫార్మా ఎండి ఎన్.గోవింద రాజన్ అభిప్రాయపడ్డారు. అంతేకాకుండా భవిష్యత్తులో మరికొన్ని కేన్సర్ మందులను తయారు చేసేందుకు వీలు కలుగుతుందని సంస్థ భావిస్తోంది. స్పెక్ట్రమ్ ఫార్మాస్యూటికల్స్ నుంచి కొనుగోలు చేసిన ఈ ఔషధాలకు 2018లో దాదాపు 105 మిలియన్ డాలర్ల విక్రయాలు నమోదయ్యాయి. తన చేతికి వచ్చిన తర్వాత మొదటి సంవత్సరంలో ఈ ఔషధాల అమ్మకాల ద్వారా కనీసం 100మిలియన్ డాలర్ల అమ్మకాలను సాధించవచ్చని అరబిందో ఫార్మా భావిస్తోంది. అరబిందో ఫార్మా ప్రస్తుతం యాంటీ బయోటిక్స్, యాంటీ రిట్రోవైరల్స్, గ్యాస్ట్రో ఎంటరలాజికల్స్, యాంటీ అలెర్జీస్, యాంటీ డయాబెటిస్ విభాగాల్లో ఔషధాలు తయారుచేస్తోంది. ఈ కంపెనీ వార్షిక ఆదాయాల్లో 70శాతం అమెరికా, యూరప్ మార్కెట్ల నుంచిఏ నమోదుఅవుతోంది. ఇటీవల కాలంలో అమెరికా, యూరప్‌లో కొనుగోలు చేసిన కంపెనీలు, ఔషధాలతో ఇంకా అధిక ఆదాయాలు సాధించే అవకాశం ఉన్నట్లు పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి. అరబిందో కేన్సర్ మెడిసిన్ కొనుగోళ్ల వార్తలతో శుక్రవారం నాటి మార్కెట్లో కంపెనీ షేర్లు 1.07శాతం తగ్గి రూ.766వద్ద ట్రేడవుతోంది.



సన్‌ఫార్మా డౌన్, రిలయన్స్ ఇండస్ట్రీస్ జోష్!

ముంబై, జనవరి 18: రిలయన్స్ ఇండస్ట్రీస్ గురువారం తన మూడవ త్రైమాసిక ఫలితాలను వెల్లడించింది. దీంతో ఈ షేర్లు లాభాల్లో నడుతున్నాయి. దేశీయ స్టాక్ మార్కెట్లలో రూ.10వేల కోట్ల నెట్ ప్రాఫిట్ సాధించిన ప్రైవేట్ సంస్థ ముఖేష్ అంబానీ కంపెనీ రికార్డు సృష్టించింది. కంపెనీ మూడవ త్రైమాసిక ఫలితాలు వెల్లడయిన తర్వాత కంపెనీ షేర్లు పెరిగాయి. శుక్రవారం నాటి మార్కెట్లు రిలయన్స్ షేరు రెండు శాతం పెరిగి రూ.1,157.10 వద్ద ట్రేడవుతోంది. ఈ షేరు కొనుగోళ్లు పెరగొచ్చని బ్రోకరేజ్ సంస్థలు భావిస్తున్నాయి. ఇదిలా ఉండగా, అనేక వివాదాలతో ఇబ్బందిపడుతున్న సన్‌ఫార్మా షేరు డీలాపడింది. మార్కెట్లో ఒక్కసారిగా షార్ట్‌ఫాల్‌కు గురయ్యాయి. ఈ షేరు శుక్రవారం ట్రేడింగ్‌లో 13.2శాతం కుప్పకూలి రూ.369.20 వద్ద ట్రేడవుతున్నాయి. ఈ పతనం 2015నాటి నుంచి ఇదే అత్యధికం అని ఎనలిస్టులు పేర్కొంటున్నారు. సెన్సెక్స్, నిఫ్టీ ఇండెక్సుల్లో ఈ షేరు అత్యంత బలహీనతను ప్రదర్శించింది. షేరు ధరలు కూడా గత 6 సంవత్సరాల కనిష్టానికి పడిపోయాయి. ఒక పత్రిక వివేదిక ప్రకారం, ఆదిత్య మెడిసేల్స్ అనే సోల్ డిస్ట్రిబ్యూషన్ సంస్థను సన్‌ఫార్మా ప్రమోటర్లు దిలీప్ సంఘ్వీ, సునీల్ వాడియా ఏర్పాటు చేసి దాని ద్వారా అమ్మకాలు కొనసాగి స్తున్నారని తేలింది. 2014నుంచి 2017 మధ్యకాలంలో ఆదిత్య మెడిసేల్స్ కంపెనీ, సన్‌ఫార్మా సహ వ్యవస్థాపకుడు సుధీర్ విలియాకు నియంత్రణలోని సురక్ష రియల్టీ మధ్య రూ.5,800కోట్లకు పైగా లావాదేవీలు జరిగాయని, వీటికి తోడు ఆదిత్య మెడీ ద్వారా సురక్షా రియాల్టీ అనేసంస్థతో కలిసి సుమారు ఐదారువేల కోట్ల లావాదేవీలు జరిపినట్లు తెలిపింది. సంస్థ ప్రమోటర్లుగా సన్‌ఫార్మాను అడ్డం పెట్టుకుని ప్రమోటర్లు వ్యక్తిగత వ్యాపారాలను కొనసాగిస్తున్నారంటూ ఒక వ్యక్తి సెబికి ఫిర్యాదుచేశారు. రాన్‌బాక్సీ ఇన్‌సైడర్ ట్రేడింగ్‌పై సెబికి ఫిర్యాదు చేసిన వ్యక్తే సన్‌ఫార్మాపై తాజాగా ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. దిలీప్ సంఘ్వీ సహా అతని బావమరిది సుధీర్ వాలియాపై సెబికి 172పేజీల సుదీర్ఘలేఖ రాశారు. ఈ వ్యవహారంలో అనేక సాక్ష్యాధారాలను ప్రొడ్యూస్ చేసిన కారణంగా సెబి దర్యాప్తునకు ఆదేశించినట్లు తెలిసింది.



లాభాలు / నష్టాలు

రూ.లలో రూ.లలో

కంపెనీ పేరు	ప్రస్తుత ధర రూ.లలో	మార్పు శాతం
వక్రంగీ	50.50	4.99
విప్రో	342.40	2.09
ఒఎన్‌జిసి	146.95	1.34
భెల్	70.80	0.93
ఏసియన్‌పెయింట్స్	1398.35	0.63
హెచ్‌సిఎల్	960.50	0.61
ఎన్‌టిపిసి	145.10	0.14
బాటాఇండియా	1154.30	0.18
టెక్‌మహీంద్రా	708.00	0.35
హిండాల్కో	207.05	0.51
అపోలోటైర్స్	218.45	0.02

మార్కెట్ నష్టాలు (బిఎస్‌ఇ)

భారతీఎయిర్‌టెల్	307.80	-7.30
ఇండియన్ బ్యాంకు	249.00	-4.29
గెయిల్‌ఇండియా	322.35	-3.02
పిసిజ్యుయెల్లర్స్	78.05	-2.07
డిఎల్‌ఎఫ్	180.00	-2.28
హెచ్‌పిసిఎల్	238.40	-2.38
టాటామోటార్స్	181.70	-1.73
అంబుజాసిమెంట్స్	212.70	-1.18
ఎన్‌ఎండిసి	90.70	-1.25
ఎసిసి	1435.65	-1.34
కోల్‌ఇండియా	230.20	-0.80

వేతన జీవులకు భారీ ఊరట

ఆదాయపు పన్ను తగ్గే అవకాశం

న్యూఢిల్లీ, జనవరి 18: ఈ ఏడాది 2019 కేంద్ర బడ్జెట్‌లో వేతనజీవులకు ఒక శుభవార్త రానుంది. ఆర్థిక మంత్రిత్వశాఖ నుంచి ఇలాంటి సూచనలే వస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చే మధ్యంతర బడ్జెట్‌లో వేతన జీవులకు ఊరటకలిగించే అంశాలు ఉండబోతున్నాయి. పన్ను చెల్లింపుదారులకు అది శుభవార్త అవుతుంది. ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ ఎలాంటి శుభవార్తలు చెబుతారోనని ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు వేతనజీవులు. రాబో యే మధ్యంతర బడ్జెట్‌లో పన్ను చెల్లింపుదారులకు ఊరట కలిగించే ప్రత్యామ్నాలపై కసరత్తు జరుగుతోంది. ఆర్థిక మంత్రిత్వశాఖ నుంచి అందుతున్న సమాచారం ప్రకారం కొన్ని అంశాలు తెలి సాయి. అవి: **టాక్స్ శ్లాబ్ పెంపు:** ఆదాయపు పన్నులో కేంద్ర ప్రభుత్వం మార్పులు చేయనుంది. ప్రస్తుతం రూ.2.5లక్షలుగా ఉన్న మొదటి శ్లాబును రూ.5లక్షలకు పెంచొచ్చని అంచనా. ఈ నిర్ణయం చిరుద్యోగులకు మేలు చేస్తుంది. **స్టాండర్డ్ డిడక్షన్ పెంపు:** ప్రస్తుతం స్టాండర్డ్ డిడక్షన్ రూ.40వేలు ఉంది. గతంలో ట్రాన్స్‌పోర్ట్ అలవెన్స్ రూ.19,200, మెడికల్ రీ-ఇంబర్స్‌మెంట్ రూ.15వేలు కలిపి స్టాండర్డ్ డిడక్షన్ రూ.40 వేలు చేసింది కేంద్ర ప్రభుత్వం. ఈ సారి స్టాండర్డ్ డిడక్షన్ ఇంకా పెంచవచ్చు. **టాక్స్ శ్లాబ్‌లో కొత్త రేటు:** ప్రస్తుత 5శాతం, 20 శాతం, 30 శాతం టాక్స్‌రేట్లు ఉన్నాయి. వీటిలోనూ పన్ను చెల్లింపుదారులకు భారం తగ్గించేందుకు టాక్స్ రేట్లు మార్చాలన్న ఆలోచన ఉంది.



మళ్లీ పెరిగిన పెట్రోల్ ధర

న్యూఢిల్లీ, జనవరి 18: అంతర్జాతీయ మార్కెట్లో మరోసారి ముడిచమురు ధరలు పెరిగాయి. దీంతో శుక్రవారం పెట్రోల్, డీజిల్ ధరలు కూడా పెరిగాయి. పెట్రోల్‌పై 8పైసలు, డీజిల్‌పై 19నుంచి 20పైసలు పెరిగాయి. దేశరాజధాని ఢిల్లీలో పెట్రోల్ లీటరు రూ.71కి చేరింది. అదేవిధంగా డీజిల్ లీటరు రూ.65కు చేరాయి. ముంబైలో పెట్రోల్ రూ.76.18, డీజిల్ రూ.68గా నమోదైంది. కోల్‌కతాలో లీటరు పెట్రోల్ రూ.72.66, చెన్నైలో లీటరు పెట్రోల్ రూ.73.23, గురుగావ్‌లో లీటరు పెట్రోల్ రూ.71.24, నోయిడా లీటరు పెట్రోల్ రూ.70.27, బెంగళూరు లీటరు పెట్రోల్ రూ.72.80, హైదరాబాద్‌లో లీటరు పెట్రోల్ రూ.74.84, ముంబైలో లీటరు పెట్రోల్ రూ.68.02గా ఉన్నాయి. అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు పుంజుకోవడం, డాలరుతో మారకంలో రూపాయికి వ్యతిరేకంగా పెరగడం జనవరి 7 నుంచి ప్రతిరోజు పెంపుదల జరుగుతోంది. ఈ నెల ప్రారంభం నుంచి దేశవ్యాప్తంగా పెట్రోల్ ధరలు లీటరుకు దాదాపు 1.82రూపాయల చొప్పున పెరిగాయి. అదేవిధంగా డీజిల్‌పై కూడా లీటరుకు రెండు రూపాయలకుపైగా పెరిగింది. చమురు మార్కెట్ 2018 నాటికి దాదాపు 40శాతం నష్టపోవడమే ఇందుకు ప్రధాన కారణం. ముడి చమురు ధరలు గత ఏడాది అక్టోబర్‌లో సాగుతున్న స్థాయిల కంటే కనీసం 30శాతం తక్కువగా కొనసాగుతున్నాయి. అయితే, గత నాలుగు రోజుల్లో రూపాయి పతనం కావడం ప్రభుత్వానికి ఉన్న ప్రధాన చింతల్లో ఒకటి, ఫలితంగా ఇంధన ధరలు పెరగడం జరిగింది. 2019 నాటికి మొదటి 18 రోజుల్లో రూపాయి విలువ రెండు శాతంపైగా క్షీణించింది. పెట్రోల్, డీజిల్ ధరలు రెండు పెరగడంతో గత అక్టోబర్ 4వరకు కొన్ని నెలలపాటు ఇంధనధరలు పెరిగాయి. పెరిగిన ధరలు పరిశీలించి చూస్తే పెట్రోల్ ధర ఢిల్లీలో లీటరుకు రూ.84రూపాయలకు చేరి, ముంబైలో రూ.91లకుపైగా నమోదయింది. మరోవైపు, డీజిల్ ధర కూడా రూ.80కి చేరింది. చమురు మార్కెట్లు 2019 నాటికి మరింత స్థిరంగా ఉండగలవని అంచనా వేయడంతో రూపాయి విలువలో తాజా తగ్గుదల తోపాటు, ఇంధన ధరలు భవిష్యత్తులో మరోపదునైన పెరుగుదలను చూడవచ్చంటున్నారు.



సైయంట్స్ షేర్లలో పతనం

ముంబై, జనవరి 17: హైదరాబాద్‌కు చెందిన ఐటి, జియోస్పేషియల్, ఇంజినీరింగ్ సర్వీసెస్ కంపెనీ సైయంట్ ఈ ఆర్థిక సంవత్సరం మూడవ త్రైమాసిక ఫలితాల్లో నిరుత్సాహకర పనితీరును కనబరిచింది. డిసెంబరుతో ముగిసిన త్రైమాసికంలో నికర లాభం కేవలం 6.3 శాతం వృద్ధి మాత్రమే సాధించింది. గత సంవత్సరం త్రైమాసికంలో రూ.87కోట్లుగా ఉన్న నికరలాభం ఇప్పుడు 92.5కోట్లకు చేరింది. ఇక ఆదాయం రూ.1013కోట్ల నుంచి రూ.1169కోట్లకు పెరిగింది. ఇక ఇదే సంవత్సరం రెండవ త్రైమాసికంతో పోలిస్తే నికర లాభం 27శాతం క్షీణించింది. అయితే సాధారణంగా మూడవ త్రైమాసికం ఫలితాలు కొంత నీరసంగానే ఉన్నాయని, సెమీ కండక్టర్, కమ్యూనికేషన్స్ బిజినెస్‌లో నెగిటివ్ వృద్ధి నమోదైందని సంస్థ ఎండి క్రిష్ణ వెల్లడించారు. ఇక షేర్ల బైబ్యాక్ ప్రతిపాదనను ప్రస్తుతానికి బోర్డు తోసిపుచ్చింది. సైయంట్ సర్వీస్ బిజినెస్ గైడెన్స్‌ను కూడా తగ్గించింది. దీంతో సైయంట్ షేరు 4 శాతానికిపైగా నష్టపోయింది. ఇంట్రాడేలో రూ.575వరకూ తగ్గింది.

వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

(రూ. కిలోకు) (Rs. Per Kg)

ఫామ్‌గేట్	(Farmgate)	82
డ్రెస్స్‌డ్	(Dressed)	104
విత్ స్కిన్	(with skin)	151
స్కిన్‌లెస్	(Skinless)	172

ఫ్లాటుగా ముగిసిన మార్కెట్లు

ముంబై, జనవరి 18: దేశీయ స్టాక్ మార్కెట్లు ఈ వారం చివరి రోజు కూడా ఫ్లాట్‌గానే ముగించింది. ఈ రోజు శుక్రవారం ట్రేడింగ్ ప్రారంభంలో స్వల్ప లాభాలతో ప్రారంభైన సూచీలు వెంటనే నష్టాల్లోకి వెళ్లాయి. మళ్లీ చివరిలో కాస్త కోలుకుని స్వల్ప లాభాల్లోకి వచ్చాయి. సన్‌ఫార్మా షేర్లు కుప్పకూలడం కూడా మార్కెట్లపై ప్రభావం చూపాయి. సన్‌ఫార్మా షేర్లు దాదాపు 11శాతం తగ్గాయి. రిలయన్స్ షేర్లు దాదపాఉ నాలుగు శాతం పుంజుకున్నాయి. ఉదయం సెన్సెక్స్ 60 పాయింట్లకుపైగా లాభంతో 36,400పాయింట్ల వద్ద, అదేవిధంగా నిఫ్టీ 14పాయింట్ల లాభపడి 10,900పాయింట్ల వద్ద ప్రారంభమయ్యాయి. చివరకు సెన్సెక్స్ 12.53పాయింట్ల లాభంతో 36,386.61 పాయింట్లకు చేరగా, అదేవిధంగా నేషనల్ స్టాక్ ఎక్ఛేంజీ నిఫ్టీ 1.80పాయింట్ల స్వల్ప లాభంతో 10,907పాయింట్ల వద్ద ముగిసింది. నేడు ఎన్ఎస్ఇలో రిలయన్స్, విప్రో కోటక్ మహీంద్రా, హిండాల్కో, అదానీ పోర్ట్స్ తదితర కంపెనీల షేర్లు పుంజుకున్నాయి. సన్‌ఫార్మా, భారతీ ఎయిర్‌టెల్, గెయిల్ ఇండియా, లార్సెన్ అండ్ టూబ్రో, హెచ్‌పిసిఎల్ తదితర కంపెనీల షేర్లు నష్టపోయాయి. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.71.12వద్ద ట్రేడవుతోంది. అదేవిధంగా విప్రో మెరుగైన త్రైమాసిక ఫలితాలను వెల్లడించింది. ఐటి సర్వీసుల నుంచి రూ.14,665.6కోట్ల ఆదాయాన్ని ఆర్జించింది. ఈ విభాగం నుంచి 19.84శాతం ఎబిట్ మార్జిన్లను రాబట్టుకుంది. రూ.2909.40కోట్ల ఎబిటాను సాధించింది. ప్రతీ మూడు షేర్లకు ఒక షేరును బోనస్‌గా ప్రకటించింది విప్రో కంపెనీ.



బులియన్ ధరలు

	18 న ముగింపు	క్రితం ముగింపు
ఢిల్లీ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	32930	32320
22 క్యారెట్లు (10గ్రా)99.5	31050	30440
వెండి .999 (కేజి)	42668	41528
ముంబయి		
24 క్యారెట్లు (10గ్రా)99.9	32910	32300
22 క్యారెట్లు (10గ్రా)99.5	31030	30420
వెండి .999 (కేజి)	42679	41534
చెన్నయ్		
24 క్యారెట్లు10(గ్రా)	32900	32330
22 క్యారెట్లు	31020	30450
వెండి బార్ (కేజి)	42685	41522
హైదరాబాద్		
24 క్యారెట్లు (10గ్రా)	32940	32340
22 క్యారెట్లు (10గ్రా)	31060	30460
వెండి (కేజి)	42675	41537
విజయవాడ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	31980	32330
22 క్యారెట్లు (10గ్రా)99.5	30100	30450
వెండి .999 (కేజి)	42668	41528
విశాఖపట్నం		
24 క్యారెట్లు10(గ్రా)	32900	32330
22 క్యారెట్లు	31020	30450
వెండి బార్ (కేజి)	42668	41528

గుడ్ల ధరలు

Ph:040-23234068

వందకు, రూ.లలో Rs.per 100 eggs


హైదరాబాద్	410	Hyderabad
నెక్ రేట్లు (19 - 1 - 2019)		NECC RATES
(రిటైల్ ధర రూ.4.70		(Retail Price Rs.4.70)
విజయవాడ	425	Vijayawada
గోదావరి	425	Godavari
విశాఖపట్నం	425	Visakha
వరంగల్	412	Warangal
చిత్తూరు	443	Chittoor
చెన్నై	450	Chennai
ముంబయి	460	Mumbai
న్యూఢిల్లీ	445	New Delhi
కోల్‌కతా	466	Kolkata
బెంగళూరు	445	Bangalore
నమక్కల్	435	Namakkal

అమెజాన్, ఫ్లిప్‌కార్ట్‌లో రిపబ్లిక్ డే ఆఫర్లు



ముంబై, జనవరి 18: ఆన్‌లైన్‌లో మరోసారి ఆఫర్ల పండగ వచ్చేసింది. రిపబ్లిక్ డే సందర్భంగా అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ పోటాపోటీగా సేల్స్ ప్రకటించాయి. జనవరి 20 నుంచి 22 వరకు రిపబ్లిక్ డే సేల్ నిర్వహించబోతోంది ఫ్లిప్‌కార్ట్. మరోవైపు అమెజాన్ గ్రేట్ ఇండియన్ సేల్‌ని నిర్వహించబోతోంది. ఫ్లిప్‌కార్ట్. మరోవైపు అమెజాన్ గ్రేట్ ఇండియన్ సేల్‌ని జనవరి 20 నుంచి 23 వరకు నిర్వహిస్తోంది. రిపబ్లిక్ డే సందర్భంగా ఈ రెండు ఇ-కామర్స్ కంపెనీలు సేల్ నిర్వహిస్తూ భారీ ఆఫర్లతో వినియోగదారులకు గాలం వేస్తున్నాయి. ఫ్లిప్‌కార్ట్, అమెజాన్ పోటాపోటీగా నిర్వహించే సేల్‌తో వినియోగదారులకు ఆఫర్ల పండగే. అమెజాన్ గ్రేట్ ఇండియన్ సేల్ జనవరి 20 నుంచి 23 వరకు జరగనుంది. అమెజాన్ ప్రైమ్ సభ్యులతకు మాత్రం జనవరి 19 రాత్రి నుంచే ఈ సేల్ ప్రారంభమవుతుంది. అమెజాన్‌లో పలు క్యాటగిరీల్లో 17కోట్ల ఉత్పత్తులపై ఆఫర్లున్నాయి. ప్రైమ్ నంబర్లకు ప్రత్యేక డీల్స్ ఉన్నాయి. వన్‌ప్లస్ 6టి, శాంసంగ్ గెలాక్సీ ఫోన్స్, ఐఫోన్స్, హానర్, రియల్‌మీ, షావోమీ లాంటి స్మార్ట్‌ఫోన్లపై డిస్కౌంట్లు లభిస్తాయి. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు డెబిట్, క్రెడిట్ కార్డులు ఉపయోగించిన వారికి 10శాతం అదనంగా డిస్కౌంట్ లభిస్తుంది. బజాజ్ ఫిన్‌సర్వ్ ఇఎంఐ కార్డు హోల్డర్లకు నో-కాస్ట్ ఇఎంఐ సదుపాయం ఉంది. ఎలక్ట్రానిక్స్, ఫ్యాషన్, హోమ్ అండ్ కిచెన్, నిత్యావసర వస్తువులపై ఆఫర్లున్నాయి. ఇక అమెజాన్ ఇకో, ఫైర్ టివిస్టిక్, కిండిల్ ఇ-రీడర్స్‌పై రూ.3000వరకు తగ్గింపు లభిస్తుంది. అదేవిధంగా ఫ్లిప్‌కార్ట్‌లో జనవరి 20 నుంచి 22 వరకు రిపబ్లిక్ డే సేల్ జరగనుంది. ఫ్లిప్‌కార్ట్ ప్లస్ నంబర్లు జనవరి 9రాత్రి నుంచి ఆఫర్లు ప్రారంభమవుతాయి. స్మార్ట్‌ఫోన్లు, టివిలు, ఇంటి సామాగ్రి, ఎలక్ట్రానిక్స్, ఫ్యాషన్ లాంటి కేటగిరీల్లో డీల్స్ వినియోగదారులకు ఆకట్టుకోనున్నాయి. ఎప్పట్లాగే షావోమీ, హానర్, ఏసుస్, రియల్ మీ స్మార్ట్‌ఫోన్లు, టివిలపై మంచి ఆఫర్లు ఇస్తోంది ఫ్లిప్‌కార్ట్. ఎలక్ట్రానిక్స్, యాక్సెసరీస్‌పై 80శాతం వరకు, టివిలు, అప్లయెన్సెస్‌పై 75శాతం వరకు, ఫ్లిప్‌కార్ట్ బ్రాండ్స్‌పై 70శాతం వరకు తగ్గింపు పొందవచ్చు. అంతేకాకుండా మూడు వస్తువులు కలిపి కొంటే 10శాతం, 4 వస్తువులు కలిపి కొంటే 15శాతం తగ్గింపు ఆఫర్లున్నాయి. ఎస్‌బిఐ కార్డులతో ట్రాన్సాక్షన్స్ చేసేవారికి 10శాతం అదనంగా డిస్కౌంట్ లభిస్తుంది. నో కాస్ట్ ఇఎంఐ, ఎక్ఛేంజ్ ఆఫర్లు కూడా ఉన్నాయి. ప్రతీ 8 గంటలకోసారి బ్లాక్ బస్టర్ డీల్స్ రీఫ్రెష్ అవుతాయి. జనవరి 20 అర్ధరాత్రి రెండు గంటల నుంచి రష్ హవర్స్ ఎక్స్‌ట్రా డిస్కౌంట్స్, ప్రతీరోజు రూ.1450కొనుగోలుపై 10శాతం, మధ్యాహ్నం 2 గంటల నుంచి 6 గంటల వరకు 26శాతం, రూ.1950కొనుగోలుపై అదనంగా 5శాతం తగ్గింపు లభిస్తుంది.

వడ్డీలేని ఋణపరపతి లేదా ప్రత్యేక ప్యాకేజి



న్యూఢిల్లీ, జనవరి 18: ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ ఈసారి బడ్జెట్‌లో ఏమేమి అంశాలపై వరాలు కురిపిస్తారో అన్నది అంతుబట్టకుండా ఉంది. అన్ని రంగాల కంటేముందు ఆదాయపు పన్నుశ్లాబ్‌పరిమితి పెంచుతారని, వేతనజీవులకు ఊరటకల్పిస్తారని అలాగే పారిశ్రామికరంగాలకు వరాలు కురిపిస్తారన్న ఆశలు ఎంతో పెరుగుతున్నాయి. మూడురాష్ట్రాల ఎన్నికల్లో భారీ నష్టం చవిచూసిన ఎన్‌డిఎ మిత్రపక్షాలు ఈ సారి అరుణ్‌జైట్లీ బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి పెద్ద ఊరట కల్పిస్తారని భావిస్తున్నారు. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఇపుడు ప్రవేశపెట్టేఓటాన్ అకౌంట్ బడ్జెట్‌పైనే అందరి కళ్లు పడ్డాయి.అయితే స్పష్టత లేకపోయినా వ్యవసాయ రంగానికి భారీ ప్యాకేజితో వస్తున్నట్లు సమాచారం. బడ్జెట్‌లో ఈసారి వ్యవసాయ రంగంపైనే ఎక్కువ గురిపెట్టారని తెలుస్తోంది. మరీ ముఖ్యంగా సన్నచిన్నకారు రైతాంగానికి భారీ ఊరట కల్పించకపోతే సార్వత్రిక ఎన్నికల్లో మరోసారి గండిపడుతుందన్నది అంచనా. వడ్డీలేని ఋణాలను మూడు లక్షలవరకూ కల్పించే యోచనచేస్తోంది. వ్యవసాయ రంగం ఇటీవలి కాలంలో అనేక సవాళ్లను ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే. మిగులు ఉత్పత్తి, నిర్వహణ వ్యయం పెరగడం వంటి వాటితో రైతులకు గిట్టుబాటుధరలు లేకుండాపోతున్నాయి. 2022 నాటికి రైతు రాబడులను రెట్టింపుచేస్తామని చెపుతున్న ప్రభుత్వం ఆ దిశగా ఇపుడున్న ఉత్పత్తి వ్యయానికి ఒకటిన్నరరెట్లు ఆదాయం కల్పించాలని మోడీ పదేపదే ఇటీవల చెపుతున్న సంగతి తెలిసిందే. ఇండియా రేటింగ్స్ సంస్థ ఇటీవలే భారత్ ఆర్థికలోటు 70 బేసిస్ పాయింట్లు పెరిగిందని అంచనావేసింది. 2019-20 సంవత్సరంలో కూడా ఇదేపరిస్థితి ఉంటుందని, రైతులకు ప్రభుత్వం ప్యాకేజిని నిర్ణయిస్తే మరింతలోటుపెరిగే అవ కాశం ఉందని అంచనావేసింది. ఒక పర్సంటేజి పాయింట్ అంటే 1/100వంతుగా పరిగణిస్తున్నారు. ఇక వడ్డీరేట్ల తగ్గింపు వంటివి చూస్తే భారత్‌లో ఇతర ప్రపంచ దేశాలన్నింటికంటే ఎక్కువ వడ్డీరేట్లు ఉంటున్నాయి. వాస్తవ వడ్డీరేట్లు భారత్‌లో ఎక్కడా అమలుకావడం లేదు. ఆర్‌బిఐ ఇపుడు సంబంధిత అన్ని రంగాలతోను సంప్రదింపులు జరిపి అందుకు అనుగుణమైన వడ్డీరేట్లను నిర్ణయించాల్సి ఉంటుంది. ఆర్థికవ్యవస్థ వాస్తవ స్థితిగతులకు అద్దంపట్టేవిధంగా ఉండాల్సి ఉంటుంది. రాజస్థాన్ మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపికి ఏర్పడిన ప్రతికూల పవనాలను చూస్తే కేవలం రైతాంగం నుంచే ఎక్కువ ఉందన్నది నిర్వివాదాంశం. రైతు రుణ మాఫీలు ఎంతో ఆకట్టుకున్నట్లు సమాచారం. అయితే ఆర్‌బిఐ వంటి అంతర్జాతీయ సంస్థలు సైతం రుణమాఫీలు ఆర్థిక వ్యవస్థకు మంచివి కాదని, అంతకంటే ముందు శాశ్వతపరిష్కారంగా రైతుల సమస్యలను పరిష్కరించాల్సి ఉంటుందని అభి ప్రాయాలు వ్యక్తంచేసాయి. ఎన్నికలసందర్భంగా రైతు నిరసన మరోసారి వ్యక్తం కాకుండానే బిజెపి ప్రభుత్వం ఇందుకు ముందు వ్యవసాయ రంగానికి భారీప్యాకేజిని బడ్జెట్‌పరంగానే ప్రకటించాలని చూస్తోంది.

పేటిఎంలో రూ.7,500 క్యాష్‌బ్యాక్?

ముంబై, జనవరి 18: రోజురోజుకు ఇంధన ధరల్లో మార్పులు వస్తున్నాయి. పెరుగుతున్నాయ్, తగ్గుతున్నాయ్. తగ్గినా పెద్దగా లాభం ఉండదు. పెరిగితే సామాన్యులకు ఇంకా భారం తప్పదు. మరి ఈ పెట్రోల్ కష్టాల నుంచి బయటపడేదెలా? ఏముంది కాస్త తెలివిగా వ్యయం చేయడమే. మీ లాంటి వారి కోసమే పేటిఎం మంచి ఆఫర్ ప్రకటించింది. ఏడాది పాటు పెట్రోల్ కొంటే రూ.7500క్యాష్‌బ్యాక్ పొందవచ్చు. నిజానికి ఈ ఆఫర్ 2018ఆగస్టు 1న మొదలుపెట్టారు. 2019 ఆగస్టు 1న ముగుస్తుంది. చాలా మందికి ఈ ఆఫర్ గురించి తెలియక సరిగ్గా వాడుకోవట్లేదు. అయితే రూ.7500క్యాష్‌బ్యాక్ పొందేందుకు కొన్ని నియమ నిబంధనలు ఉన్నాయి. అయితే మీరు పెట్రోల్ బంకుల్లో పేటిఎం వ్యాలెట్‌తో డబ్బులు కట్టాలి. కనీస లావాదేవీ రూ.50కన్నా ఎక్కువ ఉండాలి. 1వ ట్రాన్సాక్షన్ చేసినప్పుడు కరెంట్ బిల్లుపై రూ.50 క్యాష్‌బ్యాక్. అదనంగా పేటిఎం పేమెంట్ బ్యాంకు వినియోగిస్తే రూ.10క్యాష్‌బ్యాక్ పొందవచ్చు. 2వ ట్రాన్సాక్షన్ తర్వాత సినిమాలపై



రూ.100 కుదింపు ఉంటుంది. 3వ ట్రాన్సాక్షన్ తర్వాత ఓయో బుకింగ్‌పై రూ.350క్యాష్‌బ్యాకు కూడా ఉంటుంది. 4వ ట్రాన్సాక్షన్‌తో డిటిహెచ్ రీఛార్జ్‌పై రూ.25క్యాష్‌బ్యాక్ ఉంటుంది. 5వ ట్రాన్సాక్షన్ తర్వాత సినిమా బుకింగ్‌పైరూ.200 తగ్గింపు. 6వ ట్రాన్సాక్షన్ తర్వాత రూ.25 క్యాష్‌బ్యాక్. 10వ ట్రాన్సాక్షన్, ఆ తర్వాత ప్రతీ 10వ ట్రాన్సాక్షన్‌పై విమాన, బస్సు టికెట్ బుకింగ్‌పై రూ.1350క్యాష్‌బ్యాక్ ఉంటుంది. ఆఫర్ సమయంలో ఒక కస్టమర్ రెండు సార్లు మాత్రమే ఉపయోగించుకోవచ్చు. విమాన టికెట్ బుకింగ్‌పై రూ.500 క్యాష్‌బ్యాక్. ఒక కస్టమర్‌కు రెండు సార్లు మాత్రమే. బస్ టికెట్ బుకింగ్ పై రూ.125 క్యాష్‌బ్యాక్. ఒక కస్ట మర్‌కు రెండు సార్లు మాత్రమే వర్తిస్తుంది. ప్రతీ 10వ బుకింగ్‌పై ప్రోమోకోడ్ వేరుగా వస్తుంది. పెట్రోల్, మూవీ టికెట్, బస్ టికెట్, విమాన టికెట్ బుకింగ్ కోసం పేటిఎం వ్యాలెట్ నుంచే లావాదేవీలు జరపడం తప్పనిసరి. అందుకే పెట్రోల్ కొనే ముందు ఈ నియమ నిబంధనల్ని అర్థం చేసుకోవడం మంచిది.

లాభాలు తగ్గిన ఎల్‌అండ్‌టి ఇన్ఫోటెక్

ముంబై, జనవరి 18: ఈ ఆర్థిక సంవత్సరం మూడవ త్రైమాసికం ఫలితాలను విడుదల చేసింది. అయితే కంపెనీ లాభాలు రూ.375.5 కోట్లుగా నమోదయ్యాయి. అంతకుముందు త్రైమాసికంలో సంస్థ లాభాలు రూ.400.3కోట్లు



గా ఉన్నాయి. అయితే నికర లాభం 6 శాతం తగ్గినా, ఆదాయం మాత్రం 6 శాతం పెరిగింది. రూ.2331.2కోట్ల నుంచి రూ.2473కోట్లకు నికర ఆదాయం పెరిగింది. నిర్వహణపరంగా చూస్తే, వడ్డీలు, పన్నులకు ముందు ఆదాయం ఏడు శాతం పెరిగి రూ.473.4కోట్లుగా నమోదైంది. అయితే, ఈ ఫలితాలు మార్కెట్ అంచనాలకు అనుగుణంగానే ఉండడంతో, స్టాక్ ధరపై అంతగాప్రభావం చూపించలేదు. ప్రస్తుతం ఎన్‌ఎస్ఇలో ఈ షేరు 0.,95శాతం లాభంతో రూ.1797.80వద్ద ట్రేడవుతోంది.

హెల్త్‌కేర్ డీలా, అపోలో ర్యాలీ!


న్యూఢిల్లీ, జనవరి 18: దేశీయ స్టాక్ మార్కెట్లలో గత కొన్ని నుంచి హెల్త్‌కేర్, ఫార్మా ఇండెక్సులు పతనమవుతూ వస్తున్నాయి. ఎస్అండ్‌పి బిఎస్‌సి హెల్త్‌కేర్ ఇండెక్స్ దాదాపు 0.91శాతం క్షీణించింది. ఇదే సమయంలో భారతదేశంలో అత్యంత సుదీర్ఘమైన చైన్ హాస్పిటల్స్ కలిగిన అపోలో హాస్పిటల్స్ ఎంటర్ ప్రైజెస్ లిమిటెడ్ మాత్రం గత సంవత్సరం నుంచి నికర లాభాలను చూపిస్తూ వచ్చింది. నిరా ్వహణ సామర్థ్యం పెరుగుదల, కొత్త బ్రాంచ్‌లు బ్రేక్ ఈవెన్ సాధించడం, వంటి వాటి కారణంగా అపోలో స్టాక్స్ స్థిరంగా లాభాలను కనబరుస్తున్నాయి. అపోలో వరుసగా ర్యాలీ చేస్తున్న సమయంలో దారి ప్రత్యర్థి కంపెనీలైన ఫోర్టిస్ హెల్త్ కేర్, ఆస్టర్ డిఎం హెల్_కేర్, హెల్త్‌కేర్ గ్లోబల్ ఎంటర్‌ప్రైజెస్, నారాయణ హృదయాలయ, షాల్బీ హాస్పిటల్స్, వంటి షేర్లు 2నుంచి 37శాతం వరకూ క్షీణించాయి. వీటిలో చాలా సంస్థల షేర్లు వాటి ఇష్యూ ధరల కంటే తక్కువగా నమోదుకావడం విశేషం. ఇంతటి



నష్టాల్లో కూడా అపోలో మెరుగైన ప్రదర్శన చేస్తూ వస్తుంది. శుక్రవారం మార్కెట్లో అపోలో హాస్పిటల్స్ షేరు మరో 0.36శాతం పెరిగి రూ.1,355 వద్ద ట్రేడవుతోంది.

విప్రో నికరలాభం 3% జంప్

బెంగళూరు, జనవరి 18: ఐటిసేవ రంగంలో మూడో అతిపెద్ద కంపెనీ విప్రో శుక్రవారం ఆర్థిక ఫలితాలను ప్రకటించింది.ఏటికేడాది చొప్పున నికరలాభాల్లో 30శాతం పెరుగుదలను నమోదు చేసింది. మూడో త్రైమాసికంలో 2510.4 కోట్ల




నికరలాభం ఆర్జించినట్లు వెల్లడించింది. అంతకుముందు ఏడాది ఇదే త్రైమాసికంలో కంపెనీ 1931 కోట్ల నికర లాభాలను చవిచూసింది. క్రమానుగతంగా పరిశీలిసూప్త 33శాతం వృద్ధిని నమోదు చేసినట్లు కంపెనీ వెల్లడించింది. నికరలాభాలు పెరగడంతో కంపెనీ బోనస్‌షేర్లను ప్రకటించింది. ప్రతి మూడు వాటాలకు ఒకటి బోనస్‌గా ఇస్తున్నట్లు వెల్లడించింది. అలాగే తాత్కాలిక డివిఎడండ్‌ను కూడా ప్రకటించింది. ప్రతి వాటాకు ఒకరూపాయి చొప్పున డివిడెండ్‌జారీని వెల్లడించింది. ప్రతి వాటాకు రాబడులు ఈ కాలంలో రూ.5.57గా ఉన్నాయి. అంతకుముందు ఏడాది ఇదే కాలంలో 4.03 రూపాయలుగా రాబడులున్నట్లు కంపెనీ విశ్లేషించింది. ఈ త్రైమాసికంలో కంపెనీ రాబడులు 10.73శాతంగా ఉనానయి. రూ.15,150.6 కోట్లు రాబట్టింది.ఐటిసేవల విభాగంలో 13శాతం పెరిగి 14,666 కోట్లుగా ఉన్నాయి. అంతకు ముందు ఏడాది ఇదేకాలంలో రూ.12,978 కోట్లుగా ఉంది. అంతేకాకుండా తొమ్మిది నెలలకాలానికిగాను కంపెనీ తన ఈక్విటీ వాటాను 74శాతం నుంచి 11శాతం తగ్గించినట్లు వెల్లడించింది. విప్రో ఎయిర్‌పైర్ట్‌ఐటి సేవల్లో ఈ వాటాలను కుదిస్తున్నట్లు వెల్లడించింది. అయితే ఈ వాటాల తగ్గింపు వల్ల కంపెనీకి వచ్చే లాభనష్టాలను గురించి వెల్లడించలేదు.

బిజినెస్ సూచీలో 50వ ర్యాంక్ సాధిస్తాం!

గుజరాత్ సదస్సులో ప్రధానిమోడీ

అహ్మదాబాద్, జనవరి 18: బిజినెస్ సానుకూల సూచీలో భారత్ ప్రపంచదేశాలన్నింటి కంటే వచ్చే ఏడాది 50వ స్థానంలోకి వస్తుందని ప్రస్తుతం దేశం 75 ర్యాంకులు పెరిగి 77వ స్థానంలో ఉందని ప్రధాన మంత్రి నరేంద్రమోడీ వెల్లడించారు. గుజరాత్ రాష్ట్ర తొమ్మిదవ వైబ్రంట్ గుజరాత్ ఇన్వెస్టర్ల సదస్సును ప్రారంభించిన మోడీ మాట్లాడుతూ బిజినెస్ సానుకూలతలో భారత్ ఎంతో గణనీయమైన వృద్ధిని సాధించిందని అన్నారు. వచ్చే ఏడాదికి 50వ ర్యాంకు సాధిస్తామని వెల్లడించారు. ఇందుకు సంబంధించి అవసరమైతే చట్టాలనుసైతం సులభతరం చేస్తామని వెల్లడించారు. జిఎస్‌టి అమలుతో సరళీకృత పన్నుల విధానం అమలుచేసామని, బహుళ పన్నుల విధానానికి స్వస్తిచెప్పామని అన్నారు. డిజిటల్ లావాదేవీలపరంగా చూస్తే ఆన్‌లైన్ లావాదేవీలు రెండంకెల ప్రగతిని సాధించాయని అన్నారు. ఐటి ఆధారిత లావాదేవీలు కొనుగోళ్లు, ప్రభుత్వశాఖలకు సైతం డిజిటల్ చెల్లింపులవిధానాలను అమలుచేసామని అన్నారు. విభిన్న దేశాలనుంచి వచ్చిన రాజకీయ నాయకులు, ఇన్వెస్టర్లును పారిశ్రామికవేత్తలనుద్దేశించి మోడీ మాట్లాడారు. సంస్కరణలతోను, పనితీరు మెరుగుపరిచి పరివర్తనదిశగా భారత్‌ను నడిపిస్తామని వెల్లడించారు. ప్రపంచ బ్యాంకు, ఐఎంఎఫ్‌ల వంటి అంతర్జాతీయ సంస్థలుసైతం వీటిని ధృవీకరించాయని, రేటింగ్ ఏజెన్సీలు మూడీస్ వంటి వాటి రేటింగ్‌కూడా భారత్ ఆర్థిక ప్రగతిని సూచించాయని



అన్నారు. ప్రభుత్వ విధానాలు విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను 263 బిలియన్ డాలర్లకు పెంచాయని, గడచిన నాలుగేళ్లుగా ఎంతోప్రగతిని సాధించామన్నారు. 45శాతం ఎఫ్‌డిఐ గడచిన 18 ఏళ్లలో వస్తే తమ ప్రభుత్వం నాలుగేళ్లలోనే 263 బిలియన్ డాలర్లు సమీకరించామని అన్నారు. 90శాతం అనుమతులు ఆటోమేటిక్‌రూట్‌లోనే ఏర్పాటుచేసామని, ఇలాంటి విధానాలు ఆర్థికప్రగతికి దోహదం చేస్తాయన్నారు. సగటు వృద్ధి 7.3శాతంగా ఉందని, గడచిన నాలుగేళ్లుగా ఇదే సంఖ్య కొనసాగుతున్నదన్నారు. జిడిపి వృద్ధి 1991నుంచి చూస్తే అత్యధికంగా సాధించామన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను మరింతగా పెంచుతున్నామని, యువ జనాభా వనరులను శక్తిని వినియోగించుకునే దిశగా తమ ప్రభుత్వం ముందుకు వెళుతున్నదన్నారు. ప్రజల జీవనశైలిని సైతం మెరుగుపరిచేదిశగా పారిశ్రామిక కార్యాచరణ అమలవుతున్నదన్నారు. వైబ్రంట్ గుజరాత్ సదస్సును 2003లో అప్పటిముఖ్యమంత్రిగా నరేంద్రమోడీయే రూపకల్పనచేసారు. గుజరాత్‌ను రానురాను పెట్టుబడులకు హబ్‌గా తీర్చిదిద్దారని ముఖ్యమంత్రి విజయ్‌రూపాని వెల్లడించారు. సామాజిక ఆర్థిక అభివృద్ధిదిశగా గుజరాత్‌ను మరింత ముందుకు నడిపిస్తామని ప్రధాన మంత్రి నరేంద్రమోడీ వెల్లడించారు. దేశవిదేశాలకు చెందిన ఇన్వెస్టర్లు, పారిశ్రామికవేత్తలు అత్యధిక సంఖ్యలో ఈ వైబ్రంట్ గుజరాత్ ఇన్వెస్టర్ల సదస్సులో పాల్గొన్నారు.

పదేళ్లలో గుజరాత్‌లో రూ.3లక్షల కోట్లు పెట్టుబడులు

అహ్మదాబాద్, జనవరి 18: రిలయన్స్ ఇండస్ట్రీస్ గుజరాత్‌లో వచ్చే పదేళ్లలో మూడు లక్ష లకోట్లు పెట్టుబడులు పెడుతుందని గ్రూప్ అధినేత ముఖేష్ అంబానీ వెల్లడించారు. వైబ్రంట్ గుజరాత్ ఇన్వెస్టర్ల సదస్సుకు హాజరైన అంబాని గుజరాత్‌లో తమ పెట్టుబడులు వ్యూహాలను వివరించారు. అంతేకాకుండా పెట్టుబడులపరంగా భారత్‌లో అమెజాన్, ఫ్లిప్‌కార్ట్‌లనుసైతం అధిగమించి విభిన్నరంగాలకు విస్తరించాలని నిర్ణయించామన్నారు. విద్యుత్‌నుంచి పెట్రోకెమికల్, కొత్త టెక్నాలజీ, డిజిటల్ బిజినెస్‌లలో మూడు లక్షల కోట్లు పెట్టుబడులు పెడతామని అంబానీ వెల్లడించారు. ప్రపంచంలోనే అత్యంత పెద్దలయిన ఆయిల్ రిఫైనింగ్ కాంప్లెక్స్‌ను జామ్‌నగర్‌లో నిర్వహిస్తోంది. అంతేకాకుండా పెట్రోకెమికల్ యూనిట్లను రాష్ట్రంలోని విశద కేంద్రాల్లోసైతం ఏర్పాటుచేస్తోంది. గుజరాత్ రిలయన్స్‌కు జన్మభూమి వంటిదని ఆయన పేర్కొన్నారు. అలాగే తమకు కర్మభూమి కూడా అవుతుందని ఆయన చెపుతూ గుజరాత్ ఎప్పటికీ తమకు మొదటి ప్రాధాన్యతగా పెట్టుబడులు ఉంటా యన్నారు. గుజరాత్‌లో జరిగిన తొమ్మిదవ వైబ్రంట్‌గుజరాత్ సదస్సులో ఆయన పాల్గొని ప్రసంగించారు. జామ్‌నగర్‌లోని రెండు చమురు రిఫైనరీలు విలువలు జోడించిన ఉత్పత్తులు అందిస్తాయని పెట్రోకెమికల్స్ విభాగంలో ఎంతో ముందున్నాయని అన్నారు. ఇక విద్యుత్ వాహనాలవైపు ప్రపంచం ముందుకుపోతున్న తరుణంలో రిలయన్స్ హైడ్రోకార్బన్‌లను తక్కువ ఇందనం, మరింత ఉత్పత్తిని తీసుకువచ్చేదిశగా కృషిచేస్తోందని చెప్పారు. రిలయన్స్ ఫౌండేషన్ రూ.150 కోట్లతో పండింట్ దీన్‌దయాల్ యూనివర్సిటీని గుజరాత్‌లో ఏర్పాటు చేస్తోందన్నారు. అంతర్జాతీయ ప్రతిష్టకు సమాంతరంగా ఈ సంస్థ



నడుస్తుందన్నారు. టెలికాం వెంచర్ జియోలో వేలాది కోట్లను పెట్టుబడులు పెడుతున్నదన్నారు. ఇప్పటివరకూ గుజరాత్‌లో మూడు లక్షల కోట్లు పెట్టుబడులు పెట్టామని, పదిలక్షల మందికి ఉపాధి అవకాశాలు కల్పించామన్నారు. రానున్న కాలంలో రిలయన్స్ ఈ పెట్టుబడులను రెట్టింపు చేస్తుందని, వచ్చే పదేళ్లలో కూడా ఉపాధి పరంగా రెట్టింపు గణాంకాలు సాధిస్తామన్నారు. అంతేకాకుండా జియో నెట్‌వర్క్ ఇపుడు 5జికి సైతం సిద్ధం అవుతున్నదని అన్నారు. టెలికాం విభాగం రిటైల్ డివిజన్లలో కొత్త వాణిజ్యప్లాట్‌ఫామ్‌ను ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. దీనిపై చిన్న చిన్న రిటైలర్లు, సాఫ్‌కీపర్లనుసైతం ఆకట్టుకోగలమని చెప్పారు. రిలయన్స్ తన ఆన్‌లైన్ రిటైల్ ప్లాట్‌ఫామ్‌ను 1.2 మిలియన్ రిటైలర్లతో ప్రారంభిస్తుందని అంచనావేస్తున్నారు. అమెజాన్, వాల్‌మార్ట్‌లను సైతం అధిగమించాలని నిర్ణయించింది. జియో, రిలయన్స్ రిటైల్ సంస్థలు కొత్త వాణిజ్య ప్లాట్‌ఫామ్‌ను ఏర్పాటుచేసి మొత్తం 12 లక్షల చిన్న రిటైలర్లను చేర్చుకునేందుకు కృషిచేస్తున్నారు. జియోకు ఇప్పటివరకూ 28 కోట్లమంది చందాదారులున్నారని, రిలయన్స్ రిటైల్ విభాగం పదివేల ఔట్‌లెట్లను దేశవ్యాప్తంగా ఏర్పాటుచేసి 6500 నగరాలకు విస్తరించే లక్ష్యంతోఉన్నట్లు వెల్లడించారు. అంబాని క్రమేపీ ఇకామర్స్‌లో తన ప్రణాళికలను వెల్లడిస్తున్నారు. గడచిన ఏడాది జులైలోనే తన ప్లాట్‌ఫామ్‌తో రియాలీటీ, హోలోగ్రాఫ్‌లు, వర్చువల్ రియాల్టీలను ఉపయోగించి అత్యున్నతస్థాయి షాపింగ్ అనుభవాలను తీసుకురావాలన్న లక్ష్యంతో ఉన్నారు. ముందు గుజరాత్‌లో మాత్రం వచ్చేపదేళ్లలోమరో మూడులక్షలకోట్లు పెట్టుబడులు పెడతామని వెల్లడించారు.

ఫెడరల్ బ్యాంకు లాభం 28% వృద్ధి

కోచి, జనవరి 18: ఫెడరల్‌బ్యాంకు మూడో త్రైమాసికంలో నికరలాభాలు 28శాతం పెరిగి 334 కోట్లకు పెరిగాయని బ్యాంకు ప్రకటించింది. ఐఎల్ఎఫ్ఎస్‌కు ఇచ్చిన రుణం కేవలం చిన్న మొత్తంలోనే ఉందని, మూడు రుణాలు మాత్రమే ఇచ్చినట్లు బ్యాంకు సిఇఒ వెల్లడించారు. అంతకు ముందు ఏడాది మూడోత్రైమాసికంలో 260 కోట్లనుంచి ఈసారి బ్యాంకులాభం 28శాతం పెరిగింది. ఇక వడ్డీపై ఆదాయం కూడా 13.4శాతం పెరిగి 1077.29 కోట్లకు పెరిగింది. అంతకుముందు ఏడాది ఇదేకాలంలో 950 కోట్లుగా ఉంది. నికరవడ్డీ మాఇర్జన్ బ్యాంకు పరంగాచూస్తే 3.17శాతంగా ఉంది. గతేడాది 3.3శాతం కంటే కొంతమేర తగ్గింది. బ్యాంకు ఎండిసిఇఒ శ్యామ్ శ్రీనివాసన్ మాట్లాడుతూ గత ఏడాదితోపోలిస్తే మార్జిన్లు మెరుగుపడ్డాయని, గడచిన మూడు త్రైమాసికాల కంటే లాభాలు సైతం మెరుగుపడ్డాయని వెల్లడించారు. బ్యాంకు మొత్తం రాబడులు 20.88శాతంపెరిగి 3299.96 కోట్లకు పెరిగిందన్నారు. అంతకుముందు ఏడాది మూడో త్రైమాసికంలోనే 2729.83 కోట్లుగా ఉంది. ఇతర ఆదాయవనరులపరంగా బ్యాంకు ఆదాయం 51.13శాతం పెరిగి రూ.345.55 కోట్లకు చేరింది. అంతకుముందు ఏడాది ఇదేకాలంలో 228.63 కోట్లుగా ఉన్నట్లు సిఇఒ వెల్లడించారు.

లక్ష్యానికి రూ.20వేల కోట్లు తక్కువే..!

పెట్టుబడుల ఉపసంహరణలో చుక్కెదురు?




న్యూఢిల్లీ, జనవరి 18: కేంద్ర ప్రభుత్వం ఈసారి ప్రభుత్వరంగ సంస్థల్లో పెట్టుబడుల ఉపసంహరణ లక్ష్యం చేరకపోవచ్చన్న అంచనాలు ఎక్కువగా వినిపిస్తున్నాయి. సుమారు 20వేల కోట్లు లక్ష్యానికి అనుగుణంగా తక్కువ వచ్చేటట్లు కనిపిస్తోంది. సగటున ప్రభుత్వం ఇప్పటివరకూ చూస్తే 65శాతం బడ్జెట్ ఉపసంహరణల లక్ష్యాన్ని సాధించింది. 2014నుంచి 2017 వరకూ పెట్టుబడుల ఉపసంహరణల్లో ఏటికేడాది పూర్తిస్థాయిలో లక్ష్యాలు సాధించలేకపోతున్న సంగతి తెలిసిందే. ఇందుకు అనేక కారణాలు పాలకులను వెంటాడుతున్నాయి. ఆర్థికలోటు బడ్జెట్ అంచనాల్లో 3.5శాతంగా ఉంటుందని అంచనా. వాస్తవ లక్ష్యం 3.3శాతంగా ఉంది. జిఎస్‌టి వసూళ్లలో తగ్గుదల, పన్నురాబడులు పెరగకపోవడం కూడా ఇందుకు ఒకకారణంగా చెపుతున్నారు. అలాగే పెట్టుబడులు ఉపసంహరణ లక్ష్యాలను ప్రకటించిన కంపెనీల ఆర్థిక పరిపుష్టిపై ఇన్వెస్టర్లు సైతం పెదవి విరుస్తుండటం తో ఇందుకు సంబంధించి కంపెనీలకు పెద్దగా కలిసిరాలేదనే చెప్పాలి. ఈ ఆర్థికసంవత్సరంలో పెట్టుబడుల ఉపసంహరణ లక్ష్యంగా రూ.80వేల కోట్లు ప్రభుత్వం నిర్దేశించింది. అనిశ్చితి వాతావరణం వెంటాడుతున్నప్పటికీ ఆర్థికరంగ మార్కెట్లపై నీలి నీడలు కమ్ముకున్నప్పటికీ లక్ష్యాలు సాధించగలమని ప్రభుత్వం చెపుతూ వస్తోంది. ఏది ఎలా ఉన్నా ప్రభుత్వం ఈఏడాది పెట్టుబడుల ఉపసంహరణలక్ష్యం 60 వేల కోట్లకు మించకపోవచ్చని అంచనా. 2014 నుంచి 2017 వరకూ ప్రభుత్వం 65శాతం మాత్రమే ఉపసంహరణ లక్ష్యాలను సాధించింది. 2014లో మాత్రమే లక్ష్యాల్లో 53శాతం మాత్రమే సాధించింది. మొత్తం పెట్టుబడుల ఉపసంహరణలో లక్షకోట్ల రూపా యలు లక్ష్యంగా కూడా ఉంది. బడ్జెట్ లక్ష్యాలు మాత్రం 72,500 కోట్లుగా ఉంది. ఆర్థికసంవత్సరం ముగిసేనాటికి కేవలం రెండునెలలు మాత్రమే ఉన్న తరుణంలో ప్రభుత్వం రూ.32,142 కోట్లు సాధించింది. బడ్జెట్ లక్ష్యాల్లో 43శాతం మాత్రమే ఉన్నట్లు వెల్లడించింది. కేంద్ర ప్రభుత్వరంగ సంస్థల విభాగంలో ఇటిఎఫ్‌ద్వారా 25,325 కోట్లు సమీకరించింది. ఏకకాలంలో ప్రభుత్వ వాటా విక్రయంతోపాటు విభిన్న రంగాల్లో ప్రభుత్వ వాటాను తగ్గించుకోవడంద్వారా పెట్టుబడుల ఉపసంహరణ లక్ష్యాలను సాధిస్తోంది. ఆఫర్ ఫర్‌సేల్ రూటులో రెండోసారి 5218 కోట్లు సమీకరించింది. బైబాక్‌లద్వారా మరో 1500 కోట్లు సమీకరించింది. ప్రభుత్వం లక్ష్యాలకు దూరంగా ఉంది. మరోవిడత ఇటిఎఫ్‌లను జారీచేసేందుకు నిర్ణయించింది. భారత్ 22 ఇటిఎఫ్‌లో కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల వాటాలను జారీ చేసేందుకు నిర్ణయించింది. దీని ద్వారా మరో రూ.14వేల కోట్లు సమీకరించవచ్చని అంచనా. గ్రామీణ విద్యుదీకరణ కార్పొరేషన్ సంస్థలో 52.63శాతం వాటాలు విక్రయించాలనిర్ణయించింది. అలాగే 14వేల కోట్లు సాధించాలని నిర్ణయించింది. మరో 12 వేల కోట్లు బైబాక్‌ల ద్వారా ప్రభుత్వరంగ సంస్థల నుంచి సేకరించాలని నిర్ణయించింది.

మమతాజీ! నీవెంటే ఉంటా: రాహుల్ గాంధీ ప్రకటన!



న్యూఢిల్లీ: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పశ్చిమ బెంగాల్ సిఎం మమతా బెనర్జీ రేపు కోల్‌కతాలో నిర్వహించనున్న ర్యాలీకి కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ తన మద్దతును ప్రకటించారు. దేశంలోని కోట్లాది మంది ప్రజలు ఆగ్రహావేశాల కారణంగానే ఈ విపక్షాలు ఏకం అవుతున్నాయని రాహుల్ అన్నా రు. ఈ ప్రజలంతా మోడీ ప్రభుత్వపు బూటకపు హామీలు, అబద్ధాలతో మోసపోయారని వ్యాఖ్యానించారు. మహిళలు, చిన్నారులు, కులం, మతం, భాష అన్న తేడా లేకుండా అందరి మాటకు గౌరవం ఇచ్చే రేపటి భారతం కోసం విపక్షాలన్నీ ఏకం అవుతాయని రాహుల్ పునరుద్ఘా టించారు. హక్కులు, భావజాలాల పరిరక్షణలో బెంగాలీలు ఎప్పుడూ ముందుంటారని రాహుల్ ప్రశంసించారు. ప్రతిపక్షాలన్నీ ఒకే వేదికపైకి రావడం ద్వారా బలమైన సందేశాన్ని పంపినట్లు అవుతుందని రాహుల్ అభిప్రాయపడ్డారు. ఈ మేరకు మమతకు రాసిన లేఖను రాహుల్ ట్విట్టర్‌లో పోస్ట్ చేశారు.

యుద్ధపరిస్థితి లేకున్నా సైనికులు బలైపోతున్నారు: మోహన్‌భగవత్



నాగపూర్, జనవరి 18: దేశంలో యుద్ధవాతావరణం కానీ, ఆ పరిస్థితులు కానీ లేవని, అయితే సరిహద్దుల్లో వీర జవాన్లు మాత్రం అమ రులవుతూనే ఉన్నారని రాష్ట్రీ య స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) అధినేత మోహన్ భగవత్ గురువారం అన్నా రు. 'దేశంలో ప్రస్తుతం యుద్ధవాతావరణ పరిస్థితు లేమీ లేవమని, మనం చేయాల్సిన విద్యుక్త ధర్మం సరిగా నిర్వర్తించకపోవడం వల్లే దేశ సరిహద్దుల్లో ఇంకా సైనికులు అసువులు బాస్తున్నారు. దేశప్రగతిని మనమంతా కాక్షించినట్టయితే దేశం కోసం ఎలా జీవించాలో మనం నేర్చు కోవాల్సిన అవసరమెంతైనా ఉంది' అని నాగ్‌పూర్‌లోని ప్రహార్ సమాజ్ జాగృతి సంస్థ సిల్వర్ జూబ్లీ కార్యక్రమంలో మోహన్ భగవత్ మాట్లాడుతూ పైవిధంగా అన్నారు. ఒకవేళ నిజంగా యుద్ధవాతావరణమే ఉన్నట్టయితే దేశ సంరక్షణ కోసం సమాజమంతా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. మన సంరక్షణ బాధ్యతను ఎవరికో గుత్తకు ఇచ్చినట్లు కాదని, ప్రతిఒక్కరూ దేశం కోసం శ్రమించాలి. కానీ ఈ పనంతా చేయాల్సింది ప్రభుత్వం, లేదా సైన్యం చేయాలి, పోలీసులు కష్టపడాలి అని మనం యోచిస్తున్నామని, ఆ ఆలోచనే తప్పని, దేశం యావత్తూ సమాజం అందుకోసం ప్రయత్నించాలి, శక్తియుక్తులు ధారపోయాలి' అని ఆయన అన్నారు. 70 ఏళ్ల క్రితం, తమ అభివృద్ధి, పురోగతి కోసం ఎన్నో దేశాలు మన దేశం కన్నా ఎక్కువగానే కృషి చేశాయి. దీనికి ఇజ్రాయెల్ దేశం ఓ అద్భుతమైన ఉదాహరణ. 19వ శతాబ్దానికి ముందు ఆ దేశవాసులు దేశం విడిచిపెట్టి ఎంతో కష్టపడ్డారని, క్రమంగా మళ్లీ వారు స్వదేశానికి రావడం మొదలెట్టారని, వర్తక వాణిజ్యాలు ప్రారంభించారు' అని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ అన్నారు.

ఆదివారాలు పని చేయించుకున్నందుకు 21 మిలియన్ డాలర్ల జరిమానా



ఫ్లోరిడా,జనవరి 18: ఆదివారాలు పనిచేయించు కున్నందుకు గానూ ఓ హోట ల్ పనిమనిషికి 21 మిలి యన్ డాలర్లకు పైగా జరిమా నా కట్టాల్సిన పరిస్థితి వచ్చిం ది. వివరాల్లోకెళితే... హైతీ కి చెందిన మేరీజాన్ అనే మహిళ ఫ్లోరిడా లోని మియా మీ నగరానికి వలస వచ్చారు. స్థానిక ఫైవ్‌స్టార్ హోటల్‌లో పనిమనిషిగా చేరారు. అయితే ఆమె ఆదివారాల్లో తప్ప మిగతా రోజుల్లో క్రమం తప్పకుం డా పనికి వెళుతుండేవారు. ఎందుకంటే ఆమె ఆదివారాల్లో చర్చిలో పనిచేస్తుం టారు. మతం పట్ల ఆమెకున్న అభిప్రాయాలను హోటల్ సిబ్బంది కూడా గౌరవించి ఆదివారం సెలవు ఇచ్చారు. కానీ హోట ల్‌లోని కిచెన్ మేనేజర్ కారణంగా మేరీకి సమస్యలు మొదల య్యాయి, ఆదివారాలు పనికి రావాలని మేరీని మేనేజర్ ఆదేశించారు. ఇందుకు మేరీ ఒప్పుకోలేదు. చర్చిలోని ఫాదర్ కు సమస్యను వివరించి ఓ లేఖను రాయించారు. ఆదివా రాలు కూడా పని చేయడం తమ మతాన్ని అగౌరవపరిచనట్లు అవుతుందని రాశారు. ఈ లేఖను మేరీ హోటల్ మేనేజర్‌కు ఇచ్చారు. అయినప్పటికీ మేనే జర్ కనికరించలేదు. దాంతో పదేళ్ల పాటు మేరీ ఆదివారాలు పనిచేయాల్సి వచ్చింది. మధ్యలో కొన్ని కారణాల వల్ల తోటి సిబ్బంది సాయంతో ఆది వారం సెలవు తీసుకునే వారు. ఈ విషయం మేనేజర్‌కు తెలియడంతో ఆమెను ఉద్యోగం నుంచి తొలగించారు. దాంతో మేరీ ఈఈఓసీ (సమాన ఉద్యోగ అవకాశ కమిషన్)ను ఆశ్రయించారు. మతం పట్ల తనకున్న నమ్మకాలను హోట ల్ సిబ్బంది అవమానించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. తమ హోటల్‌లో పనిచేస్తున్న ఇతర సిబ్బందికి అన్ని విషయాల్లో మద్దతు తెలుపుతున్న యాజమాన్యం మేరీ విషయంలో మాత్రం వ్యతిరేకత చూపారని న్యాయవాది మార్క్ న్యాయ స్థానంలో వెల్లడించారు. అలా కొన్నేళ్ల పాటు నడిచిన ఈ కేసుపై ఫ్లోరిడాలోని ఫెడరల్ న్యాయస్థానం ఇటీవల తీర్పు ప్రకటించింది. మేరీ మనోభావాలను దెబ్బ తీసినందుకు ఎగ్గొ ట్టిన జీతం మొత్తంతో కలిపి, హోటల్ యాజమాన్యం 21.5 మిలియన్ డాలర్లకు పైగా చెల్లించాలని ఆదేశించింది. ఈ ఘటనపై హోటల్ యాజ మాన్యం స్పందిస్తూ.. న్యాయస్థానం తీర్పు మమ్మల్ని ఎంతగానో బాధించింది. కేసులోని నిజానిజాలు తేలకుండా తీర్పు వెలువరిం చినట్లు అనిపిస్తోంది. మేరీ మా హోటల్‌లో పనిచేసినంత కాలం ఆ మెకు అను కూలంగా ఉండే షిఫ్ట్‌లు వేశాం అని వెల్లడించింది.

షట్‌డౌన్‌తో స్పీకర్ విదేశీ టూర్‌ను కాన్సిల్ చేసిన ట్రంప్

న్యూయార్క్,జనవరి 18: అమెరికాలో షట్‌డౌన్ ప్రభావం మరింత పెరిగింది. మెక్సికోసరిహద్దుల్లో గోడను నిర్మించేందుకు నిధులు మంజూరు చేయాల్సిందేనంటూ ట్రంప్, కూడదని హౌస్ సభ్యులు భీష్మించుకుని కూర్చోవడంతో మొదలైన ఆర్థిక సంక్షోభం ఇప్పుడు తారాస్థాయికి చేరింది. రెండు రోజుల క్రితం వైట్ హౌస్‌లో కిచెన్ మూసివేత అపై ట్రంప్ పిజ్జాలు బర్గర్లను బయటి నుంచి అర్డర్ చేసి రప్పించారన్న వార్తపై ప్రపంచవ్యాప్తంగా చర్చ జరిగింది. ఇక తాజాగా హౌస్ స్పీకర్ నాన్సీ పెలోసీ అఫ్ఘనిస్థాన్‌లో తలపెట్టిన పర్యటనను రద్దు చేస్తున్నట్లు ట్రంప్ ఉత్తర్వులు వెలువరించారు. గురువారం నాడు అమె ప్రయాణాన్ని క్యాన్సిల్ చేస్తున్నట్టు వైట్ హౌస్ ప్రకటించింది. బ్రసెల్స్‌లోని మిలటరీ నేతలను అఫ్ఘన్ లోని అమెరికా దళాలను కలిసిరావాలని కొందరు టాప్‌డెమోక్రాట్లు, నాన్సీ పెలోసి ప్రణాళిక రూపొందించారు. ఇక తన ప్రయాణ రద్దు ఉత్తర్వుల్లో మీరు ఈ సమయంలో వాషింగ్టన్ లోనే ఉండి, నాతో సహచర సభ్యులతో చర్చించాలని నేను కోరుకుంటున్నాను. ఈ షట్‌డౌన్ ఇంతటితో ముగిం టచాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మీ ప్రయాణానికి అవసరమైన నిధులను కల్పించే పరిస్థితి లేదు. షట్ డౌన్ ముగిసిన తరువాత మీ ప్రయాణాన్ని పెట్టుకోవచ్చు అని అన్నారు.

శబరిమల ఆలయంలోకి 51మంది మహిళలు ప్రవేశం

సుప్రీంకోర్టుకు నివేదికను అందజేసిన కేరళ ప్రభుత్వం...



తిరువనంతపురం: శబరిమల ఆలయంలోకి అన్ని వయసుల మహిళలను అనుమతిస్తూ సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన ఉత్తర్వులు మేరకు 10 నుంచి 50ఏళ్ల లోపు మహిళలు 51మంది ఆలయంలోకి ప్రవేశించారని సుప్రీంకోరు సమర్పించిన నోట్‌లో పేర్కొంది. ఆలయ సంప్రదాయం ప్రకారం రుతుక్రమంలో ఉన్న పది నుంచి 50 సంవత్సరాల లోపు బాలికలు, మహిళలను ఆలయంలోకి అనుమతించని సంగతి తెలిసిందే. అయితే శబరిమల ఆలయంలోకి అన్ని వయసుల మహిళలను అనుమతించాలని గత ఏడాది సెప్టెంబర్ 28న సుప్రీంకోర్టు తీర్పును వెలువరించిన సంగతి తెలి సిందే. పది నుంచి 50ఏళ్ల లోపు మహిళలు ఆలయ ప్రవేశం సంప్రదాయా లకు విరుద్ధమని హిందూ సంఘాలు సుప్రీంతీర్పుపై భగ్గుమన్నాయి. మహిళలను ఆలయంలోకి రాకుండా ఎక్కడికక్కడ ఆందోళనకారులు అడ్డుకోవడంతో పలుమార్లు ఉద్రిక్తత నెలకొంది. ఈనెల 2 సుప్రీంకోర్టును ఆశ్రయించిన ఇద్దరు మహిళలు.... ఈనెల 2న ఇద్దరు మహిళలు కనకదుర్గ, బిందులు ఆందోళనకారుల నిరసనలను నిలువరిస్తూ శబరిమల ఆలయంలోకి ప్రవేశం చడం కలకలం రేపిన సంగతి తెలిసిందే. ఆలయంలోకి వెళ్లి వచ్చిన ఇద్దరు మహిళలు తమకు ప్రాణభయం ఉన్నదని, రక్షణ కల్పించాలని సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఆలయంలోకి ప్రవేశించిన మహిళల్లో ఒకరైన కనకదుర్గపై ఆమె అత్తదాడికి దిగడంతో బాధితురాలు సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్ర యించింది. అదీకాకుండా అన్ని వయస్కుల ఆడవారిని ఆలయంలో ప్రవేశం చేందుకు అనుమతివ్వాల్సిందిగా పిటిషన్‌లో పేర్కొన్నారు. ఆలయంలోకి ప్రవేశించే మహిళందరికీ పూర్తి భద్రత కల్పించాలని కోరారు. ఈ మహిళలు దాఖలు చేసిన పిటిషన్‌పైనే శుక్రవారం కోర్టు విచారణ జరిపి వాళ్లకు తగిన భద్రత కల్పించాలని ఆదేశించింది. ఇద్దరు మహిళల పిటిషన్‌ను సుప్రీంకోర్టు స్వీకరిస్తూ వారికి ఇరవై నాలుగు గంటలు భద్రత కల్పిస్తామని పేర్కొంది. ఈ సందర్భంగానే ఇప్పటివరకు ఆలయంలోకి వెళ్లిన మహిళల సంఖ్యను కేరళ ప్రభుత్వం కోర్టుకు వెల్లడించింది. కోర్టు తీర్పు తర్వాత ఇప్పటివరకు పది నుంచి 50ఏళ్ల మధ్య వయసున్న మహిళలు 51మంది ఆలయంలోకి ప్రవేశించినట్లు చెప్పింది. సుప్రీం తీర్పు వెలువడిన అప్పటినుంచి ఎంతో మంది గుడిలోకి వెళ్లడానికి ప్రయత్నిస్తూనే ఉన్నారు. అయితే అయ్యప్ప భక్తులు వాళ్లను అడ్డుకోవడం, ఉద్రిక్త పరిస్థితులు, బంద్‌లు, హింసతో కేరళ అట్టుడికింది. ప్రభుత్వం తరుపున వాదిస్తున్న సీనియర్ అడ్వకేట్ విజయ్ హన్సారియా ఆ 51మంది జాబితాను కోర్టుకు అందజేశారు. ఈ ఇద్దరితో పాటు ఆలయంలోకి వెళ్లి వచ్చిన అందరికీ కేరళ ప్రభుత్వం ఇప్పటికే తగిన భద్రత కల్పిస్తున్నదని ఆయన కోర్టుకు తెలిపారు. 7వేల మందిలో ఆలయంలోకి ప్రవేశించింది 51మందే. దాదాపు 16లక్షల మంది భక్తులు ఆలయ ప్రవేశానికి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్నారు. వారిలో ఏడు వేల మంది మహిళలున్నారు. వారంతా 10నుంచి 50ఏళ్ల వయసులోపు వారే. 16లక్షల మందిలో 8.2లక్షల మంది స్వామిని దర్శించుకున్నారు. ఇక ఏడువేల మందిలో ఆలయంలోకి ప్రవేశించింది కేవలం 51మందే. వీరు ప్రవేశిస్తున్నప్పుడు ఎలాంటి అవాంతరాలు తలెత్తలేదు. వారు సన్నిధానం నుంచి బయటకు వచ్చాక టిక్కెట్లకు పక్కాగా స్కాన్ చేసి పంపించాం. మొత్తానికి 2018లో ఇప్పటివరకు అయ్యప్పను దర్శించుకున్నవారి సంఖ్య 44లక్షలు అని ప్రకాశ్ అనే అధికారి వెల్లడించారు.

ఉన్నత పదవుల్లో ఇండో అమెరికన్లు : ట్రంప్



వాషింగ్టన్, జనవరి 18: ముగ్గురు భారతీయ అమెరికన్లను కీలక పరిపాలనా స్థానాల్లో నియమించేందుకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నామినేట్ చేశారు. ప్రస్తుతం గేట్ వే ఫర్ యాక్సిలరేటెడ్ ఇన్నోవేషన్ ఇన్ న్యూక్లియర్(గెయిన్) డైరెక్టర్‌గా ఉన్న రీటా బరన్వాల్‌ను ఇంధన శాఖ(అణు ఇంధన) అసిస్టెంట్ సెక్రటరీగా, న్యాయవాద అధ్యాపకుడిగా ఉన్న ఆదిత్యా బమ్జాయ్‌ని ప్రైవసీ అండ్ సివిల్ లిబర్టీస్ ఓవర్‌సైట్ బోర్డు సభ్యుడిగా, ఫైనాన్షిల్ స్టెబిలిటీ ఓవర్‌సైట్ కౌన్సిల్‌లో డెప్యూటీ అసిస్టెంట్ సెక్రటరీగా ఉన్న బిమల్ పటేల్‌ను ట్రెజరీ అసిస్టెంట్ సెక్రటరీగా నియమించేందుకు ట్రంప్ ప్రతిపాదించారు. ఈ విషయాన్ని ట్రంప్ ముందుగానే ప్రకటించినప్పటికీ, నామినేషన్లను బుధవారమే శ్వేతసౌధం నుంచి సెనెట్‌కు పంపారు. ఇప్పటి వరకు మొత్తంగా ట్రంప్ 35 మందికి పైగా భారతీయ అమెరికన్లను కీలక స్థానాల్లో నియమించారు. బరన్వాల్ కొత్త బాధ్యతల్లో భాగంగా అణు ఇంధన కార్యాలయ పాలనా వ్యవహారాలతో పాటు, అణు సాంకేతికత పరిశోధన, అభివృద్ధి విభాగం, మౌలిక సదుపాయాల విభాగ యాజమాన్య బాధ్యతలు కూడా చూడాల్సి ఉంటుంది. టెక్నాలజీ డెవలప్‌మెంట్ అండ్ అప్లికేషన్ డైరెక్టర్‌గా, మెటీరియల్స్ టెక్నాలజీ మేనేజర్‌గా బాధ్యతలు నిర్వహించిన ఆమె.. అమె రికా నౌకాదళ రియాక్టర్లకు అవసరమైన అణు ఇంధన మెటీరియల్‌పై పరి శోధన జరిపారు. ఇక యేల్ విశ్వ విద్యాలయంలో ఉన్నత విద్య అభ్యసించిన ఆదిత్యకు సివిల్ ప్రొసీజర్, పాలనాపరమైన శాసనాలు, ఫెడరల్ కోర్టులు, జాతీయ భద్రతా చట్టం, కంప్యూటర్ సంబంధిత నేరాలపై బోధన జరిపిన, రచనలు చేసిన అనుభవం ఉంది. యూఎస్ సుప్రీం కోర్టు జస్టిస్ అంటోనిన్ స్కలియా వద్ద, అప్పీల్స్ కోర్టు(ఆరవ సర్క్యూట్) జడ్జి జఫ్రీ వద్ద లా క్లర్కుగా విధులు నిర్వర్తించారు. అమెరికా న్యాయశాఖలో అటార్నీ అడ్వయిజర్‌గా, ప్రైవేటు రంగంలో అప్పిలేట్ అటార్నీగా కూడా పని చేశారు. మూడో వ్యక్తి బిమల్ పటేల్ ప్రస్తుతం ఆర్థిక స్థిరత్వ వ్యవహారాల పర్యవేక్షణ మండలికి సంబంధించిన ట్రెజరీలో డిప్యూటీ అసిస్టెంట్ సెక్రటరీగా బాధ్యతలు నిర్వ హిస్తున్నారు. ఆర్థిక వ్యవహారాల్లో పలు సంస్థలకు సలహాలిచ్చిన అనుభవ ముంది. తొలి దక్షిణాసియా వ్యక్తి.. డెమోక్రటిక్ పార్టీకి చెందిన భారతీయ అమెరికన్ చట్ట సభ్యుడు రాజా కృష్ణమూర్తికి నిఘాపై ఏర్పాటైన కాంగ్రెష నల్ కమిటీలో చోటు దక్కింది. ఈ ఘనత సొంతం చేసుకున్న తొలి దక్షిణాసియా వ్యక్తి ఈయనే. అమెరికా జాతీయ భద్రతను పటిష్టం చేయడం ఈ కమిటీ బాధ్యత. కృష్ణమూర్తి(45) ప్రస్తుతం ఇల్లినాయిస్ 8వ కాంగ్రెషనల్ జిల్లాకు ప్రతినిధుల సభలో ప్రాతినిధ్య వహిస్తున్నారు. కృష్ణమూర్తిని కమిటీలో సభ్యుడిగా నియమిస్తున్నట్లు సభాపతి న్యాన్సీ పెలోసి బుధవారం ప్రకటించారు. కృష్ణ మూర్తి ఢిల్లీలో ఓ తమిళ కుటుంబం లో జన్మించారు. ఆయనకు మూడు మాసాల వయసున్నప్పుడే ఆయన కుటుంబం న్యూ యార్క్‌లోని బఫెలో స్థిరపడింది.

నచ్చనప్పుడు పార్టీలో ఎందుకయ్యా.. శత్రుఘ్న సిన్హాపై సుశీల్ మండిపాటు!

న్యూఢిల్లీ: సొంత పార్టీపైనే విమర్శలు గుప్పిస్తున్న బీజేపీ నేత శత్రఘ్న సిన్హాపై బిహార్ ఉప ముఖ్యమంత్రి సుశీల కుమార్ మోదీ విరుచుకుపడ్డారు. పార్టీ అంటే నచ్చనప్పుడు అందులో ఉండడం దేని కని ప్రశ్నించారు. యశ్వంత్ సిన్హాతో



కలిసి ఆయన పాడైపోయారని ఆరోపించారు. 'శత్రుఘ్న సిన్హా అంటే నిజానికి నాకెంతో ఇష్టం. కానీ, ఆయన సొంత పార్టీపైనే విమర్శలు చేస్తుండడం నచ్చలేదు. నచ్చని పార్టీలో ఉండడం దేనికి? పార్టీని వదిలే యచ్చుగా. తనను మంత్రి ని చేసిన పార్టీపై ఆయన వాడుతున్న భాష ఏమంత సంస్కారంగా లేదు" అని సుశీల్ మోదీ పేర్కొన్నారు. గత కొంతకాలంగా పార్టీపై సిన్హా విషం కక్కుతున్నారని పేర్కొన్న సుశీల్ మోదీ.. ప్రతిపక్ష పార్టీ నేతలను కలిసి ప్రశంసిస్తున్నా రన్నారు. ఇటీవల బిహార్ మాజీ సీఎం లాలు ప్రసాద్‌ను కలిసి ఆయన కుమారుడే బీహార్ కాబోయే సీఎం అని ప్రచారం చేస్తున్నారని గుర్తు చేశారు. సిన్హాకు ప్రజల్లో అంత పాప్యులా రిటీనే ఉంటే వెంటనే పార్టీకి రాజీనామా చేసి పాట్నా సాహిబ్ నుంచి ఎన్నకల బరిలోకి దిగాలని సవాలు చేశా రు. తాను బీజేపీలోనే పుట్టానని, బిజెపి లోనే మరణిస్తానని ఈ సందర్భంగా సుశీల్ మోదీ పేర్కొన్నారు.

10శాతం రిజర్వేషన్లపై మద్రాస్ హైకోర్టులో డిఎంకె ఎంపి పిటిషన్...



చెన్నై: ఆర్థికంగా వెనుకబడిన అగ్రకులాల పేదలకు విద్యాఉద్యోగావకాశాల్లో 10శాతం రిజర్వేషన్ కల్పిస్తూ కొద్ది రోజుల క్రితం కేంద్రం చట్టం తీసుకొచ్చింది. అయితే ఈ రాజ్యాంగ సవరణ చట్టంపై మద్రాస్ హైకోర్టు లో డిఎంకె కార్యదర్శి రాజ్యసభ ఎంపి ఆర్ఎస్ భారతి పిటిషన్ దాఖలు చేశారు. బిల్లు కొద్దిరోజుల క్రితమే పార్లమెంటు లోపాస్ అయి అనంతరం రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ కూడా ఆమోద ముద్ర వేయడంతో చట్టంలా మారింది. ఆర్థికంగా వెనుకబడిన అగ్రకులాల పేదలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ చట్టం చేసింది కేంద్ర ప్రభుత్వం. దీంతో అప్పటి వరకు 50 శాతంగా ఉన్న రిజర్వేషన్ సీలింగ్‌ను కొత్త రిజర్వేషన్లు దాటాయి. మొత్తంగా సుప్రీంకోర్టు విధించిన 50శాతం రిజర్వేషన్ సీలింగ్ దాటినట్లు అయ్యింది. ఇంద్ర సహానే కేసులో సుప్రీం కోర్టు ఈనిర్ణయం తీసుకోవడం జరిగింది. అయితే తాజా రిజర్వేషన్లపై ఇంద్ర సహానీ తిరిగి సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తమిళనాడులో ఇటు అధికార పార్టీఅటు ప్రతిపక్ష పార్టీలు 10శాతం రిజర్వేన్లను వ్యతిరే కిస్తున్న నేపథ్యంలో అది తమిళ సర్కార్ దీన్ని అమలు చేసేలా కనిపించడం లేదు. ఇప్పటికే 69శాతం రిజర్వేషన్లు తమిళనాడు కల్పిస్తోంది. ఇదిలా ఉంటే కొద్ది రోజుల క్రితం ముగిసిన శీతాకాల సమావేశా ల్లోనే బిల్లును పాస్ చేయించడం జరిగింది. రాజ్యసభలో బిల్లుకు అనుకూలంగా 165 మంది ఓటు వేయగా...వ్యతిరేకంగా 7 మంది ఓటు వేశారు. దీంతో రాజ్యసభలో బిల్లు పాస్ అయ్యింది. అంతకుముందు బిల్లు లోక్‌సభలో పాస్ అయ్యింది. అయితే డిఎం కెపార్టీకి చెందిన ఎంపి కనిమొళి బిల్లును ముందుగా సెలెక్ట్ కమిటీకి పంపాలన్న డిమాం డ్‌ను సభ ముందు ఉంచింది. అయితే దీనిపై ఓటింగ్ జరపగా 155 మంది అను కూలంగా 18మంది వ్యతిరేకం గా ఓటు వేశారు.

డోక్లాంలో పెరుగుతున్న చైనా బలగాలు శరవేగంగా రహదారుల నిర్మాణం



ఢిల్లీ, జనవరి 18: భారత సరి హద్దుల్లోని డోక్లాంలో చైనా బల గాల మోహరింపు ఎక్కువయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. డోక్లాం పీఠభూమితో తమ దేశ రహదారులను అనుసంధానిస్తూ చైనా చేపట్టిన రోడ్డు నిర్మాణ పను లు తుది దశకు చేరుకున్నాయి. మెరుగ్ లా-డోక్లాంలను కలుపుతూ 12 కిలోమీటర్ల మేర నిర్మిస్తున్న రోడ్డుపై తారు పోయడం పూర్త యిందని నిఘావర్గాలు తాజాగా సమాచారం అందించాయి. చైనాలోని యూటుం గ్ సైనిక స్థావరం నుంచి బలగాలు వేగంగా డోక్లాంకు చేరుకోవడానికి ఈ మార్గం దోహదపడనుంది. యూటుంగ్ నుంచి జెలెప్ లాకు చైనా నిర్మిస్తున్న రోడ్డు పనులు కూడా తుదిదశకు చేరుకున్నట్లు తెలి సింది. 2017లో భారత్-చైనా సైన్యాల మధ్య డోక్లాంలో 73 రోజులపాటు ప్రతిష్టంభన నెలకొన్న సంగతి తెలసిందే. అనంతరం భారత్ కూడా ఈ పీఠ భూమి దిశగా రహదారుల నిర్మాణాన్ని వేగ వంతం చేసింది.

సుప్రీం జడ్జిలుగా దినేష్, ఖన్నాల ప్రమాణస్వీకారం







న్యూఢిల్లీ,జనవరి 18: జస్టిస్ దినేష్ మహేశ్వరి, జస్టిస్ సంజీవ్ ఖన్నాలు ఈరోజు సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా ప్రమాణ స్వీకారం చేశారు. సర్వోన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రంజన్ గొగొయ్ ఆధ్వర్యంలో కోర్టు నంబరు 1లో వారు ప్రమాణ స్వీకారం చేశారు. ఖన్నా, దినేష్‌లతో కలిసి సుప్రీంకోర్టు జడ్జిల సంఖ్య 28కి చేరింది. సుప్రీంలో మొత్తం 31మంది జడ్జిలు ఉండోచ్చు. జస్టిస్ సంజీవ్ ఖన్నా ఢిల్లీ హైకోర్టు జడ్జిగా పనిచేయగా, జస్టిస్ దినేష్ మహేశ్వరి కర్ణా టక హైకోర్టు జడ్జిగా పనిచేశారు. జస్టిస్ సంజీవ్ ఖన్నాను కేంద్రం సుప్రీంకోర్టు న్యాయమూర్తి నియ మించడంపై అభ్యంతరాలు వ్యక్తమైన సంగతి తెలి సిందే. సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సుల మేరకే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నప్పటికీ... ఆయ న విషయంలో సినియారిటీని పాటించలేదంటూ సుప్రీంకోర్టు న్యాయమూర్తితో పాటు మాజీ న్యాయ మూర్తులు, బార్ కౌన్సిల్ నుంచి అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. రాజస్థాన్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రదీప్ నంద్రజోగ్, ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రాజేంద్ర మేనన్‌లు సీనియర్లు అయినప్పటికీ, వారిని కాదని జస్టిస్ ఖన్నాను నియమించారంటూ అసంతృప్తి వ్యక్తమయింది.

మళ్లీ తెరచుకున్న డ్యాన్స్ బార్లు



ముంబై,జనవరి 18: మహారాష్ట్రలో డ్యాన్స్ బార్లు మళ్లీ తెరుచుకోనున్నాయి. షరతులతో వాటి నిర్వహణకు అనుమతినిస్తూ సుప్రీంకోర్టు గురువారం కీలక తీర్పు వెలువరించింది. డ్యాన్స్ బార్లకు వ్యతిరేకంగా 2016లో రాష్ట్ర ప్రభుత్వం తీసుకోచ్చిన చట్టంలోని కొన్ని నిబంధనలను కొట్టివేసింది. నియంత్రణలు ఉండటం సబబే కానీ పూర్తి నిషేధం మాత్రం సిరికాదని పేర్కొంది. "2005 నుంచి ఇప్పటివరకు డ్యాన్స్ బార్ల ఏర్పాటు కోసం ఒక్కరికి కూడా లైసెన్స్ మంజూరు చేయలేదు. ఇది సరికాదు. నియంత్రణలు ఉండొచ్చు. కానీ అవి పూర్తి నిషేధం స్థాయికి చేరుకోకూడదు' అని జస్టిస్ ఎ.కె.సిక్రి నేతృత్వంలోని ధర్మాసనం వ్యాఖ్యానించింది. మహారాష్ట్ర ప్రభుత్వం 'హోటళ్లు, రెస్టారెంట్లు, బార్ రూముల్లో అసభ్య నృత్యాల నిషేధం, మహిళల గౌరవ రక్షణ చట్టం పేరుతో 2016లో కఠిన చట్టాన్ని తీసుకొచ్చింది. ఈ చట్టాన్ని హోటళ్లు రెస్టారెంట్ల యజ మానులు సుప్రీంకోర్టులో సవాలు చేశారు. సర్వోన్నత న్యాయస్థానం గతంలో ఇచ్చిన ఆదేశాలను బేఖాతరు చేస్తూ మహా రాష్ట్ర ప్రభుత్వం డ్యాన్స్ బార్లను నిషేదించే తరహాలో చట్టాన్ని తీసుకోచ్చిందని వారు నివేదించారు. రాష్ట్ర ప్రభు త్వం తమ చర్యను సమర్థించు కుంది. డ్యాన్స్ బార్లలో నృత్యా లు మహిళ ల గౌరవానికి భంగం కలిగించేలా ఉంటు న్నాయని తాము గుర్తించనట్లు తెలిపింది. ఇరుపక్షాల వాదనలు ఆలకించిన సర్వో న్నత న్యాయ స్థానం తాజాగా డ్యాన్స్ బార్ల నిర్వహణకు అనుకూలంగా తీర్పు వెలువ రించింది. తీర్పులో కీలక అంశాలు: 1.డ్యాన్స్ బార్లలో ప్రదర్శనలు ఇచ్చేవారికి టిప్‌లు ఇవ్వొచ్చు. కానీ వారిపై కరెన్సీ నోట్లు చల్లకూడ దు. -సాయంత్రం 6గంటల నుంచి రాత్రి 11.30 వరకు ఈ బార్లు పనిచేయా లని 2016లో మహా రాష్ట్ర ప్రభుత్వం తీసుకోచ్చిన చట్టంలో ఉంది. ఈనిబంధ నను పాటించా ల్సిందే.. డ్యాన్స్ బార్లలో సీసీటీవీ కెమెరాల ఏర్పాటు తప్పనిసరి అని కూడా చట్టంలో ఉంది. గోప్యతకు భంగం కలిగించేలా ఉందంటూ ఈ నిబంధ నను సుప్రీంకోర్టు కొట్టి వేసింది. 3.మతపరమైన స్థలాలు, విద్యాసంస్థలకు కనీ సం కిలోమీటరు దూరంలో డ్యాన్స్ బార్లను ఏర్పాటు చేయాలంటూ ఉన్న నిబంధ నను తొలగించింది. 4.బార్ గదులు, నృత్య వేదికల మధ్య విభాగిని (పార్టిషన్) ఉండాలన్న నిబంధననూ కొట్టివేసింది.

వాట్సాప్‌లో విచారణ.. విడాకులు మంజూరు చేసిన కుటుంబ న్యాయస్థానం

ముంబై, జనవరి 18: వాట్సాప్ వీడియోకాల్ సాయంతో అమెరికాలో ఉన్న భార్య, భారత్‌లో ఉన్న భర్త విడాకులు పొందారు. ఈ అరుదైన సంఘట నకు మహారాష్ట్రలోని నాగ్‌పూర్ కుటుంబ న్యాయస్థానం వేదికైంది. 2013 ఆగస్టు 11న నాగ్‌పూర్‌కు చెందిన వ్యక్తి (37), హైదరాబాద్ (సికింద్రాబాద్)కు చెందిన యువతి పెద్దలు కుదిర్చిన వివాహ బంధంతో ఒకటయ్యారు. ఇంజినీరింగ్‌లో పట్టభద్రులైన ఇద్దరూ అమెరికాకు చెందిన ఆటోమొబైల్ కంపెనీలో ఉద్యోగం చేసేవారు. వీసా గడువు ముగియడం తో కొంతకాలం ఆమె నాగ్‌పూర్‌లో నివాసం ఉంది. ఈ సమయంలో ఇరువురి మధ్య మనస్పర్థలు మొదలయ్యాయి. తర్వాత ఆమె విద్యార్థి వీసా మీద మిషిగన్ వెళ్లినా వారి మధ్య సఖ్యత కుదరకపోగా, మరింత దూరం పెరుగుతూ వచ్చింది. అమెరికా నుంచి తిరిగోచ్చిన భర్త



నాగ్‌పూర్ కుటుంబ న్యాయస్థానంలో భార్య నుంచి విడాకులు కోరుతూ దరఖాస్తు చేసుకున్నాడు. నిబంధనలకు అనుగుణంగా ఈ కేసును కౌన్సిల్‌కు అప్పగిం చారు. కేసు విచారణకు స్వయంగా తను హాజరుకాలేనని భార్య వెల్ల డించడంతో న్యాయ స్థానం సామాజిక మాధ్యమం "వాట్సాప్"ను సరికొత్త విధానానికి అను సరించింది. యువతి విజ్ఞప్తి మేరకు కౌన్సిల్ ఆమెను వాట్సాప్ వీడియో కాల్ ద్వారా ప్రశ్నించి, ఆ కాల్‌ను రికార్డు చేశారు. తర్వాత భర్తను ప్రశ్నించగా ఇద్దరూ విడాకులకు సుముఖంగా ఉన్నట్లు వెల్లడైంది. భార్య తరపున ఆమె సోదరుడు కోర్టుకు రాగా....భర్త మాత్రం విచారణ సమయం లో స్వయంగా హాజరయ్యాడు.




Career
విద్య-ఉపాధి-వికాసం

బోధన విలువలు, ఉద్దేశాలు, లక్ష్యాలు



ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగం పొందాలంటే కీలకపాత్ర పోషిస్తున్న సబ్జెక్టు సైకాలజీ. అభ్యసనం నేర్చుకొనే ప్రవృత్తికి సంబంధించింది. నేర్చుకొనే ప్రవృత్తి జీవ నదిలాంటిది. దానికి హద్దులు ఉండవు. అయితే హద్దులు లేని జీవ నది కూడా సముద్రంలో కలిసి ఎందుకూ పనికి రాకుండా పోతోంది అందుకే జీవ నదికి కూడా హద్దులూ ఆనకట్టలూ అవసరం వృధా కాకుండా ఉండటానికి నేర్చుకొనే ప్రవృత్తికి కట్టే ఆనకట్ట లాంటిదే విద్య! ఆనకట్ట జీవ నదిని ఉపయోగకరమైందిగా మార్చినట్టే విద్య మనిషి అభ్యసనాన్ని ఫలవంతం చేస్తుంది. అందుకే ఆభ్యసనం ప్రవర్తన మార్పయితే విద్య సక్రమమైన ప్రవర్తన మార్పు.అభ్యసనం అనుకూల pusitivr ఫలితాలను ఇవ్వచ్చు. ప్రతికూల (nrgativr) ఫలితాలనూ ఇవ్వవచ్చు. పొట్ట నింపడమూ అభ్యసనమే, పొట్ట కొట్టడమైనా అభ్యసనమే! కానీ పొట్ట నింపడమే విద్య! మళ్లీ మళ్లీ రాని మానవ జన్మను ఫలవంతంగా, సార్ధకంగా మార్చే సాధనమే విద్య. దానిని అందించే క్షేత్రం పాఠశాల .దానికి కర్త ఉపాధ్యాయుడు. అందువల్లే అతడు జాతి నిర్మాత! విద్యారంగంలో క్రియాశీలమైన భాగస్వామిగా విద్య విలువలు, ఉద్దేశాలు లేదా గమ్యాలు, లక్ష్యాలు- ప్రవర్తన మార్పులను గురించి అతనికి అవగాహన ఉండడం.

అలాంటి అవగాహన అందించేదే ఈ ఆధ్యాయం. ఈ ఆధ్యాయం విద్య విలువలను, ఉద్దేశ్యాలను, గమ్యాలను, లక్ష్యాలను, వాటి ఆధారంగా విద్యార్థిలో కలిగే ప్రవర్తన మార్పులనూ తెలుపుతుంది. విలువలు, ఉద్దేశ్యాలను, లక్ష్యాలు, గమ్యాలు అనే పదాలను సాధారణంగా నిత్య జీవితంలో పర్యాయ పదాలుగా వాడతాం , అయితే బోధన పద్ధతుల అధ్యయనంలో వీటిని విస్పష్టంగా నేర్చుకోవలసి ఉంటుంది.

మేథడాలజీ పునాదులు: (బోధన విలువలు, ఉద్దేశ్యాలు, లక్ష్యాలు, స్పష్టీకరణలు)

విలువలు(valurs): విలువ అంటే ఒక అంశపు యోగ్యతను తెలియజేసేది. ఒక వస్తువు సన్నివేశం, భావం, కృత్యం యోగ్యత లేదా యోగ్యమైనదనే దృఢమైన నమ్మకమే విలువ. ఒక అంశపు యోగ్యతను నిర్ణయించే ప్రమాణాలే విలువలు. ఒక వస్తువు విలువైందంటే దాన్ని సొంతం చేసుకొనే యత్నం చేస్తాం. విలువ లేని దానిని పనికిమాలిన దానిగా నిర్ధారిస్తాం. విలువైన దానిని చేరుకునే యత్నం చేస్తాం. విస్తృతార్థంలో వేరు వేరు పాఠ్య విషయాలను అధ్యయనం చేయడం వల్ల లభించేది పాఠశాల విద్య. పరిమితార్థానికి సంబంధింది అందువల్ల అక్కడ నేర్చుకొనే గణితం, సాంఘికశాస్త్రం, సామాన్యశాస్త్రం లాంటి ఒక్కో పాఠ్య విషయం కొన్ని కొన్ని ప్రత్యేక విలువలను, కొన్ని సామాన్య విలువలనూ కలిగి ఉంటుంది. బౌద్ధిక విలువ, ఉపయోగాత్మక విలువ, వత్తి పరమైన విలువ, నైతిక విలువ, సాంస్కృతిక విలువ, సౌందర్యాత్మకమైన విలువలు ఇలాంటి విలువలలో కొన్ని ..ఈ విలువలు విద్యార్థిలో ఎప్పుడు ప్రవేశిస్తాయో ఖచ్చితంగా తెలుపలేము. అందువల్లే వీటిని " ఆమూర్త గమ్యాలు అంటాం.వీటిని స్పష్టమైన రూపంలో నిర్వచించుకుంటే ఏర్పడేవే గమ్యాలు లేదా ఉద్దేశాలు విలువలు సమాజపు అవసరాలపై సంస్కృతిపై ఆధారపడి ఉంటాయి. విలువలు ఒక అంశపు యోగ్యతను తెలియజేస్తే ఆ యోగ్యతలలో దేనిని సాధించదలచుకున్నామో గమ్యాలు తెలియ జేస్తాయి. గమ్యాలు, ఉద్దేశాలు అనే పదాలు పర్యాయ పదాలు,(వీటిని రెంటినీ వాడడం వల్ల ఇబ్బంది కలుగుతుంది కాబట్టి ఉద్దేశాలు అనే పదాన్నే వాడుకుందాం) సాధించవలసిన అంశాలను గురించి తెలిపేవే ఉద్దేశాలు. వ్యక్తి ఏ పనిని ఉద్దేశ రహితంగా చేయడు ఉద్దేశం లేని పని చుక్కాని లేని నావలా ఉంటుంది ఉద్దేశం మనం చేసే ప్రతి కృత్యానికీ దిశా నిర్దేశం చేస్తూ గమ్యాన్ని చేరుకోవడానికి ఉపకరిస్తుంది. మన జయాప జయాలను మాపనం చేసే సాధనమే ఉద్దేశం" ఉద్దేశాలనే సాధారణ లక్ష్యాలు, ఆశయాలు అని కూడా అంటారు. ఉద్దేశాల పరిధి చాలా విశాలమైంది. ఆశయాలను సాధారణార్థంలో వాడుతుంటారు.

లక్ష్యాలు: ఉద్దేశం లాగే లక్ష్యం కూడా మనం చేరుకోవలసిన అంశాన్ని గురించే చెబుతుంది. అయితే ఉద్దేశం సుదూరమైన గమ్యాన్ని తెలిపితే, లక్ష్యం, తక్షణమే సాధించగల గమ్యాన్ని తెలుపుతుంది. జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించడం ఉద్దేశమయితే, ఆ దిశగా ఒక్కో మెట్టునూ దాటడం లక్ష్యం. ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించ చడం ఉద్ధేశామయితే ఒక్క మజిలీనీ దిటడం స్పష్టీకరణం ఉద్దేశాలు మనం సాధించదలచుకున్న సుదూర లక్ష్యాలను గురించి తెలుపుతాయి. ఉద్దేశాలు, లక్ష్యాలస్వభావం ఒకటే అయినా, ఉదేశాలు, లక్ష్యాల స్వభావం ఒకటే అయినా, ఉద్దేశాల పరిధి విశాలమైనది కాగా లక్ష్యాలు అంటారు. విద్యా విధానం విద్యా లక్ష్యాల వైపు పయనిస్తున్నపుడు ఆ మార్గంలో ఆచరణ ద్వారా సాధించగలిగే సూక్ష్మ బిందువే బోధన లక్ష్యం లక్ష్యాలను ఎంపిక చేసుకోవడం, సాధించిన దానిని మూల్యాంకనం చేసుకోవడం, బోధన ప్రక్రియలో కీలమైన అంశాలు స్పష్టీకరణలు లక్ష్యాలు తక్షణం సాధించవలసిన గమ్యాలను గురించే తెలిపినా, అవి విద్యార్థులు కచ్చితంగా చేసే పనులను గానీ దానిని సాధించడం ద్వారా విద్యార్థుల పై ప్రయోగిస్తాడు.

వాటిని విద్యార్థులపై ప్రయోగించడం ద్వారా విద్యార్థి ప్రవర్తనలో మార్పులను ఆశిస్తాడు విద్యార్థి ప్రవర్తన మార్పులరు తెలిపేవే స్పష్టీకరణలు స్పష్టీకరణలు విద్యార్థి అభ్యసనాన్ని ప్రవర్తన మార్పుల ద్వారా వ్యక్తం చేస్తాయి.....

వివిధ శాస్త్రాల విలువలు

1) బౌద్ధిక విలువ 2) ఉపయోగాత్మక విలువ
3) వృత్తిపరమైర విలువ 4) నైతిక విలువ
5) సౌందర్య విలువ 6) సాంస్కృతిక విలువ
7) క్రమశిక్షణ విలువ 8) సృజనాత్మక విలువ
9) విరామకాల సద్వినియోగం .



కార్టోగ్రఫీ కోర్సులు



జాగ్రఫీలో ఆసక్తి ఉన్న వారందరూ ఈ కోర్సు చేసుకోవచ్చు.

భూగోళశాస్త్రం లో ఆసక్తి ఉన్నవారికి కార్టోగ్రఫీ అనుకూలమైన కోర్సు. చాలా వరకు డిప్లొమా, అండర్ గ్రాడ్యుయేట్ జాగ్రఫీ కోర్సుల్లో కార్టోగ్రఫీలో కొంత భాగం కలుస్తుంది కూడా. అయితే కొన్ని సంస్థలు ప్రత్యేకంగా దీనిపైనే కోర్సులను అందిస్తున్నాయి. ఇవి డిప్లొమా, గ్రాడ్యుయేట్, మాస్టర్స్ స్థాయిలో అందుబాటులో ఉన్నాయి.

సర్టిఫికేషన్ స్థాయిలో : సర్టిఫికెట్ ఇన్ కార్టోగ్రఫీ అందుబాటులో ఉంది. ఇంటర్మీడియట్ లేదా తత్సమాన కోర్సులు చేసిన వారు దీనికి అర్హులు. కోర్సు కాలవ్యవధి మూడు నెలల నుంచి ఏడాది వరకు ఉంటుంది.

డిప్లొమా: డిప్లొమా ఇన్ జియో ఇన్ఫర్మాటిక్స్ అందుబాటులో ఉంది. ఇంటర్మీడియట్ లేదా తత్సమాన కోర్సును జాగ్రఫీ సబ్జెక్టుగా పూర్తిచేసినవారు అర్హులు. కోర్సు కాలవ్యవధి రెండు నుంచి మూడేళ్ల వరకు ఉంటుంది.

గ్రాడ్యుయేషన్: జియో ఇన్ఫర్మాటిక్స్ బిఇ, దీనికిగాను ఇంటర్మీడియట్ లేదా తత్సమాన కోర్సును జాగ్రఫీ సబ్జెకుగా చేసినవారు అరు ్హలు. ఈ కోర్సు కాలపరిమితి నాలుగేళ్లు. బిఎస్సిజాగ్రఫీ, బిఎ జాగ్రఫీ కోర్సులకు కూడా బిఇకి కావలసిన అర్హతలు ఉంటే సరిపోతుంది. ఈ కోర్సు కాలపరిమితి మూడు సంవత్సరాలు.

జియో ఇన్ఫర్మాటిక్స్ బిటెక్: ఇంటర్మీడియట్ లేదా తత్సమాన విద్య పూర్తిచేసిన వారు అర్హులు.కోర్సు కాలపరిమితి నాలుగు సంవత ్సరాలు.

పిజి : పోస్టుగ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ జాగ్రఫికల్ కార్టోగ్రఫీ, ఎంఎ జాగ్రఫీ, ఎంఇ జియో ఇన్ఫరా ్మటిక్స్, ఎంఎస్సి జాగ్రఫీ, ఎంఎస్సి జియో ఇన్ఫర్మాటిక్స్, ఎంటెక్ ఇన్ రిమోట్ సెన్సింగ్ అండ్ జాగ్రఫికల్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్,ఎంఫిల్ జాగ్రఫీ, కోర్సులున్నాయి. కోర్సుల కాలవ్యవధి రెండేళ్లు. ఏదైనా గ్రాడ్యుయేషన్ కోర్సు చేసిన వారు అర్హులు.

డాక్టొరల్: పిహెచ్‌డి జియోమాగ్నటిజమ్, పిహెచ్‌డి జాగ్రఫీ కోర్సులున్నాయి. కోర్సు కాలవ్యవధి మూడేళ్లు. ఏదైనా పిజి కోర్సు 55%మార్కులతో పూర్తి చేసిన వారు అర్హులు.


ప్రవేశప్రక్రియ ఒక్కో సంస్థకు ఒక్కోలా ఉంది. సంస్థ ఎంచుకున్న కోర్సును బట్టి ప్రవేశ పరీక్షలున్నాయి. కొన్ని సంస్థలు తమకంటూ ప్రత్యేకమైన ప్రవేశపరీఇను నిర్వహిస్తుండగా, మరికొన్ని జాతీయస్థాయిలో నిర్వహించే ప్రవేశపరీక్షల స్కోరు ఆధారంగా ఎంచుకుంటున్నాయి. కొన్ని సంస్థలు వచ్చిన దరఖాస్తుల్లో నుంచి ఎంపిక చేసి వారికి వ్యక్తిగత ఇంటరూ ్వలను నిర్వహించి, ఆపై కోర్సుల్లోకి ప్రవేశాలను కల్పిస్తున్నాయి.

బొకారో స్టీల్‌ప్లాంట్‌లో



జార్ఖండ్‌లోని స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్(సెయిల్) పరిధిలోని బొకారో స్టీల్ ప్లా ్లంట్‌లో ఖాళీగా ఉన్న జూనియర్ మేనేజర్ పోస్టులభర్తీకి నోటిఫికేషన్ విడుదలచేసింది. **పోస్టు:** జూనియర్ మేనేజర్, **ఖాళీలసంఖ్య:** 11 ఇందులో సేఫ్టీ-9, ఆర్కిటెక్చర్ అండ్ సిటిప్లానింగ్-2, **అర్హత:** సంబంధిత ఇంజినీరింగ్ బ్రాంచీలో బిఇ/ బిటెక్ లేదా మూడేండ్ల డిప్లొమా ఉత్తీర్ణత కలిగి ఉండాలి. **వయోపరిమితి:** ఫిబ్రవరి 6 నాటికి 30 సంవత్సరాలు మించరాదు. **పేస్కేల్** రూ.24,900/-50,500/- **శారీరక ప్రమాణాలు:** పురుషులు-150సెం.మీ.ల ఎత్తు, 45 కిలోల బరువు ఉండాలి. మహిళలు 143 సెం.మీల ఎత్తు, 35 కిలోలబరువుండాలి. **ఫీజువివరాలు:** రూ. 500/- ఎస్సి, ఎస్టి, పిహెచ్‌సి అభ్యర్థులకు ఫీజు లేదు. **ఎంపికవిధానం:** ఆన్‌లైన్ ద్వారా, **దరఖాస్తు ఆఖరుతేదీ:** ఫిబ్రవరి6, **వెబ్‌సైట్:** www.sail.co.in

కష్టపడే తత్వానికి తెలివి తోడైతే..



ఈ ప్రపంచంలో కనిష్టాన్ని మించిన ఆయుధం లేదు. ఏ విజయ సాధనకైనా హార్డ్‌వర్క్ చాలా ముఖ్యం అయితే ఈ హార్డ్‌వర్క్‌కి కాస్త తెలివిని జోడిస్తే ఇక మీకు తిరుగే లేదు. ఇద్దరు తోటమాలీలు ఒక కంపెనీలో ఉద్యోగానికి ఉండేవారు. ఒకతని పేరు రామయ్య, మరో అతడిపేరు కృష్ణయ్య. రామయ్య రోజ ంతా కష్టపడే వాడు. ఐదొ ందల చెట్లు నరికేవాడు. అయితే అదే కంపెనీలో ఆలస్యంగ చేరిన కృష్ణయ్య రోజుకు ఎనిమిది వందల చెట్లు నరికేవాడు.దాంతో కంపెనీవారు కృష్ణయ్యకి ప్రమోషన్ ఇచ్చారు. అది రామయ్యకు మింగుడు పడక ఆ రహస్య ఏంటాని కృష్ణయ్యని అడిగాడు. అప్పుడు కృష్ణయ్య నవ్వి పని మధ్యలో అప్పుడప్పుడు కత్తిని పదును పెట్టేవాడిని అని చెప్పాడు. ఈ కథలో నీతి హార్డ్‌వర్క్‌కి కొంత తెలివి తోడు చేస్తే ఇక మీకు తిరుగుండదు. ఏ పనయినా నూటికి నూరుపాళ్ల విజయం చేయాలంటే మీ శాయశక్తులా శ్రమించడం, దానికి కొద్దిపాటి తెలివి జోడించడం చేయాలి. ఇంతకుముందు మీరు విజయానికి హార్డ్‌వర్క్ చాలా ముఖ్యం అనిచెప్పారు. ఇప్పుడు హార్డ్‌వర్క్‌కి తోడు తెలివి కూడా కావాలని అంటూన్నారేమిటి? అని మీకు సందేహం రావచ్చు. నిజమే! విజయానికి కష్టపడటం చాలా ముఖ్యం. అయితే ఆ కష్టానికి తెలివి తోడయితే విజయం వేగంగా సిద్ధిస్తుంది సుమా!

సిఐఎస్ఎఫ్‌లో ఖాళీలు



సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఖాళీగా ఉన్న హెడ్‌కానిస్టేబుల్ ఉద్యోగాల భర్తీకి అ ర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నది. **పోస్టు:** హెడ్ కానిస్టేబుల్ వీరు దేశంలో ఎక్కడైనా పనిచేయవలసి ఉంటుంది. **ఖాళీలసంఖ్య:** 429,ఇందులో జనరల్-222, ఒబిసి-114, ఎస్సి-63, ఎస్టి-30 వీటిలో పురుషులు-328, మహిళలు-37, ఎల్‌డిసిఇ-64 కేటాయించారు. **అర్హతలు:** గుర్తింపుపొందిన సంస్థ నుంచి ఇంటర్‌లేదా సీనియర్ సెకండరీ స్కూల్ సర్టిఫికెట్ లేదా తత్సమాన పరీక్షలో ఉత్తీర్ణత కలిగి ఉండాలి. **వయోపరిమితి:** ఫిబ్రవరి 20 నాటికి 18 నుంచి 25 సంవత్సరాల మధ్య ఉండాలి. రిజర్వేషన్ అభ్యర్థుల వయోపరిమితిలో సడలింపు ఉంటుంది. **పేస్కేల్ :** రూ.25,500/-81,100/- ఇతర డిఎ, రేషన్ అలవెన్సులు, స్పెషల్ అలవెన్సులు, హెచ్‌ఆర్ఎ తదితరాలు ఉంటాయి.

శారీరక ప్రమాణాలు: **ఎత్తు:** పురుషులు 167 సెం.మీ, మహిళలు 155 సెం.మీ ఉండాలి. **ఛాతీ:** పురుషులు-77 సెం.మీ, గాలిపీల్చినప్పుడు కనీసం 5 సెం.మీ వ్యాకోచించాలి. **బరువు:** వైద్య ప్రమాణాల ప్రకారం ఎత్తు, వయస్సుకు తగినట్టుగా ఉండాలి. **ఎంపికవిధానం:** రాతపరీక్ష, పిఎస్‌టి, స్కిల్ టెస్ట్ ద్వారా, రాతపరీక్ష ఆబ్జెక్టివ్ విధానం లో ప్రతి ప్రశ్నకు ఒకమార్కు చొప్పున 100 మార్కులకు ఉంటుంది. దీనిలో జనరల్ ఇంటలీజెన్స్, జనరల్ నాలెడ్జ్ అర్థమెటిక్, జనరల్ ఇంగ్లీష్, హిందీ అంశాల నుంచి ప్రశ్నలుంటాయి. పరీక్షా సమయం రెండు గంటలు. రాతపరీక్ష ఆంగ్ల, హిందీ భాషల్లోనే నిర్వహిస్తారు. **పరీక్షలో అర్హత మార్కులు:** జనరల్ అభ్యర్థులు 35%, ఎస్సి,ఎస్టి,ఒబిసిలకు33% మార్కులు రావలసి ఉంటుంది. **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ హార్డ్‌కాపీలను సంబంధిత రీజనల్ ప్రాంతీయ కార్యాల యానికి పంపాలి. **చిరునామా:** DIG, CISF (South Zone),Rajaji Bhavan,D Block, Chennai-600090 **దరఖాస్తు ఆఖరుతేదీ:** ఫిబ్రవరి 20.**వెబ్‌సైట్:** https://cisfrectt.in

పాఠకులకు సూచన :

ఈ శీర్షికపై మీ అభిప్రాయాలను, సూచనలను తెలియజేయవలసిందిగా కోరుతున్నాం.వివిధ స్థాయిల్లోని కోర్సులు, వృత్తి విద్యలు, ఆయా రంగాలలోని ఉపాధి అవకాశాలు, విద్యార్థుల అధ్యయన ప్రణాళికలు, కొత్త విద్యావిధానాలు, దేశ విదేశాల్లో అందుబాటులో ఉన్న ఉపాధిఅవకాశాలు, వ్యక్తిత్వ వికాసం, సంబంధిత అంశాలపై రచనలు 'కెరీర్' శీర్షికకు పంపండి.

చిరునామా: ఎడిటర్, వార్త దినపత్రిక 396, లోయర్ ట్యాంక్‌బండ్ హైదరాబాద్-500080.

Email:
vaarthacareer@gmail.co

ఎన్‌సిఇఆర్‌టిలో భర్తీలు

న్యూఢిల్లీలోని నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రిసెర్చ్ అండ్ ట్రైనింగ్ ఎన్‌సిఇఆర్‌టి)ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల చేసింది. **ఖాళీలసంఖ్య:** 12, అసిస్టెంట్ ఎడిటర్ -5, ఇందులో ఇంగ్లీష్ -3, హిందీ-2. **పేస్కేల్ :** రూ.52,000/- ఎడిటోరియల్ అసిస్టెంట్ -5 ఇందులో ఇంగ్లీష్-2, హిందీ-2, ఉర్దూ-1. **పేస్కేల్:** రూ.33,000/- ప్రూఫ్ రీడర్ -2లో ఇంగ్లీష్ -1, హిందీ-1. **పేస్కేల్ :** రూ.24,000/- **అర్హత:** గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి ఆర్ట్స్, సైన్స్‌లో బ్యాచిలర్ డిగ్రీతో పాటుకంప్యూ టర్ పరిజ్ఞానం ఉండాలి. **ఎంపిక విధానం:** ఇంటర్వ్యూ ద్వారా, **ఇంటర్వ్యూ తేదీ:** ఫిబ్రరి 5,6, 7. **వెబ్‌సైట్:**www.ncert.n

ఐఐటి మద్రాసులో ఫెలోషిప్

చెన్నైలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ టెక్నాలజీ సమ్మర్ ఫెలోషిప్ ప్రోగ్రాం -2019కి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను కోరుతుంది. సమ్మర్ ఫెలోషిప్ ప్రోగ్రాం-2019, **అర్హత:** బిఇ/ బిటెక్, బిఎస్సి, లేదా ఇంటిగ్రేటెడ్ ఎంఇ/ ఎంటెక్‌లో మూడో సంవత్సరం చదువుతున్న వారు లేదా ఎమ్మెస్సి/ఎంఎ, ఎంబిఎ మొదటి సంవత్సరం చదువుతున్నవారు అర్హులు. **స్టైఫండ్ :** రూ.6000/-**వెబ్‌సైట్:** https://sfp.iitm.ac.in

రాజకీయ పడగనీడలో పంచాయతీ ఎన్నికలు

- అయినవారికి ఆకుల్లో, కాని వారికి కంచాల్లో
- నిధులు అంతంతమాత్రమే, నోచుకోని గ్రామాల అభివృద్ధి
- బడా నాయకులకు బానిసలుగా పంచాయతీలు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 18,ప్రభాతవార్త : పేరుకు మాత్రమే గ్రామ పంచాయతీ ఎన్నికలు పార్టీలకు అతీతంగా జరుగుతాయి. కాని పంచాయతీ ఎన్నికల్లో రాజ్యమేలేది ఆయారాజకీయ పార్టీలేననేది జగమెరిగిన సత్యం. గ్రామ పంచాయతీ ఎన్నికలు రాష్ట్ర వ్యాప్తంగా మూడు విడతలుగా జరుగనున్నాయి. మొదటి విడత నామినేషన్ల ప్రక్రియ ముగియగా, రెండవ విడత నామినేషన్ల షురూ అయ్యింది. మూడవ విడత నామినేషన్ల పర్వం త్వరలో ప్రారంభం కానుంది. నిన్న మొన్నటి వరకు ఆప్త మిత్రులుగా ఉన్న వారు పంచాయతీ ఎన్నికల పుణ్యమా అంటూ ప్రత్యర్థులుగా మారుతున్నారు. వాస్తవంగా గ్రామపంచాయతీ ఎన్నికల్లో పార్టీలు కలుగజేసుకోకూడదనే ఎన్నికల నిబంధన. నిబంధనల పరంగా రాజకీయ పార్టీలకతీతంగా ఎన్నికలు జరుగుతాయనేది శుద్ధ అబద్ధం. ప్రతిగ్రామంలో ఏదో పార్టీకి అనుబంధంగానే ఈ ఎన్నికలు జరుగు తాయనేది అందరికి తెలిసిందే. ఎన్నికల సందర్భంగా గ్రామంలో అభివద్ధి పనులు జరగాలంటే పలానా పార్టీ అనుబంధ అభ్యర్థికి ఓటు వేయాలని ఆయా పార్టీల నాయకులు తమ తమ అభ్యర్థుల తరపున బాహాటంగానే ప్రచారం నిర్వహిస్తుంటారు. ఎన్నికల నిబంధనల ప్రకారం పార్టీల పరంగా ప్రచారం నిర్వహించకూడదు. ఈ విషయం అందరికి తెలిసినా ఎవరు పెద్దగా పట్టించుకోరు. ఇక పోతే గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులుగా పోటీ చేసే అభ్యర్థులు ఏదో పార్టీకి లేదా ఎవరో ఒక బడా నాయకునికి అనుబంధంగానే పోటీ బరిలో నిలబడతారు. తనను గెలిపిస్తే గ్రామానికి అదిచేస్తా, ఇది చేస్తా, గ్రామాన్ని సుందరంగా తీర్చిదిద్దుతా ఇలా ఎన్నో హామీలు సహితం ఇచ్చి పోటీలో నిలబడతారు.ఇక పార్టీల వారైతే మా పార్టీ బలపరుస్తున్న అభ్యర్థికి ఓటు వేయాలని మీకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని ప్రచారం నిర్వహిస్తే, అధికార పార్టీ వారు రాష్ట్రంలో తమ పార్టీ అధికారంలో ఉంది గ్రామం అభివృద్ధి చెందాలంటే అధికారపార్టీ అభ్యర్థినే గెలిపించాలని అలా అయితేనే నిధులు ఎక్కువగా తీసుకొచ్చి అభివృద్ధి పరుస్తామని లేకపోతే అభవృద్ధి జరగదని ఓ రకంగా ప్రజలను అయోమయంలోకి నెట్టేసే విధంగా ప్రచారం నిర్వహిస్తారు. ఇలా ప్రచారం నిర్వహించడం తప్పని తెలిసినా, ఎన్నికల అధికారులకు ఫిర్యా దులు వచ్చిన పెద్దగా ఎవరు పట్టించుకోరనేది నిజం. ఎన్నికల తంతు ముగిసి గెలిచిన వ్యక్తి తాను చేసిన హామీలన్ని మరిచి నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహిస్తారని పలువురు గ్రామస్తులు వాపోతున్నారు. వాస్తవంగా గ్రామాల అభివృద్ధిని ప్రభుత్వాలు పెద్దగా పట్టించుకోవని, సర్పంచ్‌లకు గ్రామాభివృద్ధికి వచ్చే నిధులు అంతంత మాత్రమేనని గతంలో అధికారం అనుభవించిన వారికి తెలుసు. గ్రామ అభివృద్ధి చేయాలంటే ఎమ్మెల్యే, ఎంపి లేదా అధికారుల కాళ్ల పట్టుకోవడంతోపాటు కమీషన్ ఇస్తేనే నిధులు విడుదల అవుతాయి. ఏమైనా గ్రామాన్ని అభివృద్ధి చేద్దామంటే అరకొర నిధులు, చేసే పనులకు కమీషన్లు, పనిచేసిన తర్వాత బిల్లులు చేయించకోవాలంటే మళ్లి ఆమా ³యమాలు ఇలా అయితే గ్రామాల అభివృద్ధి ఎలా జరుగుతుంది. ప్రతి ఒక్కరు గ్రామాలే దేశాభివృద్ధికి పట్టుకొమ్మలు అని చెబుతారే గాని అదే పట్టుకొమ్మను దగ్గరుండి మరి నరికిస్తారు. గ్రామాలకు వచ్చే అరకొర నిధులతో గ్రామాలు అభివృద్ధి చెందకపోగా ఇంకా మరింత అధ్వాన్నంగా మారుతున్నాయని పలు గ్రామాల ప్రజలు వాపోతున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చొరవ తీసుకొని గ్రామాల అభివృద్ధి అధిక మొత్తంలో నిధులు కేటాయిస్తే గ్రామాలు నిజంగా దేశానికి పట్టుకొమ్మలుగా మారుతాయనడంలో ఎలంటి సందేహం లేదు. కాకపోతే అంతా సర్పంచ్‌లు, వార్డు సభ్యులపైనే వదిలేకుండా అధికారులు సైతం చిత్తశుద్ధితో గ్రామాల అభివృద్ధిపై దృష్టి సారించాల్సి న అవసరం ఎంతైనా ఉంది. అధికార పార్టీ మద్దతుదారు సర్పంచ్, వార్డు సభ్యులుగా గెలిస్తే తమ వారే అంటూ నిధులు కేటాయించరు. ప్రత్యర్థి మద్ద తుదారులు గెలిస్తే మీరు మా పార్టీ వారు కారంటూ నిధులు ఇవ్వని పరిస్థితులను గతంలో సర్పంచ్‌లుగా గెలుపొందని అభ్యర్థులు అనుభవాలను బాహాటంగానే ప్రకటించడం కొసమెరుపు. ఎమ్మెల్యేకు వచ్చే నిధులు అరకొర, మంత్రికి వచ్చేనిధులు అయనకే తెలియదు. అభివృద్ధి పనుల కేటాయింపుకు సిఫారసు లేఖ ఉంటేనే మంజూరు అంటూ అధికారుల మెలికలు. ఇలాంటి పరిస్థితులు ఉన్న కారణంగా గ్రామాల్లో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా మారింది. అభివృద్ధి జరగదు... నాయకులు హామీలు ఇవ్వడం మానరు. ఇదే తంతు ప్రతి ఐదేండ్లకోసారి జరుగుతుందని గ్రామాల్లో ఉంటున్న ప్రజలు తమ అనుభవాలను నెమరు వేసుకుంటున్నారు. ఈ దరిద్రపు సంస్కృతి తగ్గాలంటే గ్రామాలపై రాజకీయ పడగనీడ పడకుండా పంచాయతీలకే నేరుగాగ్రామ సర్పంచ్‌ను మొదలుకొని కార్యదర్శి, ఎఈ, డిఈ, ఈఈ, ఎస్ఈలతోపాటు నియోజకవర్గ నాయకులకు, కార్యాలయాల్లో ఉండే అటెండర్ మొదలు కొని అన్ని సెక్షన్‌లకు పర్సెంటేజీ పంచితే తప్ప ప్రతిపాదిత పనికి బిల్లులు రావు. ఈ దుస్థితిని నిరోధించి గ్రామంలోనే గెలిచిన సర్పంచ్‌కు గ్రామాభివృద్ధికి ప్రతిపాదించిన పనిని తానే నిధులు ఖర్చు చేసే వీలు కల్పిస్తే అభివృద్ధి గాడిలో పడుతుందనే అభిప్రాయాలు వెలువడుతున్నాయి. ఇంజనీరింగ్ అధికారులు ఇప్పుడున్న నిబంధనల ప్రకారం ఉద్యోగంలో చేరి ఏడాది గడవకముందే కుబేరుడై బినామి కాంట్రాక్టర్లతో వ్యాపారాలు పెడుతున్నట్లు అవినీతి నిరోధక శాఖ దాడులే దీనికి నిదర్శనమని చెప్పవచ్చు. ప్రామాణికతలను తయారు చేసే నైపుణ్యం కూడా నేడు గ్రామాల్లో ప్రతి వ్యక్తికి ఉందని నాటి నిర్మాణాలే ఇందుకు ఉదాహరణగా చెప్పవచ్చు. ఇంజనీరింగ్ అధికారుల అవసరాలను ఇంకెక్కడైన వినియోగించుకొని గ్రామాలకు అవసరమయ్యే నిర్మాణాలలో ఇంజనీర్ల జోక్యం లేకుండా చేయాలని మాజీ సర్పంచ్‌లు కోరుతున్నారు.

రక్త పరీక్షల పేరుతో రోగుల జేబుకు చిల్లు

- ప్రైవేట్ ఆసుపత్రుల దోపిడీ..డాక్టరు ఫీజు కన్నా ఎక్కువే
- ప్రభుత్వ నియంత్రణ లేక ఇష్టారాజ్యం
- ప్రతి నెలా కోట్ల వ్యాపారం



అనంతపురం న్యూటౌన్, జనవరి 18, ప్రభాతవార్త: ఆధునిక వైద్య విధానంలో ఏ రోగానికైనా ల్యాబ్ టెస్ట్ తప్పనిసరిగా మారింది.రోగి నాడి చూసి రోగం ఏమిటో ఇట్టే చెప్పే వైద్యులు ఉన్నా..పరీక్షలు,రిపోర్టులు చూడందే చికిత్స చేయడంలేదు.దీనికి తోడు ప్రైవేట్ వైద్యశాలలు ప్రయోగశాలలను అక్రమార్జనకు ఆయుధాలుగా మారు ్చకున్నారు.దీంతో ఎక్కువ శాతం జబ్బులకు రోగులు రక్త పరీక్షలు చేయించుకోకతప్పడం లేదు.ఫలితంగా పేద,మధ్య తరగతి ప్రజలు వ్యాధుల నియంత్రణకు వేలల్లో ఖర్చు చేయాల్సి వస్తోంది.వైద్యులకిచ్చే ఫీజుల కన్నా భారీ మొత్తంలో ల్యాబ్ టెస్ట్‌లకు వెచ్చిస్తున్నారు. మధుమేహం వంటి వ్యాధులు విస్తరిస్తున్న నేపథ్యంలో రోగులు తరచూ రక్త పరీక్షలు చేయించుకోవాల్సి న పరిస్థితులు నెలకొన్నాయి.ఇదే అదునుగా ప్రైవేట్ ఆసుపత్రులు, ల్యాబ్‌లు అడ్డగోలు వ్యాపారం సాగిస్తున్నాయి.వాస్తవంగా పరీక్షలకు వసూలు చేయవలసిన ఫీజుకు,చేస్తున్న దానికి పొంతన లేకుండా ఉంది. ఈ వ్యాపారంలో వైద్యులు కూడా భాగమై రోగుల రక్తాన్ని తాగేస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో సరైన వైద్యం అందకపోవడంతో కొందరు ప్రైవేట్ ఆసుపత్రుల వైద్యులు పరీక్షల పూరుతో దోపిడీకి పాల్పడుతున్నారు.ప్రభుత్వ అనుమతులు ఉన్న రక్త పరీక్ష కేంద్రాలు పదుల సంఖ్యలోనే ఉన్నాయి.జ్వరం వస్తే రక్తపరీక్షలు..కడుపునొప్పి వస్తే మలం పరీక్షలు..దగ్గు వస్తుందంటే ఉమ్మి పరీక్షలు..ఎక్స్ రే..ఆయాసం వస్తుందంటే ఈసీజీ స్కానింగ్..తలనొప్పిగా ఉందంటే సిటీస్కాన్..పొట్ట ఉబ్బరంగా ఉందంటే ఎండోస్కోపీ..ఇలా పరీక్షలు లేనిదే వైద్యులు రోగ నిర్ధారణ చేసే పరిస్థితి లేదు.

నెలకు కోట్ల వ్యాపారం

జిల్లాలో కొన్ని వందల సంఖ్యలో రక్త పరీక్షలు నిర్వహించే ల్యాబ్‌లు ఉన్నాయి.ఇందులో సగంకు పైగా కార్పొరేట్ ఆసుపత్రులకు అనుబంధంగా ఉన్నాయి.వీటిల్లో ఒక్కో ల్యాబ్‌లో రోజు రూ.20 వేల నుంచి 30 వేల పరీక్షలు పేరిట వసూలు చేస్తుంటారు.ఇక మిగిలిన సగం ల్యాబ్‌లలో ఒక్క దానిలో రోజుకు నాలుగు నుంచి ఐదువేల వరకు ఈ పరీక్షలు పేరిట వసూలవుతాయి.మరికొన్ని ల్యాబ్‌లలో రోజుకు ఐదు నుంచి వేయి రుపాయిలు వసూలు చేస్తారు. ఈలెక్కన ప్రతి నెలా రూ.8 కోట్లకు పైగా వివిధ పరీక్షలు పేరిట రోగుల నుంచి వసూలు చేస్తున్నారు.జిల్లా కేంద్రంలోనే కొన్ని వందలకు పైగా రక్తపరీక్ష కేంద్రాలున్నాయి.వీటిలో 80 శాతం ఆసుపత్రులకు అనుబంధంగా ఉండేవి.వివిధ పరీక్షల పేరుతో వైద్యులకు పర్సెంటేజీలు రూపంలో అందే మొత్తం భారీగానే ఉంటుంది. అవసరం లేకపోయినా హిమోగ్లోబిన్ పరీక్ష, కొలస్ట్రాల్, షుగర్,కిడ్నీకు సంబంధించి బ్లడ్ యూరియాతో పాటు హెచ్ఐవీ పరీక్షలు చేయించుకోవాలంటూ రాస్తున్నారు. చేసేదిలేక రోగులు ఏం జరుగుతుందోనన్న సందేహంతో ఈ పరీక్షలు చేయించుకుంటున్నారు.

అర్హతలున్న టెక్నీషియన్స్ ఎక్కడ?

రక్త పరీక్షలు నిర్వహించే ల్యాబ్‌ల్లో టెక్నీషియన్ కోర్సులు పూర్తి చేసిన వారే ఉండాలి.ఇందులో అనుభవం ఉన్న వారు పెద్దస్థాయి పరీక్షలు చేయాలి.అయితే ఎలాంటి కోర్సు పూర్తి చేయని వారు కూడా పరీక్షలు చేస్తున్నారు.ఈపరీక్షల ఫలితాలలో అనేక పొరపాట్లు నమోదవుతున్నాయి.ఈరిపోర్టుల ఫలితాలతో వైద్యులు చికిత్స చేస్తుండడంతో మరో వ్యాధికి గురికావాల్సి వస్తున్నది.రక్తపరీక్ష కేంద్రాలకు సంబంధించి ప్రభుత్వ అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలి.జిల్లాలో ఈ కేంద్రాలకు అనుమతులు మాత్రం పదుల సంఖ్యలోనే ఉన్నాయి.జిల్లాలో కొన్ని వందల సంఖ్యలో రక్తపరీక్షా కేంద్రాలున్నాయి. వీటిలో కేవలం 40 శాతం మాత్రమే అనుమతులున్నట్లు వైద్య ఆరోగ్య శాఖ అధికారుల ద్వారా అందిన సమాచారం.కొత్తగా ఈ కేంద్రాలు పుట్టుకొస్తున్నా వీటిపై పర్యవేక్షణ లేకపోవడంతో అక ్కడ ఇష్టమొచ్చినట్లు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారు. ఎప్పుడో గుర్తు వచ్చినప్పుడు మాత్రమే వైద్య ఆరోగ్య శాఖ అధికారులు బృందాలుగా ఏర్పడి దాడులు నిర్వహించి, హెచ్చరికలతో వదిలేస్తున్నారు.

నిబంధనలు ఇలా

రక్తపరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయాలంటే తప్పనిసరిగా వైద్య ఆరోగ్య శాఖ అనుమతి కావాలి.ఆయా కేంద్రాలలో ఎలాంటి పరీక్షలు నిర్వహిస్తారో రాతపూర్వకంగా తెలియజేయాలి.అలాగే ఏఏ పరీక్షలు నిర్వహిస్తున్నారో ఆయా కేంద్రాలలో బోర్డులు ఏర్పాటు చేయాలి.ఏయే పరీక్షలకు ఎంత డబ్బు వసూలు చేస్తారో కూడా తెలియజేయాలి.తప్పనిసరిగా అర్హులైన ఫారామెడికల్ శిక్షణ పూర్తి చేసుకున్న వారే ఈ పరీక్షలు నిర్వహించాలి.ప్రతి ఐదేళ్ళకొకసారి తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ పునరుద్ధరించుకోవాలి.

ఆసుపత్రుల్లో చేస్తున్న పరీక్షలు..వసూలు చేస్తున్న నగదు వివరాలు

రక్త పరీక్ష రక్తం	వసూలు చేయాల్సింది	చేస్తున్నది
హిమోగ్లోబిన్	రూ.25 నుంచి 30	రూ.100నుంచి 220
హెచ్ఐవి	రూ.65 నుంచి 80	రూ.130 నుంచి 250
హెచ్‌బిఎస్	రూ.20నుంచి 30	రూ.120 నుంచి 170
యూరియా	రూ.15 నుంచి 30	^రూ.100 నుంచి 140
షుగర్	రూ.30 నుంచి 50	^రూ.200 నుంచి 230
సిరం క్రియేటిన్	రూ.20 నుంచి 40	రూ.150 నుంచి 200
పాస్పేట్	రూ.50 నుంచి 70	రూ.300 నుంచి 470
యూరిన్	రూ.25 నుంచి 40	రూ.150 నుంచి 230
డెంగ్యూ	రూ.250 నుంచి 300	రూ.800 నుంచి 2600

ఈవిషయంపై వివరణ అడిగేందుకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.అనిల్‌కుమార్‌కు ప్రభాతవార్త ఫోన్ చేయగా ఆయన సెల్ స్విచ్ఛ్‌ఆఫ్ అని వచ్చింది.

భారీగా తగ్గిన చింతపండు ధర

- ధర్నాలతో మార్మోగిన హిందూపురం మార్కెట్ యార్డు
- ఇ'నాం విధానం రద్దుకు రైతులు, ట్రేడర్ల డిమాండు
- మార్కెట్లో ఆగిపోయిన చింతపండు కొనుగోళ్లు



హిందూపురం, జనవరి 18 ప్రభాతవార్తచింతపండు ధరలు అమాంతంగా పడిపోయాయని ఆగ్రహం వ్యక్తం చేస్తూ రైతులు స్థానిక వ్యవసాయ మార్కెట్‌యార్డులో గురువారం ధర్నాకు దిగారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు రైతులు ఓవైపు.. ట్రేడర్లు మరో వైపు.. ధర్నాలు, రాస్తారోకోతో మార్కెట్‌యార్డు మార్మోగింది. రాష్ట్రంలో చింతపండు మార్కెట్‌కు ప్రసిద్ధిచెందిన హిందూపురం యార్డులో కర్ణాటక, ఆంధ్ర ప్రాంతాల నుంచి వేలాదిమంది రైతులు పెద్దఎత్తున చింతపండు విక్రయించేందుకు ఇక్కడికి తీసుకొస్తారు. ఇంతకాలం చేతివేలం పద్ధతి ద్వారా ట్రేడర్లు రింగుగా ఏర్పడి వారు చెప్పిందే ధరగా నిర్ణయం జరుగుతూ రైతులు విక్రయించాల్సి వచ్చేది. ఇలాంటి పద్ధతి దేశవ్యాప్తంగా అనేక పంటలు విక్రయించే మార్కెట్‌యార్డులో అమలవుతోంది. దళారుల నుంచి రైతులను రక్షించి రైతుకు సరైన ధరను ఇవ్వాలన్న లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఆయా రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి ఇ-నాం పద్ధతిని ప్రవేశపెట్టగా పైలెట్ ప్రాజెక్టు కింద హిందూపురంలో దీనిని గత ఏడాది అమల్లోకి తీసుకొచ్చారు. వ్యాపారులు దీనిని తీవ్రంగా ఇప్పటికీ వ్యతిరేకిస్తున్న క్రమంలో గురువారం చింతపండు విక్రయించేందుకు రైతులు భారీగా తరలి వచ్చారు. వేలాది క్వింటాళ్ల సరుకు వచ్చింది. గత వారం కూడా మార్కెట్‌లో గందరగోళం నెలకొనడంతో రాయలసీమ డిప్యూటి డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ మార్కెట్‌యార్డు అధికారిణి లావణ్య స్వయంగా పరిశీలించేందుకు ఉదయమే ఇక్కడికి వచ్చారు. ఇ-నాం పద్ధతిని అమలు చేయాల్సిందని చెప్పడంతో రైతుల నుంచి వ్యాపారులు ఆన్‌లైన్ ద్వారా కొనుగోళ్లు జరుపగా కరిపులి 10 కిలోలు రూ.1000 ధర కూడా రాలేదని తెలిసింది. రెండు వారాల క్రితం గరిష్టంగా రూ.1800 వరకు ధర రాగా ఈసారి భారీగా తగ్గిందని కావున ఇ-నాం పద్ధతి రద్దు చేసి చేతి వేలంతో పాత పద్ధతిలోనే విక్రయించేలా చేయాలని డిమాండు చేస్తూ పెద్ద సంఖ్యలో రైతులు యార్డు కార్యాలయాన్ని ముట్టడించారు. సమాచారం తెలుసుకున్న వన్‌టౌన్, టూటౌన్, రూరల్ సిఐలు చిన్నగోవిందు, తమీమ్‌మహ్మద్, వెంకటేశు, సిబ్బంది హుటాహుటిని అక్కడికి చేరుకున్నారు. ఒకదశలో పెనుగులాటు జరిగి కార్యాలయంలోకి చొచ్చుకెళ్లేందుకు రైతులు విఫలయత్నం చేశారు. సుమారు 2 గంటలపాటు రైతులు ధర్నా చేశారు. మరో వైపు వ్యాపారులు అధికారులతో మాట్లాడుతూ ఆన్‌లైన్ మార్కెట్ పద్ధతిన తాము కొనుగోళ్లు చేయలేమని స్పష్టం చేస్తూ వాగ్వాదానికి దిగారు. ప్రభుత్వ ఆదేశాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తే ట్రేడర్ల లైసెన్సులు రద్దు చేస్తామని డిడి లావణ్య ఘాటుగా హెచ్చరించారు. దీంతో ఆగ్రహించిన వ్యాపారులు యార్డు ఎదుట ఉన్న రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేపట్టారు. విషయం తెలుసుకున్న మునిసిపల్ వైస్ ఛైర్మన్ రోషన్‌అలీ తదిత రులు మార్కెట్‌యర్డుకు వచ్చారు. ఆన్‌లైన్ కొనుగోళ్ల పద్ధతి అమలు చేయరాదని దీనివల్ల తమ ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని వారు అధికారులతో వాదించారు. ఎమ్మెల్యే బాలకృష్ణకు చెడ్డపేరు వచ్చేలా అధికారులు వ్యవహరిస్తున్నారని ఆరోపించగా ప్రభుత్వమే దీనిని అమలు చేయాలని ఇచ్చిన ఆదేశాలను ఆమె వారికి గుర్తు చేశారు. అనంతరం మీడియాతో లావణ్య మాట్లాడుతూ టిడిపి నాయకులు ఇ-నాం పద్ధతి వద్దని లిఖితపూర్వకంగా ఇవ్వలేదని మౌఖికంగా చెప్పి వెళ్లిపోయారన్నారు. రాష్ట్ర కమిషనర్ ఆదేశాలు ఇస్తేనే ఆన్‌లైన్ కొనుగోలు పద్ధతిని రద్దు చేస్తామని అంతవరకు అమలు చేయక తప్పదని స్పష్టం చేశారు. ధర్నాలు, రాస్తారోకోలతో మార్కెట్‌యార్డులో గందరగోళం నెలకొనడంతో సాయంత్రం కొంత భాగం చేతివేలం ద్వారా కొనుగోళ్లు చేసినట్లు సమాచారం. అయితే అధిక భాగం రైతులు చింతపండును విక్రయించలేదు. శుక్రవారం మరలా మార్కెట్ నిర్వహించనున్నారు.

నెల్లూరులో పిఆర్‌టియు రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శుల ఎన్నిక

నెల్లూరు కలెక్టరేట్, జనవరి 18 ప్రభాతవార్త: జు ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ (పిఆర్‌టియు) రాష్ట్రఅధ్యక్షుడిగా గిరిప్రసాద్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా శ్రీధర్‌రెడ్డి ఏకగ్రీవంగాఎన్నికయ్యారు. పిఆర్‌టియు రాష్ట్ర కౌన్సిల్ సమావేశం గురువారం నెల్లూరులోని డాక్టర్ జివికె మెమోరియల్ హాస్పిటల్స్ మీటింగ్‌హాల్‌లో రాష్ట్ర అధ్యక్షుడు .యూసుఫ్ అధ్యక్షతన జరిగింది. రాష్ట్రంలోని అన్నిజిల్లాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు హాజరయిన ఈ సమావేశంలో ఉపాధ్యాయులకు సంబంధించిన పలుఅంశాలపై చర్చించడంతోపాటు తీర్మానాలు చేశారు. సిపిఎస్‌ను బేషరతుగా రద్దుచేయాలని, ఓపీఎస్ వర్తింపజేయాలని, పిఆర్‌సి ఐఆర్ 36



రాష్ట్రప్రధాన కార్యదర్శి మల్లుశ్రీధర్ రెడ్డి

శాతం వెంటనే ప్రకటించాలని, అబౌవ్ సర్వీస్ రూల్స్ రూపొందించి ప్రమోషన్స్ ఇవ్వాలని, ఎస్‌జీలకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటుహక్కు కల్పించాలని, 12 సంవత్సరాలు ఎస్‌జీటీలుగా పూర్తిచేసుకు న్నవారికి



రాష్ట్ర అధ్యక్షులు గిరిప్రసాద్ రెడ్డి

పదోన్నతులు ఇవ్వాలని ఈ సందర్భ ంగా తీర్మాణాలు చేశారు. అదేవిధంగా అన్ని కార్పోరేట్ హాస్పిటల్స్ లలో హెల్త్‌కార్డులు వర్తించేలా చర్యలు తీసుకోవాలని, అర్హత కలిగిన ఎస్‌జీటీలకు సెకండరీ గ్రేడ్ అసిస్టెంటుగా (తెలుగు, హిందీ) పదోన్నతులు కల్పించాలని, అంతర్‌జిల్లా బదిలీలు వెంటనే జరపాలని, ఎయిడెడ్, మునిసిపల్ టీచర్లకు హెల్త్‌కార్డులను అందజేయాలని, మునిసిపల్ టీచర్లకు పదో న్నతులు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతూ పిఆర్‌టియు రాష్ట్ర కౌన్సిల్ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. ఈ సందర్భంగా జరిగిన ఎన్నికల్లో రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా గిరిప్రసాద్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశంలో పిఆర్‌టియు రాష్ట్ర గౌరవాధ్యక్షుడు రాంభూపాల్‌రెడ్డి, సీపీఎస్ కన్వీనర్ తిరపాల్, నెల్లూరుజిల్లా అధ్యక్షకార్యదర్శులు కృష్ణారెడ్డి, శర్మ, కడప జిల్లా అధ్యక్షకార్యదర్శులు విశ్వనాథరెడ్డి, శివారెడ్డి, చిత్తూరుజిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసయాదవ్, దేవరపల్లి సురేష్, మేకల రామారావు, జకియా సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్పలకు అందని ఆపన్న హస్తం

మెదక్, జనవరి 18, ప్రభాతవార్త ప్రతినిధి: శబరిమల యాత్రకు తిరిగి వస్తున్న క్రమంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో జిల్లలోని నర్సాపూర్ మండలానికి చెందిన 11 మంది మృత్యువాత పడ్డ సంగతి తెలిసిందే. మృతుల కుటుంబాల్లో ఒక్కోక్కరి బాధ వర్ణతీతంగా మారింది. అందులో ప్రవీణ్ కుటుంబ సభ్యుల పరిస్థితి మరి దయనీయంగా మారింది. ఈ ప్రమాదం వారికి తీరని శోకాన్ని మిగిల్చింది. గతంలో జరిగిన ఓ రోడ్డు ప్రమాదంలో జరిగిన ప్రవీణ్ సోదరుడు నవీన్‌గౌడ్ మృతి చెందాడు. తమ పెద్దకుమారుడు ఇక లేడు అని ఇప్పుడిప్పుడే చిన్న కుమారుని ఆశలు పుట్టకుని బ్రుతుకుతతున్న ఆ తల్లిదండ్రులకు ఈ ప్రయాదం కన్నీళ్ళే మిగిల్చాయి. తమకు ఆ దేవుడు ఇచ్చిన ఇద్దరు కుమారులు తమ కళ్ళ ముందే మరణించడంతో వారు పడే ఆవేదనను ఎవరు ఓదార్చలేకపోతున్నారు. తమ ఇద్దరు కుమారులు మరణించడంతో ఇక ఎవరి కోసం బ్రతాకాలంటూ రోదిస్తున్న తల్లిదండ్రుల రోదనలు అందరి చేత కంట తడి పెట్టిస్తున్నాయి. వివరాల్లోకి వెళితే మెదక్ మండలంలోని మగ్దూంపూర్(గడ్డమాన్‌పల్లి) గ్రామ మాజీ సర్పంచి ప్యాట శ్రీనివాస్‌భాగ్య దంపతులకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. వీరిద్దరు వారి అమ్మమ్మతాతయ్యలు అయిన అంజాగౌడ్‌లక్ష్మిల వద్ద నర్సాపూర్ మండలంలోని



చిన్నచింతకుంట గ్రామంలో ఉండేవారు. అందదులో నవీన్ గౌడ్(20) గత తొమ్మిది సంవత్సరాల క్రితం బైక్‌పై వెళుతూ ట్రక్టర్ ఢీకొనడంతో మృతిచెందాడు. అప్పటికే పెద్ద కుమారుడు మరణించడంతో తీవ్ర మనోవేదనకు గురై ఆ తల్లిదండ్రులు ఇప్పుడిప్పుడే చిన్న కుమారుడు ప్రవీణ్‌ను చూసుకుంటూ ఆ బాధను దిగమింగుతున్నారు. కానీ ఆ దేవుడు ఆ ఆనందాన్ని ఎక్కువ రోజులు మిగల్చలేదు. అమ్మమ్మ దగ్గరే ఉంటున్న చిన్న కుమారుడు ప్రవీణ్(22) తోటి స్నేహితులతో కలిసి శబరిమాల అయ్యప్ప స్వామి దర్శనానికి వెళ్ళాడు. తిరిగి వస్తున్న క్రమంలో తమిళనాడు పుదుక్కోట్టై వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఆ తల్లిదండ్రుల రోదనలు అందరిని కంటతడి పెట్టిస్తున్నాయి. ఉన్న ఇద్దరు కుమారులు రోడ్డు ప్రమాదంలోనే చనిపోవడం వారితో వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులను ఒక్కసారిగా తీవ్ర విషాదంలోకి నెట్టంది. ఈ ప్రమాదంతో కుటుంబ పెద్దను కోల్పోయిన వారు కొందరు అయితే మరికొంత మందికి పుత్ర శోకాన్ని మిగిల్చింది. ఇటీవలే వివాహం అయిన ఖాజీపేటకు చెందిన జెర్రి మహేశ్ భార్య అనుషా రోదనలు అందరిని కంటతడి పెట్టిస్తున్నాయి.

చివరి చూపుకోసం ఎదురుచూపులు

ఈ ప్రమాదంలో మృతిచెందిన 11 మంది కుటుంబ సభ్యులు వారి వాళ్ళను చివరి చూపు చూసుకోవడానికి ఆశ్రునయనాలతో ఎదురుచూస్తున్నారు. నర్సాపూర్ మండలంలోని చిన్నచింతకుంట, రెడ్డిపల్లి, ఖాజీపేట్, మంతూర్ గ్రామాల్లో విషాదచాయలు అలుముకున్నాయి. వారి కుటుంబ సభ్యులతో పాటు బంధుమిత్రుల రోదనలతో మారుమ్రోగుతున్నాయి. మృతులతతో పాటు క్షతగాత్రులను తీసుకురవడానికి ఆదివారం బయలుదేరిన అధికారులు, నాయకులు తమిళనాడులోని పుదుకొట్టేంకు చేరుకున్నారు. అక్కడి అధికారులు, వైద్య సిబ్బంది సకాలలో స్పందించి వారికి చికిత్సలు నిర్వహిస్తున్నట్లు వారు క్షతగాత్రుల కుటుంబ సభ్యులకు తెలియచేశారు. అదేవిధంగా మరణించిన వారికి పోస్టుమర్టం నిర్వహించి అప్పగిస్తారని వారి మృతదేహాలు మంగళవారవ వారి వారి గ్రామాలకు చేరుకోనున్నట్లు తెలుస్తుంది.

తెలంగాణకు పాకిన ఆయిల్ మాఫియా!

డి.మురళీధర్ అమర్‌నాథ్ / హైదరాబాద్

- పెట్రోల్, డీజిల్ పెద్ద మొత్తంలో చోరీపై పెట్రోలియం శాఖ నిర్లక్ష్యం
- మేడిపల్లి ఘటన మరువక ముందే కీసర వద్ద ఏకంగా పైపులైన్‌కు కన్నం
- కోటి రూ.ల డీజిల్ చోరీ
- రోబోలు, డ్రోన్లు, జిపిఎస్ వినియోగంపై కేంద్రం అశ్రద్ధ
- భవిష్యత్ ప్రాజెక్టులపై ప్రభావం చూపనున్న నేర కలాపాలు

ఇప్పటి వరకు ముంబాయితో పాటు దేశ వ్యాప్తంగా కొన్ని ప్రాంతాలకు పరిమితమైన ఆయిల్ మాఫియా కార్యకలాపాలు తాజాగా తెలంగాణకు కూడా పాకాయి. విదేశాల నుంచి భారత్‌కు వస్తున్న వేల కోట్ల రూపాయల పెట్రోలియం ఉత్పత్తుల్లో కొంతమేర ఓడరేవుల్లోనే దొంగతనం చేసే మాఫియా నేరగాళ్లు ముంబాయితో పాటు గుజరాత్, ఈశాన్య రాష్ట్రాలు, ఎపిలోని కొన్ని ప్రాంతాలలో బలమైన నెట్ వర్క్ కలిగి వుండి ఇప్పటివరకు దోచుకుంటుండగా వీరి కన్ను ఇప్పుడు తెలంగాణపై పడింది. నిన్న మొన్నటి వరకు రాష్ట్రంలోని ఆయిల్ ట్యాంకర్ల నుంచి పెట్రోల్, డీజిల్‌లను ఎత్తున చోరీ చేసిన ఆయిల్ మాఫియా ముఠా తాజాగా ఏకంగా డీజిల్ సరఫరా అవుతున్న బడా పైప్‌లైన్‌కే కన్నం వేసి కోటి రూపాయలకు పైగా డీజిల్‌ను దోచుకోవడం సంచలనం రేపింది. ఏడాదిక్రితం మేడిపల్లిలో ఆయిల్ మాఫియా చర్యలకు ఓ ట్యాంకర్ పేలిపోయి ఇద్దరు మృత్యువాతపడిన ఘటన మరువకముందే అంతకు మించిన నేరం వెలుగుచూడడం పెట్రోలియంశాఖ నిర్లక్ష్యాన్ని ఎత్తి చూపింది. ఆయిల్ మాఫియా నేరాలను అరికట్టేందుకు రోబోలు, డ్రోన్ల వాడకంతో పాటు జిపిఎస్ వినియోగంపై దృష్టి సారించాలని నిపుణులు సూచిస్తున్నా ఈ విషయంలో కేంద్రం కూడా సరైన నిర్ణయం తీసుకోకపోవడం ఆయిల్ మాఫియాకు కలిసి వస్తుందని చెప్పాలి. తెలంగాణలో ఆయిల్ మాఫియా తాజా నేరకలాపాలు రాష్ట్రంలో భవిష్యత్తులో చేపట్టబోయే పెట్రోలియం ప్రాజెక్టులపై తీవ్రప్రభావం చూపే వీలుందని హెచ్చరిస్తున్నారు.

దేశంలో ముంబాయి అండర్ వరల్డ్ మాఫియా తరువాత అంతటి నెట్ వర్క్ కలిగిన చీకటి వ్యవస్థ ఆయిల్ మాఫియా అని చెప్పాలి. దేశ రవాణా రంగంలో కీలకంగా వున్న పెట్రోలియం శాఖ నిర్లక్ష్యం, పోలీసు విభాగాల కార్యదక్షతలేమి ఆయిల్ మాఫియాకు బాగా కలిసి వస్తోందని చెప్పాలి. దేశంలో వినియోగించే పెట్రోలియం ఉత్పత్తుల్లో 80 శాతం దిగుమతులపైనే ఆధారపడుతుండడం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఆయిల్ మాఫియా రెచ్చిపోయేందుకు ఊతం లభిస్తుందని నిపుణులు అంటున్నారు. పెట్రోలియం ఉత్పత్తుల దిగుమతులు ఓడ రేవుల నుంచే జరుగుతుండడంతో ఆయిల్ మాఫియా తమ కార్యకలాపాలంతా అక్కడే జరుగుతోంది. ఓడ రేవులకు వస్తున్న ట్యాంకర్ల నుంచి డీజిల్, పెట్రోల్‌ను ఆయిల్ మాఫియా అక్కడే చోరీచేస్తూ బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్న వైనం అనేకసార్లు వెలుగు చూసింది. ఈ తరహా కార్యకలాపాలు ముంబాయి, గుజరాత్‌తో పాటు ఎపిలోని వైజాగ్, కాకినాడలో ఎక్కువగా జరుగుతుండడం తెలిసిందే. వీటి నియంత్రణకు కేంద్రం ఇప్పటి వరకు పక్కా ప్రణాళికలు అమలు చేయక పోవడంతో ఆయిల్ మాఫియా చీకటి కలాపాలు ఆగడం లేదు. ఇక దీనికి తోడుగా దేశ వ్యాప్తంగా అనేక చోట్ల ఆయిల్ మాఫియా ట్యాంకర్ల నుంచి సరఫరా అవుతున్న డీజిల్, పెట్రోల్‌ను ఎక్కడికక్కడ చోరీ చేస్తూ అందినంత దోచుకుంటున్న తీరు ప్రభుత్వ వ్యవస్థలను అపహాస్యం చేసేలా వుంది. ఇప్పటి వరకు ఈ తరహా నేరాలు అనేకచోట్ల వెలుగు చూడగా తాజాగా మేడ్చల్ పరిధిలో గల కీసరలో డీజిల్ సరఫరా అవుతున్న బడా పైప్ లైన్‌కు మాఫియా నేరగాళ్లు కన్నం వేసి కోటి రూపాయల డీజిల్‌ను దోచుకుపోయిన తీరు పోలీసులను సైతం షాక్‌కు గురిచేసింది. రాష్ట్ర వ్యాప్తంగా నిత్యం వేలాది లారీలు, ట్యాంకర్లు పెట్రోల్, డీజిల్, గ్యాస్ సిలిండర్లతో ఒకచోటు నుంచి మరో చోటుకు రవాణా అవుతుండడం తెలిసిందే. ఇందులో జంట నగరాలతో పాటు శివారు ప్రాంతాలు తెలంగాణలోని అనేకచోట్ల పట్టణాలు, గ్రామాలకు డీజిల్, పెట్రోల్, గ్యాస్ సిలిండర్ల సరఫరా హైదరాబాద్‌లోని ఘట్ కేసర్, మూసాపేట్, చంగిచెర్ల నుంచే జరుగుతోంది. ఇందులో ఘట్‌కేసర్‌కు ఎపిలోని పలు ప్రాంతాల నుంచి పైపులైన్ల ద్వారా డీజిల్, పెట్రోల్ వస్తుండడం విదితమే. మూసాపేటకు మాత్రం బడా ట్యాంకర్ల ద్వారా వీటిని సరఫరా చేస్తుంటారు. ఇక గ్యాస్ మాత్రం చెంగిచర్ల నుంచి సరఫరా అవుతుంది. ఇక్కడికి ఎపి నుంచి పైపు లైన్ ద్వారా గ్యాస్ సరఫరా అవుతోంది. ఇదే సమయంలో రంగారెడ్డి జిల్లాలోని తిమ్మాపూర్‌తో పాటు రాష్ట్రంలోని మరికొన్ని ప్రాంతాలలో పెట్రోల్, డీజిల్, గ్యాస్ సరఫరా కోసం గోదాములు వున్నాయి. ఇది స్థూలంగా రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్, గ్యాస్ సరఫరాకు సంబంధించిన ఉదంతం. ఇంత వరకు బాగానే వున్నా ఘట్‌కేసర్, మూసాపేట్‌లతో పాటు ఇతర ప్రాంతాల నుంచి మరో చోటుకు రవాణా అవుతున్న డీజిల్, పెట్రోల్, గ్యాస్ సిలిండర్లు నిర్దేశించిన ప్రాంతానికి సవ్యంగా వెళుతున్నాయా? లేదా అనే విషయాన్ని పెట్రోలియం ఉత్పత్తుల విభాగం అధికారులు గమనించడం లేదని గతంలో అనేకసార్లు రుజువయ్యాయి. ఈ క్రమంలోనే పలు ప్రాంతాలలో డీజిల్, పెట్రోల్ ట్యాంకుల నుంచి ఆయిల్ మాఫియా దొంగతనాలకు పాల్పడుతోంది. ఈ విషయాన్ని పెట్రోలియంశాఖ అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం. ఇదే మయంలో పోలీసులు కూడా ఈ విషయపై పెద్దగా దృష్టి సారించక పోవడం విశేషం. ఈ క్రమంలోనే ఆయిల్ మాఫియా రెచ్చిపోతూ యధేచ్ఛగా నేరాలకు బరితెగిస్తోంది. గత ఏడాది జనవరి నెలలో మేడిపల్లిలో 20 వేల లీటర్లతోవున్న ఓ డీజిల్ ట్యాంకర్ నుంచి అక్రమంగా డీజిల్‌ను ప్రమాదకరంగా దొంగిలిస్తున్న సమయంలో మంటలు అంటుకున్నాయి. దీంతో ఆయిల్ మాఫియా నేరగాళ్లు పారిపోయారు. ఇదే సమయంలో మంటలు ఒక్కసారిగా చెలరేగి ట్యాంకర్ పేలిపోయింది. ఈ దుర్ఘటనలో రోడ్డుపై వెళుతున్న కొందరు గాయపడగా, ఇద్దరు మరణించారు. ఈ ఘటన ఆయిల్ మాఫియా అడ్డగోలు వ్యవహారాలను తేటతెల్లం చేసింది. సాధారణంగా పెట్రోల్, డీజిల్‌ను అవుట్‌లేట్ల నుంచి ట్యాంకర్లలో నింపడం కట్టుదిట్టమైన భద్రత మధ్య జరుగుతుంటుంది. ఈ ప్రక్రియలో పాల్గొనే కార్మికులు మంచి నైపుణ్యం కలిగినవారై వుంటారు. ఈ సమయంలో ఏదైనా ప్రమా దం జరిగితే వెంటనే అదుపు చేసేందుకు రసాయన ద్రావకాలను సిద్ధంగా వుంచుతారు. ఇన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నా ఒక్కోసారి ప్రమాదం సంభవిస్తుంటుంది. అయితే ట్యాంకర్ల నుంచి జరిగే డీజిల్, పెట్రోల్ చోరీ సమయంలో ఆయిల్ మాఫియా ఈ జాగ్రత్తలు తీసుకోవడంలేదు. ఏదో మొక్కుబడిగా, హడావిడిగా ట్యాంకర్ల నుంచి తమకు కావాల్సిన డీజిల్, పెట్రోల్‌ను దొంగిలించడం, ఇదే సమయంలో వీలుంటే కల్తీ సరుకుకు నింపడం లేదా అలాగే వదిలి వేయడం జరుగుతుంటుంది. అయితే కొన్నిసార్లు ఈ పద్ధతులు ప్రమాదాలకు దారి తీస్తుంటాయి. మేడిపల్లిలో ఏడాది క్రితం ఆయిల్ మాఫియా తాలుకూ దొంగలు డీజిల్‌ను దొంగిలించే క్రమంలో ప్రమాదం సంభవించింది. ఘట్‌కేసర్ అవుట్‌లేట్ నుంచి బయలుదేరిన ఈ ట్యాంకర్ చంగిచెర్ల వైపు వెళుతున్న సమయంలో ట్యాంకర్ డ్రైవర్‌తో పాటు దొంగలు కలిసి డీజిల్ చోరీకి పాల్పడుతుండగా అనుకోకుండా నిప్పురవ్వ ఎగిసి పడింది. దీంతో ట్యాంకర్‌కు ఒక్కసారిగా నిప ్పంటుకుంది. దీంతో ట్యా ంకర్ డ్రైవర్‌తో పాటు ఆయిల్ మాఫియా తాలూకు నేరగాళ్లు ట్యాంకర్‌ను అక్కడే వదిలివేసి పారిపోగా నిమిషాల వ్యవధిలో ట్యాంకర్‌ను మంటలు ఆవహించాయి. ఆ సమయంలో రోడ్డుపైన వున్న వారు, ట్యాంకర్ వద్దకు వెళ్లేందుకు ఉత్సా హం చూపిన వారిపై మండుతున్న డీజిల్ పడడంతో వారంతా గాయపడ్డారు. ఇందులో ఇద్దరు మరణించారు. కాగా ఈ ఘటన జనావాసానికి దూరంగా జరగడంతో పెద్దప్రమాదం తప్పిందని చెప్పాలి. జనావాసం మధ్య ట్యాంకర్ పేలిపోయ వుంటే ప్రాణ నష్టం జరిగి వుండేదని పోలీసులు చెబుతున్నారు. ఈ ఘటన తరువాత కొందరు నేరగాళ్లను పోలీసులు అరెస్టు చేశారు. అయితే ఏ పాపం చేయని ఇద్దరు మృత్యువాత పడడం అందరిని కలచి వేసింది. చేయని పాపానికి మృత్యువాత పడ్డ వీరికి ఇంత వరకు ఎలాంటి సహాయం అందలేదు. ఆయిల్ మాఫియా ఆగడాలు సాధారణంగా ఎపిలోని తీర ప్రాంతాలలోగల పెట్రోలియం నిలువలు వున్న ప్రాంతాలతో పాటు ఉత్తర భారతదేశంలో ఎక్కువగా వుండగా దానికి భిన్నంగా తెలంగాణలో తొలిసారిగా ప్రమాదం జరిగిన తరువాత వెలుగు చూడడం అదే మొదటిసారి.

నిన్న డీజిల్, పెట్రోల్ ట్యాంకర్లకు కన్నాలు వేసి చోరీలు నేడు ఏకంగా పైప్ లైన్‌ల నుంచే చోరీలు

ఇదిలావుండగా నిన్నమొన్నటి వరకు డీజిల్, పెట్రోల్ ట్యాంకర్లకు కన్నాలు వేసి ఆయిల్ దొంగతనం చేసే నేరగాళ్లు నేడు మరింత బరి తెగించి ఏకంగా డీజిల్ సరఫరా కోసం వున్న బడా పైప్ లైన్‌కే కన్నం వేసి అక్కడే చోరీలకు పాల్పడే స్థాయికి ఎదిగారంటే వారంత తెలివిమీరారో ఊహించుకోవచ్చు. నగర శివార్లలోని ఘట్‌కేసర్ నుంచి చర్లపల్లి వరకు పెట్రోలియం శాఖ 17 కిలోమీటర్ల దూరం వరకు ఏర్పాటు చేసిన పైపు లైన్‌కు ముంబాయి మాఫియా నేరగాళ్లు కన్నం వేసిన తీరు పోలీసులను సైతం ఆశ్చర్యానికి గురిచేసింది. నాలుగు నెలలుగా ఆయిల్ మాఫియా నేరగాళ్లు డీజిల్ పైప్ లైన్ నుంచి పెద్ద ఎత్తున డీజిల్‌ను చోరీ చేస్తూ దానిని బ్లాక్ మార్కెట్‌లో అమ్ముతున్నా పెట్రోలియం శాఖ కనిపెట్టక పోవడం పెద్ద నిర్లక్ష్యంగా చెప్పాలి. సాధారణంగా డీజిల్, పెట్రోల్ సరఫరాకు సంబంధించి ఎక్కడైనా పైపు లైన్‌లు వుంటే ఆయా మార్గంలో గస్తీ వుంటుంది.

ఎవరెన్ని కుయుక్తులు పన్నినా మళ్లీ టిడిపి ప్రభుత్వమే

నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశంలో మంత్రి పరిటాల సునీత



ఎన్‌టిఆర్, పరిటాల రవి చిత్రాలకు పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మంత్రి పరిటాల సునీత, పరిటాల శ్రీరాం తదితరులు

రాప్తాడు, జనవరి 18 ప్రభాతవార్త : టీడీపీని ఓడించాలని ఎవరెన్ని కుయు క్తులు పన్నినా ఏపీలో రెండోసారి టీడీపీ ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని, రాష్ట్రాన్ని ఇబ్బందులు పెట్టేందుకే ప్రధాని మోడీ, కోడికత్తి పార్టీ జగన్, టీఆర్ఎస్ ఏకమవుతున్నాయని, అయినా వారంతా చిటికెన వేలితో సమానమని, చంద్రబాబును ఎవరూ ఏమీ చేయలేరని రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి పరిటాల సునీత పేర్కొన్నారు. అనంతపురం జిల్లా రాప్తాడు నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో శుక్రవారం ఎన్‌టీఆర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఎన్‌టీఆర్, పరిటాల రవి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మెగా రక్తదానశిబిరంలో మంత్రి సునీత రక్తదానం చేశారు. తర్వాత సమీక్షా సమావేశంలో మాట్లాడారు. ఎన్‌టీఆర్ స్ఫూర్తితో చంద్రబాబు రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నారన్నారు. కుప్పం తర్వాత రాప్తాడు నియోజక వర్గం అన్ని విధాలా ముందంజలో ఉందన్నారు. ఎన్‌టీఆర తర్వాత పరిటాల రవి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు. పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందజేశామన్నారు. జిల్లాలో పీఏబీఆర్ ద్వారా 42 చెరువులకు సాగునీరు, హంద్రీనీవా కాలువ ద్వారా జిల్లాలోని అన్ని చెరువులకు నీరు, పీఏబీఆర్ ప్రాజెక్టు నిర్మాణాకి రూ.803 కోట్లు కేటాయించారని త్వరలోనే నీటితో నింపి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తామన్నారు. రాష్ట్రానికి హోదా కావాలని ఎంపీలంతా పార్లమెంటులో పోరాడుతుంటే వైఎస్సార్‌సీపీ ఎంపీలతో రాజీనామా చేయించి హోదాను తుంగలో తొక్కి వారిని తన వెంట తిప్పుకున్నాడని ఆరోపించారు. టీడీపీ ఎంపీలు పోరాడుతుంటే ఓర్వలేక విమర్శిస్తున్నారని ధ్వజమెత్తారు. అసెంబ్లీకి రాకుండా వేతనాలు తీసుకోవడం ఎంతవరకు సబబో వారికే ఎరుకన్నారు. కియా లాంటి ఎన్నో పరిశ్రమలను తీసుకొచ్చి జిల్లాలో నిరుద్యోగాన్ని రూపుమాపుతామన్నారు. మళ్లీ చంద్రబాబు సీఎం అయితేనే పోలవరం, అమరావతితో పాటు ప్రాజెక్టులన్నీ పూర్తవుతాయని, చిన్నారుల భవిష్యత్తు బంగారు మయమవుతుందన్నారు. అలాగే కొత్తగా పార్టీలోకి వచ్చిన వారిని సీనియర్ నాయకులు సమన్వయం చేసుకుంటూ గ్రామ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలన్నారు. ప్రతిపక్ష నేతలు చేస్తున్న అసత్య ఆరోపణలను తిప్పికొట్టాలన్నారు. ఆర్థిక ఇబ్బందు లున్నా జన్మభూమి ముగింపురోజుపెన్షన్లు రెట్టింపుచేస్తూ సీఎం సాహసోపేత నిర్ణయం తీసుకున్నారన్నారు. జగన్ చుట్టూ ఉన్న ప్రతిఒక్క రూ టీడీపీ ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలు తీసుకున్న వాళ్లేనన్నారు.

కేంద్రం నుండి రు.1,692 కోట్లు విడుదల

- కొత్తగా దంత వైద్య సేవలు, గాస్ట్రో ఎంట్రాలజీ సేవలు
- గర్భిణులకు మాతృసమ్మాన్ డ్రెస్సులు
- రాష్ట్ర వైద్యఆరోగ్య శాఖ

విజయవాడ, జనవరి 18, ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖకు కేంద్రం రు.1692 కోట్లు విడుదల చేసింది. ఇందులో అనేక కొత్త వైద్య సేవలున్నాయని వైద్య ఆరోగ్య ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పూనం మాలకొండయ్య తెలిపారు. కొత్తగా రాష్ట్రంలో 148 ఆసుపత్రుల్లో దంతవైద్య సేవలు అందుబాటులోకి తెస్తున్నామన్నారు. ఇందుకోసం కేంద్రం రు.12.5 కోట్లు ఇచ్చిందన్నారు. దంతాలు తొలగించడం, రూట్‌కెనాల్, క్యాపింగ్ కూడా ఇకనుండి ప్రభుతా వ్యసుపత్రుల్లో అందుబాటులోకి వస్తాయన్నారు. అన్ని జిల్లా ఆస్పత్రుల్లో గాస్ట్రో ఎంటరాలజీ యూనిట్లు నెలకొల్పుతున్నామని, ఇందుకోసం కేంద్రం నుండి రు.13 కోట్లు తీసుకొచ్చామన్నారు. రాష్ట్రంలో ఆహారపు అలవాట్ల కారణంగా అల్సర్వ్యాధి అధికంగా వస్తోందని కాబట్టి ఈ వ్యాధికి ఇకపై ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా వైద్య సేవలందించాలనే లక్ష్యంతో కేం ద్రం నుండి నిధులు తీసుకొచ్చామన్నారు. వినికిడి లోపంతో బాధపడుతున్న వారికి ఉచితంగా మెషిన్లు అందించనున్నామని, ఇందు కోసం కేంద్రం నుండి రు.15 కోట్లు తీసుకొచ్చామన్నారు. ఈ వినికిడి మిషన్లు 28 ఏరియా ఆస్పత్రుల్లోనూ 13 జిల్లా ఆస్పత్రుల్లోనూ పంపిణీ చేస్తామన్నారు. రాష్ట్రంలోని 21 ఏరియా ఆస్పత్రుల్లో 13 జిల్లా ఆస్పత్రుల్లో కంటికి సంబంధించిన చికిత్సలు చేయడం, నేత్రాలు భద్రపరచడం కోసం కొత్త పరికరాలతో కొత్త యూనిట్లు ప్రారంభిస్తున్నామన్నారు. రాష్ట్రంలో కొత్తగా ప్రారంభించిన అంబులెన్సుల లిబరైజేషన్ కార్యక్రమం కోసం కేంద్రం రు.27 కోట్లు ఇచ్చిందని పూనం మాలకొండయ్య తెలిపారు. రాష్ట్రానికి కొత్తగా 122 టెలీ ఆప్తమాలజీ సెంటర్లను కేంద్రం మంజూరు చేసిందనా న్నరు. ఇంతకు ముందు రాష్ట్రంలో వున్న 115 సెంటర్లకు ఇవి అదనమన్నారు. ఏఎన్ఎంలకు ట్యాబ్‌లు కొనిచ్చేందుకు కేంద్రం రు.14 కోట్లు ఇచ్చిందన్నారు. 13 పిహెచ్‌సిలు, 60 సిహెచ్‌సీల్లో జాతీయస్థాయి ప్రమాణాలతో లేబర్‌రూంలను అప్‌గ్రేడ్ చేస్తున్నట్లు చెప్పారు. ప్రసవ సమయంలో గర్భిణీలు చీరల్లో వుండడం వల్ల వారికి అసౌకర్యంగా వుంటుందని, ఆ అసౌకర్యాన్ని పోగొట్టి మాతృసమ్మాన్ డ్రెస్సులు అందజేస్తామని, దీంతో ఆ సమయంలో వారికి గౌరవప్రదంగా, సౌకర్యంగా వుంటుందన్నారు. ఈ ప్రతిపాదనకు కేంద్రం అంగీకరించి నిధులు ఇచ్చిందన్నారు.

ముందస్తు పదవీ విరమణకు ప్రభుత్వం నో?

- కక్షపూరితంగా వ్యవహరిస్తున్నదంటూ సిఐ ఆవేదన
- రాజీనామాకు సిద్ధమవుతున్న సిఐ గోరంట్ల మాధవ్

అనంతపురం, ప్రభాతవార్త : సిఐ గోరంట్ల మాధవ్ ఇటీవల చేసిన ముందస్తు పదవీ విరమణ దరఖాస్తును పెండింగ్‌లో పెట్టాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు విశ్వసనీయ సమాచారం. ముందస్తు పదవీ విరమణకు సిఐ గోరంట్ల మాధవ్ చేసుకొన్న దరఖాస్తును ఎటువంటి పరిస్థితుల్లో అమోదించకూడదని ప్రభుత్వం భావిస్తోంది. పలుసార్లు ఉన్నతాధికారులను కలసిన మాధవ్‌కు ఈ విషయంలో చుక్కెదురైంది. పదవీ విరమణ తరువాత సిఐ మాధవ్ రాజకీయాల్లోకి రావాలని నిర్ణయించుకొన్నారు. ఇందుకు అనుగుణంగా హిందూపురం పార్లమెం ట్‌కు వైకాపా తరుపున పోటీ చేయాలని అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నారు. ఇటీవల జరిగిన కురుబ గర్జనలో పాల్గొన గోరంట్ల మాధవ్‌కు యువత పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికింది. కురుబలతో పాటు బిసి సామాజిక వర్గంలో మాధవ్‌కు గట్టి మద్దతు లభిస్తుం డడంతో ప్రభుత్వం ఎటువంటి పరిస్థితుల్లో దరఖాస్తుకు అమోదం తెలుపకూడదని నిర్ణయించుకొన్నట్లు సిఐ మాధవ్ వర్గీయులు వాపోతున్నారు. ముందస్తు పదవీ విరమణ చేస్తే, పెన్షన్, ఇతర ప్రభుత్వ ప్రయోజనాలు లభిస్తాయి. ఈ కారణంగానే దీనికి దరఖాస్తు చేసుకొన్నట్లు ఆయన సన్నిహితులు తెలిపారు. ఈ దరఖాస్తును అమోదించకపోతే రాజీనామా చేయడానికి సిఐ మాధవ్ సిద్ధంగా ఉన్నారని తెలిసింది. రెండు రోజుల్లో ఒక నిర్ణయం తీసుకొనే వీలుంది. రాజీనామా చేస్తే ప్రభుత్వం నుండి ఎటువంటి ప్రయోజనాలు కలుగవు. కాగా రాజీనామా చేస్తే వారం రోజుల్లో ప్రభుత్వం తప్పనిసరిగా ఆమోదించాల్సి వుంటుంది. ఇది ఇలా ఉండగా తెలుగుదేశం కార్పొరేటర్ శివబాల అస్వస్థతకు గురికావడంతో శుక్రవారం నగరంలోని సవేరా ఆసుపత్రికి మాధవ్ వెళ్లి అమెన పరామర్శించారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని ఆమెను కోరారు.

కన్యాకుమారిలో 27న శ్రీవారి విగ్రహ ప్రతిష్ట

- 22న అంకురార్పణ

తిరుమల, జనవరి 18 ప్రభాతవార్త ప్రతినిధి: తమిళనాడులోని కన్యాకుమారిలో భక్తులకు ఇక టిటిడి శ్రీవారి ఆలయంసేవలు అందనున్నాయి. ఈనెల 27వతేదీ ఆదివారం నుంచి కన్యాకుమారి పరిసరాల ప్రాంతాల్లోని భక్తులకు టిటిడి శ్రీవారి ఆలయంలో అన్నిసేవలు అందుబాటులోకి రానున్నాయి. ఈనెల 27వతేదీ కన్యాకుమారి లోని టిటిడి శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో విగ్రహప్రతిష్ట, మహాసంప్రోక్షణ వైదిక కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం భక్తులను స్వామివారి దర్శనానికి అనుమతినిస్తారు.

తిరుమలలో భక్తులరద్దీ

- సర్వదర్శనానికి 24 గంటలు

తిరుమల, జనవరి 18 ప్రభాతవార్త ప్రతినిధి: కలియుగ వైకుంఠం తిరుమల రెండురోజులుగా భక్తులతో కిటకిటలాడుతోంది. శుక్రవారం కూడా తిరుమలలో భక్తులరద్దీ కొనసాగుతోంది. జనవరి వరుస పండుగసెలవులు రావడంతో శ్రీవారి దర్శనానికి భక్తులు భారీగా వస్తున్నారు. శుక్రవారం ఉదయం నుంచే సర్వదర్శనం కోసం భక్తులు నారాయణగిరి ఉద్యానవనాలు దాటి రోడ్డుపైకిబారులుతీరారు. సాయంత్రానికి వైకుంఠం-2లో 35 కంపార్టుమెంట్లలో నిండిపోయి సర్వదర్శనానికి భక్తులు ఎంబిసివరకు రోడ్డుపైకి చేరడంతో 24 గంటలు దర్శన సమయం పడుతోంది.

ఫిబ్రవరి 6 నుంచి దేవునిగడప శ్రీలక్ష్మీ వేంకటేశ్వరుని బ్రహ్మోత్సవాలు

తిరుమల, జనవరి 18 ప్రభాతవార్త ప్రతినిధి: తిరు మల తిరుపతిదేవస్థానంకు అనుబంధంగా వున్న కడప నగరంలోని దేవునిగడపలో వెలసిన శ్రీలక్ష్మీవేంకటేశ్వరస్వామివారి ఆలయంలో ఫిబ్రవరిలో వార్షిక బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఫిబ్రవరి 6వతేదీ నుంచి 14వ తేదీ వరకు జరిగే వార్షిక బ్రహ్మోత్సవాలకు 5వతేదీ అంకురార్పణ నిర్వహిస్తారు. బ్రహ్మో త్సవాలు జరిగే సందర్భంగా టిటిడి హిందూ ధర్మ ప్రచారపరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో భజనలు, హరికథ, సంగీత కార్యక్రమాలు నిర్వహస్తారు. బ్రహ్మోత్సవాల అనంతరం ఫిబ్రవరి 15వ తేదీ పుష్ప యాగం జరగనుంది. బ్రహోత్సవాలు జరిగే రోజుల్లో వాహనసేవల వివరాలను టిటిడి వెల్లడించింది.

గవర్నర్‌ను కలిసిన స్పీకర్ పోచారం

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి: హైదరాబాద్, జనవరి18: తెలంగాణ రాష్ట్ర గవర్నర్ నరసింహన్‌ను అసెంబ్లీ నూతన స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. శుక్రవారం సాయంత్రం రాజ్‌భవన్‌కు వెళ్లిన ఆయన శనివారం నాడు ఉదయం అసెంబ్లీలో ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగం చేయాల్సిందిగా ఆహ్వానించారు. ఆయన తన కుటుంబ సభ్యులతో కలిసి రాజ్‌భవన్‌కు వెళ్లారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులనందరినీ గవర్నర్ దంపతులకు పరిచయం చేశారు.

25 నుంచి హైదరాబాద్ లిటరసీ ఫెస్టివల్

రాష్ట్ర టూరిజం, సాంస్కృతిక శాఖ కార్యదర్శి బుర్రా

హైదరాబాద్, జనవరి 18, ప్రభాతవార్త : ప్రతి ఏటా ప్రతిష్టాత్మకంగా నిర్వహించే హైదరాబాద్ లిటరసీ ఫెస్టివల్ (హెచ్‌ఎల్‌ఎఫ్)ను ఈనెల 25 నుంచి 27 వరకు నిర్వహించనున్నట్లు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ కార్యదర్శి బుర్రా వెంకటేశం తెలిపారు. ఈ ఫెస్టివల్‌ను బేగంపేటలోని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో నిర్వహిస్తున్నట్లు శుక్రవారం సచివాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు.

టిటిడి ఉద్యోగులకు బ్రహ్మోత్సవ బహుమానం విడుదల

- జీవో జారీ చేసిన ప్రభుత్వం
- "వార్త"కు స్పందన

తిరుమల, జనవరి 18 ప్రభాతవార్త ప్రతినిధి: ఎట్టకేలకు తిరుమల తిరుపతి దేవస్థానం ఉద్యోగులకు బ్రహ్మోత్సవ బహుమానం విడుదలకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఈ ఉత్తర్వులు రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రభుత్వ కార్యదర్శి మన్మోహన్‌సింగ్ నుంచి శుక్రవారం జారీ అయ్యాయి. బ్రహ్మోత్సవ బహుమానం జీవో కాఫీ సాయంత్రం టిటిడి ఉన్నతాధికారులకు అందడంతో ఫిబ్రవరి నెలవేతనంతో బాటు టిటిడిలో శాశ్వత ఉద్యోగులు, కాంట్రాక్టు ఉద్యోగులు బ్రహ్మోత్సవ బహుమానంను అదనంగా అందుకునే అవకాశం కలిగింది. కలియుగ వైకుంఠం తిరుమలలో దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామివారికి గత ఏడాది అధికమాసం రావడంతో సెప్టెంబర్, అక్టోబర్ నెలలో రెండుసార్లు బ్రహ్మోత్సవాలను తొమ్మిది రోజుల పాటు అంగరంగ వైభవంగా నిర్వహించిన విషయం విదితమే. ఈ బ్రహ్మోత్సవాలు ముగిసి నాలుగునెలలు కావస్తున్నా టిటిడి ఉద్యోగులకు ఆనవాయితీ ప్రకారం అందాల్సిన బ్రహ్మోత్సవ బహుమానం 2019 జనవరి నెలలో కూడా వేతనంతోబాటు అందుకోలేదు. దీనిపై ఈనెల 15వ తేదీ "వార్త" దినపత్రిక ప్రధాన ఎడిషన్‌లో బహుమానం అందేదెప్పుడో!?" మూడు నెలలైనా చేతికందని బ్రహ్మోత్సవ కానుక!!" శీర్షికన ప్రత్యేక కథనం ప్రచురితమైంది. దీన్ని పరిశీలించిన రాష్ట్రప్రభుత్వం ఎట్టకేలకు శుక్రవారం టిటిడి ఉద్యోగులకు బ్రహ్మోత్సవ బహుమానం అందించేందుకు అనుమతినిస్తూ ప్రభుత్వ ప్రత్యేకకార్యదర్శి మన్మోహన్‌సింగ్ ఉత్తర్వులు జారీచేశారు. ఇక టిటిడి దీనికి సంబంధించి టిటిడిలో శాశ్వత ఉద్యోగులకు 13,500 రూపాయలు, కాంట్రాక్టు ఉద్యోగులకు 6,600 రూపాయలు చెల్లించేందుకు చర్యలు తీసుకునేందుకు మార్గం సుగమమైంది. ఇలా టిటిడిలో శాశ్వత ఉద్యోగులు దాదాపు ఆరువేల మంది ఉండగా, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ విధానంలో 12 వేల మంది వరకు ఉద్యోగులు, సిబ్బంది తిరుమల, తిరుపతిలో సేవలందిస్తున్నారు. వీరందరికీ ఫిబ్రవరి నెల వేతనంతో ఈ బ్రహ్మోత్సవ బహుమానం అందుకోనున్నారు. ఎట్టకేలకు నాలుగు నెలల తరువాత బ్రహ్మోత్సవ బహుమానం అందుకోనున్న ఉద్యోగులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. తిరుమలలో రెండు బ్రహ్మోత్సవాలు ముగిసిన వెంటనే నవంబర్‌లో టిటిడి ధర్మకర్తల మండలి సమావేశమై ఈ బ్రహ్మోత్సవ బహుమానం విడుదలకు సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధంచేసి రాష్ట్ర ప్రభుత్వ అనుమతికి పంపింది. టిటిడి ఇవో అనిల్‌కుమార్ సింఘాల్ ఇందుకు సంబంధించి అప్పట్లోనే అన్ని చర్యలు తీసుకున్నారు. అయితే ప్రభుత్వం ఈ ఫైలును రా ష్ట్ర దేవాదాయశాఖ, ఆర్థికశాఖలు మూడు నెలల నుంచి అలాగే ఫెండింగ్‌లో పెట్టడంతో ఇంత జాప్యమైనట్లు తెలుస్తోంది. ప్రభుత్వం వెనువెంటనే ఈ ప్రతిపాదనలకు అనుమతి నిచ్చివుంటే ఉద్యోగులకు నూతన సంవత్సర కానుకగా అయినా జనవరి నెల వేతనంతో బహుమానం అందుకునే వీలు కలిగివుండేది.

కొనసాగుతున్న తడ జాలర్ల ఆందోళనలు

- ఫ్లెమింగో ఏర్పాట్లను అడ్డుకున్న బివిపాళెం గ్రామస్థులు
- వెనక్కి మళ్లిన షామియానాల వాహనం

తడ, (నెల్లూరు), జనవరి 18 ప్రభాతవార్త : ఫ్లెమింగో ఫెస్టివల్ 2019కి జాలర్ల ఆందోళన కొనసాగుతోంది. శుక్రవారం తడ మండలం భీములవారిపాళెం వద్ద ఫ్లెమింగో ఏర్పాట్లను జాలర్లు అడ్డుకున్నారు. గత ఏడాది ఫ్లెమింగో ఉత్సవాల సందర్భంగా బోటు షికారు కోసం పడవల కిరాయి చెల్లించలేదని జాలర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రూ. 6.38 లక్షలు ప్రభుత్వం తమకు బకాయిఉందని జాలర్లు అంటున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం భీములవారిపాళెం పడవల రేవు వద్ద షామియానాలు, కుర్చీలు దించేందుకు వచ్చిన వాహనాన్ని మధ్యలోనే అడ్డుకుని వెనక్కు మళ్లించడం విశేషం. తమిళనాడులోని ఆరంబాకం సమీపంలో బివిపాళెం గ్రామస్థులు ఈ వాహనాన్నివెనక్కి మళ్లించడంతో అక్కడి నుంచి నేరుగా నేలపట్టు చేరాల్సి వచ్చింది. అయితే సాయంత్రానికి ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని బివిపాళెం పడవల రేవు వద్ద ఏర్పాట్లు అరకొరగా ప్రారంభించారు. గత ఫ్లెమింగో ఉత్సవాల సందర్భంగా పర్యాటకుల కోసం పడవలు నడిపిన ఇరకందీవిలోని తిరువెంకటనగర్‌కుప్పం, భీములవారిపాళెం పాతకుప్పం, కొత్తకుప్పం జాలర్ల పడవలకు కిరాయి చెల్లించాల్సి ఉంది. అయితే గత ఏడాది ఈ ఏర్పాట్లను ఒక ప్రైవేటు మల్టీ కంపెనీకి అప్పగించడంతో వారు ఆఖరు క్షణంలో చేతులెత్తేసినట్లు తెలిసింది. అయితే ప్రస్తుతం నాయుడుపేట ఆర్డీఓ శ్రీదేవి, జిల్లా జాయింట్ కలెక్టర్-2 కమలకుమారి తదితర అధికారులు జాలర్లతో సుహృద్భావంగా మాట్లాడి సమస్యకు తెరదించే ప్రయత్నం చేస్తున్నారు. తడ తహాశీల్దార్ ఏడుకొండలు తన కార్యాలయ సిబ్బందితో సంఘటన స్థలానికివెళ్లి రెండురోజులుగా జాలర్లతో మాట్లాడుతున్నారు. ఇదిలావుంటే నాయుడుపేట మున్సిపాలిటీకి చెందిన సిబ్బంది శుక్రవారం తడ మండలం భీములవారిపాళెం వద్ద రోడ్లను శుభ్రం చేస్తున్నారు. అక్కడ జంగిల్ క్లియరెన్స్ వంటి పనులు శుక్రవారం మొదలుపెట్టారు. ఆదివారం నుంచి ఫ్లెమింగో ఫెస్టివల్ ప్రారంభించాల్సి ఉండగా ఇప్పటికీ తమతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయలేదని పులికాట్ జాలర్లు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం రాత్రి భీములవారిపాళెం వద్ద జెసి-2 కమలకుమారి తదితరులతో జాలర్లువాదనకు దిగడంవలన పొద్దుపోయే దాకా అక్కడే అధికారులు ఉండిపోయారు. అనంతరం శుక్రవారం సాయంత్రానికి కూడా ఈచర్చలు కొనసాగించారు.



భీములవారిపాళెం వద్ద రోడ్డును శుభ్రం చేస్తున్న దృశ్యం

ఫ్రెడరల్ ఫ్రంట్‌తో సిఎం చంద్రబాబు ఆటకు అడ్డుకట్ట

- వైఎస్సార్సీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూమన్ కరుణాకర్‌రెడ్డి

తిరుపతి (ఎస్వీవర్శిటీ), ప్రభాతవార్త : భారతదేశంలో ఫ్రెడరల్ ఫ్రంట్ ఏర్పాటుతో సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆటలు కట్ అవుతాయని వైఎస్‌ఆర్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూమన కరుణాకర్‌రెడ్డి నారా చంద్రబాబు నాయుడుపై ధ్వజమెత్తారు. తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకే మంత్రి కేటీఆర్ వైఎస్ జగన్‌ను ఆహ్వానించడం జరిగిందనీ,ప్రస్తుతం ఫ్రెడరల్ ఫ్రంట్ ప్రాథమిక చర్చలు మొదలైయ్యాయని, దీనిపై సీఎం నారా చంద్రబాబు నాయుడు వైఎస్ జగన్‌పై లేనిపోని ఆరోపణలు చేయడం దారుణమన్నారు. నారా చంద్రబాబు మాట్లాడిన వ్యాఖ్యలపై భూమన కరుణాకర్‌రెడ్డి స్పందించారు. దేశంలో నరేంద్రమోదీ, సోనియా పాలనలకు చరమగీతం పాడడంలో భాగంగా ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వడానికి ముందుకు వస్తున్న ఫ్రెడరల్ ఫ్రంట్‌కు కేటీఆర్ జగన్‌తో ప్రాథమిక చర్చలు జరిపేందుకు ఆహ్వానించడం జరిగిందన్నారు. అంతేకానీ కేసీఆర్‌తో పొత్తు పెట్టుకోవాల్సిన అవసరం లేదన్నారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు అవకాశ వాది అని బీజేపీ, జనసేన, కమ్యూనిస్టు, చివరికి భద్ద శత్రువు పార్టీ అయిన కాంగ్రెస్‌తో జతకట్టడం జరిగిందన్నారు. ఆ నాడు సోనియాగాంధీతో కలిసి జగన్‌ను జైలుకు పంపడం జరిగిందని తెలిపారు. జగన్ కేటీఆర్‌తో కలిస్తే ఏంజరిగిందనీ, పొత్తు అంటే ఇరు పార్టీలు కలిసి ఎన్నికల్లో పోటీచేసే విషయాన్ని నారా చంద్రబాబు నాయుడు గుర్తు చేసుకోవాలని ధ్వజమెత్తారు. జగన్‌ను చూస్తే సీఎం నారా చంద్రబాబు నాయుడుకు భయం..వణుకు రావడం వెనుక జగన్‌కు వస్తున్న ప్రజాధరణ అన్నారు. అంతే కాకుండా తెలంగాణాలో ఓటుకు నోటు కేసులో పట్టుబడి హైదరాబాద్‌ను నుంచి రాత్రిరాత్రే పరుగులు తీస్తూ అమరావతి వచ్చిన విషయాన్ని చంద్రబాబు నాయుడు గుర్తు చేసుకోవాలన్నారు. జగన్ ఎవరికీ భయపడడని, జగన్‌ను చూస్తే చంద్రబాబుకు,టీడీపీ శ్రేణులకు ఎందుకు భయంపట్టుకుంటుందో అర్థం కావడం లేదన్నారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రాభివృద్ధికి ఒక అడుగు కూడా వేయలేదని, 90 శాతం రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసినట్లు చెప్పుకోవడా హాస్యాస్పదంగా ఉందన్నారు. దేశంలో అవినీతి చక్రవర్తుల్లో సీఎం నారా చంద్రబాబు నాయుడు ఒకరన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్‌ఆర్‌సీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మోడీ, కెసిఆర్‌లతో జగన్ కుమ్మక్కు

- ఎపిలో తిరిగి సీఎం చంద్రబాబే
- ఎపి ఎస్సీ, ఎస్టీ కమిషనర్ ఛైర్మన్ కారెం శివాజీ

తిరుపతి (ఎస్వీవర్శిటీ), ప్రభాతవార్త : ప్రధాని నరేంద్ర మోదీ, తెలంగాణ సీఎం కేసీఆర్‌లతో ఏపీ ప్రతిపక్ష నేత, వైఎస్‌ఆర్‌సీపీ వ్యవస్థాపక అధ్యక్షులు వైఎస్ జగన్ కుమ్మక్కు అయ్యారని ఏపీ ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ కారెం శివాజీ తెలిపారు. ఏపీ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు 23వ వర్ధంతి సందర్భాన్ని పురస్కరించుకుని తిరుపతి టౌన్‌క్లబ్ సర్కిల్‌లోని ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం అనంతరం ఎన్టీఆర్‌కు పూల మాలలతో ఘన నివాళులర్పించారు. అటు పిమ్మట ఆయన విలేకరులతో మాట్లాడారు. మోదీ, కేసీఆర్‌లతో వైఎస్ జగన్ కుమ్మకైయ్యారన్నారు. ఏపీ పోలీసులను జగన్ నమ్మే పరిస్థితిలో లేనప్పుడు ఏపీ ప్రజలు జగన్‌ను ఏవిధంగా నమ్మాలో తెలియరావడం లేదన్నారు. మోదీ, కేసీఆర్‌ల డైరెక్షన్‌లో జగన్ నడుస్తున్నారని విమర్శించారు. కేసీఆర్ వలనే ఆంధ్రప్రదేశ్ రెండుగా విడిపోయిందని, అలాంటి వ్యక్తితో జగన్ జతకట్టడం దారుణమన్నారు. రాష్ట్ర విభజన అనంతరం రాష్ట్రాభివృద్ధికి సీఎం నారా చంద్రబాబు నాయుడు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. 2019 ఎన్నికల్లో తిరిగి నారా చంద్రబాబు నాయుడే సీఎం అవుతారని జోస్యం చెప్పారు. ఆయనతో పాటు మాల మహానాడు రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బాలచెన్నయ్య, జిల్లా మహిళా నేత కుసుమకుమారి, కల్యాణ్, టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సిబిఐ విచారణ వేగవంతం

పలు అంశాలు వెల్లడించిన సత్యంబాబు

విజయవాడ, జనవరి 18, ప్రభాతవార్త ప్రతినిధి: సంచలనం సృష్టించిన ఆయేషా మీరా హత్యకేసులో సిబిఐ విచారణను వేగవంతం చేసింది. శుక్రవారం కృష్ణాజిల్లా నందిగామ మండలం అనాసాగరం గ్రామానికిచేరుకున్న సిబిఐ బృందం సత్యబాబును విచారించింది. కాగా గతంలో సంచలనం సృష్టించిన ఆయేషా మీరా హత్యకేసులో సత్యంబాబును పోలీసులు అరెస్టుచేసి కోర్టుకు తరలించారు. ఎనిమిదేళ్ళకు పైగా సత్యంబాబు జైలుశిక్ష అనుభవించాడు. 2017లో విడుదలయ్యాడు. హైకోర్టు ఆయనను నిర్దోషిగా తేల్చడంతో జైలునుండి విడుదలయ్యాడు. తాజాగా సిబిఐ ఆయనను విచారిస్తున్నందున సత్యంబాబు పలు ఆసక్తికర వివరాలు వారికి తెలిపాడు. ఈ సందర్భంగా సత్యంబాబు బ్యాంక్ అక్కౌంట్లో వున్న డబ్బు ఎక్కడిదని సిబిఐ అధికారులు ప్రశ్నించారు. జైల్లో వున్నప్పుడు తాను చేసిన పనికి రు.30వేలు వచ్చాయి. అప్పులు చెల్లించానని అధికారులడిగిన ప్రశ్నలకు సత్యబాబు బదులిచ్చాడు. ఆయేషా హత్య జరిగిన హాస్టల్ ఎక్కడుందో తెలియదని సత్యంబాబుచెప్పాడు. హత్యజరగక ముందు 15రోజులు పెయింటింగ్ పనికి వెళ్ళానని సిబిఐ అధికారుల విచారణలో సత్యంబాబువెల్లడించాడు.

విచారణపేరిట టార్చర్‌పెట్టారు:

ఈ సందర్భంగా సత్యంబాబు తనను పోలీసులు టార్చర్‌పెట్టారని వెల్లడించాడు. విచారణ పేరిట తనను చిత్రహింసలకు గురిచేశారన్నారు. ఆయేషామీరా హత్యకేసుకు సంబంధించి పలు వివరాలను సత్యంబాబు సిబిఐ అధికారులకు వెల్లడించాడు. రెండు గంటలకు పైగా సత్యంబాబును సిబిఐ చేసిన విచారణలో ప్రస్తుతం తనకు బతకడానికి కనీసం ఉపాధి కూడా లేదని తెలిపాడు.

ఆయేషా మీరా కేసులు కొత్త ట్విస్ట్ - కోనేరు సతీష్‌ను విచారించిన సిబిఐ:

కాగా సిబిఐ ఈ కేసులో కోనేరు రంగారావు మనుమడు కోనేరు సతీష్‌ను విచారించింది. సిబిఐ అధికారులు సతీష్‌తోపాటు అతని స్నేహితులను కూడా విచారిస్తున్నారు. గతంలో సిఐడి సతీష్‌కు క్లీన్‌చిట్ ఇచ్చింది. కాగా మృతురాలిబంధువులు సతీష్‌ను అనుమానిస్తున్నారు. ఇప్పుడు కోనేరు సతీష్‌ను సిబిఐ అధికారులు విచారించడంతో కీలక పరిణామంగా మారింది. కోనేరు సతీష్‌ను సిబిఐ అధికారులు అతని ఇంటివద్దే విచారిస్తున్నారు. ఆయేషా కేసులో తొలిగా ఆరోపణలు ఎదుర్కొన్నది సతీష్ కాగా, ఆయేషా మీరా చనిపోయిన హాస్టల్ వార్డెన్‌కు, కోనేరు సతీష్‌కు మధ్య మంచి సంబంధాలున్నాయని, తరచూ అతను హాస్టల్ వద్దకొచ్చేవాడని, తన స్నేహితులతో కలిసివచ్చి హాస్టల్ కింది గది లో మద్యం తాగి గొడవ చేసేవాడనే ఆరోపణలు కూడా వున్నాయంటున్నారు



టిడిపి జెండాను ఆవిష్కరిస్తున్న చీఫ్ విప్ పల్లె, నాయకులు

టిడిపికి బిసిలు గుండెకాయ

ఎన్టీఆర్ రాకతో రాజకీయ చైతన్యం: ప్రభుత్వ చీఫ్‌విప్ పల్లె రఘునాథరెడ్డి

పుట్టపర్తిటౌన్, జనవరి 18 ప్రభాతవార్త: .తెలుగు దేశం పార్టీకి బడుగు, బలహీన వర్గాలు (బీసీలు) గుండెకాయలాంటివారని ఎన్టీఆర్ రాకతో బీసీలలో రాజకీయ చైతన్యం వచ్చిందని ప్రభుత్వ చీఫ్ విప్ పల్లె రఘునాథరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పట్టపర్తి సమీపంలోని పర్తిసాయి ధర్మశాలలో జరిగిన జయహో బీసీ సదస్సులో చీఫ్‌విప్ మాట్లాడుతూ.. ప్రస్తుతం అందరూ అనుభవిస్తున్న పదవులకి కారణం స్వర్గీయ నందమూరి తారకరామారావు అని తెలుగు దేశం పార్టీకి బీసీలు గుండెకాయ లాంటి వారని, నందమూరి తారక రామారావు రాజకీయాల్లోకి రాక మునుపు, పార్టీ పెట్టకమునుపు అగ్ర కులాలకు మాత్రమే రాజకీయ ప్రవేశం వుండేదని ఎన్టీఆర్ తెలుగు దేశం పార్టీని స్థాపించడంతో కులాలకు అతీతంగా అందరికీ రాజకీయ పదవులు దక్కాయన్నారు. స్థానిక సంస్థల్లో 33 శాతం రిజర్వేషన్ తెచ్చిన ఘనత ఎన్టీఆర్, చంద్రబాబు నాయుడులదే అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం రూ.10వేల కోట్లతో బిసి సబ్‌ప్లాన్ ఏర్పాటు చేసిందన్నారు. వైఎస్ పాలనలోని పది సంవత్సరాలలో 3వేల కోట్లు ఖర్చు చేస్తే గడిచిన నాలుగున్నరేళ్లలో తెలుగు దేశం ప్రభుత్వం 41వేల కోట్లు ఖర్చు చేసిందన్నారు. బీసీ కార్పొరేషన్‌కు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 39కోట్లు ఖర్చు చేయగా తాము 1143 కోట్లు వెచ్చించామన్నారు. 750కోట్లతో 4 లక్షల మందికి ఆధరణ పథకం కింద పనిముట్లు అందించడం జరిగిందన్నారు. తెలుగు దేశం ప్రభుత్వం తిరుమలతిరుపతి దేవస్థానం చైర్మన్ పదవిని మూడు సార్లు బీసీలకు ఇస్తే నాటి వైఎస్‌ఆర్ ఒక్కసారి కూడా ఇవ్వలేదన్నారు. టీడీపీ ప్రభుత్వం 11 బీసీ ఫెడరేషన్లు ఏర్పాటు చేసిందని, అందులో 113 మందికి బీసీ డైరెక్టర్ పదవులు ఇచ్చిందన్నారు. అనంతపురం జిల్లాలో మంత్రితోపాటు జిల్లా పరిషత్ చైర్మన్ తెలుగు దేశం జిల్లా అధ్యక్ష పదవిని ఆ పార్టీ బీసీలకే ఇచ్చిందన్నారు. రాష్ట్రంలో 9 యూనివర్సిటీలలో 9 మంది బిసిలు వైస్ ఛాన్స్‌లర్లుగా వున్నారన్నారు. తెలుగు దేశం ప్రభుత్వం బీసీల ప్రభుత్వం అని బీసీలను అభివృద్ధి పరిస్తే వైఎస్ జగన్ బీసీలను జైలు పాలు చేశారన్నారు. కడపజిల్లాలో జింకా వెంకటనరసయ్యను చంపి వైఎస్ కుటుంబం ఆ పునాదులపై రాజ్యాధికారం ఆరంభించిందని రాజన్న రాజ్యం అంటే అన్యాయాలు, అక్రమాలు, అరాచకాలా అని ప్రశ్నించారు. అంతకుమునుపు పల్లె తనయుడు పల్లె క్రిష్ణకిషోర్ మాట్లాడుతూ.. తెలుగోడి పౌరుషాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన ఎన్టీఆర్ భౌతికంగా దూరమైనప్పటికీ బీసీలకు రాజ్యాధికారాన్ని ఇచ్చి బీసీలలో కనిపిస్తున్నారన్నారు. మీరు ఇస్తున్న గౌరవం, విలువలు, చూపిస్తున్న ప్రేమ, మానాన్న ఇంటినే మరిచిపోయారన్నారు. అంతకు మునుపు ఎన్టీఆర్ 24వ వర్ధంతిని పురస్కరించుకుని సభలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అనేక మంది యువత రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో వడ్డెర్ల ఫెడరేషన్ చైర్మన్ దేవళ్ల మురళీ, పార్టీ కార్యదర్శి అంజినప్ప, మున్సిపల్ చైర్మన్ బెస్త చలపతి, బుక్కపట్నం ఎంపిపి చితకాయల రవి, పుడా చైర్మన్ కడియాల సుధాకర్, మైనార్టీ నాయకులు అల్లాబకాష్, ఇస్మాయిల్, మహ్మద్ రఫీ, వెంకటరమణమ్మ, వాణి, ఉమా, మహాలక్ష్మ, బొమ్మయ్య, శ్రీరామిరెడ్డి, మల్లెల జయరామ్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌టిఆర్ స్ఫూర్తి ప్రదాత: సిఎం చంద్రబాబు

- ఎన్నికలకు వందరోజులే గడువు, ఇక దేశరాజకీయాల్లో కీలక పాత్ర
- నిరంకుశ మోడీపై ధర్మపోరాటం, నేతలు, కార్యకర్తలతో సిఎం టెలికాన్ఫరెన్స్

విజయవాడ, జనవరి 18, ప్రభాతవార్త ప్రతినిధి: ఎన్‌టిఆర్ ఒక స్ఫూర్తి ప్రధాత అని సిఎం చంద్రబాబు అన్నారు. శుక్రవారం ఎన్‌టిఆర్ వర్ధంతి సందర్భంగా మనకు ఒక సంకల్పదినం, ఈ సందర్భంగా అందరూ ధృడ సంకల్పంచేయాలి. సమాజ సేవలో చురుకుగా పాల్గొనాలి. పేదల సేవకు పునరింకితమవ్వాలి. ఎన్‌టిఆర్‌స్ఫూర్తితో అంకితభావంతో పనిచేయాలి. ఇది ధృడ సంకల్పం చేయాల్సిన రోజు. ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి. పేదరికం లేని సమాజం ఏర్పడాలి. ఆర్థిక అసమానతలు అధృశ్యం కావాలి. ఎన్‌టిఆర్ ఆదర్శాలను పునరంకితం కావాల్సిన రోజు. సమాజమే దేవాలయం, ప్రజలే నా దేవుళ్ళు అని ఎన్‌టిఆర్ చెప్పారు. పేదరికంపై గెలుపే ఎన్‌టిఆర్‌కు నిజమైన నివాళి అని, పేదరికం లేని సమాజ మేర్పడాలని, ఆర్థిక అసమానతలు తొలగిపోవాలని సిఎంపేర్కొన్నారు. సంక్షేమ పథకాలకు ఆద్యుడు ఎన్‌టిఆర్. ఆయన ఆదర్శాలకు పునరంకితం కావాలాన్నారు. అందుకే ఫించన్లు 10 రెట్లుపెంచాం. రు.200 నుండి రు.2వేలకు పెంచడం ఒక రికార్డు. పేదల సంక్షేమాన్ని 3 విధాలుగా చేస్తున్నాం. 1 నేరుగా నగదు బదిలీ చేయడం, 2. విద్య, వైద్యం, ఆహారం రూపంలో సంక్షేమం, 3 ప్రతి కుటుంబం ఆదాయం పెంచడం, నెలకు కనీసం రు.10వేల ఆదాయం కల్పించడం ఈ మూడు సాధించాలంటే సుస్థిర అభివృఆద్ధి వుండాలన్నారు. అందుకే వ్యవసాయ అనుబంధ రంగాలపై ప్రత్యేక శ్రద్ధ, పారిశ్రామిక కరణకు అత్యధిక ప్రాధాన్యం. ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్ ఎంఈ పార్కుల అభివృద్ధి. సేవారంగం ద్వారా రాబడి పెంచడం, రాష్ట్రానికి రాబడి పెరగాలన్నారు. ప్రజల ఆదాయం పెరగాలన్నారు. నాణ్యమైన జీవన ప్రమాణాలు మెరుగుపడాలన్నారు. ఇక ఎన్నికలకు 100 రోజులే వున్నాయి. ఈ ఎన్నికల్లో టిడిపి ఘనవిజయం సాధించాలి. దేశ రాజకీయాల్లో కీలక భూమిక పోషించాలన్నారు. రాష్ట్ర ప్రయోజనాలను నెరవేర్చాలన్నారు. 5 కోట్ల ప్రజల హాకుకలను కాపాడాలి. మనందరం కలిసి అద్భుత బృందంగా పనిచేయాలన్నారు. బృంద స్ఫూర్తిఓ అందరూ కలిసికట్టుగా పనిచేయాలన్నారు. కలిసొచ్చేవారందరిని కలుపుకుపోవాలన్నారు. కులమతాలకతీతంగా పనిచేయాలన్నారు. ఒకపక్క ప్రజలు, మరోవైపు పార్టీ, ఇంకోవైపు ప్రభుత్వం అన్ని వేదికలను సమర్థంగా వినియోగించుకోవాలన్నారు. నాతో సహా ఎవరికి మినహాయింపులు లేవన్నారు. మనమంతా ఒకే కుటుంబ సభ్యులమన్నారు. అందరికి పార్టీ ద్వారానే పదవులు లభించాయన్నారు. పార్టీ మనకోసం ఏం చేసిందన్నది కాదు, పార్టీకోసం మనమేం చేశామన్నది ఆలోచించాల్సి సమయమిదన్నారు. పెత్తంగారీతనంపై పోరాటం ఎన్‌టిఆర్ చెప్పిందేనన్నారు. నిరంకుశత్వాన్ని ఎదిరించడం ఎన్‌టిఆర్ నేర్పిందేనన్నారు. ఇప్పుడు నిరంకుశత్వం బిజెపి రూపంలో వుందన్నారు. పెత్తందారీతనం నరేంద్ర మోడీ రూపంలో వుంది. అందుకే బిజెపిపై ధర్మపోరాటం చేస్తున్నామన్నారు. రేపు కోల్‌కత్తాలో బిజెపియేతలర పార్టీల ర్యాలీకి హాజరువుతున్నానన్నారు. టిఆర్ఎస్, వైసిపిమినహా అందరూ కోల్‌కత్తా వస్తున్నారన్నారు. దీనినిబట్టి ఆ రెండు పార్టీలు ఎక్కడున్నాయో అందరికి తెలిసిపోతందన్నారు. మోదీ అనుకూల కూటమి, మోదీ వ్యతిరేక కూటమి రెండే వున్నాయన్నారు. టిఆర్ఎస్,వైసిపి మోదీ అనుకూల కూటమిలో వున్నాయన్నారు. స్టీల్‌ప్లాంట్ ఇవ్వకుండా కడపలో బిజెపి జాతీయ నేతల సభ, దుష్ప్రచరాలతో అసత్యాలతో చేసేందుకే బిజెపి సభ పెడుతోందన్నారు. వాటికి అక్కడి ప్రజలే తగిన విధంగా సమాధానం చెబుతారన్నారు. తెలంగాణలో 26 కులాలను బిసి జాబితా నుండి తొలగించారన్నారు. తూర్పుకాపు, కళింగ, గవర తదితర కులాలకు అన్యాయం చేశారన్నారు. ఇక్కడకొచ్చి బిసిల సంక్షేమంపై మాట్లాడుతున్నారు. నాలుగున్నరేళ్ళల్లో అద్భుతమైన పనులు చేశామన్నారు. ఇంకా చేయాల్సినవి చాలా వున్నాయన్నారు. వున్న వనరులను సమర్థంగా వినియోగించుకున్నామన్నారు. ప్రజల ఆకాంక్షలను మనం నెరవేర్చామన్నారు. భవిష్యత్తుపై ప్రజల్లో ఆశలను పెంచామన్నారు. జన్మభూమిలో వచ్చిన వినతులన్నీ పరిష్కరిస్తున్నామన్నారు. 2019-24 అభివృద్ధి ప్రణాళికలను రూపొందించామన్నారు. ప్రతి గ్రామం, వార్డు సమగ్ర అభివృద్ధి మన లక్ష్యం అన్నారు.

తెలుగువారి ఆత్మగౌరవాన్ని తట్టిలేపింది ఎన్టీఆర్



వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న టిడిపి నేతలు

అనంతపురం, జనవరి 18 ప్రభాతవార్త ప్రతినిధి: .తెలుగు వారి ఆత్మగౌరవాన్ని తట్టిలేపి దేశ వ్యాప్తంగా ఓ గుర్తింపు తెచ్చింది తెలుగు ముద్దుబిడ్డ, తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ సిఎం ఎన్టీఆర్ అని ఎమ్మెల్యే బికె.పార్థ సారధి, గోనుగుంట్ల సూర్యనారాయణ, నగరం మేయర్ మదమంచి స్వరూప, జడ్పి చైర్మన్ పూలనాగరాజు, తెలుగు దేశం పార్టీ నాయకులు గడ్డం సుబ్రహ్మణ్యం, ఆలం నరసనాయుడు, బివి.వెంకటరాముడు, వెంకట శివుడు, కృష్ణ కుమార్, మున్వర్‌లు పేర్కొన్నారు. శుక్రవారం ఎన్టీఆర్ 23వ వర్ధంతిని పురస్కరించుకుని పార్టీ నాయకులతో, కార్యకర్తలతో కలిసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహిళలకు ఆస్థిహక్కును కల్పించి వారి జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. అదే విధంగా బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారంలో చోటు కల్పించిన మహానేత అన్నారు. అనంతరం వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు.

నేడు లోక్‌నాయక్ ఫౌండేషన్ పురస్కారాలు

సంఘ సేవకులు మంగాదేవి, వంశీరామరాజులకు అవార్డులు

ప్రభాతవార్త, విశాఖపట్నం: లోక్ నాయక్ ఫౌండేషన్ వార్షికోత్సవం సందర్భంగా ఈనెల 19వ తేదీన పలువురు సంఘ సేవకులకు అవార్డులను ప్రధానం చేయనున్నట్టు ఫౌండేషన్ అధ్యక్షుడు, ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ చెప్పారు. సిరిపురంలోని ఆయన కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ స్వర్గీయ ఎన్టీఆర్, స్వర్గీయ హరి వంశరాయ్ బచ్చన్‌ల జ్ఞాపకార్థం వివిధ విభాగాల్లో ప్రతిభ చూపిన వారిని గుర్తించి జీవన సాఫల్య పురస్కారంతో పాటు రూ. 1.50 లక్షల నగదు బహుమతులను అందజేయనున్నట్టు తెలిపారు. ఈ ఏడాది సంఘ సేవకులు ఎన్ మంగాదేవి, వంశీ రామరాజులకు ఒక్కొక్కరికీ రూ. 50 వేల చొప్పున నగదు పురస్కారం ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జాస్తి చలమేశ్వర్, ప్రస్తుత సుప్రీంకోర్టు న్యాయమూర్తులు శరద్ అరవింద్ బాబ్డే, లావు నాగేశ్వరరావు, తదితరులు హాజరవుతున్నారని వెల్లడించారు. సీనియర్ జర్నలిస్ట్ అప్పరుసు కృష్ణారావు అవార్డు గ్రహీతలను పరిచయం చేస్తారని వెల్లడించారు. శనివారం సాయంత్రం 6 గంటలకు మద్దిలపాలెం కళాభారతి ఆడిటోరియంలో అవార్డుల ప్రధానోత్సవం జరుగుతుందన్నారు. అవార్డుల ప్రధానోత్సవం అనంతరం తామూ శివ ప్రసాద్ దర్శకత్వంలో రాజస్థాన్ జైపూర్‌కు చెందిన కళాకారులచే బారిస్టర్ పార్వతీశం అనే నాటకం పూర్తి నిడివి ప్రదర్శించబడుతుందని వివరించారు. ఈ సమావేశంలో ప్రొఫెసర్ బాబయ్య తదితరులు పాల్గొన్నారు.

దర్యాప్తు వివరాలను తక్షణమే ఎన్ఐఎకు అప్పగించాలి

- సిట్‌ను అదేశించిన ఎపి ఎన్ఐఎ ప్రత్యేక న్యాయస్థానం
- సహాయ నిరాకరణ ఎదురౌతోందంటున్న ఎన్ఐఎ

ప్రభాతవార్త, విశాఖపట్నం: వైఎస్ఆర్ సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డిపై జరిగిన కోడి కత్తి దాడి కేసునకు సంబంధించి పూర్తి స్థాయి దర్యాప్తు వివరాలను తక్షణమే ఎన్ఐఏకు అప్పగించాలని సిట్ అధికారులను ఆదేశిస్తూ ఏపీ ఎన్ఐఏ ప్రత్యేక న్యాయస్థానం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటివరకూ ఈ కేసునకు సంబంధించి సిట్ అధికారిగా కొనసాగుతున్న ఏసీపీ నాగేశ్వరరావుకు లిఃతపూర్వక ఆదేశాలందాయి. అదే విధంగా కేసు వివరాలతో పాటు ఎన్ఐఏ అధికారులు కోరిన విధంగా సహాయ సహకారాలందించాలని ఆదేశించింది. దీంతో ఎన్ఐఏ అధికారులు ఈ కేసునకు సంబంధించి దర్యాప్తును మరింత లోతుగా దర్యాప్తు చేయనుంది. ఎన్ఐఏ అధికారులు ఆశించిన మేరకు సహకారాలందడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే ఎన్ఐఏ అధికారులు దర్యాప్తు నిమిత్తం ఎన్ఐఏ ఎదుట హాజరు కావాలని పలువురికి నోటీసులు జారీ చేసింది. దీనిలో ఫ్యూజిన్ ఫుడ్స్ యజమానికి, అందులో పని చేస్తున్న మరికొంతమందికి కూడా నోటీసులు అందాయి. వైసీపీకి కొంతమందికి నోటీసులు అందడంతో గత నాలుగు రోజులుగా వారు ఎన్ఐఏ విచారణకు హాజరై వాగ్మూలాలు ఇస్తున్నారు. ఫ్యూజిన్ ఫుడ్స్ అధినేత హర్షవర్ధన్, అతని సంస్థ ఉద్యోగులు మాత్రం విచారణకు ఇంకా హాజరు కాలేదు. హర్షవర్ధన్ ఇంటికి నోటీసులు కూడా అందించారు అధికారులు. నాలుగు రోజులుగా హర్షవర్ధన్ సెల్ ఫోన్ కూడా స్విచ్ ఆఫ్‌లో ఉండడంతో అధికారులు మరో రెండు మూడురోజుల పాటు వేచి చూసి అప్పటికీ విచారణకు హాజరు రాకుంటే తదుపరి తీసుకోవాల్సిన చర్యలు వేరే విధంగా ఉంటాయని వివరిస్తున్నారు. ఈ కేసు విచారణను ఆపాలంటూ రాష్ట్ర ప్రభుత్వం కోర్టు కు వెళ్ళడంతో సిట్ అధికారులు గాని, అనుమానితులు గాని సహకరించడం లేదన్న వాదనను ఎన్ఐఏ అధికారులు చేస్తున్నారు. వాస్తవానికి ఈ కేసునకు సంబంధించి ఎన్ఐఏ అధికారులు వారిదైన శైలిలో దర్యాప్తును షురూ చేస్తున్నారు. నిందితుడు శ్రీనివాసరావు నుంచి కీలక సమాచారాన్ని ఎన్ఐఏ అధికారులు సేకరించారని తెలుస్తోంది. ఇందులో భాగంగానే కొంతమంది దర్యాప్తుకు సహకరించడంలేదని చెప్పుకొస్తున్న ఎన్ఐఏ అధికారులు మరో రెండు మూడు రోజుల్లో విచారణ మరింత వేగవంతం చేసి కఠినంగానే వ్యవహరిస్తామంటూ హెచ్చరిస్తున్నట్టు తెలుస్తోంది.

జీవితాంతం ఒకటే కులసర్టిఫికెట్

కార్యదర్శుల సమావేశంలో సిఎస్ అనిల్‌చంద్ర పునేఠ నిర్ణయం

విజయవాడ, జనవరి 18, ప్రభాతవార్త ప్రతినిధి: ప్రతి పౌరునికి కులం, పుట్టిన తేదీ, పుట్టిన ప్రదేశంలో జీవితాంతం మార్పులుంవని, అందు వల్ల ఒకసారి ఇచ్చిన ధృవపత్రం జీవితాంతం ఉపయోగపడేలా ఉత్తర్వులు జారీ చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అనిల్‌చంద్ర పునేఠ నిర్ణయించారు. సచివాలయంలో శుక్రవారం జరిగిన కార్యదర్శుల సమావేశంలో ఈ అంశంపై చర్చించారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ ప్రతి ఆర్నెల్లకోసారి విద్యార్థులను, నిరుద్యోగులను, ప్రభుత్వ పథకాల లబ్దిదారులనురెవెన్యూ కార్యాలయాలు, మీసేవా కేంద్రాల చుట్టూ తిప్పడం సరైన పద్దతి కాదన్నారు. ఒకసారి ఇచ్చిన సర్టిఫికెట్‌ను జీవితాంతం ఉపయోగపడాలన్నారు.ఆదాయంలో మార్పు వచ్చే అవకాశం వుంటుందని, ఆ సర్టిఫికెట్ 4 ఏళ్ళ వరకు ఉపయోగపడుతుందన్నారు. ఈ సర్టిఫికెట్ల విషయంలో అన్ని శాఖల సిబ్బందికి అవగాహన కల్పించి, విస్తృత ప్రచారం చచేయాలని ససూచించారు. ప్రభుత్వ ఇ గవర్నెన్స్, ఐటి సలహాదారు జె సత్యనారాయణతో చర్చించి సీనియర్ అధికారుల సలహాలు తీసుకుని 15 రోజుల్లో జీవోను రూపొందించమని, ఆర్‌టిజి సిఇఓ అహ్మద్‌బాబుకు సూచించారు. అవసరం లేని పోలీస్ వెరిఫికెషన్, ఇతర సర్టిఫికెట్లను ఆయా శాఖలతో సంప్రదించి తీసివేయాలన్నారు. సర్టిఫికెట్ల విషయంలో ప్రజలిబ్బందులు పడకకుండావుండాలన్నారు. ఈ నిర్ణయం తీసుకున్నందుకు గాను సమాచార, పౌర సంబంధాల శాఖ కార్యదర్శి రామాంజనేయులు సిఎస్‌కు ధన్యవాదాలు తెలిపారు. 60 ఏళ్ళుగా ఈ సర్టిఫికెట్ల కోసం ప్రజలు నానా అవస్థలు పడుతున్నారన్నారు. 21వ తేదీ నాటికి అవసరమైన ఫైల్స్ సిద్దంచేయాలన్నారు. ఈనెల 21వ తేదీకి మంత్రి మండలి ఆమోదించాల్సిన అన్నిఫైల్స్ సిద్ధం చేయాలని సిఎస్ కార్యదర్శులకు, హెచ్‌ఓడిలకు సూచించారు. కేంద్రం నుండి రావాల్సిన నిధులపపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. యుటిలిటి సర్టిఫికెట్లు సమర్పించకపోతే సమర్పించాలని, సమర్పించిన వాటి పరిస్థితి గురించి తెలుసుకోవాలని, ఏపి భవన్ రెసిడెన్స్ కమీషనర్‌తో ఎప్పటికప్పుడు సంప్రదిస్తూ రావాల్సిన నిధులు రాబట్టాలన్నారు. కేంద్రం కొత్తగా ప్రవేశపెట్టిన పథకాలను అధ్యయనం చేసి ఆ నిధులను పూర్తిస్థాయిలో పొందడానికి ప్రయత్నించాలన్నారు. ప్రతి శాఖ నుండి కార్యదర్శి గాని, కమీషనర్ గాని రావాలని, వారికి అవకాశం లేకపోతే ఆ శాఖ ప్రతినిధి ఒకరు తప్పనిసరిగా రావాలన్నారు. ఆ శాఖకు సంబంధించిన సమాచారం ఎవరిస్తారని సిఎస్ ప్రశ్నించారు. సమావేశంలో అధికారులకు, ఇతర సిబ్బందికి శిక్షణ, వివిధ శాఖల్లో ఇంజనీరింగ్ విభాగం పనులు, హెచ్‌ఆర్‌పాలసీ, సర్వీస్‌రూల్స్, మున్సి పాలిటీల్లో పనులకు విధులు, ఏపిపిఎస్‌సి ద్వారా ఖాళీల భర్తీకి నోటిఫికెషన్ జారీ చేసిన,చేయాల్సిన పోస్టులు, సిలబస్, వివిధ పోస్టులకు కావాల్సిన విద్యార్హతలు, గ్రామీణ, పట్టణ నీటి సరఫరా, రెవెన్యూ, పోలీస్‌సిబ్బంది పనిభారం, వివిధ శాఖలు జారీ చేసే లైసెన్సుల ప్రక్రియ సులభతరం చేయడం, లైసెన్సు మేనేజ్‌మెంట్ వ్యవస్థ, భూధార్, నాబార్డ్ నిధుల వినియోగం, గ్రామీణ రహదారులు, వివిధ శాఖల్లో చెల్లించాల్సిన బిల్లులు, మధ్యాహ్న భోజన పథకం, స్కిల్ డెవలెప్‌మెంట్ కార్యక్రమాలు, జన్మభూమిలో వచ్చిన ఫిర్యాదులు, యువనేస్తం, గ్రామీణ, పట్టణ గృహనిర్మాణం, మున్సిపల్, పంచాయితీరాజ్ పథకాలు తదితర అంశాలపై చర్చించారు. వివిధ శాఖల పనితీరుపై ప్రజా స్పందనను వారి సంతృప్తిస్థాయిన ఆర్‌టిజి సిఇఓ బాబు వివరించారు. ఏపి భవన్ రెసిడెన్స్ కమీషనర్ ప్రవీణ్‌ప్రకాష్ వీడియో కాన్ఫరెన్సులో మాట్లాడుతు కేంద్రంరావాల్సిన నిధులు, యుసిలు, ననరేగా నిధులు, భారత్ నెట్‌వర్క్, గ్రామీణ సడక్‌యోజన, సాగరమాల పనులు, స్వచ్ఛభారత్ అర్బన్ నిధులు, కేంద్ర ప్రభుత్వ శిక్షణ కార్యక్రమాల గురించి వివరించారు. ఫిబ్రవరి మొదటివారంలో జరిగే పార్లమెంట్‌సమావేశాల్లో అవకాశం వున్న మేరకు రాష్ట్రానికి రావాల్సిన వాటానిధులు రాబట్టడానికి ప్రయత్నిస్తానన్నారు. ఇప్రగతి, ఇ ఆఫీస్ ద్వారా సమయం చాలా ఆదా అవుతున్నట్లు అధికారులు తెలిపారు. ప్రజలకు కూడా కార్యాలయాలచుట్టూ తిరిగే పనితప్పిందన్నారు. ఈఆఫీస్‌నిర్వహణలో కార్యదర్శి నాగులాపల్లి శ్రీకాంత్, సంబంధిత శాఖల కార్యదర్శులు కృషిని అందరూ ప్రశంసించారు. కరతాళ ధ్వనులతో అభినందించారు. సమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు డా డి.సాంబశివరావు, నీరబ్‌కుమార్ ప్రసాద్, జెఎస్‌వి ప్రసాద్, ఆదిత్యనాథ్‌దాస్, జి.అనంతరామ్, ముఖ్య కార్యదర్శులు కె.ప్రవీణ్‌కుమార్, అజయ్‌జైన్, షంషేర్‌సింగ్ రావత్, కెఎస్‌జవహర్‌రెడ్డి, ఆర్ కరికాల వలవన్, బి ఉదయలక్ష్మి, కార్యదర్శులు రామాంజనేయులు, శశిభూషణ్‌కుమార్, పియూష్ కుమార్, ముఖేష్‌కుమార్ మీనా, కాంతిలాల్‌దండే, సోలమన్ ఆరోకియా రాజ్, పరిశ్రమల శాఖ కమీషనర్ సిద్దార్థ జైన్ తదితరులు పాల్గొన్నారు.

గంగనిచ్చి ఆదుకోకుంటే 'గల్లంతే'

కండలేరులో నీళ్లున్నా ఎందుకీ నిర్లక్ష్యం!

వేల ఎకరాల్లో ఎండుతున్న పంటలు

శ్రీకాళహస్తి,జనవరి 18 ప్రభాతవార్త: తెలుగు గంగను ఇచ్చి ఆదుకోకుంటే అన్నదాతల బతుకులు గల్లంతే అని శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి మాజీ చైర్మెన్ పోతుగుంట గురవయ్య నాయుడు అన్నారు. శుక్రవారం శ్రీకాళహస్తిలోని ఎన్‌టిఆర్ భవన్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ నాయకుల సమావేశం జరిగింది. సమావేశానికి శాసనసభ్యుడు బొజ్జల గోపాలకృష్ణారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన రాబోవు రోజుల్లో పార్టీ కార్యక్రమాల్ని తన తనయుడు బొజ్జల సుధీర్‌రెడ్డి పర్యవేక్షిస్తారని తాను ఉంటానని నియోజకవర్గ నాయకులకు వివరించారు. సమావేశంలో పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావుకు ఘన నివాళిలర్పించారు. ఈ సందర్భంగా శాసనసభ్యుడు గోపాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ పార్టీ వ్యవస్థాపకులు ఎన్‌టిరామారావు ఆంధ్రుల ఆత్మ గౌరవాన్ని కాపాడటానికి ఎంతో కృషి చేశారన్నారు. నేడు కేంద్ర వ్యవహారిస్తున్న తీరుపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కేంద్రం చూపుతున్న వివక్షతపై పోరాటం సాగిస్తున్నారన్నారు. ఈ తరుణంలో రాబోవు ఎన్నికల్లో పార్టీని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.

గంగనివ్వకుంటే గల్లంతే: పోతుగుంట

రాయలసీమ ప్రజల దాహార్తితో పాటు సుమారు 2.5లక్షల ఎకరాలకు సాగునీరందించటానికి పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు తెలుగుగంగ పథకాన్ని రూపకల్పన చేశారు. అయితే చిత్తూరుజిల్లా నెల్లూరు జిల్లాలో 3 లక్షల ఎకరాలకు సాగునీరందించే పథకానికి సంబంధించి రెండు రిజర్వాయర్లు సోమశిల: కండలేరులను నిర్మించారనని శ్రీకాళహస్తీశ్వర స్వామి ధర్మకర్తల మండలి మాజీ చైర్మెన్ పోతుగుంట గురవయ్య నాయుడు పార్టీ సమావేశంలో తెలిపారు. అయితే నేడు నాలుగు నియోజకవర్గాల్లో పంటల పరిస్థితి ఆయోమంలో ఉందని వివరించారు. వేసిన పంట కళ్ళెదుటే మల మల మాడిపోతున్నాయి. చిత్తూరుజిల్లాలోని శ్రీకాళహస్తి, నత్యవేడు, పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని సూళూరుపేట, వెంకటగిరి నియోజక వర్గాల్లో వేల ఎకరాల పంటలు ఎండిపోతున్నాయి. కళ్ళెదుటే రైతులు పెట్టిన పెట్టుబడులు నేల పాలౌతున్నాయి. ఈ తరుణంలో ఆదుకోవాల్సిన ప్రభుత్వాధికారులు మొండి చేయి చూపుతున్నారు. మొండిగా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వంపై అన్నదాతలు ఆశలు పెట్టుకున్నారు. కానీ అధికారులు మొండిగా వ్యవహరించటంతో తీవ్ర నిరాశతో ఉన్నారని వివరించారు.

సిఎంను ఒప్పించాల్సిన బాధ్యత సుధీర్ రెడ్డిదే:

గోపాలకృష్ణారెడ్డి ఆరోగ్యంతో ఉన్నపుడు గతంలో కూడా పలుమార్లు వర్షాభావ పరిస్థితి ఏర్పడినపుడు ప్రభుత్వం దృష్టికి ఉన్నతాధికారులను ఒప్పించి వేసిన ఒక కర్రకూడా ఎండకుండా కాపాడుకున్నామని రైతులు చెబుతున్నారని గురవయ్యనాయుడు అన్నారు. నేడు ప్రభుత్వం ప్రాజెక్టులపై కోట్లు వెచ్చిస్తున్నట్లు ప్రకటిస్తున్నారు. కండలేరులో డెడ్ స్టోరేజ్ ఉన్నపుడు కూడా సాగునీటిని అందించి రైతుల్ని ఆదుకున్న ఘనత గోపాలన్నది. అయితే నేడు ఆయన అనారోగ్యం అన్నదాతలకు శాపంగా మారిందా? అని సభలో వాపోయారు. నియోజకవర్గ బాధ్యతల్ని చేపట్టిన యువ నాయకుడు సుధీర్‌రెడ్డి రైతుల్ని ఆదుకునే బాధ్యతను తీసుకోవాలని గురవయ్యనాయుడు కోరారు. సిఎంను కలసి పరిస్థితి వివరించాలని గంగను విడుదల చేసి ఆదుకోవాలని సభలో కోరారు. ఈ సభలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం, మున్సిపల్ చైర్మెన్ ముత్యాల పార్థసారధి, వైస్ చైర్మెన్ మిన్నల్ రవి, ఎంఎల్‌ఏ సతీమణి బొజ్జల బృందమ్మ, పట్టణ మహిళా విభాగం అధ్యక్షురాలు బూడివాకం రేణుకమ్మ, శ్రీకాళహస్తి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మెన్ రంగినేని చెంచయ్యనాయుడు, జిల్లా మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు చక్రాల ఉష తదితరులు పాల్గొన్నారు.

పేదవాడి అన్నంగిన్నె ఎన్‌టిఆర్

- 30 ఏళ్ల క్రితమే రూ.35 పింఛన్ ఇచ్చిన మహనీయుడు
- నాటి రూ.35 పింఛన్ నేడు రు.2000లకు పెరిగింది

ఎన్‌టిఆర్ వర్ధంతి సభలో మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు

విజయవాడ, జనవరి 18, ప్రభాతవార్త ప్రతినిధి: నిరుపేదలకు పట్టెడన్నం పెట్టిన ప్రధాత, పేదవాడి అన్నంగిన్నె దివంగా ఎన్‌టి రామారావు అని ఏపి జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు అన్నారు. శుక్రవారం ఎన్‌టిఆర్ వర్ధంతి సందర్భంగా గొల్లపూడిలో జరిగిన సభలో ఆయన ప్రసంగిస్తూ 30 ఏళ్ళ క్రితమే బీదసాదల అగచాట్లకు స్పందించి ఆనాటి ఎన్‌టిఆర్ చైతన్య రథయాత్రలో వృద్దులు, మహిళలు మండుటెండలో కాళ్ళకు చెప్పులు లేకుండా పరుగెత్తడం చూసిన ఎన్‌టిఆర్ ముఖ్యమంత్రి కాగానే క్యాబినెట్ మీటింగ్ పెట్టి వృద్దులకు, వితంతులువలకకు నెలకు రు.35ల ఫించన్‌ను అందించారన్నారు. నాడు ఎన్‌టిఆర్‌ప్రకటించిన రు.35 ఫించనే పెద్ద కొడుకుగా నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రు.2వేలు చేశారన్నారు. ఒకనాటి ఎన్‌టిఆరర్‌ఇచ్చిన కిలో రు.2ల బియ్యం పథకంనేడుకిలో కేవలం రు.1తోన లభిస్తోందన్నారు. రాష్ట్రంలో 54 లక్షల మంది పేదలకు 15,600 కోట్లనుచంద్రబాబు పించన్లుగా ఇస్తున్నారన్నారు. కుటుంబాల్లో పెద్దవారి ఆరోగ్యం బాగుండాలని, ఆత్మవిశ్వాసం, ఆత్మగౌరవంతో జీవించాలనే సంకల్పంతోనే ఫించన్లను పదిరెట్లు పెంచినట్లు 60 ఏళ్ల కష్టం హైదరాబాద్‌ను హైదరాబాద్‌లోనే వదిలేశామని, లక్షకోట్ల అప్పును నెత్తిన పెట్టుకుని బెజవాడకు వచ్చామని అంటూ విభజించబడ్డ రాష్ట్రంలో ఉద్యోగులకు జీతాలైనా ఇస్తారా అని హేళన చేసినట్లు తెలిపారు. చెట్టుకింద బస్సు పెట్టుకుని పాలన చేసినా, ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని మరిచిపోకుండా వాగ్దాలన్నింటిని అమలు చేసిన దార్శనిక ముఖ్యమంత్రి చంద్రబాబు అని కొనియాడారు.

ఎన్టీఆర్ ఘాట్‌లో నివాళులర్పించిన బాలకృష్ణ, కుటుంబసభ్యులు

హైదరాబాద్, జనవరి 18, ప్రభాతవార్త : ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఉదయం ఆయన కుటుంబ సభ్యులు ఎన్టీఆర్ ఘాట్ వద్ద నివాళులు అర్పించారు. నందమూరి బాలకృష్ణ, నారా భువనేశ్వరీ, జూనియర్ ఎన్టీఆర్, కళ్యాణ్‌రామ్, నారా బ్రహ్మణీ, సుహాసిని, సినీ దర్శకుడు క్రిష్ తదితరులు పుష్పాంజలి ఘటించారు. ఈసందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ ఎన్టీఆర్ తెలుగు వారి గుండెల్లో చిరస్థాయిలో నిలిచి ఉంటారని పేర్కొన్నారు.

మాటల కంటే చేష్టలు ముఖ్యం : రమణాచారి

బ్రెయిలీ 210వ జయంతి వేడుకలు

రవీంద్రభారతి, జనవరి 18, ప్రభాతవార్త : పరులకు సహాయపడినప్పుడే మానవజన్మకు సార్థకత చేకూరుతుందని, ఒకరికి సూక్తుల్లా చెప్పడం సులువే, కానీ చెప్పే మాటలకంటే చేసిచూపించే చేష్టలు ముఖ్యమని తెలంగాణ ప్రభుత్వ సలహాదారు, తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తు ఛైర్మన్ డా. కె.వి.రమణాచారి ఉద్బోధించారు. తెలంగాణ భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో గైడింగ్ లైట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం రవీంద్రభారతి ప్రధాన మందిరంలో అంధులకు లిపీకర్త లూయిస్ బ్రెయిలీ 210వ జయంతి వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో డా. కె.వి. రమణాచారి ముఖ్యఅతిథిగా, భాషా సాంస్కృతిక శాఖ సంచాలకుడు మామిడి హరికృష్ణ, ఇండియన్ చార్టర్డ్ అకౌంటెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు దేవరాజారెడ్డి విశిష్ట అతిథులుగా, జి.సంధ్య, ఎం.కృష్ణారెడ్డి, చిన్నమస్తాన్, వి.నరేంద్ర, భరణి, సునీత, శంకరరావు, లింగారెడ్డి, అబ్రహాం గౌరవఅతిథులుగా పాల్గొన్నారు.

అసెంబ్లీ ఎన్నికల్లో వీరోచితంగా పోరాడిన పార్టీ శ్రేణులు

వందల కోట్లు ఖర్చు చేసి అధికారంలోకి వచ్చిన అధికార పార్టీ: రమణ

హైదరాబాద్, జనవరి 18, ప్రభాతవార్త : గత అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ శ్రేణులు వీరోచితంగా పోరాడారని..అయితే అధికార పార్టీ వందల కోట్ల రూపాయలను ఖర్చు చేసి అధికారంలోకి వచ్చిందని టిడిపి-టిఎస్ అధ్యక్షులు ఎల్. రమణ పేర్కొన్నారు. అధికార పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా వాయిదా వేశారన్నారు. సమాజమే దేవాలయం-ప్రజలే దేవుళ్లు అనే నినాదంతో మనం ప్రజల పక్షాన ఉండి వారి సమస్యలపరిష్కారం కోసం పోరాటం చేద్దామన్నారు. ఎన్టీఆర్‌భవన్‌లో శుక్రవారం స్వర్గీయ ఎన్టీఆర్ 23వ వర్ధంతి కార్యక్రమాన్ని టిడిపి-టిఎస్ రాష్ట్ర నాయకులు, కార్యకర్తలు అభిమానులు నిర్వహించారు. ఈసందర్భంగా సదరు నాయకులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా రమణ మాట్లాడుతూ ప్రజలకు సేవచేయాలనే ఉద్దేశ్యంతో రాజకీయాల్లోకి వచ్చి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచారని కొనియాడారు. మాటకు విలువనిచ్చిన మహానేత ఎన్టీఆర్ అని శ్లాఘించారు. ఆయన అడుగుజాడాల్లో అందరం నడవాల్సిన అవసరముందన్నారు. అధికారంలో ఉన్నా..ప్రతిపక్షంలో ఉన్నా సిద్ధాంతాల కోసం పనిచేసిన వ్యక్తి ఎన్టీఆర్ అని..ఆయన ఆశయాల సాధనలో సత్ఫలితాలు వచ్చిన రోజే ఆయనకు నిజమైన నివాళి అని రమణ వ్యాఖ్యానించారు.

ఈ సమావేశంలో ఇంకా పోలిట్‌బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ టిడిపిలో ఎదిగిన వారు పేదల గొంతుకైన టిడిపియే ఉండకూడదంటున్నారనీ, దీనిపై అప్రమంత్తంగా ఉంటూ తెలుగుదేశం పార్టీకి పూర్వవైభవం తీసుకరావడమే ఎన్టీఆర్‌కు ఘన నివాళన్నారు. ఎమ్మెల్యేలు ప్రమాణ స్వీకారం చేయక ముందే పార్టీలు మారాలనే కొత్త సంప్రదాయం నడుస్తుందని, దీన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు. పార్టీ ప్రధాన కార్యదర్శి బండ్రు శోభారాణి మాట్లాడుతూ రాష్ట్రంలో ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా అధికార పార్టీ చర్యలు ఉండటం దురదృష్టకరమన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు సామ భూపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి జి. బుచ్చిలింగం, మాజీ ఎమ్మెల్యే సీతాదయాకర్‌రెడ్డి, కాట్రగడ్డ ప్రసూన, కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీపతి సతీష్‌రెడ్డి, పార్టీ సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పి. సాయిబాబా, టిఎన్‌టియూసి అధ్యక్షుడు బిఎన్.రెడ్డి, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు సారంగపాణి, బిసిసెల్ ప్రధాన కార్యదర్శులు రామేశ్వర్‌రావు, రవీంద్రచారి, కార్యదర్శి ప్రకాశ్‌లు పాల్గొన్నారు. కాగా మహారాష్ట్రలోని షోలాపూర్ నుంచి ఎన్టీఆర్ అభిమాన సంఘంకు చెందిన జి. తిప్పన్న, సి. తిప్పన్న, పి. రాములు, ఎం. సహాజి, జి. మధుసూదన్, ధర్మరాజ్ తదితరులు కూడా ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

ఎన్‌టిఆర్‌కు కుటుంబసభ్యుల ఘన నివాళులు



ఎన్టీఆర్‌కు నివాళులర్పిస్తున్న భువనేశ్వరి, బ్రాహ్మణి తదితరులు

హైదరాబాద్, జనవరి 18, ప్రభాతవార్త: స్వర్గీయ నందమూరి తారక రామారావు 23వ వర్ధంతి సందర్భంగా బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ రిసెర్చి ఇన్స్టిట్యూట్‌లో సంస్థ వ్యవస్థాపకునికి హాస్పిటల్ ఆవరణలో ఉన్న ఎన్‌టిఆర్ దంపతుల విగ్రహానికి కుటుంబ సభ్యులు శుక్రవారం ఘనంగా నివాళులర్పించారు. అనంతరం హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న పలువురు చిన్నారులను పరామర్శించి చిన్న బహుమతులు, పండ్లు అందజేశారు. అలానే హాస్పిటల్‌లో ఉన్న ఆరోగ్యశ్రీ వార్డులలో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించి యోగక్షేమాలు విచారించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నారా బ్రాహ్మణి మాట్లాడుతూ... తెలుగు ప్రజలకు గుర్తింపు తెచ్చిన నాయకుడు స్వర్గీయ ఎన్టీఆర్ అని కొనియాడారు. తెలుగు ప్రజల అభ్యున్నతికి, వారి సంక్షేమానికి ఆయన నిరంతరం తాపత్రయపడేవారని అందుకు నిదర్శనమే ఈ బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, రిసెర్చి ఇన్‌స్టిట్యూట్ అని తెలిపారు. ఎన్‌టిఆర్ కలలకు అనుగుణంగానే ప్రస్తుతం వేల మంది పేదలకు ప్రపంచస్థాయి నాణ్యతతో కూడిన క్యాన్సర్ చికిత్స అత్యంత అందుబాటులోకి వచ్చిందని అన్నారు. ఈసందర్భంగా హాస్పిటల్‌లో నిర్వహణలో నిరంతరం పాటు పడుతున్న వైద్యులు, సిబ్బంది చేస్తున్న కృషి అభినందనీయమని తెలిపారు. కేవలం నటనతోనే కాకుండా రాజకీయాలు, సామాజిక, సేవారంగాలలో ఎంతో పేరు గడించిన ఎన్‌టిఆర్ మనవరాలిగా పుట్టడం పూర్వజన్మసుకృతమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌టిఆర్ కుమార్తెలు లోకేశ్వరి, ఉమామహేశ్వరిలతో పాటు నందమూరి బాలకృష్ణ కుటుంబ సభ్యులు వసుంధర, శ్రీనివాస్, విజయలక్ష్మీతో పాటు క్యాన్సర్ ఆసుపత్రి ట్రస్టు బోర్డు సభ్యులు జెఎస్ ఆర్ ప్రసాద్, సీఈఓ ఆర్ వి ప్రభాకర్‌రావు, జి రవికుమార్, మెడికల్ డైరెక్టర్ డా టియస్ రావు, సూపరిన్టెండెంట్ డా కల్పనా రఘునాథ్ తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం చేసిన భువనేశ్వరి

హైదరాబాద్, జనవరి 18, ప్రభాతవార్త : స్వర్గీయ ఎన్టీఆర్ 23వ వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ ట్రస్ట్ లెజండరీ బ్లడ్ డోనేషన్ డ్రైవ్‌ను ఏపి, తెలంగాణ రాష్ట్రాల్లో 100కు పైచిలుకు చోట్ల శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎన్టీఆర్ ట్రస్ట్ ట్రస్టీ నారా భువనేశ్వరి హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ట్రస్టుభవన్‌లో లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచంలో ఉన్న తెలుగువారి హృదయాల్లో చెరగని ముద్ర వేసిన వ్యక్తి ఎన్టీఆర్ అని, ఆయన మహోన్నత వ్యక్తిత్వాన్ని, సేవాస్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని మరింత సేవ చేయాలనే ఉద్దేశంతో గత మూడేళ్లుగా జనవరి 18న ఎన్టీఆర్ వర్ధంతినాడు ఇరు తెలుగు రాష్ట్రాల్లో అనేక చోట్ల ఈ డ్రైవ్‌లు విజయవంతంగా నిర్వహించడం జరుగుతోందన్నారు. కాగా ఈకార్యక్రమంలో తొలుత భువనేశ్వరి రక్తదానం చేశారు. ఈకార్యక్రమంలో ట్రస్టు సిఇఓ టి. విష్ణువర్ధన్, సిఓఓ మోహనరావు, ఇతర ట్రస్ట్ సిబ్బంది, కొన్ని వందల స్వచ్ఛంధ రక్తదాతలు పాల్గొన్నారు.

పార్టీ కోసం కష్టపడే వారిని గుర్తించాలి

లాబీయింగ్‌తో సీఎల్పీ నేత ఎన్నిక జరిగితే నష్టం: ఎమ్మెల్యే జగ్గారెడ్డి

హైదరాబాద్, జనవరి 18, ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడే వారిని అధిష్టానం గుర్తించాలని సంగారెడ్డి ఎమ్మెల్యే జగ్గారెడ్డి అభిప్రాయపడ్డారు. ప్రజలు బాగా రిసీవ్ చేసుకునే నాయకుడినే అధిష్టానం గుర్తించి ప్రోత్సహించాలని వ్యాఖ్యానించారు. శుక్రవారం ఆయన అసెంబ్లీ లాబీలో విలేకరులతో మాట్లాడుతూ పార్టీ పటిష్టతకు నిజంగా కష్టపడే వారికి ఢిల్లీలో అంతగా ప్రాధాన్యం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఢిల్లీలో లాబీయింగ్ పద్దతి బంద్ కావాలనీ కష్టపడే వారిని రాహుల్ దగ్గరికి కోటరీ వెళ్లనివ్వడం లేదని వ్యాఖ్యానించారు.

లాబీయింగ్‌తో సీఎల్పీ నేత ఎన్నిక జరిగితే పార్టీకి నష్టం జరుగుతుందని హెచ్చరించారు. సమర్థుడైన సీఎల్పీ లీడర్ కోసం రాహుల్ రహస్యంగా నివేదిక తెప్పించుకోవాలనీ, ఎమ్మెల్యేలు, ముఖ్య నేతల అభిప్రాయాలను గౌరవించాలని విజ్ఞప్తి చేశారు. ఢిల్లీ చుట్టూ ప్రదర్శనలు చేసే వారికే ప్రాధాన్యత ఇవ్వాలనీ, కులమతాలకు సంబంధం లేకుండా రాజకీయాలు రావాలని పేర్కొన్నారు.

గజ్వేల్ కాంగ్రెస్ నేత వంటేరు ప్రతాపరెడ్డి టీఆర్ఎస్‌లో చేరడంపై వ్యాఖ్యానిస్తూ రెండు సార్లు అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేసిన ప్రతాపరెడ్డి ఆర్థికంగా చితికిపోయారనీ, ఆ ఉద్దేశ్యంతోనే ఆయన టీఆర్ఎస్‌లో చేరుతున్నారేమో అని వ్యాఖ్యానించారు.

టీఆర్ఎస్ పార్టీపై పోరాడటంతో ఆయనపై అనేక కేసులు కూడా నమోదయ్యాయనీ, ప్రతాపరెడ్డి నాయకుడుగా బలహీనుడు కాదనీ, కానీ పరిస్థితులు ఆయనను బలహీనంగా మార్చాయని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీలో ప్రతీ బలహీనుడు టీఆర్ఎస్ పట్ల ఆకర్శితుడు అవుతాడని పేర్కొన్నారు.

చేతిరాతకు స్వస్తి చెప్పండి

కంప్యూటర్లతో పరిపాలన సాగించండి: ఆర్‌జెసి భ్రమరాంబ



దేవాదాయ శాఖ సమావేశంలో మాట్లాడుతున్న ఆర్‌జెసి భ్రమరాంబ

శ్రీకాళహస్తి,జనవరి 18, ప్రభాతవార్త: మారుతున్న సాంకేతిక పరిజ్ఞానంతో కూడా మనం పరుగులు తీయాలని తిరుపతి దేవాదాయశాఖ ఆర్‌జెసి డి.బ్రమరాంబ పిలుపు నిచ్చారు.రాబోవు రోజుల్లో ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ప్రతిదీ పారదర్శకంగాను, జవాబుదారి తనంతో పరిపాలించుటకు ఇ గవర్నెన్‌ను అమలు చేస్తున్నారన్నారు. మ్యానుల్ విధానాలకు స్వస్తి చెప్పి ప్రతి చిన్న ఆలయంలోనూ కంప్యూటరీకరణ చేసుకోవాలని ఆన్‌లైన్‌లో సేవలందించాలని ఆమె సూచించారు.శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న స్కిట్ ఇంజనీరింగ్ కళాశాలలో దేవాదాయధర్మాదాయశాఖ మల్టీజోన్-2 తిరుపతిలోని 7 జిల్లాల దేవాలయాల అధికారులతో ఆమె సమావేశం ఏర్పాటు చేశారు. తిరుపతి ఆర్‌జెసిగా డి.బ్రమరాంబ బాధ్యతలు చేపట్టిన తరువాత ఏడు జిల్లాలోని ఆలయాల్లోపరిపాలనా తీరుని పరిశీలించారు. ఆమె స్వతహాగా ఆలయాల్ని సందర్శించి అక్కడి వాస్తవ పరిస్థితిని అధ్యయనం చేశారు. శుక్రవారం శ్రీకాళహస్తిలో సమావేశానికి అనుకూలమైన వాతావరణం ఉండటంతో ఇక్కడ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, కడప, అనంతపురం, చిత్తూరు జిల్లాలోని 6(ఏ),(డి) సంస్థలకు సంబంధించిన 93 మంది ఇఓలు హాజరయ్యారు. దేవాదాయశాఖ కమిషనర్ ఉత్తర్వులు మేరకు సమావేశం ఏర్పాటు చేసి పలు సమస్యలకు సంబంధించి అధ్యయనం చేశారు.అంతేకాక ఈ సమస్యలపై చర్చించారు.కమిషనర్ తన ఉత్తర్వుల్లో ఉద్యోగులకు కనీస వేతనం చెల్లింపై సమీక్షించారు. ఇక వివిధ ఆస్తుల హక్కులకు సంబంధించి, లీజుల వ్యవహారాల గురించి సమావేశంలో చర్చించారు. ఇక దేవాదాయశాఖ చట్టంలో వచ్చిన వస్తున్న సవరణల గురించి వాటి అమలు తీరును ఒక్కొక్క దేవాలయం పరిధిలో సమీక్షించారు.

టిఎంఎస్ విధానంపై శిక్షణ

రాష్ట్రంలోని అన్ని దేవాలయాల్ని ఒకే పరిపాలన గొడుగు కిందకు తీసుకు రావటానికి దేవాదాయశాఖ టెంపుల్ మేనేజ్‌మెంట్ సిస్టం(టిఎంఎస్' విధానాన్ని రూపొందించిందని ఈ విధానంపై ఉన్నతాధికారులు ఆలయ ఇఓలు, కంప్యూటర్ ఆపరేటర్లకు శిక్షణ ఇవ్వటం జరిండి. ఈ శిక్షణను ఆన్‌లైన్ ఫైనాన్షియల్ అకౌంటింగ్ సిస్టం అంశాలకు సంబంధించి ఫైనాన్స్ అడ్వైజర్ రత్నం రాజు, ప్రధాన కార్యాయానికి చెందిన సహాయ కమిషనర్ ప్రసాద్‌లు ఇడిపి(ఐటి) మేనేజర్‌లు సిస్టం ద్వారా శిక్షణ ఇచ్చారు. అన్ని కార్యక్రమాలు ఆన్‌లైన్లో నిర్వహించుటకు 'పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణకు 93 ఆవాలయాల ఇఓలు, కంప్యూటర్ ఆపరేటర్లు 260 మంది హాజరయ్యారు.

టిఆర్ఎస్‌లో చేరిన వంటేరు!

గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన కెటిఆర్

హైదరాబాద్, జనవరి 18, ప్రభాతవార్త: కాంగ్రెస్ నేత వంటేరు ప్రతాప్‌రెడ్డి టిఆర్ఎస్‌లో చేరారు. తెలంగాణభవన్‌లో శుక్రవారం సాయంత్రం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్..ప్రతాప్‌రెడ్డికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గజ్వేల్ నియోజకవర్గం నుంచి ఆయన మూడుసార్లు పోటీ చేశారు. 2014, 2018 ఎన్నికల్లో సిఎం కేసిఆర్‌పై పోటీ చేసి ఓటమి పాలయ్యారు. ముఖ్యమంత్రి కేసిఆర్ ఆహ్వానం మేరకు తాను టిఆర్ఎస్‌లో చేరానని, నియోజకవర్గ అభివృద్ధి కోసమే అధికార పార్టీలో చేరుతున్నట్లు వంటేరు చెప్పారు. కాగా వంటేరు ప్రతాప్‌రెడ్డి టిఆర్ఎస్‌లో చేరుతానని ఆయన కుమారుడు గురువారమే ప్రకటించారు. అయితే అవన్నీ ఊహాగానాలేనని, ప్రతాప్‌రెడ్డి టిఆర్ఎస్‌లోకి ఆహ్వానించలేదని ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి చెప్పారు. పార్టీలోకి ఆయన వచ్చినా రానివ్వబోమని పేర్కొన్నారు. ఈనేపథ్యంలో టిఆర్ఎస్‌లో తాను చేరుతున్నట్లు వంటేరు శుక్రవారం ఉదయం స్వయంగా ప్రకటించి తాజాగా పార్టీలో చేరారు.



శుక్రవారం గులాబీ కండువా కప్పి పార్టీలోకి వంటేరు ప్రతాప్‌రెడ్డిని ఆహ్వానిస్తున్న కెటిఆర్

వంటేరు పార్టీలో చేరిక సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కేటిఆర్ మాట్లాడుతూ గతంలో తాను వంటేరును టిఆర్ఎస్‌లోకి ఆహ్వానించాలన్న మాట వాస్తవమేనన్నారు. 2009లోనే వంటేరును టిఆర్ఎస్‌లోకి రావాలని ఆహ్వానించానని, ఆలస్యంగానైనా ఆయన మంచి నిర్ణయం తీసుకున్నారని ప్రశంసించారు. గజ్వేల్ ప్రజలు అదృష్టవంతులన్నారు. నాలుగేళ్లలోనే ఆ ప్రాంతం దూపురేఖలే మారిపోయాయని చెప్పారు. గజ్వేల్‌కు నిధుల వరద పారుతోందన్నారు. సాగునీటి ప్రాజెక్టులు కూడా పూర్తి కావస్తున్నాయని, కోటి ఎకరాల మాగాణి కావాలన్న కేసిఆర్ స్వప్నం త్వరలోనే సాకరమవుతోందనే విశ్వాసం తనకు ఉందని చెప్పారు. వంటేరు ప్రతాప్‌రెడ్డి చేరికతో గజ్వేల్‌లో టిఆర్ఎస్ ఎదురులేని రాజకీయ శక్తిగా ఎదుగుతుందన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ట్రక్కు గుర్తు టిఆర్ఎస్ ఓట్లకు గండికొట్టిందన్నారు. టిఆర్ఎస్‌పై ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని తాము నిలబెట్టుకుంటామని, పార్లమెంటు ఎన్నికల్లోనూ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలే పునరావృతం కావాలని కేటిఆర్ ఆకాంక్షించారు.

ఢిల్లీలో నిర్ణయాత్మక శక్తిగా టిఆర్ఎస్: కెటిఆర్

పార్లమెంటు ఎన్నికల్లో 16 స్థానాల్లో టిఆర్ఎస్ గెలుచుకోవాలని కేటిఆర్ కోరారు. ఏ రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీ ఒంటరిగా పోటీచేసే పరిస్థితి లేదన్నారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో చత్తీస్‌గఢ్‌లో మాత్రమే కాంగ్రెస్‌కు ఆధిక్యం వచ్చిందని చెప్పారు. బిజెపి..భారత్ బిల్డప్ పార్టీగా మారిందని ఆయన ఎద్దేవా చేశారు. ప్రధాని, కేంద్రమంత్రులు వచ్చి తెలంగాణలో ప్రచారం చేసినా..ప్రజలు నమ్మలేదన్నారు. ప్రాంతీయ పార్టీలను ఏకం చేసి ఫెడరల్ ఫ్రంట్ కోసం ప్రయత్నిస్తున్నామన్నారు. వచ్చే ఎన్నికల్లో జాతీయ పార్టీలకు ఆధిక్యం వచ్చే పరిస్థితి లేదని, కాంగ్రెస్, బిజెపితో పొత్తు లేదని ఎస్పీ,బిఎస్పీ ప్రకటించాయని కేటిఆర్ గుర్తు చేశారు. వైఎస్సార్సీ కాంగ్రెస్ కూడా కాంగ్రెస్, బిజెపిలకు దూరంగా ఉండాలని యోచిస్తోందని కేటిఆర్ తెలిపారు. ప్రాంతీయ పార్టీలు ఏకమై ఢిల్లీని శాసించే స్థాయికి ఎదగాలన్నారు. ఢిల్లీలో నిర్ణయాత్మక శక్తిగా టిఆర్ఎస్ మారనుందన్నారు. కాంగ్రెస్‌తో 30 ఏళ్ల వైరాన్ని చంద్రబాబు మరిచిపోలేదా? అని కేటిఆర్ ప్రశ్నిస్తూ..తాము జగన్ పార్టీతో మాట్లాడితే తప్పా? అని నిలదీశారు. సమాఖ్య స్ఫూర్తిని చాటేందుకే కేసిఆర్ ఫెడరల్ ఫ్రంట్ ప్రయత్నాలు కొనసాగిస్తున్నారని కేటిఆర్ ఈసందర్భంగా స్పష్టం చేశారు. చంద్రబాబు తన అసమర్థతను ఇతరుల మీద నెడుతున్నారని ఆక్షేపించారు. ప్రాంతాలు విడిపోయినా..అన్నదమ్ముల్లా కలిసే ఉంటామని తాము చెప్పామని గుర్తుచేశారు. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో ఎందరో సీమాంధ్ర ప్రజలు టిఆర్ఎస్‌కు ఓటు వేశారని కేటిఆర్ వెల్లడించారు.

గొప్పనటుడుగా ప్రజలకు దగ్గరైన వ్యక్తి ఎన్టీఆర్: రోశయ్య



ఎన్టీఆర్ సేవా, లలితకళా పురస్కార గ్రహీతలతో రోశయ్య, రమణాచారి, రాజారెడ్డి, తమ్మారెడ్డి, లక్ష్మీపార్వతి తదితరులు

రవీంద్రభారతి, జనవరి 18, ప్రభాతవార్త : ఎన్టీ రామారావు రాజకీయ నాయకుడుగానే కాకుండా ముందుగా గొప్ప సినీనటుడు, అద్భుతమైన అనేక పాత్రలు పోషించి ఆ పాత్రకే వన్నెతెచ్చి, తద్వారా యావత్ ప్రజలకు దగ్గరయ్యారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పూర్వ ముఖ్యమంత్రి, తమిళనాడు రాష్ట్ర పుర్వ గవర్నర్ డా. కొణిజేటి రోశయ్య అన్నారు. ఆయన మనకు దూరమై 23ఏళ్లు గడిచిపోయినా ఆయన్ను గుర్తు చేసుకొనేందుకు లక్ష్మీపార్వతి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటుచేసి, ఆయారంగాల్లో విశేషులైన వారిని పురస్కారాలతో సత్కరించి గౌరవించుకోవడం గొప్ప విషయమని ఆమె చేస్తున్న సేవలను కొనియాడారు. నందమూరి తారక రామారావు 23వ వర్ధంతిని పురస్కరించుకొని శుక్రవారం రాత్రి రవీంద్రభారతి ప్రధాన మందిరంలో ఎన్.టి.ఆర్ సేవా పురస్కారాలు, లలితకళా పురస్కారాల ప్రదానోత్సవం వైభవోపేతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పూర్వ ముఖ్యమంత్రి, తమిళనాడు రాష్ట్ర పుర్వ గవర్నర్ డా. కొణి జేటి రోశయ్య ముఖ్యఅతిథిగా, విశిష్ట అతిథిగా డా. డి.రాజారెడ్డి, గౌరవ అతిథిగా తమ్మారెడ్డి భరద్వాజ తదితరులు పాల్గొన్నారు. ముందుగా సభకు ఎన్.టి.ఆర్ విజ్ఞాన్ ట్రస్ట్ ఛైర్‌పర్సన్ డా. ఎన్.లక్ష్మీపార్వతి స్వాగతోపన్యాసంచేస్తూ ఆ మహానటుడు, మహోన్నతవ్యక్తి అని, ఆయన పేరున ట్రస్ట్‌నుపెట్టి ప్రతీ సంవత్సరం మే 28న ఆయన జయంతి రోజు జాతీయస్థాయిలో కేంద్ర సాహిత్య అకాడమీ ద్వారా గుర్తింపు పొందిన భారతీయ భాషలన్నింటిలోని సాహితీవేత్తలకు సాహిత్య పురస్కారాన్ని ఇప్పటివరకు 16మందికి ఇచ్చామన్నారు. అనంతరం అతిథుల చేతులమీదుగా ప్రముఖ వైద్యులు డా. బి.ఎన్.ప్రసాద్, డా. సిహెచ్.మోహన్ వంశీ, డా. బి.చంద్ర కాంతారావులను ఘనంగా సత్కరింపజేసి ఎన్.టి.ఆర్ సేవా పురస్కారాలను, ప్రముఖ రచయిత్రి డా.ముక్తేవి భారతి, ప్రముఖ గాయనీమణి డి.సురేఖామూర్తిలను ఘనంగా సత్కరించి ఎన్.టి.ఆర్ లలితకళా పురస్కారాలను ప్రదానం చేశారు.

తెలంగాణలో దిగజారిన విద్యా ప్రమాణాలు

సామర్థ్యాన్ని పెంచడంలో విద్యాశాఖ విఫలం

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 18, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో నానాటికి విద్యా ప్రమాణాలు దిగజారి పోతూ భవిషత్తులో ఎదురైయ్యే పరినామాలపై విద్యావేత్తలు ఆందోళనలు వ్యక్తం చేస్తున్నారు. విద్యా సామర్థ్యాలను అందించడం ప్రభుత్వాల చట్టబద్ధత బాధ్యతగా గుర్తించిన్నప్పుడే విశ్లేషన్మాతకమైన, గుణాత్మకమైన విద్యాభోదన జరుగుతుందని వారు సూచిస్తున్నారు. 2018 సం.రంలో పాఠశాలల విద్యార్థులపై జరిపిన సర్వేలు ఈ నిజాలు తేల్చి చెప్పాయి. ప్రతి సంవత్సరం చేస్తున్న సర్వేలో జాతీయ స్థాయిలో మానవ వనరుల అభివృద్ధి, మంత్రిత్వ శాఖ రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించే సర్వేలు వెలువరించడం ఒకటే కావడం ఆందోళన కల్గించే అంశమని విద్యాసామర్థ్యాల సాధన ఉద్యమ సమితి, బాలల హక్కుల పరిరక్షణ వేధిక సభ్యులు వెంకట్‌రావు, అనంత్రాంలు, వెంకటయ్య, రహీంలు ఆందోళన వ్యక్తం చేశారు. 2018 సం.రంలో నిర్వహించిన తాజా సర్వేలు 8వ తరగతి చదువుతున్న ప్రతి నలుగురిలో ఒకరికి రెండవ తరగతి స్థాయికి సంబంధించిన పదాలు చదవడం రాదని ప్రతి ఇద్దరిలో ఒకరికి గణిత భాగహారాలు, కూడికలు, తీసివేతలు చేయడం రాదని గత సంవత్సరంతోపాటు ఈ సంవత్సరం కుడా అసలు నివేధికను వెల్లడించడం విడ్డూరమన్నారు. ప్రభుత్వం విద్యా కోసం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్న పిల్లల విద్యాసామర్థ్యాలకు నిర్ధేశించిన తరగతి వారి సామర్థ్యాలకు పోంతన లేకుండా ఉన్నట్లు తేలింది. విద్యాశాఖలో జవాబుదారి తనం లేకుండా మొక్కుబడిగా నడుపడం విద్యా శాఖది బాధ్యతరహితమేనని కితాబునిచ్చారు.

మినరల్ ఫండ్ సద్వినియోగంలో వికారాబాద్ జిల్లా దేశానికే ఆదర్శం

ఢిల్లీ వేదికపై మన్ననలు పొందిన డిఆర్‌డిఎ పిడి జాన్సన్



ఖనిజ వనరుల శాఖ అధికారుల నుండి ప్రసంశలందుకుంటున్న డిఆర్‌డిఎ పిడి జాన్సాన్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 18, ప్రభాతవార్త: కేంద్ర ఖనిజ వనరుల శాఖ ద్వారా విడుదల య్యే మినరల్ ఫండ్ కెటాయించి జరిగిన అభివృద్ధి కార్యక్రమాలపై శనివారం న్యూఢిల్లీలో ఒక రోజు వర్క్‌షాప్ నిర్వహించారు. భారతదేశంలోనే అన్ని రాష్ట్రాల పరుధుల్లోని 93 జిల్లాలను ఈ వర్క్‌షాపుకు ఎంపిక కాబడ్డాయి. ఈ జిల్లాల నుండి వచ్చిన అధికారులు మినరల్ ఫండ్ వినియోగించి జరిగిన అభివృద్ధి కార్యక్రమంపై సమీక్ష నిర్వహించారు. వాటిలో నుండి ఉత్తమమైన పది జిల్లాలను ఎంపిక చేశారు. ఈ పది జిల్లాలకు చెందిన జిల్లా కలెక్టర్‌లు హాజరై మినరల్ ఫండ్ ద్వారా జరిగిన అభివృద్ధి పై ఫవర్ పాయింట్ ప్రజెంటేషన్ కేంద్ర ఖనిజ వనరుల శాఖ తో పాటు సంబంధిత అధికారుల ముందు ప్రదర్శించవల్సింది ఉంటుంది. వికారాబాద్ జిల్లా నుండి హాజరు కావల్సిన కలెక్టర్ సయ్యద్ ఉమర్ జలీల్, స్థానిక సంస్థల (సర్పంచుల) ఎన్నికలు కొనసాగు తున్నందున కలెక్టర్ హాజరు కాలేకపోయారు. ఆయన స్థానంలో జిల్లా డిఆర్‌డిఎ పిడి జాన్సాన్‌తో పాటు డిఆర్‌ఓ రవి, సహాయ సంచాలకులు గనులు, భూగర్భవనరుల శాఖ అధికారులను ఈ వర్క్‌షాపులో పాల్గొనేందుకు పంపిం చారు. దేశ స్థాయిలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రం నుండి వికారాబాద్ జిల్లా అధికారులు ఇచ్చిన పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ కేంద్ర ఖనిజ వనరుల శాఖ (పిఎం కెకెకెవై) అధికారులు ఎపి షిండే సింపోయిసంహాల్ నందు అధికారుల వివరణ తీరును యవత్‌దేశ స్థాయిలో పాల్గొ న్న అధికారులంతా మంత్రముగ్ధులై వారిచ్చిన ప్రదర్శన అందరిని ఆకట్టుకుని అభినందనలు పొందడం రాష్ట్రానికే గర్వ కారణమని వికారాబాద్‌జిల్లా యంత్రాంగం ప్రకటించింది.

ఎసిబి వలలో కోదాడ పట్టణ ఎస్ఐ

కోదాడ టౌన్, జనవరి 18, ప్రభాతవార్త: వాహనాలను స్వాధీనపర్చేందుకు పట్టణ ఎస్ఐ టి. మల్లేష్ రూ. 1,90,000 నగదును తీసుకుంటుండగా ఎసిబి అధికారులు శుక్రవారం సూర్యాపేట జిల్లా కోదాడలో పట్టుకున్నారు. విజయవాడకు చెందిన వెంకటేశ్వరరావుకు కేసులలో ఉన్న లారీలను కోర్టు ఉత్తర్వుల మేరకు స్వాధీనపర్చేందుకు ఈ నగదునుఎస్ఐ డిమాండ్ చేశారు. శుక్రవారం నగదును టిఎస్ 29 బి 0006 కారులో తీసుకెళ్తుండగా ఎసిబి అధికారులు వెంటాడి నగదును స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఐ మల్లేష్‌ను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. పూర్తి సమాచారం అందించేందుకు ఎసిబి అధికారులు నిరాకరించారు.

మార్చి చివరినాటికి ఉద్యానవర్సిటీ సిద్ధం కావాలి

వ్యవసాయ శాఖ ముఖ్యకార్యదర్శి పార్థసారథి

హైదరాబాద్, జనవరి 18, ప్రభాతవార్త: ములుగులో ప్రతిపాదించిన కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం ప్రధాన పనులన్నింటినీ మార్చి నెలలోగా పూర్తి చేయాలని వ్యవసాయ సహకార శాఖ ముఖ్య కార్యదర్శి సి.పార్థసారథి ఆ శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు. ఈమేరకు శుక్రవారం ఆయన విశ్వవిద్యాలయం ప్రధాన పనులపై ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎట్టి పరిస్థితుల్లోనూ మార్చి లోగా భవనాలను పూర్తి చేసి మార్చి నెల చివరి నాటికి అప్పగించాలని ఇంజనీర్లను ఆదేశించారు. ఈ లోపు పరిపాలనా భవనం, కళాశాలలో నూతనంగా నిర్మించిన లా ్యండ్‌స్కేప్ ప్రణాళికను పూర్తి చేయాలని చెప్పారు. ప్రయోగశాలలు అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో ఉండేలా చూసేందుకు వర్సిటీ నిపుణులు, అధికారులు, శాస్త్రవేత్తలతో సంయుక్త కమిటీని ఏర్పాటు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం చేపడుతున్న వ్యవసాయ ఉద్యాన పథకాలకు పరిశోధనాత్మక మేథోమథనంతో శాస్త్రీయ సలహాలు అందించాలని శాస్త్రవేత్తలను కోరారు. రాష్ట్ర స్థాయిని ప్రతి సాగుభూమిలో అత్యంత అనుమైన పంటల సాగుకు కాలనీల ఏర్పాటుకు సర్వే చేయాలని దీంతో సాగు పెట్టుబడి ఖర్చులు తగ్గి రైతులకు పంట సాగు లాభదాయకం అవుతుందన్నారు. ఉద్యాన విశ్వవిద్యాలయం రూపొందించిన వార్షిక కేలండర్-2019ను పార్థసారథి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ విస్తరణ సంచాలకులు డా.ఎం.విజయడాక్టర్ భగవాన్, రవీందర్‌రెడ్డి, కిరణ్ పాల్గొన్నారు.

మోడీ సుప్రీం తీర్పును విమర్శించడం జాతిని అవమానించడమే: గూడూరు

హైదరాబాద్, జనవరి 18, ప్రభాతవార్త: శబరిమలలో మహిళలకు దర్శనం విషయంపై ప్రధాని మోదీ కేరళ ప్రభుత్వంపై చేసిన విమర్శలు యావత్ దేశాన్నే అవమానపరిచేలా ఉన్నాయని టీ కాంగ్రెస్ కోశాధికారి గూడూరు నారాయణరెడ్డి అన్నారు. గతంలో ఆర్ఎస్ఎస్ ప్రచారక్‌గా పనిచేసిన మోదీ ప్రధాని అయ్యాక కూడా ఆ ప్రభావం నుంచి బయటికి రాకపోవడం విచారకరమని వ్యాఖ్యానించారు. ఈమేరకు శుక్రవారం ఆయన ఇక్కడ మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో కేరళలోని ఎల్‌డీఎఫ్ ప్రభుత్వంపై మోడీ చేసిన విమర్శలను తీవ్రంగా ఖండించారు. కేరళలోని సీపీఐ (ఎం) ప్రభుత్వం భక్తుల ఆధ్యాత్మిక, మతపరమైన మనోభావాలను గౌరవించడం లేదని చేసిన ఆరోపణలు తీవ్ర అభ్యంతరకరంగా ఉన్నాయని పేర్కొన్నారు. శబరిమలలో మహిళలకు దర్శనాన్ని అనుమతించే విషయంలో సుప్రీం కోర్టు తీర్పును కేరళ ప్రభుత్వం తూ.చ.తప్పకుండా పాటిస్తున్నదనీ, ప్రధాని మోడీ, బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగ విలువల పట్ల ఏనాడూ గౌరవంగా వ్యవహరించలేదనీ, పైగా రాజ్యాంగాన్ని పాటించే వారిని టార్గెట్ చేయడం సిగ్గు చేటని పేర్కొన్నారు. భారత రాజ్యాంగాన్ని గౌరవిస్తానని ప్రధానిగా మోడీ ప్రమాణం చేసిన విషయాన్ని గుర్తుచేస్తూ ఆయన కేరళ ప్రభుత్వాన్ని విమర్శించడం దేశంలోని అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీం కోర్టును, రాజ్యాంగాన్ని ధిక్కరించడమేనని పేర్కొన్నారు. శబరిమల విషయంలో సుప్రీం కోర్టు తీర్పును గౌరవించడం కేరళ ప్రభుత్వం చేసిన తప్పా అని ప్రశ్నించారు. ఇదే విషయాన్ని ప్రధాని మోడీ దేశ ప్రజలకు చెప్పదలిచారా అని ఎద్దేవా చేశారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా 13 ఏళ్లు, దేశ ప్రధానిగా దాదాపు ఐదేళ్లు పనిచేసిన మోడీకి పార్టీకి, ప్రభుత్వానికి మధ్య తేడా తెలియకపోవడం విచారకరమని పేర్కొన్నారు. శబరిమల విషయంలో ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలను సుప్రీం కోర్టు సుమోటోగా తీసుకుని ఆయనపై కేసు నమోదు చేయాలని గూడూరు నారాయణరెడ్డి అన్నారు.

ఆస్ట్రేలియా గడ్డపై ఘన విజయం

ఓ పటిష్ట జట్టుపై విదేశాల్లో టీమిండియా అన్ని సిరీసుల్లోనూ కోహ్లి నాయకత్వంలోనే అందుకోవడం అద్భుతం. మెల్‌బోర్న్ వేదికగా ఆస్ట్రేలియాతో శుక్రవారం జరిగిన నిర్ణయాత్మక ఆఖరి వన్డే సాదా సీదాగా ఏమి సాగలేదు. పిచ్ మందకొడిగా ఉండటంతో పరుగులు చేయడం కష్టమైంది. ఆస్ట్రేలియా గడ్డపై 72ఏళ్ల నిరీక్షణ తర్వాత టెస్టు సిరీస్ గెలిచిన టీమిండియా...తాజాగా వన్డే సిరీస్‌లోనూ ఘన విజయం సాధించింది.చివరి ఐదు ఓవర్లలో భారత్ 44 పరుగులు చేయాల్సి ఉండగా కేదార్ జాదవ్ సమయోచితంగా వరుస బౌండరీలు సాధించి అర్ధశతకం అందుకున్నాడు. సమీకరణం చివరి 12 బంతుల్లో 14 పరుగులుగా మారడంతో భారత్ విజయం ఖాయమైంది.



సిరీస్ వశం...



వరుసగా మూడు అర్ధశతకాలు బాదిన ధోని

మెల్‌బోర్న్: ఆస్ట్రేలియా గడ్డపై 72ఏళ్ల నిరీక్షణ తర్వాత టెస్టు సిరీస్ గెలిచిన టీమిండియా...తాజాగా వన్డే సిరీస్‌లోనూ ఘన విజయం సాధించింది.తొలుత 1-1తో టీ20 సిరీస్ సమం. తర్వాత 2-1తో టెస్టు సిరీస్ కైవసం. ఇప్పుడు 2-1తో వన్డే సిరీస్ భారత్ సొంతం. ఓ పటిష్ట జట్టుపై విదేశాల్లో టీమిండియా అన్ని సిరీసుల్లోనూ కోహ్లి నాయకత్వంలోనే అందుకోవడం అద్భుతం. మెల్‌బోర్న్ వేదికగా ఆస్ట్రేలియాతో శుక్రవారం జరిగిన నిర్ణయాత్మక ఆఖరి వన్డే సాదా సీదాగా ఏమి సాగలేదు. పిచ్ మందకొడిగా ఉండటంతో పరుగులు చేయడం కష్టమైంది. తొలుత మణికట్టు మాంత్రికుడు యుజువేంద్ర చాహల్ 6/42 చెలరేగడంతో ఆసీస్ 48.4ఓవర్లకు 230 పరుగులు చేసింది. ఛేదనలో మహేంద్ర సింగ్ ధోని (114బంతుల్లో 6ఫోర్లతో 87), కేదార్ జాదవ్ (57 బంతుల్లో 7ఫోర్లతో 61నాటౌట్) అజేయ అర్ధశతకాలు బాదడంతో 231 పరుగుల లక్ష్యాన్ని భారత్ మరో 4బంతులు మిగిలి ఉండగానే 234/3తో అలవోకగా ఛేదించేసింది. వీరు నాటులో వికెట్‌కు 116బంతుల్లో 121 పరుగుల భాగస్వామ్యం అందించారు. విరాట్ కోహ్లి (62బంతుల్లో 3ఫోర్లతో 46) సమయోచిత ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్నాడు. దీంతో...మూడు వన్డేల సిరీస్‌ని 2-1తో చేజిక్కించుకున్న కోహ్లిసేన సగర్వంగా కంగారుల గడ్డపై పర్యటనని ముగించింది.



ఆస్ట్రేలియా బ్యాటింగ్ సాగిందిలా....


టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసి ఆస్ట్రేలియా జట్టు...స్పిన్నర్ చాహల్ (6/42)దెబ్బకి 230 పరుగులకే కుప్పకూలిపోయింది. ఆ జట్టులో పీటర్ హ్యాండ్స్‌కబ్ (63బంతుల్లో 2ఫోర్లతో 58) మాత్రమే అర్ధశతకంతో ఫర్వాలేదనిపించాడు. రెండో వన్డేలో శతకం సాధించిన షాన్ మార్ష్ (54బంతుల్లో 3ఫోర్లతో 39)తో పాటు...కీలకమైన ఉస్మాన్ ఖవజా (51బంతుల్లో 2ఫోర్లతో 34), స్టాయినిస్ (20బంతుల్లో ఒక ఫోర్‌తో 10)వికెట్లు పడగొట్టిన చాహల్...ఆ జట్టుని ఏ దశలోనూ కోలుకోని వ్వలేదు. ఆఖర్లో మాక్స్‌వెల్ (19బంతుల్లో 5ఫోర్లతో 26),రిచర్డ్‌సన్ (16), ఆడమ్ జంపా (8), స్టాన్‌లేక్ (0)క్రీజులో నిలిచేందుకు విశ్వప్రయత్నం చేసినా...చాహల్‌తో పాటు భారత్ బౌలర్లు వారిని కుదురుకోనివ్వలేదు. దీంతో... ఆస్ట్రేలియా జట్టు 48.4ఓవర్లలోనే 230 పరుగులకే చేతులెత్తేసింది. గత రెండు వన్డేల్లోనూ కుల్దీప్ యాదవ్ ఆడటంతో చాహల్‌కి తుది జట్టులో అవకాశం దక్కలేదు.

ధోని సమయోచిత బ్యాటింగ్

మందకొడి పిచ్‌పై టీమిండియా ఛేదనలో శుభారంభం దక్కలేదు. ఓపెనర్ రోహిత్ శర్మ (17బంతుల్లో ఒకఫోర్‌తో 9) జట్టు స్కోరు 15వద్దే వెనుదిరిగాడు. సిడిల్ వేసిన 5.6వ బంతికి షాన్ మార్ష్‌కు క్యాచ్ ఇచ్చాడు. అప్పుడు క్రీజులోకి వచ్చిన భారత సారథి విరాట్ కోహ్లి అద్భుతమైన ప్రతిభ కనబరిచాడు. ఆచితూచి ఆడాడు. ఆసీస్ పేసర్లు రిచర్డ్‌సన్, స్టాన్‌లేక్ బంతుల్ని చక్కగా ఆడుకున్నాడు. వారికి తోడైన స్పిన్నర్ జంపా బౌలింగ్‌లోనూ ఒక్కో పరుగు సాధించాడు. జట్టు స్కోరు 59 వద్ద ధావన్ (46బంతుల్లో 23)ను స్టాయినిస్ ఔట్ చేయడంతో ధోని క్రీజులోకి వచ్చాడు. ధోని, కోహ్లి మూడో వికెట్‌కు 54 పరుగుల భాగస్వామ్యం అందించారు. అర్ధశతకానికి చేరువైన విరాట్‌ను 30 ఓవర్ చివరి బంతికే రిచర్డ్‌సన్ పెవిలియన్ పంపించాడు. అప్పటికి జట్టు స్కోరు 113. విరాట్ నిష్క్రమణతో క్రీజులోకి వచ్చిన కేదార్ జాదవ్ తొలుత పరుగులు చేసేందుకు కష్టపడ్డాడు. ఒక్కో పరుగు సాధించాడు. నిలదొక్కుకున్న తర్వాత బౌండరీలు బాదేశాడు. అప్పటికే క్రీజులో పాతుకుపోయిన మహేంద్రసింగ్ ధోని అర్ధశతకానికి చేరువయ్యాడు. చేయాల్సిన పరుగులు ఎక్కువ లేకపోవడంతో కఠినంగా వస్తున్న బంతుల్ని డిఫెండ్ చేశాడు. అనవసర షాట్లకు ప్రయత్నించలేదు. ఈ క్రమంలో జాదవ్, ధోని చెత్త బంతుల్ని వేటాడి బౌండరీకి తరలించారు. డ్రింక్స్ బ్రేక్ తర్వాత మహీ అర్ధశతకం సాధించాడు. చివరి ఐదు ఓవర్లలో భారత్ 44 పరుగులు చేయాల్సి ఉండగా కేదార్ జాదవ్ సమయోచితంగా వరుస బౌండరీలు సాధించి అర్ధశతకం అందుకున్నాడు. సమీకరణం చివరి 12 బంతుల్లో 14 పరుగులుగా మారడంతో భారత్ విజయం ఖాయమైంది. స్టాయినిస్ వేసిన 49 ఓవర్‌లో 13 పరుగులు వచ్చాయి. 49.2వ బంతికి జాదవ్ బౌండరీ సాధించి విజయం అందించారు.మూడో వికెట్‌కి విరాట్ కోహ్లి (62బంతుల్లో 3ఫోర్లతో 46)తో కలిసి 54 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పిన మహేంద్రసింగ్ ధోని ఆఖర్లో కేదార్ జాదవ్‌తో కలిసి అజేయంగా 121 పరుగుల భాగస్వామ్యంతో భారత్‌ని గెలిపించాడు. చాహల్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అందుకోగా... సిరీస్‌లో జరిగిన మూడు వన్డేల్లోనూ అర్ధశతకాలు సాధించిన ధోనికి 'మ్యాన్ ఆఫ్ ద సిరీస్' అవార్డు దక్కింది.

ఆసీస్ గడ్డపై అరుదైన ఘనత

మెల్‌బోర్న్: టీమిండియా సీనియర్ క్రికెటర్ మహేంద్రసింగ్ ధోని ఆస్ట్రేలియా గడ్డపై అరుదైన ఘనతను సొంతం చేసుకున్నాడు. మెల్‌బోర్న్ వేదికగా జరిగిన సిరీస్ నిర్ణయాత్మక మ్యాచ్‌లో ధోని (114బంతుల్లో 87నాటౌట్) అర్ధ సెంచరీ సాధించి భారత విజయంలో కీలక పాత్ర పోషించిన విషయం తెలిసిందే. ఈ మ్యాచ్‌తో అంతర్జాతీయ వన్డేలో ఆసీస్ గడ్డపై వెయ్యి పరుగులు పూర్తి చేసుకున్న నాలుగో భారత బ్యాట్స్‌మెన్‌గా ధోని గుర్తింపు పొందాడు. 34 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద ధోని ఈ ఫీట్‌ను అందుకున్నాడు. తద్వారా ఈ ఘనతను అందుకున్న సచిన్ టెండూల్కర్, విరాట్ కోహ్లి, రోహిత్ శర్మల సరసన చేరాడు. శిఖర్ ధావన్ వికెట్ అనంతరం క్రీజులోకి వచ్చిన ధోనికి తొలి బంతికే వెనుదిరగాల్సి ఉన్నా...అదృష్టం కలిసొచ్చింది. ధోని ఇచ్చిన సునాయాస క్యాచ్‌ను మ్యాక్స్‌వెల్ జారవిడిచాడు. ఈ అవకాశాన్ని అందిపుచ్చుకున్న ధోని...ప్రశాంతంగా ఓ లెక్కప్రకారం ఆడుతూ భారత్‌కు విజయాన్నందించాడు. అయితే ధోని మరొక లైఫ్ కూడా లభించింది. సిడిల్ వేసిన 39ఓవర్ నాలుగో బంతి ధోని బ్యాట్‌కు ఎడ్జ్ కీపర్ అలెక్స్ క్యారీ చేతిలో పడింది. కానీ ఆసీస్ ఫీల్డర్లు పెద్దగా అప్పీల్ చేయకపోవడంతో ధోని బతికిపోయాడు. మ్యాక్స్‌వెల్ ఒక్కడూ అప్పీల్ చేసినా...అంపైర్ పట్టించుకోలేదు. అయితే టివి రిప్లేలో మాత్రం బంతి బ్యాట్‌కు తగిలినట్లు కనిపించింది. ఏది ఏమైనప్పటికీ ఈ సిరీస్‌తో ధోని గాడినపడ్డాడు. కీలక సందర్భాల్లో రాణించి భారత్ సిరీస్ నెగ్గడంలో కీలకపాత్ర పోషించడంతో ధోనికి మ్యాన్ ఆఫ్ ద సిరీస్ లభించింది. ఇక 2011 అనంతరం ధోని ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా నిలవడం ఇది తొలిసారి కావడం గమనార్హం. ఈ సిరీస్‌కు ముందు నిలకడలేమి ఆటతో తీవ్ర విమర్శలు ఎదుర్కొన్న ఈ మాజీ కెప్టెన్. ఈ సిరీస్‌లో రాణించడం, ప్లేయర్ ఆఫ్‌ది సిరీస్‌గా నిలవడంతో అతని అభిమానులు పట్టరాని సంతోషంలో మునిగితేలుతున్నారు.



కఠిన చర్యలు తప్పవు

వన్డే ప్రపంచకప్ టికెట్ విక్రయాలపై ఐసిసి...

లండన్: ఇంగ్లాండ్ వేదికగా ఈ ఏడాది మే 30 నుంచి ఐసిసి వన్డే ప్రపంచకప జరగనున్న సంగతి తెలిసిందే. ఈ ప్రపంచకప్ కోసం అమ్మకానికి పెట్టిన టిక్కెట్లన్నీ ఇప్పటికే అమ్ముడుపోయాయి. ఈ టోర్నీ కోసం క్రికెట్ అభిమానులు ఎంతో ఆతృతగా ఎదురుచూస్తున్నారు. ఈ టోర్నీ కోసం ఐసిసి అన్ని ఏర్పాట్లు సిద్దం చేస్తోంది. ఈ నేపథ్యంలో థర్డ్ పార్టీ టికెట్ అమ్మేవాళ్లపై కఠిన చర్యలు తీసుకునేందుకు ఐసిసి సిద్ధమైంది. వన్డే ప్రపంచకప్‌కి సంబంధించి ఇష్టమొచ్చినంత రీతిలో టిక్కెట్ ధరలు పెంచి విక్రయించే వారిపై నిఘా పెట్టిన ఐసిసి టికెట్ అమ్మకాలకు కచ్చితమైన రేటును నిర్ధారించే ప్లాట్‌ఫాంని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది. "అక్రమంగా టిక్కెట్లు అమ్మేవాళ్లపై దృష్టిసారించాం. దీనిపై కఠిన చర్యలు తీసుకుంటాం. టిక్కెట్లు అమ్మే థర్డ్ పార్టీ వ్యక్తుల నుంచి దూరంగా ఉండాలని అభిమానులను కోరుతున్నాం. అటువంటి వ్యక్తుల నుంచి టిక్కెట్లు కొనుగోలు చేస్తే...మీకు చాలా నష్టం జరుగుతుంది. అవి నిజమైన టిక్కెట్లు కాకుంటే...మీకు స్టేడియంలో ప్రవేశం ఉండదు" ఐసిసి ఒక ప్రకటనలో పేర్కొంది. టిక్కెట్ కొనుగోలు చేసిన అభిమానులు మ్యాచ్‌కు వెళ్లలేక, వాటిని తిరిగి విక్రయించాలనుకుంటే...దానిని ఐసిసి ప్లాట్‌ఫాం ద్వారానే చేయాలని ఐసిసి స్పష్టం చేసింది. ఇందుకోసం టిక్కెట్ మాస్టర్ అనే సంస్థ ఈ ఫ్లాట్‌ఫాంని రూపొందించిందని ఐసిసి తెలిపింది. దీనిని త్వరలో ప్రారంబిస్తున్నట్లు ఐసిసి ఒక ప్రకటనలో పేర్కొంది.

జట్టుకోసం ఏఆర్డర్‌లోనైనా ఆడతా : ధోని

మెల్‌బోర్న్: భారత జట్టు అవసరాలకి అనుగుణంగా ఏ స్థానంలోనైనా బ్యాటింగ్ చేసేందుకు తాను సిద్దమేనని మాజీ కెప్టెన్ మహేంద్రసింగ్ ధోని స్పష్టం చేశాడు. ఆస్ట్రేలియాతో శుక్రవారం ముగిసిన మూడువన్డేల సిరీస్‌లో హాట్రిక్ అర్ధసెంచరీలు బాదిన ధోని...193 పరుగులతో టాప్



స్కోరర్‌గా నిలిచాడు. తొలి వన్డేలో అర్ధశతకం సాధించిన తర్వాత ధోని ఔటవగా...భారత్ జట్టు ఓడిపోయింది. కానీ...తర్వాత రెండు వన్డేల్లోనూ ఆఖరి ఓవర్ వరకు క్రీజులో నిలిచిన ధోని అజేయ అర్ధశతకాలతో భారత్‌ని గెలిపించాడు. దీంతో....అతనికి మ్యాన్ ఆఫ్ ద సిరీస్ దక్కింది. మ్యాచ్ అనంతరం ధక్షని మాట్లాడుతూ బ్యాటింగ్ ఆర్డర్‌లో ఏస్థానంలోనైనా నేను సంతోషంగా బ్యాటింగ్ చేస్తాను. దాదాపు 14ఏళ్లు క్రికెట్ ఆడిన తర్వాత...ఇప్పుడు నేను ఆరోస్థానంలో బ్యాటింగ్ చేయనని చెప్పలేను కదా..? జట్టు అవసరాలకి అనుగుణంగా బ్యాటింగ్ స్థానాన్ని మార్చుకోవడానికి నేను సిద్ధమేనని వెల్లడించాడు. తొలి రెండు వన్డేల్లోనూ ఐదో స్థానంలో బ్యాటింగ్ చేసిన ధోని...శుక్రవారం జరిగిన వన్డేలో అంబటి రాయుడిపై వేటు పడటంతో నాలుగో స్థానంలో బ్యాటింగ్‌కు దిగాడు.

కోహ్లి లాంటి కెప్టెన్ టీమిండియాకు అవసరం



న్యూఢిల్లీ: విరాట్ కోహ్లి లాంటి కెప్టెన్ టీమిండియాకు అవసరమని టీమిండియా మాజీ క్రికెటర్ కృష్ణమాచారి శ్రీకాంత్ అన్నారు. ఓ వెబ్‌సైట్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో కృష్ణమాచారి శ్రీకాంత్ మాట్లాడుతూ కోహ్లిపై ప్రశంసల వర్షం కురిపించాడు. ఇప్పుడు భారత్ 300పైచిలుకు లక్ష్యాన్ని ఛేధిస్తోందంటే జట్టు విరాట్ కోహ్లిపై ఆదారపడుతుందని అర్ధం. గణాంకాల గురించి మాట్లాడితే విరాట్‌కోహ్లి ఛేదనలో 24 సెంచరీలు చేయగా అందులో 21 సార్లు భారత్ గెలిచింది. దూకుడు, బాధ్యత అద్భుత మేలిమి కలయిక విరాట్ కోహ్లి అని అన్నారు.

భారత క్రికెట్ చరిత్రలో అనితర సాధ్యుడు

న్యూఢిల్లీ: టీమిండియా ఆస్ట్రేలియాలో పలుమార్లు పర్యటించింది. దిగ్గజ కెప్టెన్లకు సైతం టెస్టు సిరీస్ విజయం సాధ్యం కాలేదు. దూకుడెక్కువ, పొగరుబోతు అతడు. ఆస్ట్రేలియా గడ్డపై ఏం సాధిస్తాడని ఎన్నో విమర్శలు. కానీ ఒకే పర్యటనలో కెప్టెన్ విరాట్ కోహ్లి పలు రికార్డు విజయాలను సుసాధ్యం చేశాడు. తొలుత టెస్టు సిరీస్‌ను అందించిన కోహ్లి, నేడు వన్డే సిరీస్‌ను సైతం కైవసం చేసుకోవడంతో భారత క్రికెట్ చరిత్రలో కోహ్లి పేరు చిరస్థాయిగా నిలిచిపోయింది. ఆస్ట్రేలియా గడ్డపై ఆతిత్య జట్టుపై తొలి టెస్టు సిరీస్, వన్డే సిరీస్ విజయాలు అందించిన టీమిండియా సారథిగా కోహ్లి చరిత్ర సృష్టించాడు. తొలుత ఇటీవల బోర్డర్-గవాస్కర్ నాలుగు టెస్టుల సిరీస్‌ను 2-1తేడాతో సాధించి, ఆస్ట్రేలియా గడ్డపై 72ఏళ్లుగా అందని ద్రాక్షగా మిగిలిన సిరీస్ విజయాన్ని అందించాడు. చివరి టెస్టులో వరుణుడు ఆటంకాలు కలిగించకుంటే 3-1తో భారత్ టెస్టుసిరీస్‌ను సాధించేది. అనంతరం జరిగిన మూడు టీ20ల సిరీస్ 1-1తో టీమిండియా సమం చేసింది.



ఆస్ట్రేలియా గడ్డమీద ఆసీస్‌పై భారత్ తొలి వన్డే సిరీస్ విజయం...

మెల్‌బోర్న్ వేదికగా జరిగిన మూడో వన్డేలో మహేంద్రసింగ్ ధోని (114బంతుల్లో 6ఫోర్లతో 87నాటౌట్), కేదార్ జాదవ్ (57బంతుల్లో 7ఫోర్లతో 61 నాటౌట్) అజేయ అర్ధశతకాలు బాదడంతో 231 పరుగుల లక్ష్యాన్ని భారత్ మరో 4 బంతులు మిగిలి ఉండగానే ఛేదించింది. తద్వారా మూడు వనేడ్ల సిరీస్‌ను 2-1తో కైవసం చేసుకుంది. ఆసీస్ గడ్డపై ఆస్ట్రేలియా జట్టుపై భారత్‌కు ఇదే తొలి ద్వైపాక్షిక వన్డే సిరీస్ విజయం. రెండో ప్రయత్నంలో భారత్ ఈ ఘనత సాధించింది. సిరీస్ ఓటమి అనేది లేకుండా భారత్ తమ పర్యటనను ముగించడం గమనార్హం. తొలిసారి 2016లో ఆసీస్ పర్యటనకు వచ్చిన టీమిండియా ఆ ద్వైపాక్షిక వన్డే సిరీస్‌ను భారత్ 1-4తో ఓడిపోయింది. దీంతో కోహ్లిసేన సాధించిన వన్డే సిరీస్ విజయమే భారత్‌కు ఆసీస్ గడ్డపై ఆ జట్టుపై తొలి వన్డే సిరీస్. దీంతో భారత్‌కు ఆసీస్ గడ్డపై తొలి టెస్టు సిరీస్‌తో పాటు వన్డే సిరీస్ అందించిన కెప్టెన్‌గా కోహ్లిపేరు భారత క్రికెట్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోనుంది.

న్యూజిలాండ్ పర్యటనలో 5వన్డేలు, మూడు టీ20లు

న్యూఢిల్లీ: న్యూజిలాండ్ పర్యటనలో భాగంగా టీమిండియా ఐదు వన్డేలు, మూడు టీ20లు ఆడనుంది. కోహ్లిసేన ఆడే టీ20 మ్యాచ్‌లకు వెల్లింగ్టన్, ఆక్లాండ్, హామిల్టన్‌లలో నిర్వహించనున్నారు. అదే సమయంలో భారత మహిళల జట్టు కూడా న్యూజిలాండ్‌లో పర్యటించనుంది. మహిళల జట్టు మూడు వన్డేలు, మూడు టీ20లలో తలపడనుంది.ఇండియా-ఏ జట్టు కూడా జనవరిలో న్యూజిలాండ్‌లో పర్యటించనుంది. న్యూజిలాండ్-ఏతో 3, 4 రోజుల మ్యాచ్‌లు, మూడు వన్డేలు ఆడనుంది. నాలుగు రోజుల మ్యాచ్‌లను వరుసగా మౌంట్ మౌంగనుయి, సెడాన్ పార్క్, కోబం ఓవల్‌లో నిర్వహించనుండగా...వన్డేలకు బే ఓవల్ ఆతిథ్యం ఇవ్వనుంది.

అమ్మకానికి రాజస్థాన్ రాయల్స్

న్యూఢిల్లీ: ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్)లో రాజస్థాన్ రాయల్స్ ఫ్రాంచైజీ యాజమాన్యం 50శాతం వాటా విక్రయించేందుకు సిద్ధమైంది. ఈ విషయాన్ని లీగ్ పాలక మండలికి, భారత క్రికెట్ నియంత్రణ మండలి (బిసిసిఐ)కి తెలిపింది. ఐపిఎల్ 2019 సీజన్‌కు ముందు జట్టుకు ఆర్థికంగా ఊతం అందించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. రాజస్థాన్ రాయల్స్ ఫ్రాంచైజీకి మనోజ్ బాదలే ప్రిన్సిపల్ ఓనర్. ఈ వాటాల విక్రయం నిజమేనని ఆయన వెల్లడించారు. దీనిని బిసిసిఐ సీనియర్ అధికారి ఒకరు ధృవీకరించారు. అవును, రాజస్థాన్ రాయల్‌స తమ వాటాలో కొంతభాగాన్ని విక్రయించనుంది. ఎక్కువ ధర బిడ్ చేసినవాళ్లకు వాటా దక్కనుంది. దాదాపు 50శాతం వాటా అమ్మబోతున్నారని తెలిపింది. దేశంలోని అతిపెద్ద వ్యాపార సంస్థలు కొనుగోలుకు ఆసక్తిగా ఉన్నాయని అన్నారు. వాటా విక్రయం తెలియగానే పలువురు బడా పారిశ్రామికవేత్తలు కొనుగోలుకు ఆసక్తి కనబరుస్తున్నారు. గతంలో రాయల్స్, చెన్నై సూపర్‌కింగ్స్ రెండేళ్లు నిషేధానికి గురైనప్పుడు రైజింగ్ పూణె సూపర్ జెయింట్స్ జట్టుతో లీగ్‌లో ప్రవేశించిన పారిశ్రామికవేత్త సంజీవ్ గోయెంకా రాజస్థాన్‌లో వాటా కొనుగోలు చేసే అవకాశాలు ఉన్నాయి. ఈ విషయంపై ఆయన ఇంకా స్పష్టత ఇవ్వలేదు. గోయెంకాకు క్రీడా వ్యాపారంలో ఆసక్తి ఉంది. ఆయన ఇప్పటికీ ఇండియన్ సూపర్ లీగ్ సాకర్ టోర్నీలో అట్లెటికో డి కోల్‌కతా జట్టును కలిగి ఉన్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/18-20 **Air Surcharge:** Delhi : 40 Ps.